సంస్కృత

కుమార వ్యాకరణము

పింగళి లక్ష్మీకాంతం

C

CI

I

సంస్కృత

కుమార వ్యాకరణము

౩౬౮

పింగళి లక్ష్మీకాంతం

ప్రథమ ముద్రణ : ప్రతులు 1000 — 1968.
రెండవ ముద్రణ : ప్రతులు 1250 — 1971.
సర్వ హక్కులు గ్రంథకర్తవి.

వెల : **15** రూపాయలు.

పుస్తకములు దొరకుచోటు :-
శ్రీ బాలాజీ పబ్లిషర్సు,
తిరుపతి.

ముద్రణ :
శ్రీ తిరువెంకటేశా ప్రెస్,
తిరుపతి.

విషయసూచిక

	పుట.
పీఠిక	i
సమర్పణము	iv
వర్ణములు — వాటి లక్షణములు	1
వర్ణోత్పత్తిక్రమము	7
గుణము — వృద్ధి	21
సంధి	24
సుబంతప్రక్రియ	58
1. హలంతములు	78
2. అజంతములు	131
3. సర్వనామములు	159
4. భాషితపుంస్కములు	184
వృత్తులు-సమాసములు	190
1. వృత్తులు—ఏకశేష	214
2. వృత్తులు—తద్ధితములు	216
తిజంతప్రక్రియ	232
వృత్తులు—కృదంతములు	341
ఉపసర్గలు	368
అవ్యయములు	374
కారకము	380
ఉపవిభక్తులు లేక ఉపపదవిభక్తులు	393
భావలక్షణ	395
అనుబంధము-ధాతుపట్టిక	398
సవరణలు	

రెండవముద్రణ పీఠిక

★ ★ ★

ఈ శాస్త్రగ్రంథము కొలది కాలములోనే రెండవ ముద్రణకు వచ్చుటకు కారణభూతులైన సంస్కృత విద్యాభిమానులకు నా కృతజ్ఞత.

మొదటి ముద్రణలో దొరలిన అచ్చుతప్పులను, వ్రాతతప్పులను సవరించితిని. ఈ సవరణపనిలో తోడ్పడిన శ్రీ యన్. సి. హెచ్. వేంకటాచారి గారికిని, శ్రీ మల్లాపగడ శ్రీరంగారావు గారికిని కృతజ్ఞుడ.

మరల ఈ ముద్రణలోకూడ కొన్ని అచ్చుతప్పులుపడినవి. వాటిని తప్పొప్పుల పట్టికలో సవరించి చూపితిని. నేను సవరింపనివి మరికొన్ని యుండవచ్చును. సహృదయులు నన్ను మన్నించి వాటిని సవరించుకొందురు గాక.

తిరుపతి.
10—7—1971.

పింగళి లక్ష్మీకాంతం.

ప్రథమ ముద్రణ పీఠిక

తెలుగు పాండిత్యము సంపాదింపగోరేవారు-అందును ఉపాధ్యాయత్వము అవలంబింపదలచినవారు-విధిగా ఏమాత్రమైనా సంస్కృత భాషాజ్ఞానము అలవరచుకొంటేనే తప్ప కృతార్థులు కాలేరు. సంస్కృత శబ్దార్థజ్ఞానము తత్సమరూపములో ఆంధ్రవాఙ్మయ పఠనమువల్ల చాలా

వరకు కలిగినా, శబ్దస్వరూపజ్ఞానము, వ్యాకరణము చదివితేనేగాని లభిం పదు. అందుచేతనే విశ్వవిద్యాలయాలలో తెలుగు బి.ఏ., యం.ఏ., పరీక్షలకు, 'బి' విద్వాన్ పరీక్షలకు కొద్దిపాటి సంస్కృత వ్యాకరణ పఠనము విధించారు. కాని ఆ కొద్దికాలంలో సూక్ష్మంలో మోక్షమన్నట్లు, సంగ్రహముగానైనా, చదవదగిన సంస్కృత వ్యాకరణ గ్రంథాలు తెలుగులో లేనిలోటు వ్యక్తమైనది. ఇంగ్లీషులో ఉన్నవిగాని, వాటివల్ల ప్రయోజనము లేకపోతున్నది. ఏమంటే, శాస్త్రము చదువుట ఇంగ్లీషు లోను, పరీక్షలో ప్రశ్నలకుజవాబు వ్రాయుట తెలుగులోను జరుగుతోంది. ఇది మంచిపద్ధతి కాదు.

ఆ చదువు సంస్కృత సూత్రాలద్వారానే ప్రారంభిస్తే, విద్యార్థికి తల్లడపాటు కలిగి మొదలు చదువుమీదనే విరక్తి కలుగుతుంది. నా అధ్యాపకత్వ కాలములో ఈవిషయము ప్రత్యక్షంగా గుర్తించి, స్వయముగా ఒక ప్రణాళికను ఊహించి, దాని ప్రకారము యం. ఏ., విద్యార్థులకు ఒక సంవత్సరములో సంస్కృత వ్యాకరణ ప్రధానాంశములను, తెలుగులో బోధింపగలిగినాను. ఆ పూనిక సఫలమైనట్టు రుజువైనది.

అనాడు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయములో తెలుగు యం.ఏ. క్లాసులో నేనిచ్చిన వ్యాకరణోపన్యాసములే, కొద్దిపాటి మార్పులతో, ఈ నాడు 'కుమార వ్యాకరణము' అనే పేరుతో శ్రీ వేంకటేశ్వరస్వామికి అంకితమైన గ్రంథముగా వెలువడుచున్నవి. ఎంత సంగ్రహముగా చెప్పదలచినా అచ్చటచ్చట లోతులో అడుగువేయక తప్పలేదు. మరీ లోతులోకిపోతే, ముత్యాలు రత్నాలు దొరికేమాట నిజమేకాని, వాటితో పాటు తిమితిమింగలాది యాదస్సులుకూడా తారసిల్లుననే భయముచేత

అడుగు వెనుకకు తీసుకొన్నాను. పోనీ, శక్తియున్నంతవరకు లోతుకు పోదామనుకొన్నప్పటికి, నాసాహసం నాకు సంతృప్తి యివ్వవచ్చునేమో గాని, విద్యార్థులకు మాత్రము ప్రయోజనకారి కాదు. ఇప్పటికే విద్యార్థులకు అనపేక్షణీయమైన భాగము కొంతచేరింది. దానిని, పరీక్షలకు చదువుకొనేటప్పుడు వదలివేసినా, ఉత్తరకాలములో చదువుకొని మరికొంత జ్ఞానము సంపాదించుకొన గలరుగదా అనే నిబ్బరముతో ఆ భాగములు తొలగించలేదు. అదీకాక—ఈగ్రంథము అట్టివిద్యార్థులకేగాక ఇతరులకు కూడా ఉపకరిస్తుందని నా ఊహ.

ఈ గ్రంథరచనయందు నే నవలంబించిన పద్ధతిలో నాకుగల ఈషత్ వ్యాకరణజ్ఞానానికితోడు, కొద్దిపాటి భాషాశాస్త్రపరిశయము కూడా వినియోగించుకొన్నాను. ఈపద్ధతి కేవల సాంప్రదాయక పాఠములో, విద్యార్థులకు నిరుపపత్తికములుగా తోచే, అంశములలో సంశయనివారణము కల్గించుటేగాక, పాఠమునందు ఆస్థనుకూడ పెంచుతుందని స్వానుభవంవల్ల గ్రహించాను. ఈ గ్రంథమునకు పఠనపాఠనయోగ్యత కలిగే పక్షములో, అధ్యాపకుల యొక్కయు, విద్యార్థుల యొక్కయు, శ్రమ కొంతవరకు తేలికపడును. ఈ ఆశకు భవిష్యత్తే ప్రమాణము.

తిరుపతి.
౮—6—1968

పింగళి లక్ష్మీకాంతం.

సమర్పణము

శ్రీ కరునకుఁ గళ్యాణ గు
ణాకరునకుఁ బాపనాశనాభిఖ్యునకున్
లోకత్రయాభి పూజిత
సాకార ప్రకృతిపురుష సాయుజ్యునకున్

కొందఱు శివుడన, వేఱొక
కొందఱు బాలాజియనగఁ గొందఱు హరి, గో
విందుండన, మఱికొందఱు
స్కందుండన నవ్వుకొనెడి సర్వేశునకున్,

అంకిత మీ వ్యాకరణము
వేంకట శైలాధివాస విశ్వాత్మునకున్
శంకావిదూర భక్త శు
భంకరునకు, శ్రీనివాస పరదేవతకున్.

స్వామి: పరాకు, శేషగిరివాస! పరాకు, ప్రపన్న మానసా
రామవసంతకోకిల! పరాకు, సహస్రఘటాళిషేచనా
ర్చా మహాయదర్శన రసప్లుత భక్తజనాంతరంగ వి
శ్రామ! పరాకు, భూతపరిరక్షణ దీక్ష! పరాకు, కేశవా!

పింగళి కొంతుఁడ, యుష్మద
పొంగ సుధాసేక పావితాత్ముఁడ, వాణీ
శృంగార ప్రమదావన
భృంగాయిత శిష్యశత సుహృద్బాంధవుఁడన్.

ఇది నీ కర్పించితి నే
కొదవయుఁ దలపెట్ట కందు కొండువుగాతన్
సదయాంతః కరణులు కో
విదులీయత్నమ్ము గారవింతురు గాతన్.

సంస్కృత

కుమార వ్యాకరణము

వర్ణములు - వాటి లక్షణములు

చేతనములైన భూతము లన్నియు, తమ తమ సుఖ దుఃఖాది భావములను వ్యక్తము చేయుటకును తమ మనోగతాభిప్రాయములను ఇతర ప్రాణులకు తెలుపుటకును, నోటితో, ఏదో ఒక విధమైన ధ్వనిని చేయును. పాములు బుస కొట్టుట, పక్షులు కిలకిల లాడుట, పశువులు అంభారవము చేయుట, శిశువులు ఏడ్చుట, నవ్వుట మొదలైన ధ్వను లన్నియు నోరు లేని యాప్రాణులు తమ వేదనలను, అభిప్రాయములను వ్యక్తపరచుటకు చేయు శబ్దములు. అవన్నియు అవ్యక్తధ్వనులు. అట్టిధ్వనులే వ్యక్తరూపములో, మానవుడు తన భావములను ప్రకాశము చేయుటకు ఉపయోగించునపుడు ఆశబ్దము భాష అని పిలువబడును. కాబట్టి మానవుడు తన భావ ప్రకాశనార్థము ఉపయోగించెడి శబ్దము నకే భాష అని పేరు.

ప్రపంచములో ఎన్నో జాతులున్నవి. ఆ జాతులన్నింటికి తగిన ఎన్నో భాషలున్నవి. వాటిలో అతి ప్రాచీనమై, సుసంపన్నమై, నాగరికమై, ప్రాచీన భారతీయార్యులచే మాటలాడబడిన భాషకు సంస్కృతమని పేరు.

ఆభాషలో పుట్టిన వాఙ్మయమునంతను వాక్యములుగా, పదములుగా, వర్ణములుగా వ్యాకరించి చూచిన మేధావులు ఆభాషలో పద

మూడు స్వరములును (Vowels) ముప్పదిమూడు వ్యంజనములును (Consonants) కలవని శాస్త్రములందు నిర్దేశించిరి. స్వరమనగా ఇతరాపేక్షలేకుండ స్వయంప్రకాశమానమగు అక్షరము. భాషలో దానికి స్వతంత్రస్థితి గలదు. వ్యంజన మనగా స్వరముల సాయమున వ్యక్తమగు వర్ణము. వ్యంజనములకు స్వతంత్రస్థితి లేదు. ఉదా:– 'అత్ర' ఈశబ్దములో 'అ' అను స్వరమునకు స్వతంత్రస్థితి గలదు. 'త్' 'ర్' అను వ్యంజనములు రెండును తుదిని గల 'అ' కార సాహాయ్యము చేతనే 'త్ర' అను అక్షరముగా వ్యక్తమై ఈశబ్దమున స్థానము సంపాదించుకొన్నవి. హల్లు లన్నియు ఇట్టివే. కనుకనే స్వరములకు సహజమైన అక్షరత్వము(Syllabic Value) గలదు. వ్యంజనము స్వరముతో కూడినపుడే అక్షరమగును. కాని భాషలో స్వరముల ఆవశ్యకతకంటె వ్యంజనముల ఆవశ్యకత ఎక్కువ గలదు.

ఈభాషను వ్యాకరించిన మేధావులలో అగ్రగణ్యుడని ఖ్యాతిని పొందిన "పాణిని" అనెడి వ్యాకరణాచార్యుడు పైని చెప్పిన నలుబదియారు వర్ణములలో ఆ ఈ ఊ ౠ అనే 4 దీర్ఘాచ్చులను తగ్గించి మిగిలిన 42 వర్ణములను "మాహేశ్వరసూత్రము" లనెడి పేర పదునాలుగు సూత్రములలో నిబంధించెను. ఆ సూత్రము లివి:–

1. అ ఇ ఉ ణ్
2. ఋ ఌ క్
3. ఏ ఓ ఙ్
4. ఐ ఔ చ్
5. హ య వ ర ట్
6. ల ణ్
7. ఞ మ ఙ ణ న మ్
8. ఝ భ ఞ్
9. ఘ ఢ ధ ష్
10. జ బ గ డ ద శ్
11. ఖ ఫ ఛ ఠ థ చ ట త వ్
12. క ప య్
13. శ ష స ర్
14. హ ల్

పై సూత్రములలో 'హ' కారము రెండు చోట్ల పఠింపబడినది. పాణిని సంప్రదాయ ప్రకారము, ఒకచోట ఒక హకారము ఇంకొక చోట ఇంకొక హ కారము అవసరమగుచుండును, అట్టిచోట్ల రెండపది పేక్షింపబడును.

ఈసూత్రములలో చెప్పబడిన వ్యంజనములకు ఉచ్చారణసౌల భ్యము కొరకు అకారము చేర్పబడెనే కాని నిజమునకు అవి అచ్చు చేరని పొల్లులే, (ఉదా:-క్ ,చ్ ,ట్). ఈ పదునాలుగు సూత్రము లలో ఒక్కొక్కదాని చివరఉన్న ణ్ ,క్ ,ఙ్, చ్ మొదలైన వర్ణము లకు 'ఇత్' సంజ్ఞలని పేరు. పైసూత్రములు పదునాలుగింటిలో మొదటి నాలుగింటిని కలిపి పరిశీలించినచో మొదటి అక్షరము 'అ' అనియు, తుదిని ఉన్న సంజ్ఞ 'చ్' అనియు బోధపడును. ఈ రెండిటిని కలిపి చదివినచో 'అచ్' అనేసంజ్ఞ ఏర్పడును. ఈ సంజ్ఞ స్వరములకన్నింటికి గుర్తు. అందులో అ ఇ ఉ ఋ ఌ ఏ ఓ ఐ ఔ అనెడి తొమ్మిది స్వర ములు ఇమిడి ఉన్నవి. ఈ సంజ్ఞను బట్టియే పాణిని కాలమునుండియు స్వరములకు అచ్చులని పేరువచ్చెను.

ఈ పరిగణనములో మొదటి మూడు సూత్రముల చివరనున్నట్టి ణ్, క్, ఙ్ అనే ఇత్ సంజ్ఞలు పరిహరింపబడును.

ఇట్లే ఐదవ సూత్రములో మొదట ఉన్న 'హ' మొదలుకొని పదునాలుగవ సూత్రము చివరనున్న 'ల్' అను ఇత్ సంజ్ఞవరకు గల ముప్పదిమూడు వర్ణములకు 'హల్' అను సంజ్ఞరాబట్టి వాటికి హల్లులని పేరయ్యెను. ఆమధ్య ఉన్న ట్ ణ్ మ్ ఞ్ మొదలైన తొమ్మిది సంజ్ఞలు ఈవ్యంజన పరిగణనములో విసర్జింపబడును. ఈ రెండు సంజ్ఞల (అచ్, హల్) వల్ల వర్ణములు అచ్చులు, హల్లులు అనెడి రెండు ప్రధాన భాగములయ్యెను. ఈ అచ్చులలో హల్లులలో ఏ కొన్నిమాత్రమో వ్యాకరణకార్యములో ప్రసక్తమైనపుడు వాటినిమాత్రమే నిర్దేశించెడి ఒక

సంజ్ఞ ఏర్పడునట్లుగా పాణిని ఈ నలుబదిరెండు వర్ణములనుండి నలుబదినాలుగు వర్ణవర్గములను తన శాస్త్రమున ఉపయోగించెను. వాటికే ప్రత్యాహారములని పేరు.

ఆ ప్రత్యాహారములలో ముఖ్యమైనవికొన్ని ఈ పట్టికలో చూపబడును :—

1. అక్ — అ, ఇ, ఉ, ఋ, ఌ — సమాచ్చులు (Simple Vowels)
2. ఇక్ — ఇ, ఉ, ఋ, ఌ — సమచరాచ్చులు (Liquid Simple Vowels)
3. ఏచ్ — ఏ, ఓ, ఐ, ఔ — సంధ్యచ్చులు (Diphthongs)
4. అచ్ — అచ్చులన్నియు (All Vowels)
5. యణ్ — య, వ, ర, ల — అంతస్థములు (Semi Vowels)
6. ఝశ్ — ఝ, భ, ఘ, ఢ, ధ, జ, బ, గ, డ, ద — అంతస్థములును, అనునాసికములును, హకారమును తప్ప తక్కిన నాదాక్షరములు (Soft Consonants except Nasal Semi Vowels & h)
7. ఝష్ — ఝ, భ, ఘ, ఢ, ధ — హ తప్ప తక్కిన మహాప్రాణ నాదాక్షరములు (Aspirate Soft Consonants except h).
8. జశ్ — జ, బ, గ, డ, ద — అల్పప్రాణనాదాక్షరములు (Unaspirate Soft Consonants)
9. ఖర్ — ఖ, ఫ, ఛ, ఠ, థ, చ, ట, త, క, ప, శ, ష, స — శ్వాసాక్షరములు (All Hard Consonants)
10. ఖయ్ — ఖ, ఫ, ఛ, ఠ, థ, చ, ట, త, క, ప — ఊష్మేతర శ్వాసాక్షరములు (Hard Consonants except Sibilants)
11. శర్ — శ, ష, స — ఊష్మశ్వాసాక్షరములు (Sibilant Hard Consonants)

12. ఝల్ — అంతస్థములు అనునాసికములు కాక తక్కిన హల్లులు. (All Consonants except Nasals and Semi Vowels)

13. ఝయ్ — అంతస్థములు అనునాసికములు ఊష్మములును. హకారమున్ను కాక తక్కిన హల్లులు (All Consonants except Nasals, Semi Vowels, Sibilants and *h*)

అచ్చులలో అ ఇ ఉ అనెడి మూడు అక్షరములతో వ్యాకరణ కార్యము ప్రసక్తమగునేని ఆ మూడును కలిసి 'అణ్' అను ప్రత్యాహార మగును. మరి అ, ఇ, ఉ, ఋ, ఌ అను ఐదు వర్ణములు ప్రసక్తము లయ్యేనేని 'అక్' అను ఇంకొక ప్రత్యాహారము ఏర్పడును. ఈ రెండవ ప్రత్యాహారములో మొదటిసూత్రము చివరగల 'ణ్' విసర్జింపబడును.

ఇట్లే ఏ వర్ణములతో అవసరము పుట్టునో ఆవర్ణములలో మొదటి దానిని తుదిదానినంటి ఉన్న సంజ్ఞను కలిపి పాణిని తనకు కావలసిన ప్రత్యాహారములను ఏర్పరచుకొనెను.

ఈభాషలో స్వరములు పదమూడు ఉన్నను, ఈ సూత్రములలో నిర్దేశింపబడిన హ్రస్వస్వరములే వాటి దీర్ఘములకుకూడ గుర్తులగునని యెంచి పాణిని అచ్చులసంఖ్య తొమ్మిదికి తగ్గించెను.

అచ్చులలో ఒక్క అచ్చుతోనే పనిపట్టినపుడు దానికి 'త్' చేర్చి ప్రత్యేకముగా ఆయన పేర్కొనెను.

అత్ = హ్రస్వ అకారము
ఇత్ = హ్రస్వ ఇకారము
ఈత్ = దీర్ఘ ఈకారము

దీనికి తపరకరణమని పేరు. ఈ తపరకరణము హల్లులకులేదు.

ఈ తొమ్మిది అచ్చులలో మొదటి ఐదింటికి (అ, ఇ, ఉ, ఋ, ఌ) సమాక్షరములు (Simple Vowels) అనియు, తుది నాలుగింటికి (ఏ, ఓ, ఐ, ఔ) సంధ్యక్షరములు (Diphthongs) అనియు పేరు.

అ ఆ లు స్థిరాచ్చులు. ఇవి మారవు.

ఇ, ఉ, ఋ, ఌ — చరాచ్చులు. (Liquid Vowels) ఇవి మార్పు చెందుచుండును.

సమాక్షరములలో మొదటి నాలుగును (అ, ఇ, ఉ, ఋ) ఒక్కొక్కటి పదునెనిమిది విధములైన దాని సవర్ణములకు గుర్తు. అనగా ఒక్క 'అ' హ్రస్వమేకాక దాని దీర్ఘమునకు, ప్లుతమునకు, ఉదాత్త అనుదాత్తస్వరిత స్వరభేదములకు, అనునాసిక అననునాసిక ఉచ్చారణ భేదములకు ప్రాతినిధ్యమువహించును. ($3 \times 3 \times 2 = 18$) ఇట్లే ఇకార ఉకార ఋకారములును. ఌకు దీర్ఘములేకపోవుటచే పన్నెండు ఌకారములకు గుర్తు. ($2 \times 3 \times 2 = 12$). సంధ్యక్షరములకు హ్రస్వములు లేకపోవుటచేత అవి ఒక్కొక్కటి పన్నెండింటికిగుర్తు. ($2 \times 3 \times 2 = 12$). ఈభేదములన్నియు వ్రాతలో కానరావు. అకారాది నాలుగింటికి హ్రస్వ దీర్ఘములుమాత్రము వ్రాతలో కానవచ్చును. ప్లుతాక్షరమునకు ఊర్ధ్వ భాగమున 3 అంకెవేసి చూపుదురు.

ఉదా : రామ^3 ఇచ్చట మ మీది 'అ' మూడు మాత్రలు ఉచ్చరించునంత దీర్ఘముగలది అని అర్థము.

సంధ్యక్షరములనగా రెండక్షరముల కలయికచే పుట్టినవని అర్థము.

ఏకారము అకార ఇకార సంయోగముచేతను, ఓకారము అకార ఉకార సంయోగముచేతను, ఐకారము అకార ఏకార సంయోగముచేతను ఔకారము అకార ఓకార సంయోగముచేతను పుట్టుటచేత వాటికి సంధ్యక్షరములని పేరువచ్చెను.

"ఏకారాదయః స్వరాః సంధ్యక్షరాణీతి
ఆఖ్యాయంతే, స్వరద్వయ సంధిరూపత్వాత్"

(వైదికాభరణం)

ఆధునిక భాషా శాస్త్రవేత్తలు (Modern Philologists) ఈ నాలుగింటిలో ఏ ఓ లను సంధ్యక్షరములుగా అంగీకరింపరు. ఉచ్చారణలో వాటికి ఐ ఔలకువలె సంయుక్తోచ్చారణ లేకపోవుటే దానికి కారణమని చెప్పుదురు. కాని సంస్కృతవ్యాకరణశాస్త్రమును బట్టియు సంప్రదాయమునుబట్టియు ఆరెండక్షరములు సంధ్యక్షరములుగానే వ్యవహరింపఁబడుచుండెను. భాషాశాస్త్రవేత్తలలోకూడ ప్రాచీనులమతమున అవి సంధ్యక్షరములే.

సమాక్షరములు ఐదువలె ఒక్కొక్కటి ఒక్కొక్క స్థానమున గాక ఏ, ఓలు ఒక్కొక్కటి రెండేసిస్థానములలో ఉత్పత్తి అగుచుండుటచేత ఆ స్థానసంధియే వీటికి సంధ్యక్షరత్వము ఆపాదించినదనుకొన్నచో తప్పులేదు. అదియుగాక వర్ణోచ్చారణము, ఉచ్చరించు పురుషునిబట్టియు కాలమునుబట్టియు, దేశమునుబట్టియు మారుచుండుట గలదు. సంస్కృత భాష పుట్టిన ప్రాచీనకాలమున అది మాట్లాడబడిన దేశమున మాట్లాడిన పురుషులచే ఏ ఓ లు సంధ్యక్షరములుగానే ఉచ్చరింపబడి యుండవలెను. కానిచో ఆలక్షణము శాస్త్రమునకెక్కదు. నేటి ఉచ్చారణ తదనుగుణముగా ఉండకపోయినంతమాత్రమున ఆ లక్షణమునకు భంగము రాదు.

"సంధౌ ఉచ్చారణీయాని అక్షరాణి
సంధ్యక్షరాణి ఏ ఐ కంఠతాలవ్యౌ
ఓ ఔ కంఠోష్ఠజౌ స్మృతౌ"

(ప్రయోగ రత్నమాలా వ్యాకరణం)

వర్ణోత్పత్తిక్రమము

ప్రాణధారణార్థము మానవుడు ఉచ్ఛ్వాసరూపమున గాలిని ముక్కువెంట పీల్చుచు నిశ్వాసరూపమున దానిని ముక్కువెంట విడు

చును. ఈవాయువు రాకపోకలుచేయు మార్గమునకు శ్వాసమార్గమని పేరు. ఆ మార్గముపెంట బయలువెడలి వచ్చెడి నిశ్వాసవాయువు మానవుడు మాటలాడ సంకల్పించినపుడు మాటలోని వర్ణమునకు ద్రవ్యమై (Material for speech sound) సహజముగా నాసికామార్గమున వెడల వలసినది కంఠబిల మార్గమున ప్రవేశించును. అట్టి గమనవేళ మొదట Larynx అనబడెడు వాయుమార్గముద్వారా నడచును. ఆ మార్గమధ్యమున నాదతంత్రులు (Vocal chords) అనబడెడు రెండు చిన్న చర్మఖండములు మార్గమునకు ఉభయపార్శ్వముల అంటుకొని ఉండును. సహజమైన ఉచ్ఛ్వాస నిశ్వాసములవేళ అవి నిశ్చలములుగా, ఉదాసీనములుగా ఉన్న చోటనే ఉండును. జీవుని సంకల్పమునుబట్టి నిశ్వాసవాయువు వర్ణముగా మారబోవుచుండుటను గుర్తించి, ఆ చర్మఖండములు ఉత్పన్నముకాబోవు వర్ణముల స్వభావమును బట్టి చలించి వికాసముచెంది నిశ్వాసవాయు మార్గమునకు అడ్డమువచ్చును. అవాయువు వాటి నిరోధము సహింపక ఆరెండు ఖండములమధ్యగల కొంచెముపాటి సందునుండి దారిచేసికొని పైకి వెడలిపోవును. అప్పట్ల ఆ చర్మఖండముల అగ్రములు కంపము చెందగా సరళమైన ఒక నాదము పుట్టును. వర్ణోచ్చారణవేళ మనము ఆ నాదమును ఆలకింపగలిగినచో మన శ్రవణరంధ్రములలో ఒక ఘోషగా వినబడును. అరచేతులతో రెండుచెవులు మూసికొని ఆ వర్ణములను ఉచ్చరించుప్రయత్నము చేయునపుడు ఆఘోష తుమ్మెదల ఝుంకారము వలె స్పష్టముగా విననగును. ఈజాతి అక్షరములఉత్పత్తికి నాదతంత్రులు వికసించి వాయుమార్గము సంవృతమగుటయు ఆ తంత్రుల అగ్రభాగ ములయొక్క కంపనముచే ఒక సరళనాదము ఉత్పన్నమగుటయు, ఆ నాదము వర్ణోచ్చారణలో ఘోషగా వినవచ్చుటయు లక్షణక్రమము. ఈజాతి అక్షరములకే నాదాక్షరములని పేరు. సంవృతము-నాదము-ఘోష అను వ్యాపారము ఈజాతి వర్ణముల ఉత్పత్తిప్రక్రియ.

మరియొక జాతివర్ణముల ఉత్పత్తివేళ నాదతంత్రులు వికసింపవు, వాయుమార్గమును నిరోధింపవు, కంపింపవు. ఆమార్గము వివృతమయ్యే ఉండును. అపుడు ఆ నిశ్వాసపవనము ఏవిధమైన నాదము కలిగింపకుండ ఉచ్చారణలో ఏవిధమైనఘోషయులేకుండ పరుషోచ్చారణతో వినవచ్చును. ఈజాతి వర మలకు శ్వాసాక్షరములని పేరు. వివృతము-శ్వాస-అఘోష అనునది ఈ వర్ణముల ఉత్పత్తిప్రక్రియ.

అయితే చర్మఖండముల నిరోధ-అనిరోధములవల్ల పుట్టబోయే అక్షరముల ఘోష, అఘోష భేదముమాత్రమే నిర్ణయింపబడును.

వర్ణోచ్చారణకు జీవుడు చేసెడి ప్రయత్నములో ఈప్రక్రియ మొదటిదశ. దీనికి బాహ్యప్రయత్నమని పేరు. ఇక్కడ బాహ్యమనగా ముఖమండలమునకు అవల, కంఠమువైపు (Beyond the orbit of the mouth) అని అర్థము. అంతేగాని ముఖమునకుబయట అని అర్థముకాదు.

తదనంతరము వాయువు Epiglottis అను ద్వారముగుండ స్వర పేటికను (Pharynx) ప్రవేశించును. ఆ స్వరపేటికనుండి ముఖమండల మునకు ఒకదారియు, నాసామండలమునకు ఒకదారియు రెండుగలవు. ఇచ్చట వర్ణముల అనునాసిక-అననునాసికత్వ భేదములేర్పడును. ఉచ్చ రించబోవు వర్ణము అననునాసికమైనచో నాసామండల ద్వారము మూసి కొనును. అవర్ణము అనునాసికమైనచో నాసామండలమార్గము తెరచు కొనును. ఆమార్గము మూసికొన్నప్పుడు వాయువంతయు ముఖమండల మునవే ప్రవేశించును. అవర్ణము అనునాసికమైనపుడు వాయువు కొంత భాగము నాసామండలము, కొంతభాగము ముఖమండలము ప్రవేశించును. అందుచేతనే అనునాసికోచ్చారణము ముఖసహిత నాసికచేత ఉచ్చరింప బడును అని శాస్త్రమున నిర్వచింపబడెను.

ఇంతవరకు వర్ణద్రవ్యమైన వాయువునకు శ్వాస-నాదభేదము అనునాసిక-అననునాసికభేదమే ఏర్పడినది. కాని ఒక్కొక్క వర్ణము

యొక్క వ్యక్తిత్వనిరూపక సూక్ష్మభేదము లేర్పడలేదు. ఆ భేదములు ముఖమండలమున ఏర్పడును. వర్ణోత్పత్తికై ముఖమండలమున చేయబడు ప్రయత్నమునకు అభ్యంతరప్రయత్నమని పేరు. ముఖమండలమనగా కంఠమణి మొదలు ఓష్ఠములదాక ఉండే శిరోభాగము. ఈ మండలములో వర్ణోత్పత్తిస్థానములు ఐదు ఉన్నవి. (1) కంఠము (2) తాలువు (అంగిలిలో వెనుక మెత్తని భాగము) (3) మూర్ధము (అంగిలిలో నడిమి కఠినభాగము) (4) దంతమూలము (5) ఓష్ఠములు. ఈ ఐదింటికి వర్ణవ్యక్తిస్థానములు (Places of Articulation) అని పేరు. ఈఐదు స్థానములలో మొదటి నాలుగింటికి జిహ్వ అనెడి కరణము (Articulator) యొక్క ఆది, మధ్య, అంత్యభాగములతో దృఢమైన స్పర్శ కలిగినపుడు క్రమముగా కవర్గ, చవర్గ, టవర్గ, తవర్గ అక్షరములు పుట్టును. అనగా జిహ్వయొక్క మూలభాగమునకు కంఠముతో స్పర్శకలిగినపుడు క వర్గమున్నూ, జిహ్వయొక్క మధ్యభాగమునకు తాలువుతో స్పర్శకలిగినపుడు చవర్గమున్నూ, జిహ్వయొక్క అగ్రమునకు ఊర్ధ్వదంత పంక్తిమూలముతో స్పర్శకలిగినపుడు త వర్గమున్నూ ఆ జిహ్వాగ్రమునే వెనుకకు మడచి (ప్రతివేష్టితజిహ్వాగ్రము-Retraflex) మూర్ధమును స్పృశించినచో ట వర్గమున్నూ పుట్టును. ప వర్గమునకు జిహ్వాస్పర్శ లేదు. దాని స్థానము పైపెదవి; కరణము క్రిందిపెదవి. కావున ఓష్ఠద్వయస్పర్శవలన ప వర్ణము పుట్టును. ఈ ఐదు వర్గములకు స్థానకరణముల దృఢస్పర్శ ఉండుటచేత ఆ ఐదువర్గముల వర్గములకు (5×5=25) స్పర్శాక్షరములని పేరువచ్చెను. ఈ ఇరువదియైదు వర్ణములుకాక తక్కినవర్ణములలో:-

1. "య ర ల వ" లు (అంతస్థములు) ఈషత్ స్పృష్టములు. వాటి ఉచ్చారణలో కరణస్థానములకు కొంచెపాటి స్పర్శయే ఉండును.

2. "శ ష స హ" (ఊష్మములు) అస్పృష్టములు. వీటి ఉచ్చారణలో కరణస్థానములకు స్పర్శయే ఉండదు.

3. అచ్చులన్నియు అస్పృష్టములే.

ఆయా స్థానములలో వర్ణములు పుట్టుననుమాటకు అర్థమేమనగా సముద్రములోని తరంగము ఒడ్డునకువచ్చి విరిగినట్లుగా ఆత్మప్రేరితమై బయలుదేరిన వాయువు జిహ్వామూలము కంఠమును స్పృశించియున్న చోట విరిగి ఆ రెంటిని విడివరచి క వర్గాక్షరములుగా వ్యక్తమగును. అట్లే తక్కిన స్థానములలోకూడ.

అట్లగుటలో వాయుమార్గమున నిర్ణయింపబడిన శ్వాసనాద భేదమును, స్వరపేటికలో నిర్ణయింపబడిన అనునాసిక, అననునాసిక భేదమును వెంటగొనివచ్చి ఏవర్ణమునకు ఏదిగుణమో దానిని దానికి సంక్రమింపజేయును. మరియు ఒక్కొక్క వర్ణమునకు కావలసిన వాయుప్రమాణములో యేవర్ణమునకు ఎంత శ్వాససంపీడనము కావలయునో నిర్ణయించుకొని ఆమాత్రపు సంపీడనముతోనే వ్యక్తమగుచుండును. ఈ సంపీడనమును బట్టియే వర్ణములు, అల్పప్రాణములు, మహాప్రాణములు అని రెండువిధములగును.

ఈ వివరణమునుబట్టి వర్ణములు "నాదశ్వాసములు"గా "అనునాసిక, అననునాసికములు"గా "అల్పప్రాణ - మహాప్రాణములు"గా విభాగములయ్యెడి ప్రక్రియయంతయు బాహ్యప్రయత్నమునకు సంబంధించిన కార్యమే.

మరి వర్ణములు, కంఠ్యములు, తాలవ్యములు, మూర్ధన్యములు, దంత్యములు, ఓష్ఠ్యములుగా విభాగములగుట అభ్యంతర ప్రయత్నకార్యములు. పూర్వము చెప్పబడిన స్పృష్టములు, అస్పృష్టములు, ఈషత్ స్పృష్టములుకూడ అంతర ప్రయత్నకార్యములే. ఈ ప్రమాణమునుబట్టి వర్ణములయొక్క లక్షణముక్రింద వివరింపబడును.

క—అల్పప్రాణ శ్వాసాక్షరము

ఖ—మహాప్రాణ శ్వాసాక్షరము

గ—అల్పప్రాణనాదాక్షరము

ఘ—మహాప్రాణనాదాక్షరము

జ—అల్పప్రాణ—అనునాసికనాదాక్షరము

ఇట్లే తక్కిన నాలుగు వర్గములలోని అక్షరములున్నూ ఈ వరుస లోనే ఈలక్షణములతోనే ఉండును.

అంతస్థములు — అల్పప్రాణములు, నాదాక్షరములు

శ, ష, స — మహాప్రాణములు, శ్వాసాక్షరములు

హ — మహాప్రాణము, నాదాక్షరము

అచ్చులన్నియు నాదాక్షరములే.

"య ర ల వ"లు అంతస్థములని పిలువబడుటకు మూడు కారణములు గలవు.

1. అవి స్పృష్టములుగాని, అస్పృష్టములుగాని కాకుండ మధ్యస్థముగా ఈషత్ స్పృష్టములగుట.

2. మాహేశ్వరసూత్రములలో నిర్దేశింపబడిన వర్ణసమామ్నాయములో అచ్చులకును, హల్లులకును మధ్య పఠింపబడుట.

3. ఇవి పుట్టుకచే హల్లులైనను సంప్రసారణవశమున "ఇ ఉ ఋ ఌ" అనెడి అచ్చులుగా మారుటయు, ఆ నాలుగచ్చులు సంధివశమున య ర ల వ లుగా మారుటయు.

పై మూడు కారణములచేగాని, మూడింటిలో ఏదో ఒకకారణము చేగాని ఆ నాలుగు హల్లులకు అంతస్థములని పేరు రాదగును.

సంప్రసారణమనగా 'విప్పారుట, పరచుకొనుట' అని అర్థము. అంతస్థములలో ఇ, ఉ, ఋ, ఌ గర్భితములై యున్నవనియు, ఆహల్లులు వ్యాకరణకార్యవశమున విప్పారునపుడు ఇ ఉ ఋ ఌ లుగా మారుననియు గ్రహింపవలెను.

ఉదా :—యజ్ (యజించుట) ఈధాతువునుండి ఇష్ట (యజింపబడిన) అనే ఒక విశేషణము పుట్టెను. ఇక్కడ వ్యాకరణకార్యవశ

మున 'య'>'ఇ'

వచ్ (చెప్పుట)>ఉక్త (చెప్పబడిన); వ>ఉ

ప్రచ్ఛ్ (అడుగుట)>పృష్ట (అడుగబడిన); ర>ఋ

"ఇ ఉ ఋ ఌ"లు సంధివశమున "య వ ర ల" లుగా మారుటయే యణాదేశసంధియని చెప్పబడును. (చూ: సంధిప్రకరణము) కాబట్టి సంప్రసారణ యణాదేశములు పరస్పర విపరీతకార్యములు (Mutually opposite). 'ఇ ఉ ఋ ఌ' బలపడినపుడు 'య వ ర ల' అగును. 'య వ ర ల' బలహీనములైనపుడు 'ఇ ఉ ఋ ఌ' అగును.

పదాది యకారమునకు సంప్రసారణము వచ్చుట ఒక్క యజ్ ధాతువులోనే కన్పట్టుచున్నది. (యజ్>ఇష్ట) ఇతరత్ర సంయుక్తాక్షరములో రెండవదిగా ఉన్నప్పుడుమాత్రమే కొన్నిచోట్ల జరుగును.

ఉదా:- వ్యధ్>విద్ధ; (ఇట సంప్రసారణమువచ్చినది) కాని త్యజ్> త్యక్త-(ఇట రాలేదు).

పదాది 'ర, ల' సంప్రసారణవశమున 'ఋ, ఌ' అగుట కానరాదు. పదాది సంయుక్తాక్షరములో రెండవ అక్షరముగా ఉన్న 'ర' మాత్రము ఋ అగుట కానవచ్చును.

ఉదా:— ప్రచ్ఛ్>పృష్ట

గ్రహ్>గృహీత

సంయుక్తాక్షరములో రెండవది మొదటిదానియంత పటుత్వము కలది కాదు. అందుచేతనే సులభముగా బలహీనమగును. పదాదిని ఌ ఉండదు. కాబట్టి పదాది 'ల' కు సంప్రసారణము రాదు.

అంతస్థములలో 'ర' కు 'రేఫ' యనెడి పేరు వర్ణనాత్మకము. 'రిఫ్' అనే ధాతువునకు "కొత్తబట్ట చించునప్పుడు పుట్టే ధ్వనివంటి ధ్వని చేయుట" అని అర్థము. 'ర' ఉచ్చరింపబడునపుడు అట్టిధ్వని పుట్టును.

'రిఫ్యతే, విపాట్యతే; వస్త్రాదిపాటన ధ్వనివత్ ఉచ్చార్యతే ఇతిరేఫః'

(వైదికాభరణం)

ఈ వర్ణముల స్పర్శవిషయమున నాదవిషయమునగూడా భాషా శాస్త్రవేత్తలలో అభిప్రాయభేదమున్నది. వారు శ ష స లు ఈషత్ స్పృష్టములనియు, లకారము స్పృష్టమే అనియు హకారము శ ష స లతో పాటు ఊష్మమేకనుక వాటితోపాటు శ్వాసాక్షరమేకాని నాదాక్షరము కాదనియు చెప్పుదురు. కాని వీటివిషయములోకూడ ఏ ఓల ఉచ్చారణను గూర్చి చెప్పిన సమాధానమే చెప్పుకొనవలెను.

హకారము శ్వాసాక్షరమనుకొన్నచో అది ప్రసక్తమైన వ్యాకరణ కార్యములలో ఒక్కటియు సాగదు. ఈ శాస్త్రమంతటను 'హ' నాదాక్ష రముగానే వర్తించును.

ఇవికాక అనుస్వారము (ం), విసర్గ (ః) అను మరిరెండు వర్ణములు భాషలో గలవు. అవి మాహేశ్వర సూత్రములలో పేర్కొనబడలేదు. వాటినే మనము అం, అః అని వ్రాయుచుందుము. ఈ రెండును ఒక అచ్చును ఆశ్రయించి ఉచ్చరింపబడును. కాని స్వతంత్రముగా ఉచ్చరింప బడవు. స్వరమును (అచ్చు) అనుసరించి ఉచ్చరింపబడునది కనుకనే దానికి అనుస్వారమని పేరువచ్చెను. విసర్గ అను పేరులో అట్టి అర్థము లేకున్నను అదియు స్వరమును అనుసరించియే ఉచ్చరింపబడును.

అనుస్వారము సహజముగా య ర ల వ, శ ష స హ లకు పూర్వమందు మార్పులేకుండ ఉండును. ఉదాహరణము:- సంయమీ, సంరంభః, సంలాపః, సంవత్సరః, అంశః, హంసః, అంహః (పాపము)

ఇతరహల్లులకు పూర్వమందు వచ్చునపుడు వైకల్పికముగా ఆ వర్గముయొక్క అనునాసికమగును. ఉదా:-

కింకరః;	కిఙ్కరః	మండనమ్;	మణ్డనమ్
గంగా;	గఙ్గా	సంతానమ్;	సన్తానమ్
చంచలః;	చఞ్చలః	చంద్రః ;	చన్ద్రః
మంజీరః;	మఞ్జీరః	సంపత్;	సమ్పత్
మంటపః;	మణ్టపః	అంబు (నీరు);	అమ్బు

విసర్గ సహజముగా శ్వాసాక్షరములకు పూర్వమందే నిలుచును. కాని సంధివశమున "శ ష స"లుగా మారును. నాదాక్షరములకు ముందు "రేఫ"గా "ఉ"గా మారుచుండును. (చూ. సంధిప్రకరణము) సకార మునకు రేఫకు బదులుగా పదాంతమందు విసర్గ వచ్చును.

రామస్ > రామః

ప్రాతర్ > ప్రాతః

పదాంత విసర్గయొక్క ఉత్పత్తిస్థానము దానికి పూర్వమందు ఉండే అచ్చుయొక్క ఉత్పత్తిస్థానమే అని ఒక మతముకలదు.

"పూర్వాంత సస్థానో విసర్జనీయః" (తైత్తిరీయ-ప్రాతిశాఖ్య)

ఆంధ్రులమైన మన ఉచ్చారణ దీనికి అనుగుణముగానే ఉండును.

ఉదా:- హరిః > హరిహి (ఉచ్చారణ)

రామః > రామహ

శంభుః > శంభుహు

హరేః > హరేహె

కాని విసర్గను అర్ధమాత్రగా ఉచ్చరించేవారు కంఠ్యముగానే ఉచ్చరింతురు.

రామః > రామహ్‌

హరిః > హరిహ్‌

క ఖ లకు ప ఫ లకు పూర్వమందున్న విసర్గ ఎప్పుడును మారదు. వీటిలో క ఖ లకు ముందున్న విసర్గను జిహ్వామూలీయ మనియు, ప ఫలకు ముందున్న విసర్గను ఉపధ్మానీయమనియు అందురు. ఇది ఉచ్చారణ సూక్ష్మభేదమేతప్ప వాటిని నిజమునకు విసర్గలుగానే పరిగణింపవచ్చును. విసర్గ 'హ' వలెనే మహాప్రాణము. ఐనను దానివలె నాదాక్షరముకాదు. ఇది శ్వాసాక్షరము.

స్పర్శములైన ఐదు వర్గములకు క్రమముగా 'కు-చు-టు-తు-పు' అనే సంక్షిప్త సంజ్ఞలు గలవు.

వర్ణోత్పత్తిస్థానమునకు సంబంధించిన పై వివరణముయొక్క సారాంశము ఇది:—

వర్ణములు	స్థానము
అ—కు—హ—ః (పదాంతవిసర్గ)	కంఠము
ఇ—చు—య—శ	తాలువు
ఋ—టు—ర—ష	మూర్ధము
ఌ—తు—ల—స	ఊర్ధ్వదంతమూలము

వర్ణములు	స్థానములు.
ఉ—పు ఉపధ్మానీయమ్ (ః ప, ః ఫ)	ఓష్ఠములు
జిహ్వామూలీయమ్ (ః క, ః ఖ)	జిహ్వామూలము (కంఠము కంటె కొంచెము దిగువ)
అనునాసికములు—	ఆయావర్గస్థానము + నాసిక.
వ	దంతము, ఓష్ఠము. (క్రింది పెదవి-కరణము; పై దంత పంక్తి—స్థానము)
ఏ ఐ	కంఠతాలువులు
ఓ ఔ	కంఠౌష్ఠములు.

ఏ = అ + ఇ; ఓ = అ + ఉ.

ఏ ఓ లలో ప్రథమాంశమగు అకారమునకు కంఠము స్థానము కనుక అదియున్నూ ద్వితీయాంశములగు ఇ ఉ లకు క్రమముగా తాలువు ఓష్ఠము స్థానములు కనుక అవియున్ను కలిసి ఏ ఓ లకు కంఠతాలువు, కంఠౌష్ఠములు స్థానములుగా చెప్పబడినవి.

ఐ = అ + ఏ; ఔ = అ + ఓ.

ఐ ఔ లలో ప్రథమాంశమగు అకారమునకు కంఠమున్నూ ద్వితీయాంశములగు ఏ ఓ లకు కంఠతాలు, కంఠౌష్ఠములును చెప్పబడినవి.

అనుస్వారము-దీనికి నాసికయే ఉత్పత్తిస్థానము. కాని అది ఏయచ్చును అనుసరించి ఉండునో ఆయచ్చుయొక్క ఉత్పత్తిస్థానమును వదలకయే నాసికోచ్చారణముకలది యగుచుండును. వర్ణములలో దేవి లక్షణమేదో ఈ ప్రక్కపట్టికలో చూపబడును.

	1 అల్పప్రాణ శ్వాసాక్షరములు unaspirate hard consonants	2 మహాప్రాణ శ్వాసాక్షరములు Aspirate hard consonants	3 అల్పప్రాణ నాదాక్షరములు unaspirate soft consonants	4 మహాప్రాణ నాదాక్షరములు Aspirate soft consonants	5 అనునాసిక నాదాక్షరములు Nasals (soft)	6 హ & అంతస్థములు (నాదాక్షరములు) soft sibilant & semi vowels (soft)	7 ఊష్మములు శ్వాసాక్షరములు Sibilant (hard)	8 Vowels—నాదము సమాచ్చులు	8 Vowels—నాదము సంధ్యచ్చులు
కంఠ్యములు (gutturals)	క	ఖ	గ	ఘ	ఙ	హ	ః జిహ్వామూలీయము ః పదాంతవిసర్గ	అ ఆ	
తాలవ్యములు (palatals)	చ	ఛ	జ	ఝ	ఞ	య	శ	ఇ ఈ	ఏ ఐ
మూర్ధన్యములు (cerebrals or linguals)	ట	ఠ	డ	ఢ	ణ	ర	ష	ఋ ౠ	
దంత్యములు (dentals)	త	థ	ద	ధ	న	ల	స	ఌ	
ఓష్ఠ్యములు (labials)	ప	ఫ	బ	భ	మ	వ	ః ఉపధ్మానీయము	ఉ ఊ	ఓ ఔ

N.B.:— ఈ స్థానములు అచ్చులు చేరని హల్లులకే. అచ్చులు చేరినపుడు అవి ఉభయ స్థానకములగును. ఉదా :- క్. కంఠము; కి. కంఠము + తాలువు. కు-కంఠము + ఓష్ఠము.

ఈ పట్టికలో నిలువువరుసలు బాహ్య ప్రయత్నపూర్వకములు. వాటిలో 1, 2, 7 వరుసలు శ్వాసాక్షరములు. తక్కినవి నాదాక్షరములు. అడ్డవరుసలన్నియు అభ్యంతరప్రయత్నముచేత ఏర్పడిన వర్ణవిభాగములు. ఈ విభాగములనుబట్టి ఏయే అక్షరములకు ఏయే అక్షరములతో లక్షణసామ్యము గలదో విచారింతము. అట్టి సామ్యముగల అక్షరములు సవర్ణములు అని చెప్పబడును.

ఈ సవర్ణ శబ్దనిర్వచనమును గూర్చి శాస్త్రములలో పెద్ద చర్చ జరిగినది. 'సమాన స్థానకరణాస్యప్రయత్నః సవర్ణః' అని ఒక నిర్వచనము కలదు. ఏ అక్షరములకు ఉత్పత్తిస్థానమున్నూ, కరణమున్నూ, ముఖమండలమునందలి స్పర్శాది ప్రయత్నమున్నూ (అభ్యంతర ప్రయత్నము) సమానముగా ఉండునో అవి సవర్ణములని పైసూత్రమునకు అర్థము. దీనిని "తుల్యాస్యప్రయత్నమ్ సవర్ణమ్" అని పాణిని ఇంకొకవిధముగా సూత్రించెను, తుల్యమైన ఆస్యమున్నూ (ఆస్యమునందలి ఉత్పత్తిస్థానము) స్పర్శాదిప్రయత్నమున్నూ (అభ్యంతరప్రయత్నము) కల అక్షరములే సవర్ణములని దీని తాత్పర్యము. ఈ నిర్వచనమునుబట్టి ఒక్క అచ్చులలో హ్రస్వ, దీర్ఘ, ప్లుత, అనునాసిక, అననునాసికాది 18 లేక 12 భేదములకు మాత్రమే సవర్ణత్వముండును.

అందులోపైతము అనునాసిక అననునాసిక భేదము, సంపూర్ణ సవర్ణత్వమునకు కొంచెపాటి ఉపహతిని కల్గించును.

'ఋ ఌ' లకు సవర్ణత్వము కల్పింపబడ్డది. అది వేరువిషయము.

ఇక హల్లులలో సావర్ణ్యమును గురించి :—

స్పర్శలు :- స్పర్శలలో ఏవర్గమున కావర్గము ప్రత్యేకస్థానము గలది. అందులోని వర్ణములైదున్నూ ఏకస్థానజన్యములే కనుకనూ, వాటికి స్పర్శ అనెడి అభ్యంతరప్రయత్నము సమానమే కనుకనూ అవి సవర్ణములేనా అనెడి ప్రశ్నను విచారింతము.

ఈ వర్గాక్షరములకు ఆభ్యంతర ప్రయత్నసమానత్వ మున్నను ఒండొంటికి బాహ్యప్రయత్నములో కొంత భేదము గలదు. ఎట్లనగా క ఖ లు రెండును కంఠ్యములే, శ్వాసాక్షరములే, స్పర్శలే. ఐనను మొదటిది అల్పప్రాణము, రెండవది మహాప్రాణముఅగుటచేత వాటికి సంపూర్ణ సావర్ణ్యము లేదు. అట్లే గ ఘ లున్నూ. ఈ రెండును కంఠ్యములు, స్పర్శలు, నాదాక్షరములు. ఐనను ఒకటి అల్పప్రాణము, రెండవది మహాప్రాణము. కావున వాటికి సంపూర్ణ సావర్ణ్యములేదు. గ, జ—ఈ రెండు అల్పప్రాణములేకాని ఒకటి అననునాసికము మరొకటి అనునాసికము. కావున వీటికి సంపూర్ణసావర్ణ్యము లేదు. ఇట్లే ఐదువర్గములలోని అక్షరములకు కొంచెపాటి భేదము ఉండును.

ఐనను ఒక్కొక్కయెడ క, గ లు; చ, జ లు; ట, డ లు; త, ద లు; ప, బ లు ఒకదానికి బదులింకొకటి వచ్చుటయు గలదు. అవి పరస్పరము మారుట సంపూర్ణ సావర్ణ్యముకాదు. ఇది రెండవరకపు సవర్ణత్వము (Second rate). మరిన్ని ఒకవర్గములోని అక్షరము ఇంకొకవర్గములోని తత్సమానాక్షరముగ మారుటయు గలదు. (క>చ; గ>జ; త>చ; త>ట;) శ ష స లు ఒండొంటికిన్నీ "హ, ఘ, ఝ, ఢ, ధ, భ"లు ఒండొంటికిన్నీ, అనునాసికములు ఒండొంటికిన్నీ వినిమయము కలదు. వీటికి ఉత్పత్తిస్థానమైనను సమముకాదు. ఐనప్పటికిని వీటిలో బాహ్యప్రయత్నసామ్యము ఉండుటబట్టి ఆ వి ని య మ ము జరుగుచుండును.

వర్గప్రథమాక్షరములు అల్పప్రాణశ్వాసాక్షరములు. ఈ శ్వాస వాటి బాహ్యప్రయత్నసామ్యము. కనుక వాటికి వినియము కల్గచుండును. వర్గతృతీయాక్షరములు అల్పప్రాణనాదాక్షరములు. ఈ నాదము వాటి బాహ్యప్రయత్నసామ్యము. అందుచే వాటికి వినిమయము కల్గు

చుండును. వర్గచతుర్థాక్షరములు మహాప్రాణనాదాక్షరములు. అందుచే వాటికి వినిమయము. వర్గపంచమాక్షరములు అల్పప్రాణనాదాక్షరములు, అనునాసికములు, అందుచే వాటికి వినిమయము. కావున ఉత్పత్తిస్థానమున్నూ, అభ్యంతరప్రయత్నమున్నూ ఒకటికాకపోయినను, బాహ్యప్రయత్నసామ్యము ఉండుటనుబట్టి ఒకదానికి బదులు మరొకటి వచ్చుచుండును. శ, స, ష, హ నాలుగు ఊష్మములేయైనను, వాటిలో 'హ' మహాప్రాణనాదాక్షరము. కనుక మహాప్రాణనాదాక్షరములైన వర్గచతుర్థాక్షరములుగా మారుచుండును. హ, ఊష్మమైనను, శ్వాసాక్షరములైన "శ ష స"లతో వినిమయము పొందదు. ఆ మూడును ఒకవర్గమయ్యెను.

ఉత్పత్తిస్థానము మారినను బాహ్యప్రయత్నమునుబట్టి వచ్చిన ఈ సమానత్వమును ఆంతరతమ్యమందురు.

సారాంశమేమనగా :

(1) ఉత్పత్తిస్థానము, బాహ్యాభ్యంతరప్రయత్నములు తుల్యము కాగలవి సంపూర్ణ సవర్ణములు.

(2) ఉత్పత్తిస్థానము, అభ్యంతర ప్రయత్నమున్నూ తుల్యము కాగలవి రెండవరకపు సవర్ణములు.

(3) ఒక్క బాహ్యప్రయత్నమే సమానముగాగలవి ఆంతరతమ్యములు.

ఈ మూడురకములలో ఏదోరకపు పొత్తు ఉన్నచో ఒక అక్షరమునకు బదులు ఆవశ్యకమైనపుడు వేరొక అక్షరము వచ్చును.

గుణము-వృద్ధి

ఈ సంజ్ఞలు అచ్చులలోనే కలవు.

గుణము :—అ, ఏ, ఓ-గుణాక్షరములు. గుణమనగా అక్షర పరిమాణములో పెంపు (Increase in quantity-a Multiple) పై మూడచ్చులలో

అ—హ్రస్వ అకారమునకు గుణము

ఏ—ఇ, ఈ లకు గుణము

ఓ—ఉ, ఊ లకు గుణము.

ఏ, ఓ లు సంధ్యక్షరములు కనుక వీటిలో ఏ, అకారమునకు ఇకారము చేరినపుడును, ఓ, అకారమునకు ఉకారము చేరినప్పుడును ఉత్పన్నమగును.

అ + ఇ = ఏ; అ + ఉ = ఓ.

అయితే ఈకలయిక గుణాక్షరము వచ్చినచోటులనెల్ల ఉండనక్కరలేదు. అట్లు ఉన్నప్పుడు పూర్వపరాక్షరములకు, గుణము ఏకాదేశమైనది అనుకోవలెను. అనగా రెండింటి స్థానమున గుణాక్షరము వచ్చినదని యర్థము.

అట్లుగాక ఇకారస్థానములో ఏ కాని, ఉకారస్థానములో ఓ కాని ఆదేశముగా వచ్చినపుడు, అకారపూర్వక ఇకార ఉకారములు ఉండనక్కరలేదు.

ఉదా॥ బుధ్— ఈ ధాతువునకు పరమయ్యే ప్రత్యయ స్వభావమునుబట్టి 'బోధ్' అవుతుంది. ఇక్కడ అ + ఉ-నిమిత్తములేదు. అట్లే 'నీ' ధాతువు 'నే' అవుతుంది. ఇక్కడ అ + ఇ నిమిత్తములేదు. అకారమునకు అకారమే గుణము అని చెప్పబడినను, ఉదాహరణములతో దానిని నిరూపించుట పొసగదు.

కాని ఋకారమునకు 'అర్' గుణాక్షరము. ఇందులో ప్రథమాంశమగు అ, ఋ కార స్థానములో వచ్చిన గుణము. అది రేఫ పరముగా వచ్చినది.

ఋ కారమునకు వ్యాకరణకార్యవశమున అకార ఇకార ఉకారములు వచ్చుననియు అవి రేఫ పరముగా ఉండుననియు శాస్త్రనిర్దేశము కలదు. ఉదా :-

కృ > కర్ > కరోతి (చేయును)
కౄ > కిర్ > కిరతి (వెదజల్లును)
పౄ > పూర్ > పూరయతి (పూరించును).

ఈ మూడింటిలో ఋకారమునకు అర్, ఇర్, ఊర్ (రేఫపరముగానున్న అ, ఇ, ఊ లు) క్రమముగా ఆదేశమైనవి. వీటితో రేఫపరముగా ఉన్న అకారమే ఋకారమునకు గుణము.

ఇట్లే ఌకారమునకు అల్ గుణము.

ఉదా॥ క్లృప్ > కల్పతే.

కావున: 'ఇ, ఉ, ఋ, ఌ'కు క్రమముగా
'ఏ, ఓ, అర్, అల్' గుణములు.

వృద్ధి :— ఆ, ఐ, ఔ లు వృద్ధిసంజ్ఞకలవి. అవి అ, ఇ, ఉ లకు వృద్ధులు. 'ఋ ఌ'కు, ఆర్, ఆల్ వృద్ధులు.

కావున అ ఇ ఉ ఋ ఌకు, ఆ ఐ ఔ ఆర్ ఆల్ వృద్ధియక్షరములు. వృద్ధియనగా అక్షరపరిమాణములో గుణముకంటె మరికొంత పెంపు. (Further increase in quantity).

ఆకారమునకు గుణాక్షరములు పరమైనపుడు వృద్ధియక్షరములు పుట్టును. గుణములకువలెనే, వీటికివి సర్వత్ర అట్టి సంధిరూపనిమిత్తము అవసరము లేదు.

ఉదా॥ తడ్ > తాడ్ > తాడయతి (కొట్టుచున్నాడు)
నీ > నై > నినాయ (గడపెను)
స్తు > స్తౌ > స్తౌతి (స్తోత్రముచేయుచున్నాడు)
కృ > కార్ > కారయతి (చేయించుచున్నాడు)

అకారాది సమాచ్చులు (అ, ఇ, ఉ, ఋ, ఌ) వ్యాకరణకార్య వశమున గుణములుగా, వృద్ధులుగా మారునటువంటి ఈ అక్షరపరిమాణాధిక్యమునకు భాషాతత్వశాస్త్రమున (Ablaut) అని పేరు.

దాని క్రమపరిణతి ఈ క్రిందివిధముగా నుండును.

	సమాచ్చు	గుణము	వృద్ధి
1)	అ	అ	ఆ
ఉదా॥	తడ్	లేదు	తాడ్ (తాడయతి)
2)	ఇ ఈ	ఏ	ఐ
ఉదా॥	నీ (నీత)	నే (నేతుం)	నై (నినాయ)
3)	ఉ ఊ	ఓ	ఔ
ఉదా॥	స్తు (స్తుత)	స్తో (స్తోతుం)	స్తౌతి
4)	ఋ	అర్	ఆర్
ఉదా॥	కృ (కృత)	కర్ (కర్తుం)	కార్ (కారయతి)
5)	ఌ	అల్	ఆల్
ఉదా॥	కౢప్ (కౢప్త)	కల్ప్ (కల్పతే)	కాల్ప్ (కాల్పనిక)

సమచరాచ్చులు (ఇక్) బలపడినప్పుడు గుణవృద్ధులుగాను అంతస్థములుగాను మారును. గుణవృద్ధులున్ను, అంతస్థములున్ను బలహీనములైనప్పుడు సమచరాచ్చులగును. ఈమార్పులు పరస్పర విపరీత కార్యములు.

సంధి

రెండు పదములయొక్క అవ్యవహితమైన యుచ్చారణవలన, పూర్వపదముయొక్క చివరి యక్షరమునకును, ఉత్తరపదముయొక్క ప్రథమాక్షరమునకును, అత్యంత సన్నికర్షమేర్పడును (Contact). దానినే

'సంహిత' యనియు, 'సంధి' యనియు అందురు. 'సంహిత', సంధి' యను రెండు శబ్దములును ఏకధాతువునుండి పుట్టినవే (సమ్ + ధా).

అట్టి సన్నికర్షము కల్గినప్పుడు, ఆ రెండక్షరములలో ఒకదానికి గాని, రెండింటికిగాని వచ్చెడి మార్పులకు సంధికార్యములని పేరు. ఆ మార్పులలో, రెండక్షరముల స్థానమునగాని, ఒకదాని స్థానమునగాని, వేరొక అక్షరము వచ్చుటకు "ఆదేశ" మనియు, క్రొత్తగా వేరొకయక్షరము వాటికి చేర్చుటకు "ఆగమ"మనియు, ఒకటి కానరాకపోవుటకు "లోప" మనియు పేర్లు. పూర్వాక్షరము లోపించి పరాక్షరము నిలిచి యున్నచో దానికి "పరరూపసంధి"యనియు, పరాక్షరము లోపించి, పూర్వాక్షరము నిలిచియున్నచో, దానికి "పూర్వరూపసంధి"యనియు, లోపసంధిలో మరిరెండు భేదములు. ఇక్కడ లోపించుట యనగా ఆ యక్షరము, మిగిలినదానిలో లీనమైనదని తాత్పర్యము. భాషాతత్వశాస్త్రములో ఈకార్యమునకు 'సమీకరణము' (Assimilation) అని పేరు. అట్టిలోపము, సమీకరణము లేకుండగూడ రావచ్చును. ఉదా॥

"రామః + ఇచ్ఛతి > రామ ఇచ్ఛతి".

ఇచట విసర్గ లోపించుట సమీకరణముకాదు.

పైవన్నియు సంధికార్యములందురు. ఆ కార్యములకు సంబంధించిన సూత్రములను సంధికార్యసూత్రములు అనుటకు బదులు సంధి సూత్రము లనుచున్నాము. పదములయొక్క అవ్యవహితోచ్చారణమనగా సంధానముఃపొందగల పదములయొక్క ఏకప్రాణయోగము అని తాత్పర్యము (In one breath).

ఉదా॥ "రామః చరతి" ఈ రెండుశబ్దములు ఏకప్రాణయోగము లేకుండ ఉచ్చరింపబడినపుడు, "రామః" "చరతి" అని విడిగా ఉచ్చరింపబడును. అప్పుడు సంహిత లేదు. ఏకప్రాణయోగ మున్నప్పుడు

"రామః"లో చివరి విసర్గకు, "చరతి"లో మొదటి చకారమునకు సన్నికర్షము కల్గగా "రామశ్చరతి" యగును. ఆ రెండక్షరముల కలయిక వల్లకల్గిన మార్పు సంధికార్యము.

పదములు వ్యవహితముగా ఉచ్చరింపబడవచ్చునా? అన్నచో సమాధాన మిది :—

1. ఒక వాక్యమునందలి భిన్న పదములు, మన యిచ్ఛనుబట్టి విడివిడిగానే ఉచ్చరింపబడవచ్చును. ఉదా॥ అహం అగచ్ఛామి ఇతి స ఉవాచ. (నేను వచ్చుచున్నాను అని అతడు చెప్పెను). కాని ఈ పొడి మాటలు బాగుండవు. ఎక్కడనో దీర్ఘ వాక్యాంతమున తప్ప, తక్కిన చోట్ల సంధి జరుగుచునేయుండును.

2. సమాసమునందలి పదములను విడిగా ఉచ్చరింపరాదు. ఉదా॥ మిత్రామిత్రోదాసీనాః (మిత్రులు అమిత్రులు తటస్థులు). ఈ సమాసమునందలి పదములను మిత్ర, అమిత్ర, ఉదాసీనాః అని విడివిడిగా పలుకరాదు.

3. ఒక ప్రకృతికి ప్రత్యయమును చేర్చి, పదనిష్పత్తి చేయునపుడుగాని, ఒకధాతువుకు మొదట ఉపసర్గను చేర్చునపుడుగాని, సంధి కార్యము జరిగితీరవలెను.

ఉదా॥ 1) శంభు + ఓస్ (ఇచట శంభు ప్రకృతి, ఓస్ షష్ఠీ విభక్తి ద్వివచనప్రత్యయము). వీటిని విడిగా అనరాదు. శంభ్వోః అని సంధిచేయవలెను.

2) అభి + ఆగచ్ఛతి—ఇందు 'అభి' ఉపసర్గ. ఆగచ్ఛతి అనేది క్రియ. ఈరెండింటిని కలిపి అభ్యాగచ్ఛతి (ఎదురుగా వచ్చుచున్నాడు) అని అనవలెను.

ఈ నియమములనుబట్టి పదమధ్యమునందు రెండచ్చులు విడిగా ఉండవు. తితఉ (జల్లెడ) అనే ఒక్కపదమే ఈభాషలో అట్టిదికలదు. అది ఏకైకాపవాదము.

ఇదికాక, రెండు భిన్నపదములకు సంధి చేయదలచినను చేయరాని స్థలములు ఆరున్నవి. నామవాచకములుగాని, క్రియాపదములుగాని, ఈ, ఊ, ఏ అను అచ్చులతో అంతమగు ద్వివచనరూపములకు అచ్చు పరమైనప్పుడు సంధి రాదు. ఈమూడు అచ్చులకు అస్థలమున ప్రగృహ్యమని పేరు. ప్రగృహ్యమనగా, ముందువచ్చు అచ్చుతోకలిసిపోకుండ నిగ్రహింపబడదగినది అని అర్థము. ఇవి మూడు. నాల్గవది, ప్లుతోచ్చారణగల అచ్చునకు అచ్చు పరమైనచో సంధిరాదు. ఐదవది-ద్వివచనము కాకపోయినను 'అదస్' అను సర్వనామశబ్దముయొక్క విభక్త్యంతరూపములలో మకారముమీద వచ్చెడి ఈ, ఊ అచ్చులకు, అచ్చుపరమైన సంధి రాదు. ఆరవది సంతాపార్థక, సంతోషార్థక, ఆశ్చర్యార్థక అవ్యయముల చివరి అచ్చునకు అచ్చుపరమైనవుడు సంధిచేయరు.

పై ఆరింటికి క్రమముగా ఉదాహరణములు :—

(1) హరీ + ఏతే > హరీ ఏతే (వీరిద్దరు హరులు) ఇట 'హరీ' అనునది 'హరి' శబ్దమునకు ప్రథమాద్వివచనము.

(2) శంభూ + ఇమౌ > శంభూ ఇమౌ (వీరిద్దరు శంభులు) ('శంభూ' అనునది 'శంభు' శబ్దమునకు ద్వివచనము).

(3) గంగా యమునే + అమూ > గంగాయమునే అమూ (ఈ రెండును గంగాయమునలు)-ఇది ద్వంద్వసమాసము.

(4) హేకృష్ణ3 + అవ > హేకృష్ణ3 అవ (ఓకృష్ణా! రక్షింపుము) (కృష్ణశబ్దముమీదవేసిన '3' అంకెగుర్తు ప్లుతమును సూచించును).

(5) అమీ + ఈశాః > అమీ ఈశాః (వీరు ఈశులు).

(6) ఉదా॥ అహో! అనుచితమిదం (అహో! ఇది ఉచితము కాదు).

అయే! ఇహాసి (అరే. ఇక్కడ ఉన్నావా?)

పై ఆరుచోట్ల సంధి లేకపోవుటను, ప్రకృతిభావము అని అందురు. (మార్పు లేకపోవుట).

సంధి ప్రధానముగా పదాంతసంధి (External Sandhi), పదమధ్యసంధి (Internal Sandhi) అని రెండు భాగములు.

పదాంతసంధి :- ఒక ప్రాతిపదికముగాని (నామవాచకమునకు మూలము), ఒకధాతువుగాని (క్రియకుమూలము) నామముగా, క్రియగా సిద్ధరూపము పొందినపుడు, అది పదమనిపించుకొనును. అట్టి పదమునకు వేరొకపదముగాని ప్రత్యయముగాని పరమైనపుడు కలుగు మార్పునకు పదాంతసంధి అనిపేరు.

పదమధ్యసంధి:- ప్రాతిపదికకు నామవిభక్తులను, ధాతువులకు క్రియావిభక్తులనుచేర్చి, పదము నిష్పన్నముచేయునప్పుడును, ధాతువునకుముందు ఉపసర్గ చేరునప్పుడును, ధాతువునకు 'కృత్' ప్రత్యయములుచేర్చి కృదంతములు నిష్పన్నము చేయునప్పుడును, కృదంతముల నుండి తద్ధితాంతములను నిష్పన్నముచేయునప్పుడును కలుగు అక్షరముల యొక్క మార్పునకు పదమధ్యసంధి అని పేరు.

ఇక సంధికార్యములు జరుగదగిన సందర్భములను మూడువర్గములుగా పేర్కొనవచ్చును.

(i) అచ్‌సంధి:—అచ్చునకు అచ్చుపరమగుట దీనికి నిమిత్తము. ఇందు పదమధ్యసంధి, పదాంతసంధి రెండును కలవు. కాని ఒకచో వర్తించి, వేరొకచో వర్తింపని సూత్రములు చాల స్వల్పము. అనగా

అచ్ సంధిలో పదమధ్యపదాంతసంధులకువిస్తార భేదములేదు. భేదముకల చోట్లు ప్రసక్తమైనపుడు నిరూపింపబడును.

(ii) హల్‌సంధి:— ఇచ్చట (a) హల్లునకు హల్లుగాని, అచ్చుగాని పరమగుట (b) అచ్చునకు హల్లు పరమగుట అను రెండు విధానములు కలవు. దీనిలో పదాంతపదమధ్యసంధికార్యములకు కొంత ఎక్కువ భేదము కలదు.

(iii) విసర్గసంధి :— ఇందు పదాంతవిసర్గకు అచ్చుగాని, హల్లుగాని పరమగు రెండువిధానములు గలవు. పదాదిని విసర్గ ఉండదు కనుక విసర్గకు విసర్గపరమగు స్థితి యేర్పడదు.

I. అచ్‌సంధి అయిదు విధములు.

(I) సవర్ణదీర్ఘసంధి (II) గుణసంధి (III) వృద్ధిసంధి (IV) యణాదేశసంధి (V) అయవాదేశసంధి.

(I) సవర్ణదీర్ఘసంధి:-సమాచ్చులకు(హ్రస్వములుగాని దీర్ఘములుగాని) సమాచ్చులు (హ్రస్వములుగాని దీర్ఘములుగాని) పరమైనపుడు, దీర్ఘసమాచ్చులు ఏకాదేశమగును (రెండింటిస్థానమున వచ్చును).

దైత్య + అరిః = దైత్యారిః

రమా + అధీశః > రమాధీశః

హరి + ఇంద్రః > హరీంద్రః

గౌరీ + ఈశః > గౌరీశః

భాను + ఉదయః > భానూదయః

చమూ + ఊర్జః > చమూర్జః (సేనయొక్క శక్తి)

పితృ + ఋణమ్ > పితౄణమ్

హోతృ + ౠకారః > హోతౄకారః (హోతయొక్క ౠకారము)

N.B. వీటిలో చివరిది ఒక కృతకపదము. ఉదాహరణార్థము కల్పింపబడినది. ఋ, ఌ సవర్ణములు గనుకను, దీర్ఘ ఌకారము లేదు గనుకను, ఋఌ ల స్థానమున 'ఋ' ఏకాదేశమైనది.

'ౠ' అంతమందుగలశబ్దములు లేవుగనుక ఆ యుదాహరణము ఇవ్వలేదు.

సవర్ణదీర్ఘమునకు అపవాదము :—

హ్రస్వ ఋకారమునకు హ్రస్వఋకారము పరమైనపుడు దీర్ఘము ఏకాదేశమగుటకాక రెండింటి స్థానమున హ్రస్వఋకారము రావచ్చును. లేదా ప్రకృతిభావమే ఉండవచ్చును.

ఉదా॥ పితృ + ఋణమ్ > పితౄణమ్, పితృణమ్, పితృఋణమ్

(II) గుణసంధి:-సమస్థిరాచ్చులకు (అ, ఆలకు) సమచరాచ్చులు (ఇ, ఉ, ఋ, ఌ) పరమైనపుడు వీటి గుణాక్షరములు ఏకాదేశమగును.

ఉప + ఇంద్రః > ఉపేంద్రః

హిత + ఉపదేశః > హితోపదేశః

గంగా + ఉదకమ్ > గంగోదకమ్

మహా + ఋషిః > మహర్షిః

తవ + ఌకారః > తవల్కారః

(ఇదికూడ ఉదాహరణార్థము కల్పింపబడిన కృతకశబ్దము)

(III) వృద్ధిసంధి :-(a) సమస్థిరాచ్చులకు (అ, ఆలకు) గుణాక్షరములు (Syllables) పరమైనప్పుడు (ఏ, ఓ, అర్, అల్) రెంటి స్థానమున వృద్ధి-అక్షరములు ఏకాదేశమగును. (ఐ, ఔ, ఆర్, ఆల్).

ఆత్మ + ఏకత్వమ్ > ఆత్మైకత్వమ్

ప్రథమా + ఏకవచనమ్ > ప్రథమైకవచనమ్

గృహ + ఓషధిః > గృహౌషధిః
దేవతా + అర్చనం > దేవతార్చనం

N.B. ఇక్కడ అర్చన శబ్దము 'ఋచ్' మీద గుణవశమున వచ్చినది. అయినా 'దేవతార్చనం' శబ్దమున సవర్ణదీర్ఘసంధియే వచ్చిన దని చెప్పుకోవచ్చును.

(b) స్థిరాచ్చులకు వృద్ధులు పరమైనపుడు వృద్ధులే ఏకాదేశ మగును.

ఆత్మ + ఐక్యమ్ > ఆత్మైక్యమ్
భవ + ఔషధమ్ > భవౌషధమ్
సప్త + ఆర్షేయమ్ > సప్తార్షేయమ్ (సప్తప్రవర ఋషులుగల గోత్రము)

అ, ఆలకు ఆర్, అల్' పరమైనప్పుడువలె 'ఆర్, ఆల్' పరమైనపుడుకూడ సవర్ణదీర్ఘసంధివలన వచ్చెడి రూపములే వచ్చును.

'ఐ, ఔ'ల కంటె మాత్రాధిక్యముగల అచ్చులు లేవుకనుక అవి అ, ఆలకు పరమైనప్పుడు, అవియే ఏకాదేశమగును. అనగా ''అ, ఆ''లు ''ఐ, ఔ''లలో లీనమై పరరూపము మిగులును. ఇది సమీకరణము.

పై గుణవృద్ధిసూత్రములకు అపవాదములు :—

(1) 'ప్ర' అను ఉపసర్గకు ఊహ, ఊఢ, ఊఢి అను శబ్దములు పరమగుచో గుణమునకు బదులు వృద్ధి వచ్చును.

ప్ర + ఊహః > ప్రౌహః (ముఖ్యాలోచన)
ప్ర + ఊఢః > ప్రౌఢః
ప్ర + ఊఢిః > ప్రౌఢిః

(ఊఢ, ఊఢి అనునవి 'వహ్' ధాతుజన్యములు. మొదటిది విశేషణము, రెండవది భావార్థక విశేష్యము).

(2) అక్షశబ్దమునకు ఊహినీశబ్దము పరమైనచో గుణమునకు బదులు వృద్ధి వచ్చును.

అక్ష + ఊహినీ > అక్షౌహిణీ

N.B. ఆంధ్రభారతమున అక్షోహిణీ అను గుణము వచ్చిన రూపముకూడ కలదు.

(3) స్వశబ్దమునకు (Self) 'ఈర', 'ఈరిన్' అను శబ్దములు పరమైనప్పుడు గుణమునకు బదులు వృద్ధి వచ్చును.

స్వ + ఈర > స్వైర

స్వ + ఈరిన్ > స్వైరిన్

ఇది పుంలింగములో స్వైరీ అని, స్త్రీలింగములో స్వైరిణీ అనియు అగును. ఈర, ఈరిన్ అను పదములు ఈర్ (సంచరించు) అను ధాతువునుండి పుట్టినవి).

(4) అకారమునకు ఓతు (పిల్లి), ఓష్ఠ శబ్దములు సమాసములో పరమైనచో వృద్ధికి బదులు గుణముకూడ రావచ్చును (వైకల్పికము).

స్థూల + ఓతుః > స్థూలౌతుః, స్థూలోతుః

బింబ + ఓష్ఠః > బింబౌష్ఠః, బింబోష్ఠః

సమాసము కానప్పుడు వృద్ధియే వచ్చును.

తవ + ఓతుః > తవౌతుః (నీపిల్లి)

మమ + ఓష్ఠః > మమౌష్ఠః (నాపెదవి)

(5) అకారమునకు ఓం (ప్రణవాక్షరము) పరమైనపుడు వృద్ధి రాదు. పూర్వ అకారములోపించి పరరూపమునిలుచును (Assimilation)

ఉదా॥ శివాయ + ఓంనమః > శివాయ్ + ఓంనమః > శివాయోంనమః

(IV) యణాదేశసంధి :- అసవర్ణ అచ్చుపరమైన సమచరాచ్చుల (ఇ, ఉ, ఋ, ఌ) స్థానమున క్రమముగా అంతస్థములు (య, వ, ర, ల) వచ్చును.

హరి + అర్చనం > హర్ + ఇ + అర్చనం > హర్ + య్ + అర్చనం > హర్యర్చనం

కవి + ఆరాధనమ్ > కవ్యారాధనమ్

సుధి + ఉపాస్యః > సుధ్యుపాస్యః

అతి + ఊర్ధ్వమ్ > అత్యూర్ధ్వమ్

మతి + ఋద్ధిః > మత్యృద్ధిః

అపి + ఏవమ్ > అప్యేవమ్

హరి + ఐశ్వర్యమ్ > హర్యైశ్వర్యమ్

దధి + ఓదనమ్ > దధ్యోదనమ్

బుద్ధి + ఔజ్వల్యమ్ > బుద్ధ్యౌజ్వల్యమ్

గురు + అనుగ్రహః > గుర్వనుగ్రహః

పితృ + అంశః > పిత్రంశః

ఌ + ఆకృతిః > లాకృతిః

(V) అయవాదేశసంధి :- సంధ్యచ్చులకు ఏ అచ్చు పరమైనను (సవర్ణములైనను, అసవర్ణములైనను) క్రమముగా అయ్, అవ్, ఆయ్, ఆవ్ అనునవి ఆదేశముగ వచ్చును.

హరే + అగచ్ఛ > హరయ్ + అగచ్ఛ > హరయాగచ్ఛ

హరే + ఇహ > హరయిహ

హరే + ఉత్తిష్ఠ > హరయుత్తిష్ఠ

హరే + ఏహి > హరయేహి (హరీ, రమ్ము)

శంభో + అగచ్ఛ > శంభవాగచ్ఛ

శ్రియై+ఉద్యతః>శ్రియాయుద్యతః(సంపదకైయత్నించువాడు)
గురౌ + ఉత్కః>గురావుత్కః
నై + అకః>నాయకః
పౌ + అకః>పావకః

(ఈ చివరి రెండును పద మధ్యసంధులు. ఇట చేర్చిన 'అక' అనునది కర్త్రర్థక ప్రత్యయము).

పైసూత్రమునకు అపవాదములు :—

(1) పదాంతమందలి ఏ, ఓ లకు పరమైన అత్ (హ్రస్వ అకారము) లోపించి పూర్వరూపమే మిగులును. (Assimilation).

హరే + అవ>హరేఽవ
విష్ణో + అవ>విష్ణోఽవ
వందే + అహం>వందేఽహం

ఈలోపము పదమధ్యసంధిలోకూడ ఒకచోట వచ్చును. (హరి, శంభుశబ్దముల సుబంతప్రక్రియ చూడుము).

(2) గోశబ్దమునకు 'అ' పరమైనప్పుడు (గో + అ) లోపము వైకల్పికము. లోపింపనపుడు ప్రకృతిభావము, లేదా 'అవ' ఆదేశము ఉండును.

గో + అగ్రమ్>గోఽఅగ్రమ్ (సమీకరణము)
గోఅగ్రమ్ (ప్రకృతిభావము)
గవాగ్రమ్ (అవాదేశము)

ఈ ఆదేశము అక్షి, ఇంద్రశబ్దములు పరమైనపుడు నిత్యము.

గో + అక్షి>గవాక్షః (సమాసాంతవిధివల్ల అకారాంతమైనది).
గో + ఇంద్రః>గవేంద్రః

(3) పదాంతమందు వచ్చెడి 'అయ్, అవ్, ఆయ్, ఆవ్'ల తుది "య వ" లకు మతాంతరమున లోపము వచ్చును.

హరే + అగచ్ఛ > హరఅగచ్ఛ

శ్రియై + ఉద్యతః > శ్రియాఉద్యతః

N.B:- [illegible] లోపము చెవిని బాధింపనప్పుడే చేయుదురుగాని బాధించిన చేయరు.

రామలక్ష్మణౌ + అపి > రామలక్ష్మణావపి

తౌ + అపి > తావపి

వీటిని రామలక్ష్మణాఅపి; తాఅపి, అని అనరు.

అక్షరలోపమువలన సమీపించిన అచ్చునకు సంధి రాదు.

హల్సంధి

I. పదాంత హల్సంధి :—

పదమనగా విభక్త్యంతమైన శబ్దము. అట్టిపదము నామవాచకము గాని, క్రియగాని కావచ్చును. విభక్త్యంతములుగాని శబ్దములు పదములు కావు.

కొన్ని పదములకు విభక్తులు కానరావు. అట్టివాటికి విభక్తులు వచ్చి లోపించినవని అనుకొనవలెను.

విభక్త్యంతములు కాకపోయినను ఈ క్రిందిస్థలములలో శబ్దమునకు పదత్వము కలదు.

(1) ప్రథమేతర విభక్తులలో హల్ ప్రత్యయములు పరమగునప్పటి ప్రాతిపదికయొక్క రూపము పదసంజ్ఞ కలది.

(2) సమాసములలో పూర్వపదముగా ఉండు ప్రాతిపదిక రూపమునకు పదసంజ్ఞ కలదు.

(3) తద్ధితప్రత్యయములలో 'య' తప్ప తక్కిన హల్ ప్రత్యయములు పరమగునప్పటి ప్రాతిపదిక రూపమునకు పదసంజ్ఞ కలదు.

ఉదా॥ రామః — ఇది విభక్త్యంతమైనపదము.

రాజభ్యామ్ — ఇచట 'భ్యామ్'కు ముందుగల 'రాజ' అనునది పదము.

రాజభక్తిః — ఈసమాసములోని పూర్వపదమైన 'రాజ' అనునది పదము.

రాజకమ్ — ఈ తద్ధితాంతములో 'రాజ' పదము.

రాజన్య (రాజన్ + య) — ఇచట "రాజన్" పదముకాదు-య ప్రత్యయమువల్ల.

విసర్గతో కలుపుకొని హల్లులు 34 అని పూర్వము చెప్పబడినది. ఈ 34 లో విసర్గకు సంబంధించిన సంధినిగూర్చి ముందు చెప్పబడును. తక్కిన 33 హల్లులలో పదాంతమందు "క ట త ప జ ణ న మ" అను హల్లులుమాత్రమే ఉండును. వీటిలో మూర్ధన్యమైన ణ కారముకూడ పదాంతమందువచ్చు 'సుగణ్' (మంచిలెక్కవాడు) అను ఒక పదము కలదు. అది సంధికార్యముకొఱకు కల్పింపబడినదేకాని సహజమైనది కాదు. పోనీ దానినికూడ అంగీకరించినచో పదాంతమందు 8 హల్లులు మాత్రమే ఉండును. ఈ 8 లో 'క ట త ప' అనునవి అననునాసికములు. 'జ ణ న మ' అనునవి అనునాసికములు. మరియు మొదటి నాలుగును శ్వాసాక్షరములు. రెండవ నాలుగును నాదాక్షరములు.

ఈ 8 హల్లులుమాత్రమే పదాంతమందుండుటకు కారణమిది:— పదాంతమందు స్పర్శలలో అల్పప్రాణాక్షరములు మాత్రమే ఉండవలెను. అవి వర్గ, ప్రథమ, తృతీయ, పంచమాక్షరములు. వీటిలో ప్రథమాక్షరములైన క, చ, ట, త, ప లకు తృతీయములైన గ జ డ ద బ లు వైకల్పిక

ముగా పదాంతమందు ఉండునని చెప్పుదురు. కాని దానివలనవచ్చు ప్రత్యేక ప్రయోజనమేమియు లేదు. అది సుబంతప్రక్రియలో విదితమగును.

వర్గప్రథమాక్షరము లైదింటిలో పదాంతమందు చ కారము, క కారముగా మారును. పదాంతమందు చ కారము ఝల్ ప్రత్యాహార ములోని ఏ అక్షరము పరమైనను క కారమగును. ప్రథమా ఏకవచన ప్రత్యయము 'స్' ఆ ప్రత్యాహారములోనిది కనుక 'చ', 'క' గా మారును. (వాచ్ + స్ > వాక్ + స్).

కావున క, ట, త, ప లు నాలుగుమాత్రమే మిగులును.

వర్గపంచమములగు అనునాసికములలో తాలవ్యానునాసికము పదాంతమందుండదు.

పైన చెప్పిన ప్రకారము తక్కిన నాలుగు మాత్రమే ఉండును.

అంతస్థములలో 'య ల వ'లు పదాంతమందు ఉండవు.

రేఫ విసర్గగా మారును.

ఊష్మములలో 'స' రేఫవలెనే విసర్గగామారును. అందుచేతనే పదాంతమందలి విసర్గ రేఫ స్థానీయమో సకారస్థానీయమో అయి ఉండు నని పూర్వము చెప్పబడినది.

'శ' కొన్నిచోట్ల 'క' గా మారును. కొన్నిచోట్ల 'ష'గా మారి 'ట' గా మారును.

'ష' 'ట' గా మారును.

'హ' ఆంతరతమ్యమువలన 'ఘ, ఢ, ధ' లుగా మారును. అవి పదాంతమందు 'క, ట, త' లుగా నిలుచును.

కాబట్టి ఈ మార్పులవల్ల ‘క, ట, త, ప’ అను 4 శ్వాసాక్షరములును, ‘ఙ, ణ, న, మ’ అను 4 అనునాసిక నాదాక్షరములును, ఒక విసర్గయు పదాంతమందు ఉండును. *

ఈ తొమ్మిది హల్లులకు హల్లుగాని, అచ్చుగాని పరమగునపుడు జరుగు కార్యములకే ముఖ్యముగా పదాంతహల్సంధి కార్యములని పేరు. వీటిలో పదాంతమందలి విసర్గనుగురించి విసర్గసంధిలో రాబోవు ప్రకరణమున చెప్పబడును. మిగిలిన 8 అక్షరములకు అచ్చుగాని, హల్లుగాని పరమైనపుడు జరుగు కార్యములు ఈ ప్రకరణమున చెప్పబడును.

హల్సంధిలో పదాంతమందుగాని, పద మధ్యమందుగాని ఒక హల్లునకు ఇంకొకహల్లు పరమగునపుడు పూర్వాక్షరము పరాక్షరము యొక్క లక్షణము కలదిగా మారుట సాధారణ నియమము. దీనికి వశంగమసంధియని పేరు. (ఒక అక్షరము రెండవ అక్షరముయొక్క లక్షణమునకు వశమగుట — (To be influenced by).

ఎట్లనగా పూర్వాక్షరము, శ్వాసాక్షరమైయుండి దానికి నాదాక్షరము పరమైనచో మొదటిది నాదాక్షరమగును. పూర్వాక్షరము నాదాక్షరమైయుండి దానికి శ్వాసాక్షరము పరమైనచో మొదటిది శ్వాసాక్షరమగును.

హల్లునకు హల్లుగాని అచ్చుగాని పరమగుట:—

(1) ఈ పదాంతసంధిలో వచ్చు ఎనిమిది అక్షరములలో అనునాసికములు కాక తక్కిన నాలుగును శ్వాసాక్షరములే కనుక వాటికి నాదా

* వ్యాకరణ పరిభాషలో అచ్ + అన్త = అజన్త; మొదలగుచోట్ల పదాన్తమందు చ కారమున్నట్లు పొడగట్టును. కాని [redacted] పారిభాషికపదములను [redacted] శాస్త్రములో పరిగణింప రాదు. అవి కేవల సంజ్ఞలు.

క్షరములు పరమైనచో నాదాక్షరములుగా మారును. క, ట, త, ప> గ, డ, ద, బ. శ్వాసాక్షరములే పరమైనచో మారవు. మరి అచ్చుపరమై నపుడును సవర్ణనాదాక్షరములగును.

ఉదా॥ వాక్ + అర్థః > వాగర్థః
దిక్ + గజః > దిగ్గజః
వాక్ + కలహః > వాక్కలహః
రాట్ + జయః > రాడ్జయః
రాట్ + పట్టాభిషేకః > రాట్పట్టాభిషేకః
మరుత్ + ఆత్మజః > మరుదాత్మజః
ఇంద్రజిత్ + యుద్ధః > ఇంద్రజిద్యుద్ధః
మరుత్ + తనయః > మరుత్తనయః
అప్ + ఇష్టిః > అబిష్టిః
అప్ + లింగః > అబ్లింగః
అప్ + ప్రవాహః > అప్ప్రవాహః

(2) పర : నాదాక్షరములు అనునాసికములైనచో పూర్వాక్షరములు వైకల్పికముగ సవర్ణానునాసికములు (తద్వర్గీయ అనునాసికములు) అగును. కానప్పుడు పైన చెప్పిన ఉదాహరణములవలె అననునాసిక నాదాక్షరములగును. కాని 'ట' కారమునకు 'న' కారము పరమైనచో 'షట్ + నవతి' 'షణ్ణవతి' అను రూపమేకాని షడ్నవతి అను వికల్ప రూపములేదు. ట్లే షట్ + నగర్యః > షణ్ణగర్యః (షడ్నగర్యఃకాదు).

(3) ఆ పరమైన అనునాసికము ప్రత్యయాక్షరమైనచో పూర్వాక్షరమునకు అనునాసికత్వము నిత్యము.

దిక్ + నాగః > దిఙ్నాగః (లేక) దిగ్నాగః
షట్ + మాసాః > షణ్మాసాః (లేక) షడ్మాసాః

ఇంద్రజిత్ - మూర్చా > ఇంద్రజిన్మూర్చా (లేక) ఇంద్రజిద్మూర్చా

కకుప్ + నేతా > కకుమ్నేతా (లేక) కకుబ్నేతా (దిక్పతి)

ప్రత్యయ అనునాసికమునకు ఉదాహరణము :—

* ఈషత్ + మాత్రమ్ > ఈషణ్మాత్రమ్—దీనికి 'ఈషద్మాత్రమ్' అను రూపము లేదు.

చిత్ + మయః > చిన్మయః (చిద్మయః కాదు)

అప్ + మయః > అమ్మయః (అబ్మయః కాదు)

ఇందలి 'మాత్ర', 'మయ' అనునవి తద్ధిత ప్రయత్నములు.

N.B. పరమగు అనునాసికములని చెప్పుటయేగాని పరమగునవి న, మలు మాత్రమే. మిగిలిన 'ఙ, ఞ, ణ'లు పదాదిని ఉండవు.

4) అనునాసికములలో 'ఙ, ణ, న'లకు పూర్వమందు హ్రస్వాచ్చు ఉండి అచ్చుపరమైనయెడల ఆ అనునాసికములకు ద్విత్వము వచ్చును.

ప్రత్యఙ్ + ఆత్మా > ప్రత్యఙ్ఙాత్మా
సుగణ్ + ఈశః > సుగణ్ణీశః
భగవన్ + అవ > భగవన్నవ

N.B. 'ప్రత్యగాత్మా' అనే రూపము సమాసము.

ఇందు ణకారాంతమైన 'సుగణ్' అను శబ్దము కృతకమైనదని పూర్వమే చెప్పబడినది.

(5) అనునాసికములకు సజాతీయ శ్వాసాక్షరములు లేవు గనుక వాటికి శ్వాసాక్షరములు పరమైనయెడల ఏమార్పును రాదు.

---

* ఇచట ణత్వము వ్యాకరణశాస్త్ర సమ్మతము కాకపోయినా స్వరశాస్త్రసమ్మతమే.

ఉదా॥ భగవన్ + పాహి > భగవన్‌పాహి
రాజన్ + కురు > రాజన్‌కురు

(6) కాని వాటిలో నకారమునకు చ, ఛ, ట, ఠ, త, థ అను శ్వాసాక్షరములు పరమైనపుడు ఆ నకారము అనుస్వారముగామారి, దాని ప్రక్క ఒక విసర్గ ఆగమముగా వచ్చును. ఆ విసర్గ పరమైన అక్షరములనుబట్టి వాటికి సజాతీయమగు ఊష్మముగా మారును. అనగా ఆ విసర్గ 'చ ఛ' ముందు 'శ' గాను, 'ట ఠ' ముందు 'ష' గాను, 'త థ' ముందు 'స' గాను మారును.

ఉదా॥ గచ్ఛన్ + చకార > గచ్ఛంఃచకార + గచ్ఛంశ్చకార
(వెళ్ళుచూ చేసెను)
పాశాన్ + ఛినత్తి > పాశాంఃఛినత్తి > పాశాంశ్ఛినత్తి
(పాశములను త్రెంచుచున్నాడు)
పతన్ + టీకతే > పతంఃటీకతే > పతంష్టీకతే (పడుచూ వెళ్ళుచున్నాడు)

తాన్ + తాన్ > తాంఃతాన్ > తాంస్తాన్ (వారివి వారిని)
బిడాలాన్ + తాడయతి > బిడాలాంః తాడయతి > బిడాలాం స్తాడయతి (పిల్లులను కొట్టుచున్నాడు)

N.B. పైవాటిలో నకారాంతములైన 'అన్, ఆన్' అనే ప్రత్యయములు ప్రాచీనార్యభాషలో 'అన్స్', ఆన్స్' అనే సకారాంత ప్రత్యయాలనిన్ని, అవి ఇట్టిచోట్ల సంధివశమున పునర్దర్శన మిచ్చుచుండుననిన్ని భాషాశాస్త్ర సిద్ధాంతము.

(7) చ ఛ ట ఠ లకు సజాతీయములైన నాదాక్షరములగు "జ, ఝ, డ, ఢ"లు పదాంత నకారమునకు పరమైనపుడు అది క్రమముగా తాలవ్యానునాసికము మూర్ధన్యానునాసికము అగును. 'త, థ'లకు

సజాతీయ నాదాక్షరములగు 'ద ధ'లు పరమైనచో వాటి అనునాసికము నకారమే అగుటచే ఏమార్పున్ను రాదు.

శత్రూన్ + జయతి > శత్రూఞ్జయతి
శృణ్వన్ + ఝంకారమ్ > శృణ్వఞ్ఝంకారమ్
పతన్ + డయతే > పతణ్డయతే
పతన్ + ఢౌకతే > పతణ్ఢౌకతే

ఇక్కడ దంత్యానునాసికమైన 'న' తాలవ్యాక్షరముతోను, మూర్ధన్యాక్షరముతోను పొత్తుగూడినపుడు క్రమముగా తాలవ్యానునాసికముగా, మూర్ధన్యానునాసికముగా మారినది.

తవర్గమునకు చ వర్గముతోను, ట వర్గముతోను యోగము వచ్చినపుడు అది చవర్గముగా, టవర్గముగా మారుట అను విపులతర ప్రక్రియలో ఈ నకారమునకు వచ్చు మార్పు ఒక భాగము. (చూడు పదమధ్యసంధి)

(8) పదాంత మకారమునకు అంతస్థములు ఊష్మములు పరమైనపుడు విధిగా అనుస్వారమగును.

ఉదా॥ శీఘ్రమ్ + యాతి > శీఘ్రంయాతి
కరుణమ్ + రోదితి > కరుణంరోదితి
మధురమ్ + లపతి > మధురంలపతి
అహమ్ + వేద > అహంవేద
సుఖమ్ + శేతే > సుఖంశేతే
మందమ్ + ష్ఠీవతి > మందంష్ఠీవతి
మందమ్ + సరతి > మందంసరతి
మందం + హసతి > మందంహసతి

(9) స్పర్శాక్షరములు పరమైనపుడు అనుస్వారమగుట వైకల్పికము. అనుస్వారము కానపుడు పరమైన అక్షరమునకు సవర్ణమైన అనునాసికమగును

కిమ్ + కరోతి > కింకరోతి, కిఙ్కరోతి

శత్రుమ్ + జహి > శత్రుంజహి, శత్రుఞ్జహి

కిమ్ + ఫలమ్ > కింఫలమ్, కిమ్ఫలమ్

ధాన్యమ్ + మిమీతే > ధాన్యంమిమీతే > ధాన్యమ్మిమీతే.

కాని పైరూపములలో అనుస్వారరూపమే ఎక్కువ ప్రచారములో నున్నది. రెండవరూపమును పాటింపకపోయినను దోషములేదు.

(10) ప్రత్యేకించి, తకారమునకు చవర్గాక్షరము పరమైన ఆంతరతమ్యమువలన 'చ' అగును.

మరుత్ + చయః > మరుచ్‌చయః > మరుచ్చయః

తత్ + ఛత్రమ్ > తచ్‌ఛత్రమ్ > తచ్ఛత్రమ్

హనుమత్ + జయః > హనుమచ్‌జయః > హనుమజ్‌జయః > హనుమజ్జయః

మరుత్ + ఝుంకారః > మరుచ్‌ఝుంకారః > మరుజ్‌ఝుంకారః > మరుజ్ఝుంకారః

(11) తకారమునకు టవర్గాక్షరము పరమైన ఆంతరతమ్యము వలన 'ట' అగును.

ఉదా॥ తత్ + టీకా > తట్టీకా

తకారమునకు 'ల' పరమైన లకారమగును.

ఉదా॥ జగత్ + లీలా > జగల్లీలా

(12) పదాంతమందలి క, ట, త, ప లకు శవర్ణము పరమగుచో అది వైకల్పికముగా ఛకారమగును. కాని ఆ శవర ముమీద ఒక అచ్చుగాని, అంతస్థముగాని, అనునాసికముగాని, హకారముగాని ఉండవలెను.

వాక్ + శతమ్>వాక్ఛతమ్, వాక్శతమ్

షట్ + శతాని>షట్ఛతాని, షట్శతాని

తత్ + శ్లోకః>తచ్ఛ్లోకః, తత్శ్లోకః

(13) క, ట, త, పలకు 'హ' పరమగునపుడు ఆంతరతమ్యము వల్ల, వైకల్పికముగా తద్వర్గీయ మహాప్రాణ నాదాక్షరములగు ఘ, ఢ, ధ, భ లుగా మారును.

ఉదా॥ వాక్ + హరిః>వాగ్ + హరిః>వాగ్ఘరిః>వాగ్ఘరిః;
వాగ్హరిః

షట్ + హయాః>షడ్ + హయాః>షడ్ఢయాః>షడ్ఢయాః;
షడ్హయాః

తత్ + హితమ్>తద్ + హితమ్>తద్ధితమ్>తద్ధితమ్;
తద్హితమ్

జగత్ + హితమ్>జగద్ + హితమ్ > జగద్ధితమ్> జగద్ధితమ్; తద్హితమ్

అప్ + హవిః>అబ్ + హవిః > అబ్భవిః > అబ్భవిః;
అబ్హవిః

(జలరూప హవిస్సు)

B. అచ్చునకు హల్లు పరమగుట :— ఇది ఒక్కచోటనే సంభవించును. పదాంతమందలి హ్రస్వాచ్చునకు 'ఛ' కారము (మహాప్రాణ తాలవ్యశ్వాసాక్షరము) పరమైనచో పూర్వాచ్చునకు, పర చకారమునకు మధ్య తకారము ఆగమముగా వచ్చును. ఆ తకారము ఆంతరతమ్యము వలన చకారమై, పరమైన 'ఛ'తో కలసి 'చ్ఛ' యగును. దీనికే తుగాగమమని పేరు. (తుక్ + ఆగమము).

తరు + ఛాయా >తరుత్ + ఛాయా >తరుచ్ ఛాయా >తరుచ్ఛాయా
పదాంతమందలి అచ్చు దీర్ఘమైనచో ఈ ద్విత్వము వైకల్పికము.

లతా + ఛాయా >లతాచ్ఛాయా, లతాఛాయా

N.B.:– ఈ భాషలో ఎప్పుడును పదమధ్యమందలి స్వరపూర్వకమైన ఛకారము ద్విత్వముతోనే ఉండును.

ఇచ్ఛతి, గచ్ఛతి, మ్లేచ్ఛః, ఆచ్ఛాదనమ్, మాచ్ఛిదత్ మొ॥ ఇచటి 'మా' నిషేధార్థములో వచ్చిన నిపాతమైనప్పటికి, 'మాచ్ఛిదత్' ఏకపదముగానే గ్రహింపబడును.

స్వరపూర్వకము కానిదానికి ఉదా॥ సమ్ + ఛన్న >సంఛన్న

పదమధ్యసంధి

(1) పదమధ్యమందు అచ్చుపరమైన శ్వాసాక్షరము, పదాంత సంధిలోవలె నాదాక్షరము కాదు. ఝశ్ ప్రత్యాహారములోని నాదాక్షరము ఏదైనను పరమైనచో (వర్గ తృతీయ చతుర్థాక్షరములు) పదాంతమందువలెనే నాదాక్షరమగును.

ఉదా॥ తకారాంతశబ్దమైన 'మరుత్'కు ప్రథమా ద్వివచన ప్రత్యయము 'ఔ' కలిపినపుడు తకారము పదాంతమందువలె దకారముకాకుండ 'మరుతౌ' అగును. నామవిభక్తులలో ఏ అచ్చు పరమైనను ఇంతే.

మరుత్ + అ >మరుతా; మరుత్ + ఏ >మరుతే

మరుత్ + అస్ >మరుతః; కాని మరుత్ + భ్యామ్ >మరుద్భ్యామ్

ఇట్లే– వాచ్ + ఔ >వాచౌ; వాచ్ + అ >వాచా

వాచ్ + అస్ >వాచః; కాని వాచ్ + భ్యామ్ >వాగ్భ్యామ్

పదాంత పదమధ్యభేదము:– పదాంతసంధిలో పూర్వశ్వాసాక్షరము నాదాక్షరమగుటకు, అన్ని అచ్చులును, అన్ని నాదాక్షరములును, పరము

నందు నిమిత్తమగును. పదమధ్యసంధిలో ఒక ఝశ్ ప్రత్యాహారము లోని పది నాదాక్షరములు మాత్రమే పరమునందు నిమిత్తమగును. తక్కినవి పనికిరావు.

(2) మహాప్రాణ నాదాక్షరమునకు (వర్గచతురాక్షరము) ఝల్ ప్రత్యాహారములోని త, థ లు తప్ప ఏహల్లు పరమైనను మహాప్రాణము అల్పప్రాణమగును.

ఉదా॥ లభ్ + స్యే > లబ్ + స్యే > లప్ + స్యే > లప్స్యే (నేను పొందుదును)

లభ్ + య > లభ్య (అంతస్థములు ఝల్ ప్రత్యాహారములోనివి కావు కనుక మహాప్రాణము మారలేదు)

క్షుభ్ + నా + తి > క్షుభ్నాతి (అనునాసికము ఝల్ ప్రత్యాహారములోనిది కాదుకనుక మార్పులేదు)

(3) త, థ లు పరమైనప్పుడు దాని మహాప్రాణత్వము, పరమైన త, థ లకు సంక్రమించును. అది అల్పప్రాణమగును. త, థ లుకూడా నాదాక్షరమైన ధ అగును.

బుధ్ + తి > బుద్ + ది > బుద్ + ధి > బుద్ధి

బుధ్ + త > బుధ్ + ద > బుద్ + ధ > బుద్ధ

దుహ్ + థః > దుఘ్ + థః > దుఘ్ + ధః > దుగ్ + >
దుగ్ధః (వీరిద్దరు పాలు పితుకుచున్నారు)

క్షుభ్ + త > క్షుబ్ధ

N.B. :— ఈ మార్పునకు మహాప్రాణ పురోగతి యని పేరు. (ముందుకు జరుగుట—Aspirate throwing forward).

మరియు ఇచట పరమైన శ్వాసాక్షరము పూర్వనాదాక్షరమును శ్వాసగా మార్చలేక దాని ప్రభావమువల్ల తానే నాదాక్షరమైనది.

(4) ఋ, ర, ష పూర్వమందున్నచో 'న' కారము 'ణ' కార మగును. ఆ పూర్వాక్షరములు అవ్యవహితముగా గాని, కొన్ని అక్షర ముల వ్యవధానములోగాని ఉండవచ్చును. ఆ వ్యవధానములో ఉండ దగిన అక్షరములు అట్ ప్రత్యాహారములోని అక్షరములును, 'క' వర్గ 'ప' వర్గాక్షరములు, అనుస్వారమును. (అట్ = అచ్చులు, అంతస్థ ములు, హ)

మరియు ఆ 'న'కారము పదాంతమందున్నను దానికి తకారము పరమైనను ణత్వము రాదు.

ఉదా॥ నృ + నామ్ > నృణామ్; పూర్ + న > పూర్ణ;
నిషద్ + న > నిషన్ + న > నిషణ్ణ;
కురు + ఆన > కుర్వాణ (వ్యవధానములో అచ్చు)
అర్క + ఇన > అర్కేణ (వ్యవధానములో 'క'
బృంహణమ్ (పోషణ) — (అనుస్వారము, హ)
ప్రేమ్ణా (పవర్గము); రామాయణ (మ, య)
అర్చనమ్(వ్యవధానములో చవర్గముకనుక ణత్వములేదు)
అర్ధేన (వ్యవధానములో తవర్గముకనుక ణత్వములేదు)
రామాన్ (పదాంతముగనుక ణత్వము లేదు)
రామ + నామ > రామనామ (సమానపదముకాదు—ణత్వ ములేదు)

సమానపదమైనను, దుర్ పూర్వక 'న' కు ణత్వము రాదు.

దుర్ + నయః > దుర్నయః
దుర్ + నీతిః > దుర్నీతిః

కాని దుర్ణయశబ్దము మహాకవులు ప్రయోగించిరి.

కుర్వంతి-తకారము పరమైనదిగనుక ణత్వము రాదు.

(5) ఇణ్ ప్రత్యాహారమునందలి అక్షరములును, కవర్గాక్షరములున్ను పూర్వమందుగల ప్రత్యయ సకారము షకారమగును. ఆ సకారముమీద అచ్చు ఉండవలెను. (ఇణ్-అకారేతర అచ్చులు, అంతస్థములు, హ) ఈ అక్షరములకును, పరమందలి ఆ సకారమునకును నడుమ అనుస్వారముండవచ్చును. ఆ సకారము పదాంత సకారము కాకూడదు.

ఉదా॥ రోచిస్ > రోచిః—అగునుగాని 'రోచిష్' కాదు. దానిమీద అచ్చు వస్తే, రోచిషీ (రోచిస్ + ఈ) అని అగును.
రామే + సు > రామేషు; గో + సు > గోషు
హరి + సు > హరిషు; గిర్ + సు > గీర్షు
చక్షుస్ + ఈ > చక్షుషీ; వాక్ + సు > వాక్షు
హల్ + సు > హల్షు; భవి + స్యతి > భవిష్యతి
మనస్ + అ > మనసా (అకారపూర్వకముగాన షత్వము లేదు).

హవీన్స్ + ఇ > హవీంషి (సకారాంత నపుంసకలింగ శబ్దముల ప్రథమా, ద్వితీయా బహువచనములలో 'న' ఆగమమై, అనుస్వారముగా మారును.)

(6) ప్రత్యయ సకారము కాకపోయినను, సమానపదము కాకపోయినను యుధిష్ఠిర (యుధి + స్థిర), అగ్నిష్టోమ (అగ్ని + స్తోమ) అభిషేక (అభి + సేక) మొదలగు శబ్దములలో షత్వము వచ్చినది.

కాని సుస్థిర, పరిస్థితి మొదలగువాటిలో రాలేదు.

వీటికి ప్రత్యేక సూత్రములు చెప్పబడినవి. అవి సిద్ధరూపములకు గతికల్గించెడి సూత్రములు మాత్రమే. ఈ ఉదాహరణములలో మొదటి మూడింటిలో యుధి, అగ్ని, అభి తొలగించినచో ఉద్దిష్టార్థసాకల్యము Intended complete sense) రాదు. అందుచే 'సమాన పదములు

గనే గ్రహింపబడినవేమో! రెండవజంటలోను 'పరి' తొలగించినను ఉద్దిష్టార్థము పోదు. అందుచే సమాన పదములుగా గ్రహింపబడలేదేమో!

(7) సకార తవర్గములకు, శకార చవర్గములతో యోగముకల్గి నప్పుడు అవి 'శ'వర్ణ చవర్గాక్షరములగును. యోగమనగా ఆ అక్షర ములు ఒకదానికొకటి పూర్వమందుగాని, పరమందుగాని ఉండవచ్చును. ఈ సూత్రము పదమధ్య, పదాంత సంధులకు రెంటికిని సంబంధించినది. పదాంత సంధిలో చెప్పబడిన సూత్రములను కొన్నిటిని ఇచ్చట అను సంధించుకొనవలెను.

ఇందులో పదాంత త, న లకు చవర్గాక్షరములతో యోగము కల్గినప్పుడు వచ్చు మార్పులు పదాంతసంధిలో చెప్పబడినవి. పదాంత సకారము విసర్గ అగునుకొన, దానికి శవర్ణ చవర్గాక్షరములతోడి యోగ ములో వచ్చు మార్పులు విసర్గసంధిలో చెప్పబడును.

ఇక చవర్గ, శవర్ణములు పూర్వమందుండి, తవర్గ సకారములు పరముననుండు యోగములోకూడ, ఈమార్పులు రాదగినవేకాని, పదాంత మందు చ>క అగును కావునను, శ>'ట' లేక 'క'గా మారును గావు నను పదాంతసంధిలో ఈ మార్పునకు అవకాశము లేదు.

(8) పదమధ్యసంధిలో 'శ' కు తవర్గాక్షరము పరమైనచో మార్పు రాదు.

ఉదా॥ ప్రశ్న :— ఇచట దంత్యానునాసికము, తాలవ్యానునాసి కముగ మారలేదు.

ఇతర ప్రదేశములలో—

(9) రాజన్ + అస్ (ఇది ద్వితీయాబహువచన ప్రత్యయము) ఈ శబ్దమునకు అచ్ ప్రత్యయములు పరమైనపుడు ఉపధయందలి 'అ'

లోపించును. కాగా రాజ్ + న్ + అస్ అగును. ఇచట దంత్యాను నాసికమునకు చవర్గముతో యోగమురాగా, అది తాలవ్యానునాసికమైనది.

రాజ్ + ఞ్ + అస్ > రాజ్ఞః

'శత్రూఞ్జయతి' అనెడి, పదాంతసంధిలో చూపిన ఉదాహరణము ఇట్టిదే.

(10) సకారతవర్గములకు షకార టవర్గములతో యోగము గల్గి నపుడు అవి షకార టవర్గములగును. ఇదికూడ పదాంత పదమధ్యములకు సంబంధించినదే.

తకారమునకును, పదాంతమందు విసర్గగా మారిన సకారమునకును షకార టవర్గములు పరమైనచో వచ్చుమార్పులు పదాంతసంధిలో కొన్ని చూపబడినవి. మిగిలినవి విసర్గసంధిలో చెప్పబడును.

(11) పదాంతమందలి టకారమునకు, తవర్గముకాని, సకారము కాని పరమైనపుడు మార్పురాదు.

ఉదా॥ షట్ + సంతః = షట్సంతః (ఆర్గురుసజ్జనులు)
షట్ + తే = షట్తే (వారుఆర్గురు)

(12) కాని 'న'కారము పరమైనచో రెండుచోట్ల ణత్వము వచ్చును. ఈఉదాహరణములు పదాంతసంధిలో చూపబడినవి. ఇది అపవాదము.

ఉదా॥ షట్ + నవతి > షణ్ణవతి; షట్ + నగర్యః > షణ్ణగర్యః;

(13) పదమధ్యసంధిలో సైతము షష్ఠీబహువచన ప్రత్యయ మైన 'నామ్' పరమైనపుడు 'ణ'త్వము వచ్చును.

షట్ + నామ్ > షణ్ణామ్.

(14) ఇక పదమధ్యమందు సకారతవర్గములకు, షకార టవర్గము లతో యోగముకలిగినపుడు 'త','ట'గామారు ఉదాహరణములు:-

ఇష్ + త > ఇష్ట; యజ్ + తి > ఇష్ + తి > ఇష్టి
రాజ్ + త్ర > రాష్ + త్ర > రాష్ట్ర

N.B. పదాంతమున తవర్గమునకు షకారము పరమైనప్పుడు ఈ మార్పురాదు.

ఏతత్ + షణ్ముఖః > ఏతత్షణ్ముఖః

రాజన్ + షష్ఠోస్మి > రాజన్షష్ఠోస్మి (రాజా, నేనుఆరవవాడను)

(15) ఉద్ పూర్వమందుగల స్థా- స్తంభ్ అనుధాతువుల సకారము లోపించును.

ఉదా॥ ఉద్ + స్థాస్యతి > ఉత్థాస్యతి
ఉద్ + స్తంభనం > ఉత్తంభనం.

N.B. రెండవ వికరణ తిజంతప్రక్రియకు ముందుచెప్పిన మరి కొన్ని సంధిసూత్రాలు పదమధ్యసంధిలోనివిగానే భావించవలెను.

విసర్గసంధి

ఈసంధికి పూర్వపదాంతమందు విసర్గయు పరమునందు అచ్చు గాని హల్లుగాని ఉండుటయు నిమిత్తమగును. అట్టి విసర్గకు కలుగు మార్పులు అయిదు విధములు—

(I) లోపము (II) 'ఉ'అగుట (III) రేఫఅగుట (IV) శ,ష, స,అగుట (V) మారకుండుట.

ఈఐదు విధములలో మొదటిమూడును, విసర్గకు నాదాక్షరములు గాని, అచ్చులుగాని పరమైన జరుగును. తుదిరెండును శ్వాసాక్షరములు పరమైనప్పుడు జరుగును. మొదటివర్గములో అచ్చులుగాని నాదాక్షరములు గాని పరమైనవుడు అనుటకు కారణము అచ్చులుకూడ నాదములే కనుక. పదాంతసంధులలో నాదాక్షరములకు ఏప్రభావముండునో, అచ్చులకును ఆప్రభావమే ఉండును.

ఆ అయిదువిధములగు ప్రక్రియలు—

I విసర్గలోపము;-

(1) విసర్గకు పూర్వమందు 'ఆ', పరమందు అచ్చుగాని, నాదాక్షరముగాని ఉండవలెను.

అశ్వాః + అమీ > అశ్వాఅమీ (ఈగుఱ్ఱములు)
బాలాః + ఆగచ్ఛంతి > బాలాఆగచ్ఛంతి (బాలురువచ్చుచున్నారు)
దేవాః + రక్షంతి > దేవారక్షంతి (దేవతలు రక్షించుచున్నారు)
అశ్వాః + ధావంతి > అశ్వాధావంతి(గుఱ్ఱములుపరుగెత్తుచున్నవి)
దేవాః + ఈక్షంతే > దేవాఈక్షంతే (దేవతలు చూచుచున్నారు)
పండితాః + ఉపవిశంతి > పండితాఉపవిశంతి (పండితులు కూర్చొనుచున్నారు)

అపవాదము;- ద్వాః + ఏషా > ద్వార్ + ఏషా > ద్వారేషా (ఈద్వారము)

వాః + ధిః > వార్ + ధిః > వార్ధిః

దీనికి కారణము తరువాత చెప్పబడును.

(2) పూర్వమందు అత్, పరమందు అత్‌కంటె భిన్నమైన ఏ అచ్చు అయినను ఉండవలెను.

రామః + ఇచ్ఛతి > రామఇచ్ఛతి
వృక్షః + ఉన్నతః > వృక్షఉన్నతః
బాలః + ఏతి > బాలఏతి (బాలుడువచ్చుచున్నాడు)

N.B. పదాంతమందలి విసర్గ రేఫయొక్కగాని, సకారముయొక్కగాని స్థానమున వచ్చునని చెప్పబడినది. పై సూత్రములవలన లోపించెడి విసర్గ సకారస్థానమున వచ్చిన విసర్గయేకాని రేఫస్థానీయము కాదు. ప్రాతః, అంతః, పునః—ఇట్టిఅవ్యయముల తుదివిసర్గ రేఫస్థానీయము.

అనగా వాటిలో తుదిసిలబల్ 'అర్'. వీటికి హ్రస్వ అకారభిన్నములైన అచ్చులు పరమైనపుడు లోపమురాక ఆరేఫయే మరల వచ్చును. ఇది పై సూత్రమునకు అపవాదము.

సూర్యః + ప్రాతః + ఉదేతి > సూర్యఃప్రాతరుదేతి
(సూర్యుడు ప్రాతఃకాలమున ఉదయించును)
ప్రాతః + అశః > ప్రాతరాశః (Break fast)
అంతః + ఆత్మా > అంతరాత్మా
పునః + ఆగచ్ఛతి > పునరాగచ్ఛతి

పైచెప్పిన వార్ధిః, ద్వారేషా అనుచోట్లకూడ విసర్గ రేఫ స్థానీయమే. అందుచేతనే లోపము రాలేదు.

(3) తద్, ఏతద్ అను సర్వనామపుంలింగశబ్దముల ప్రథమా ఏకవచన రూపములైన సః, ఏషః అనువాటి విసర్గ ఏహల్లుపరమైనను లోపించును.

సః + రామః > స రామః
ఏషః + శంభుః > ఏషశంభుః

(4) సంబోధనలో నామవాచకములకు ముందు ప్రయోగింప బడెడు 'భోః' అను నిపాతకు నాదాక్షరమైనను, అచ్చైనను పరమైనప్పుడు విసర్గ లోపించును.

భోః + దేవాః > భో దేవాః
భోః + ఈశ్వర > భో ఈశ్వర
భోః + అంబ > భోఅంబ

II విసర్గ > ఉ

పూర్వమందు అత్, పరమందు అత్‌గాని, నాదాక్షరముగాని ఉన్న విసర్గ 'ఉ'గా మారును. అట్టి 'ఉ' పూర్వమందున్న 'అ'తో కలిసి

'ఓ'గా మారును. అనగా అ ఉ ల స్థానమున ఉకారగుణాక్షరమైన 'ఓ' ఏకాదేశమగును.

రామః + అవతి > రామ ఉ అవతి > రామోఽవతి

రామః + గచ్ఛతి > రామ ఉ గచ్ఛతి > రామోగచ్ఛతి

అపవాదము :— 2వ సూత్రమునకు అపవాదము వలెనే, ఇచ్చటను రేఫస్థానీయమైన విసర్గకు 'ఉ'రాక రేఫయే మరలవచ్చును. పైన చెప్పిన రేఫాంత అవ్యయములేగాక. ఋకారాంత శబ్దముల సంబోధన ప్రథమా ఏకవచన రూపములో కానవచ్చు విసర్గకూడ రేఫ స్థానీయమే. ఆ విసర్గకు పూర్వమందు 'అ' కారముండును. ఆ విసర్గకు 'ఉ' రాదు; రేఫయే వచ్చును.

హేమాతః + వందే > హేమాతర్వందే

హేధాతః + వందే > హేధాతర్వందే

(ఇవి మాతృ. ధాతృశబ్దముల ఋకారమునకు గుణమువచ్చిన రూపములు — మాతర్, ధాతర్)

ప్రాతః + వందనమ్ > ప్రాతర్వందనమ్

పునః + గచ్ఛతి > పునర్గచ్ఛతి

పునః + అపి > పునరపి

మహః + లోకః > మహర్లోకః

స్వః + లోకః > స్వర్లోకః

స్వః + గంగా > స్వర్గంగా

అహః + అహః > అహరహః

III విసర్గరేఫఅగుట (ః > ర):—

(1) స్థిరాచ్చులు తప్ప (అ, ఆలు) ఇతరఅచ్చు ఏదైనను పూర్వమందుండి, పరమందు అచ్చుఅయినను, నాదాక్షరమైనను వచ్చినచో విసర్గ రేఫయగును.

హరిః +   > హరిరిచ్ఛతి

హరిః + ఆగచ్ఛతి > హరిరాగచ్ఛతి

శంభుః + జయతి > శంభుర్జయతి

గౌః + ధావతి > గౌర్ధావతి (ఆవుపరుగెత్తుచున్నది)

గ్లౌః + ఉదేతి > గ్లౌరుదేతి (చంద్రుడుదయించుచున్నాడు)

(2) విసర్గస్థానములో వచ్చిన రేఫకు రేఫపరమైనచో, పూర్వ రేఫలోపించి, దానికి ఉపధయందున్న హ్రస్వ 'అ, ఇ, ఉ'లు దీర్ఘము లగును.

పునః + రమతే > పునర్ + రమతే > పునారమతే

హరిః + రక్షతి > హరిర్ + రక్షతి > హరీరక్షతి

శంభుః + రమతే > శంభుర్ + రమతే > శంభూరమతే

ఇట్లే—నిః + రంధ్రః > నిర్ + రంధ్రః > నీరంధ్రః (సందు లేని, దట్టమైన)

నిః + రవ > నిర్ + రవ > నీరవ (చప్పుడులేని)

N.B. :— ఇంతవరకు చెప్పిన పై మూడు సూత్రములలో విసర్గకు నాదాక్షరములైనను, అచ్చులైనను పరమైనపుడు వచ్చు మార్పులు చెప్పబడినవి. వాటిలో మొదటి రెండుసూత్రములలో విసర్గకు పూర్వము అ, ఆ లలో ఏదియోఒకటి ఉండుటయు, మూడవదానిలో అ, ఆలు కాక ఇతరఅచ్చులు ఉండుటయు, ఆమార్పులకు నిమిత్తములుగా చెప్పబడినవి. ఇక విసర్గకు శ్వాసాక్షరములు పరమైనపుడు వచ్చుమార్పులు చెప్పబడును. ఇయ్యెడ విసర్గకు పూర్వమున ఏఅచ్చుఉండవలెను అను ప్రశ్న పుట్టదు.

IV విసర్గ ఊష్మములగుట (ః>శ,ష,స):—

(1) విసర్గ { 'చఛ' లు పరమైన 'శ' / 'టఠ' లు పరమైన 'ష' / 'తథ' లు పరమైన 'స' } అగును

రామః + చరతి>రామశ్చరతి

కితవః + ఛలతి>కితవశ్ఛలతి (జూదగాడు మోసగించును)

హరిః + టీకతే>హరిష్టీకతే (హరివెళ్లుచున్నాడు)

జనకః + తాడయతి>జనకస్తాడయతి

(2) విసర్గకు శ ష స లు పరమైనచో, వైకల్పికముగా శషస లగును.

ఉదా॥ రామః + శేతే>రామశ్శేతే (లేక) రామఃశేతే

వినాయకః + షణ్ముఖశ్చభ్రాతరౌ; వినాయకష్షణ్ముఖశ్చ భ్రాతరౌ (లేక) వినాయకఃషణ్ముఖశ్చభ్రాతరౌ;

సర్పః + సరతి > సర్పస్సరతి (లేక) సర్పఃసరతి (పాముప్రాకును)

V విసర్గ విసర్గగానుండుట (ః>ః) :—

(1) 'క,ఖ'లు 'ప,ఫ'లు పరమైనపుడు విసర్గకు మార్పురాదు.

రామః + కరోతి>రామఃకరోతి

కృషీవలః + ఖనతి>కృషీవలఃఖనతి

ఈవిసర్గనే ఉచ్చారణనుబట్టి జిహ్వామూలీయమందురు.

అంధః + పతతి>అంధఃపతతి

యత్నః + ఫలతి>యత్నఃఫలతి

ఈవిసర్గకే ఉపధ్మానీయమని పేరు.

(2) పైవాటికి అపవాదములు: —

(1) ఇకార ఉకారములు పూర్వమందుగల అప్రత్యయ విసర్గకు కఖ పఫలు పరమైనపుడు జిహ్వామూలీయమున్ను, ఉపధ్మానీయమున్ను కాకుండ ఆ విసర 'ష' అగును. (అప్రత్యయ విసర్గ అనగా నామ విభక్తి ప్రత్యయములలో వచ్చు సకారస్థానీయ విసర్గకానట్టిది).

అప్రత్యయ విసర్గలు కొన్ని అవ్యయములకు, కొన్ని ఉపసర్గలకు అంతమందుండును.

ఆవిః + కృతమ్ > ఆవిష్కృతమ్

బహిః + కృతమ్ > బహిష్కృతమ్

దుః + కృతమ్ > దుష్కృతమ్

నిః + ప్రత్యూహమ్ > నిష్ప్రత్యూహమ్ (నిర్విఘ్నము)

నిః + ఖేదః > నిష్ఖేదః (దీనికి నిఃఖేదః అనియు రూపాంతరము కలదు)

నిః + ఫలం > నిష్ఫలమ్

(2) అకారపూర్వకమైన ప్రాతిపదికావయవ విసర్గకు కృ-ధాతువు యొక్క గాని, కమ్‌ధాతువుయొక్కగాని కృదంతరూపములు పరమైనచో విసర్గ 'స' అగును. (జిహ్వామూలీయమునకు బదులు)

యశః + కరః > యశస్కరః

భాః + కరః > భాస్కరః

శ్రేయః + కామీ > శ్రేయస్కామీ

వీటిలో 'కరః' కృధాతువు యొక్కయు, 'కామీ' కమ్‌ధాతువు యొక్కయు కృదంతరూపములు.

(3) అకారపూర్వకమైన అప్రత్యయ విసర్గకూడ 'కృ' ధాతువు గాని, దానికృదంతముగాని పరమైనప్పుడు సకారమగును.

తిరః + కరోతి > తిరస్కరోతి

తిరః + కారః > తిరస్కారః

ఇట్టివే పురస్కరోతి, పురస్కారః; నమస్కరోతి, నమస్కారః అనునవి.

(4) 'నమః' అనుదానికి సకారము వచ్చుట తిజంతములలో వైకల్పికము; కృదంతములలో నిత్యము.

(i) నమస్కరోతి (లేక) నమఃకరోతి

(ii) నమస్కారః

N.B. :— పైవాటిలోని షత్వసత్వములకు కారణము ఇది:— ఈ విసర్గలన్నియు సకారస్థానీయములు. అవి మామూలు విసర్గసంధి కార్యములకు విధేయముకాక, తిరిగి సకారముగా మరలివచ్చియు, అకారేతరములైన అచ్చులు పూర్వమందున్నప్పుడు 'ష'గా మారును.

సుబంత ప్రక్రియ

(Declension)

లోకములో ఇతర నాగరకభాషలలోవలెనే సంస్కృతములోకూడా నామవాచకములు, సర్వనామములు, విశేషణములు, క్రియలు, క్రియావిశేషణములు (అవ్యయములు,) ఉపసర్గలు (Pre-positions) నిపాతలు (Particles) ఉన్నవి. వాక్యరూపములో వ్యవహరింపబడు భాషకు ఈ అవయవములన్నీ ఉంటేగాని సాగదు. ఈ భాషాభాగముల నన్నింటిని, పాణిని, సుబంతము, తిజంతము అని రెండుభాగములు చేసెను. సుబంతము (సుప్ + అంతము) అనగా నామవిభక్తి అంతమందుగల పదము. తిజంతము (తిజ్ + అంతము) క్రియావిభక్తి అంతమందుగల పదము. ఈ విభాగమువల్ల నామవాచకములు, క్రియలు

మాత్రము నిల్చినవి. మిగిలినవాటిమాట ఏమనిన, ఆ శాస్త్రముచెప్పే సమాధానమిది:—

నామము, సర్వనామము, విశేషణములు ఒకేజాతి అనియు, వాటన్నిటికి నామవిభక్తి ప్రత్యయములుచేరి పదములగునుగనుక అవన్నియు సుబంతములగును. మరి అవ్యయముల నిష్పత్తికి విభక్తి ప్రత్యయములు చేరకపోయినను ఊహామాత్రమైన ఒక ప్రత్యయమువచ్చి దానిని సుబంతముచేసి అస్తమించిపోయినదని సమాధానముచెప్పబడినది.

కావున నామవాచకములు, సర్వనామములు, విశేషణములు, అవ్యయములు అనే నాల్గురకముల శబ్దములకు సుబంతములని పేరు.

సుబంతరూపనిష్పత్తిలో నామవాచకములు, విశేషణములు, ఒక వర్గమే అగును. అవ్యయములకు రూపము మారుటలేదు గనుక వానిని పరిగణింప నక్కరలేదు. కాగా నామవాచకములు, సర్వనామములు అను రెండు రకములకు సుబంతప్రక్రియ యుండును.

నామవాచకములకు, సర్వనామములకు స్త్రీలింగము, పుంలింగము, నపుంసకలింగము ఉండును. ఈ లింగభేదము శబ్దమునుబట్టి వచ్చునదేకాని అర్థమునుబట్టి వచ్చునదికాదు. 'కళత్రమ్'—ఇది నపుంసక లింగము. సమానార్థకమైన 'భార్యా'శబ్దము స్త్రీలింగము. అదేఅర్థముగల 'దార' శబ్దము పుంలింగము. ఇది నిత్యబహువచనము (దారాః). మనము అచేతనమనుకొను 'వృక్ష'శబ్దము పుంలింగము. ఆమాత్రమైనను చైతన్యములేని 'భూమి'శబ్దము స్త్రీలింగము. ధాతువులకు ప్రత్యయములుచేర్చి నామవాచకములను నిష్పన్నము చేయునప్పుడు ఆ ప్రత్యయమునుబట్టి, అనిష్పన్నమగు నామవాచకము ఏ లింగమో కొంతవరకు చెప్పవచ్చును. సహజ నామవాచకములకు అట్లుచెప్పుట కుదురదు.

పైనచెప్పిన కళత్ర, భార్యా, దార శబ్దములు మూడింటిలో భార్యా శబ్దమునకు వ్యుత్పత్తిని చెప్పవచ్చునుగాని (భృ > భర్

>భార్ + యా = భరింపబడినది.) కళత్ర దార శబ్దములకు అంత నిష్కర్షగా వ్యుత్పత్తిచెప్పుట కుదురదు. కనుక వీటిని సహజనామవాచకములని అనుకొన వలెను. వీటికికూడా వ్యుత్పత్తి చెప్పుటకొరకు చేసిన ప్రయత్నమే ఉణాదిప్రకరణము.

ఉదా॥ 'గమ్' ధాతువు 'తి' చేరగా 'గతి' అయినది. ప్రత్యయ స్వభావమునుబట్టి ఇది స్త్రీలింగము.

మన్ (తలచుట) – 'తి' చేరి 'మతి' అయినది. ఇదీ స్త్రీలింగమే. 'గమ్' ధాతువునకు 'అన' చేర్చిన 'గమనమ్' అగును. ఇది నపుంసకలింగము.

'మన్' ధాతువునకు 'అన' చేర్చిన 'మననమ్' అగును. ఇదీ నపుంసకలింగమే.

సం + గమ్ – 'అ' చేరగా సంగమః. ఇది పుంలింగమగును.

ఇట్టి కృత్ప్రత్యయములు అనేకము లున్నవి. వాటినిబట్టి ఏర్పడిన కృదంతములలో ఏది ఏ లింగమో సుకరముగా చెప్పవచ్చును. సహజనామవాచకములకు శాస్త్రప్రమాణమే తప్ప, లింగమును బోధించు మార్గాంతరము లేదు.

కొన్ని శబ్దములకు భిన్నలింగములలో భిన్నార్థము లుండును. 'మిత్ర' శబ్దము నపుంసకలింగమున స్నేహితుడు లేదా స్నేహితురాలు అని అర్థమునిచ్చును. పుంలింగమున సూర్యుడు అని అర్థము.

కొన్ని శబ్దములు మూడులింగములలోను ఉండును.

ఉదా॥ తటః (పుం) ; తటీ (స్త్రీ) ; తటమ్ (నపుం).

సాధారణముగా ప్రతి శబ్దమునకును ఏక, ద్వి, బహువచనములని మూడు వచనములు. ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థి, పంచమి,

షష్ఠి, సప్తమి అని ఏడు విభక్తులు ఉండును. సంబోధన ప్రథమ అని ఎనిమిదవది ఉన్నదికాని అది ప్రథమావిభక్తికంటె భిన్నము కాదు. కాబట్టి, దానిని లెక్కలో వేయరు. సర్వనామములకు సంబోధన ప్రథమ లేదు.

కొన్ని శబ్దములకు మూడు వచనములు ఉండవు.

ఉదా॥ అపః (నీరు); దారాః; అక్షతాః; ప్రాణాః; వర్షాః (వానకాలము)
ఇటువంటివి నిత్యబహువచనములు.

'ఏక' శబ్దమునకు ద్వి, బహువచనములు లేవు. 'ద్వి' శబ్దమునకు ఏక బహువచనములు లేవు. 'త్రి' శబ్దమునకు ఏకద్వివచనములు లేవు.

'దంపతి' శబ్దము నిత్యద్వివచనము. దీనికి ఏక బహువచనములు లేవు.

నామవిభక్తులు చేరని శబ్దమునకు ప్రాతిపదికమని పేరు. ఈ భాషా సంప్రదాయమునుబట్టి ఈ ప్రాతిపదికములన్నీ కృదంతములనియు తద్ధితాంతములనియు, సమాసములనియు మూడువిధములు.

కృదంతము :– (కరోతి ఇతి కృత్ = చేయునది; ధాతువును నామముగా చేయునది.)

కృత్ అంతమందు గలది కృదంతము. (Primary nominal base). దీనినుండి ఉత్పన్నమగు మరియొక ప్రాతిపదిక తద్ధితాంతము (Secondary nominal base). రెండుగాని, అంతకు ఎక్కువగాని కృదంతములో, తద్ధితాంతములో, ఈ రెండునో కలిసి ఒక ప్రాతిపదిక అయినచో, దానికి సమాస ప్రాతిపదిక అని పేరు. కావున ప్రాతిపదికలు కృత్, తద్ధిత, సమాసాంతములని మూడు రకములు.

కృదంతములనిపించుకొను నామవాచకములు, విశేషణములు మొదలగు సుబంతములన్నియు ధాతుజన్యములని ఒక సిద్ధాంతము కలదు. మనము ఏ శబ్దమును ఉచ్చరించినను, అది ఒక ధాతువునకు ఏదో ఒక ప్రత్యయము చేరుటవల్ల ఏర్పడుతుందని ఆ సిద్ధాంత తాత్పర్యము.

ఉదా॥ రామశబ్దము 'రమ్' అను ధాతువునకు ఒకప్రత్యయము చేర్చుటనుబట్టి ఏర్పడినది. అటులనే రమా శబ్దముకూడా ఆ ధాతువు నుండే పుట్టును. హరి, హార శబ్దములు హృధాతువునుండి పుట్టును. రమ్, హృధాతువులనుండి రామ, రమా; హరి, హార అను శబ్దాలు పుట్టించిన ప్రత్యయములకు కృత్ ప్రత్యయములని పేరు.

ఐతే భాషలోఉన్న శబ్దములన్నీ ఇట్లేఏర్పడినవా అని ప్రశ్నిం చిన, సమాధానము చెప్పుట కష్టము. ఎందుచేతనన ప్రతిశబ్దమునకును అవిభాజ్యమైన ఒక ప్రథమాక్షరమును (Indivisible first syllable) నిరూపించవచ్చును గాని, అదేధాతువనియు, దానినుండియే ఆ శబ్దము పుట్టినదనియు చెప్పి మెప్పించుట సాధ్యముకాదు.

ఉదా॥ అశ్వశబ్దమును విభాగించిన అశ్ + వ అని రెండు అక్ష రాంశములు ఏర్పడును. ఈ రెంటిలో 'వ' అనునది కృత్ప్రత్యయమని అనుకొనిన, అవిభాజ్యమైన ప్రథమాక్షరము 'అశ్' అవును. అదే ధాతువు. అశ్ ధాతువునకును, దానినుండి వచ్చిన అశ్వశబ్దానికిని అర్థం పొసగదు. 'అశ్' అనగా 'పొందుట' అని అర్థము. 'అశ్వము' నకు 'పొందుట'కు సంబంధములేదు. ఆ ధాతువునకు ఇంకొకయర్థము కూడా చెప్పి, అశ్వశబ్దార్థమును సాధించే ప్రయత్నము అసహజముగా ఉంటుంది.

గంగా శబ్దమునుకూడ ఇట్లే విడదీయగా 'గమ్' ధాతువు, 'గా' ప్రత్యయము అని ఏర్పడును. గమ్ అనగా నడచుట అని అర్థము.

నీరు ప్రవహించుచుండును కనుక 'గమ్' ధాతువునుండి 'గంగా' వచ్చిన దనిన విశ్వాసయోగ్యముగా ఉండదు.

దుహితృ — దుహ్ + తృ (దుహ్ = పితుకుట). దుహ్ అను ధాత్వర్థమునకు, కూతురు అను శబ్దార్థమునకు కుదురదు. ఇట్టివి సహజ నామములని అనుకొనవలెను.

అట్లుగాక భర్తృ — భృ + తృ > భర్ + తృ > భర్తృ ఇక్కడ శబ్దార్థమునకు ధాత్వర్థమునకు పొసగుచున్నది. కాబట్టి ఈ వ్యుత్పత్తిని అంగీకరించవచ్చును.

ఈ రహస్యము శాస్త్రకారుడు ఎరుగనిది కాదు. అవిశ్వాస్యము లైన ఈ జాతి కృదంతములన్నీ శబ్దజాలములో అవ్యుత్పన్న పక్షమని అంగీకరింపబడినది. అంటే వ్యుత్పత్తి కుదురని శబ్దజాలము.

భాషల ఉత్పత్తి వికాస స్వభావములను బట్టి చూచినను, కొన్ని శబ్దములు సహజములనియు, కొన్ని కాలక్రమమున పండితులు నిష్పన్నము చేసినవనియు తెలియును. సహజములైనవాటిలో గూడ కొన్నిటికి నిష్పత్తి వచ్చునుగాని, ఆ నిష్పత్తి విధానమునుబట్టి, అటువంటి శబ్దములను మనము క్రొత్తగా కల్పించలేము. వ్యుత్పత్తి చెప్పలేనివాటిని; చెప్పగలిగినా, మరల అటువంటివాటిని మనము సృష్టించలేనివాటిని, సహజములుగా పరిగణించుటలో తప్పులేదు. లేదా వాటిని సిద్ధములు అని చెప్పదగును.

ఉదా॥ వాచ్—ఇది వచ్ ధాతువునుండి పుట్టినది. అట్లే చేతస్—ఇది చిత్ ధాతువునుండి పుట్టినది; తపస్ — తప్ ధాతువునుండి పుట్టినది. కాని ఇంకొక ధాతువునుండి ఇటువంటి శబ్దమును నిష్పన్నముచేయుట మనవల్ల కాదు.

మరి, 'జలముక్' 'పయోముక్' (మేఘము) అనువాటికి జల + ముచ్, పయః + ముచ్, (జలమును వదలునది) అని స్పష్టమైన

వ్యుత్పత్తి. కాని ఇటువంటి శబ్దములను, మనము క్రొత్తగా కల్పించ లేము. ఆ శబ్దములు మేఘవాచకములుగా రూఢమైనవి. వీటిలో పూర్వ పదములకు వ్యుత్పత్తి అసలే చెప్పలేము.

మనము వ్యుత్పత్తి చెప్పగలిగిన లాక్షణికములలోకూడ పెక్కు శబ్దములు సహజ నామవాచకములవంటివే. మరియు సంజ్ఞావాచకములకు (Proper names) వ్యుత్పత్తి చెప్పే ప్రయత్నము చేయరాదు. "నిర న్వయాసంజ్ఞా" అని ఒక శాస్త్రకారుడు అన్నాడు. అంటే సంజ్ఞకు అన్వ యము(వ్యుత్పత్తి)లేదు అని(Proper names have no connotation)

కాబట్టి శబ్దములకు ప్రకృతిప్రత్యయ విభాగము సహేతుకము, సోపపత్తికము, విశ్వాస్యము అని చెప్పదగినది కొంతభాగమే ఉండును. తక్కిన భాగమును సహజనామములు (Original nouns) అని అను కొనిన కలిగే దోషములేదు.

కాని పూర్వపు వైయాకరణులుగాని, ఇప్పటి భాషాశాస్త్రవేత్తలు గాని ప్రతిపదమునకు మూలభూతమైన అక్షరమును నిర్దేశించి, అది ప్రకృతిగా గ్రహించి, దానినుండి ఏయే ప్రత్యయములు చేరి, ఏ అర్థ ములో ఏ పదము నిష్పన్నమగునో నిరూపించు ఒక శాస్త్రప్రక్రియను అవలంబించిరి. ఆ పద్ధతిని బట్టియే ప్రతిశబ్దము ధాతుజన్యము అని సంస్కృత వైయాకరణులు సిద్ధాంతము చేసిరి. దీనినే ఆధునిక భాషా శాస్త్రవేత్తలు నామవాచకమునకుగాని, క్రియలకుగాని, అవ్యయములకు గాని మూలాక్షరమేమి అని పరిశీలనచేసి, దానినే root అని నిరూ పించుచున్నారు. ప్రయత్నం ఒకటేగాని వారి rootన్ను వైయాకర ణుల ధాతువున్ను సమానార్థకములు కావు.

ధాతువుమీద ఏ కృత్ప్రత్యయమున్ను కనబడని నామవాచక ములు ఇంకొక రకం ఉన్నవి. అనగా ధాతువే నామముగా విభక్తిప్రత్య

యములను తీసికొనును. కాని ఇది శాస్త్రవిరుద్ధము. ప్రాతిపదికకు నామ విభక్తులు చేరునుగాని, ధాతువునకు చేరవు. ధాతువునకు చేరునవి క్రియా విభక్తులు. ఈ విరోధమును పరిహరించుటకు ఆ ధాతువుమీద 'క్విప్' అను కృత్ ప్రత్యయము వచ్చి దానిని నామముగాచేసి తర్వాత అస్తమించిపోయినదని శాస్త్రముచెప్పును. అనగా మనకు కానరాని ప్రత్యయమువచ్చి ధాతువును నామముచేసి పోయినది. ఇట్టి శబ్దమును ధాత్వంత శబ్దమని (Root noun) అందురు. ఇవి వ్యస్తములుగను సమాసములుగను ఉండును. సమాసములలో ఉన్నప్పుడు వాటికి ఉపపద సమాసములని పేరు. వీటినిగూడ సిద్ధములుగానే గ్రహించవచ్చును.

ఉదా॥ లిహ్ (ధాతువు) = చప్పరించుట

లిహ్ + క్విప్ (ϕ) = లిహ్ > లిఢ్ > లిడ్ > లిట్

(చప్పరించువాడు)

దుహ్ (ధాతువు) = పాలు పితుకుట

దుహ్ + ϕ = దుహ్ > దుఘ్ > దుగ్ > ధుగ్ > ధుక్

(పాలుపితుకువాడు)

ద్విష్ (ధాతువు) = ద్వేషించుట

ద్విష్ + ϕ = ద్విష్ > ద్విఢ్ > ద్విడ్ > ద్విట్ (శత్రువు)

ఇవి వ్యస్తములు. ఇక్కడ లిహ్, దుహ్, ద్విష్ అనే ధాతువులే కృదంతములైనవి.

సమస్త పదములలో మహీరుహ్, జలముచ్, తనుత్యజ్ అనునవి పైవాటివలెనే మహీరుట్, జలముక్, తనుత్యక్‌గా మారును. ఇవి రుహ్, ముచ్, త్యజ్ అనే ధాతువులు. మహీ, జల, తను అనే కృదంతములు చేర్చగా ఏర్పడినవి.

నామవాచకములలో సిద్ధములు, లాక్షణికములు (Derived) ఉన్నట్లే విశేషణములలో కూడా సహజములు, లాక్షణికములు ఉన్నవి. వీటిలో లాక్షణికములకు సుకరముగా వ్యుత్పత్తిని చెప్పవచ్చును. సహజ విశేషణములకు కూడా ప్రకృతి ప్రత్యయవిభాగము చేసి మూలాక్షరమును సూచింపవచ్చునుగాని ఆ పరిశీలన సహజ నామవాచకములలో వలెనే సంపూర్ణ ఫలప్రదము కాదు. పటు, శుచి, మృదు, గంభీర, సరళ, వక్ర, కుటిల, మధుర, అధిక, అల్ప, కోమల, కఠోర మొదలగు గుణవాచకములు అనేకములు సహజ విశేషణములు.

లాక్షణిక విశేషణములలో పెక్కురకములు కలవు.

I సర్వనామములనుండి, నామవాచకములనుండి, సంబంధార్థమున ఉత్పన్నమగు తద్ధితాంతములు.

అస్మద్ > అస్మదీయ యుష్మద్ > యుష్మదీయ మద్ > మదీయ త్వద్ > త్వదీయ తద్ > తదీయ	ఇత్యాది సర్వనామ తద్ధితాంత విశేషణములు
శరద్ > శారద వన > వన్య గంగా > గాంగ యమునా > యామున గ్రామ > గ్రామ్య	ఇత్యాది నామజన్యములు

II సంఖ్యావాచకములనుండి ఏర్పడు పూరణా కములు.

(Ordinals)

ఏక>ప్రథమ
ద్వి>ద్వితీయ } మొదలగునవి.
తృ>తృతీయ

III మతుబంతములైన విశేషణములు.

(Nouns ending in Possessive suffixes)

బల + వత్>బలవత్ (బలముగల)
గుణ + వత్>గుణవత్ (గుణముగల)
గుణ + ఇన్>గుణిన్ (గుణముగల)
యశస్ + విన్>యశస్విన్ (యశస్సుగల)
మేధా + విన్>మేధావిన్ (మేధగల)

IV లాక్షణిక విశేషణములలో ఇంకొకరకం, ధాతుజన్య విశేషణములు (Participles). ఇవి క్రియాకాలమునుబట్టి వర్తమానార్థకము (Present participle), భూతార్థకము (Past participle), భవిష్యదర్థకము(Future participle), విధ్యర్థకము(Potential participle) అనియు, ప్రయోగమును బట్టి కర్త్రర్థకము (Active), కర్మార్థకము (Passive) అనియు వేర్పాటు అగును.

V ఇవికాక ఇంకొకరకం విశేణములు ధాతువునకు 'తృ' అను ప్రత్యయము చేర్చి కర్తృవాచక నామమును నిష్పన్నము చేసినచో వచ్చును.

ధా>ధాతృ
గమ్>గంతృ } ఇవి విశేషణములే
కృ>కర్తృ

కర్తృవాచకమనగా క్రియావ్యాపారమును నిర్వర్తించు వ్యక్తిని తెల్పునది. (Agent-Noun). అంతేగాని వాక్యములో కర్తృపదము అని అర్థము కాదు.

దీనికి భిన్నమైనదే వ్యాపారార్థకమైన భావవాచకము. ఇదే ధాత్వర్థము (Action Noun).

ఉదా॥ గంతృ > గంతా — వెళ్లెడువాడు (కర్తృవాచకము)
గమనమ్, గతిః — భావవాచకములు.

VI అవ్యయములలోనుండి నిష్పన్నముచేయబడిన విశేషణములు కొన్ని గలవు.

సదా + తన > సదాతన
ప్రాక్ + తన > ప్రాక్తన
అధునా + తన > అధునాతన
ఇదానీమ్ + తన > ఇదానీంతన
చిరమ్ + తన > చిరంతన
సాయమ్ + తన > సాయంతన

బహిః > బాహ్య; బాహిర
శశ్వత్ > శాశ్వత
ఇహ > ఐహిక — మొదలైనవి

ఈ నానావిధ నామవాచకములు, నానావిధ విశేషణములు, సర్వనామములు, అవ్యయములున్ను సుబంతములే. సుప్ అనునది ప్రత్యాహారసంజ్ఞ. ఇందు 'సు' ప్రథమావిభక్తి ఏకవచనప్రత్యయము. సప్తమి బహువచన ప్రత్యయము 'సుప్' లోనిది 'ప్'. ఈ రెండును కలిపి సుప్ అని పాణిని ప్రత్యాహారము చేసెను.

ఈ ప్రత్యాహారములోగల విభక్తి ప్రత్యయములు ఇవి :—

	ఏక.	ద్వి.	బహు.
ప్రథమ	స్	ఔ	అస్
ద్వితీయ	అమ్	ఔ	అస్
తృతీయ	ఆ	భ్యామ్	భిస్
చతుర్థి	ఏ	భ్యామ్	భ్యస్
పంచమి	అస్	భ్యామ్	భ్యస్
షష్ఠి	అస్	ఓస్	ఆమ్
సప్తమి	ఇ	ఓస్	సు

ఈ విభక్తిప్రత్యయములు సమస్త సుబంతములకు (అవ్యయములకు తప్ప) చేరి విభక్త్యంతరూపములు సిద్ధముచేయును. విభక్త్యంతముకాని ఏ ప్రాతిపదికయు వాక్యమున ఉపయోగింపబడదు.

ఈ భాష కొంత అజంతము, కొంత హలంతము.

అచ్చు అంతిమందుగల ప్రాతిపదికలకు అజంతములని పేరు (Vowel ending). హల్లులు అంతమందుగల ప్రాతిపదికలకు హలంతములని పేరు (Consonant ending).

ఈ భాషలోగల 13 అచ్చులు, 33 హల్లులు అంతమందుగల శబ్దములు ఉన్నవేమో అని పరిశీలించిన తేలే సారాంశమిది:—

	పుం.	స్త్రీ.	నపుం.	విశేషములు
అ	రామ	—	ఫల	
ఆ	విశ్వపా[1]	రమా	—	1,2 ధాత్వంతములు
	సోమపా[2]			3 సంజ్ఞావాచకము
	హాహా[3]			
ఇ	హరి	మతి	వారి	

ఈ	గ్రామణీ[1] సేనానీ[2] సుధీ[3]	గౌరీ	—	1,2 ధాత్వంతములు 3 సమాసము
ఉ	గురు	ధేను	మధు	
ఊ	ఖలపూ[1] (కళ్ళము ఊడ్చువాడు) స్వయంభూ[2] హూహూ[3]	వధూ	—	1,2 ధాత్వంతములు 3 సంజ్ఞావాచకము
ఋ	ధాతృ	స్వసృ	కర్తృ[1]	1 ఈ నపుంసక శబ్దాలు విశేషణాలు విరళములు
ౠ	—	—	—	
ఌ	—	—	—	
ఏ	స్మృతేః[1] సేః[2]	—	—	1, 2 - కృతకాలు
ఐ	రై	—	—	
ఓ	గో	—	—	ఇది ప్రకరణమును బట్టి స్త్రీలింగముగా అగును.
ఔ	గ్లౌ	నౌ	—	

N.B. :— ఈ శబ్దములు ఉదాహరణార్థము ఇవ్వబడెను.

అచ్చులు 13లో ౠ, ఌ అంతమందుగల శబ్దములు ఏ లింగములోను లేవు.

పుంలింగమున, మిగిలిన పదకొండు అచ్చులు అంతమందుగల శబ్దములు కలవు. వాటిలో ఏకారాంతాలు కృతకములు.

స్త్రీలింగమున, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ఔ అను ఏడచ్చులు అంతమందుగల శబ్దములు కలవు.

నపుంసకలింగమున అ,ఇ,ఉ,ఋ అను నాలుగుఅచ్చులు అంత మందుగల శబ్దములే గలవు. నపుంసకలింగ విషయమున దీర్ఘాచ్చు అంతమందుగల శబ్దములు లేవని గమనింపదగును.

హల్లులు 33లో కవర్గాక్షరములు అంతమందుగల శబ్దములు లేవు.

చవర్గములో చ, జ మాత్రము అంతమందుగల శబ్దములు గలవు.

టవర్గాక్షరములు అంతమందుగల శబ్దములు లేవు. కాని కల్పిత మైన ఒక ణకారాంతము కలదు (సుగణ్).

తవర్గములో త, థ, ద, ధ, న అను నైదుహల్లులు అంతమందు గల శబ్దములు కలవు.

పవర్గములో ప, భ, మ అను మూడు హల్లులు అంతమందుగల శబ్దములు కలవు.

అంతస్థములలో రేఫాంతశబ్దములున్ను, ఒక వకారాంతశబ్దమును (దివ్) కలవు. ('దివ్' అనునదికూడ వివాదగ్రస్తమే).

ఊష్మములు 4 అంతమందుగల శబ్దములు గలవు.

ఈ విషయములను క్రింది ఉదాహరణములలో చూడవచ్చును.

	వాచ్	ణ	సుగణ్
జ	భిషజ్	త	మరుత్
థ	అగ్నిమథ్	మ	ఇదమ్
ద	శరద్	ర	గిర్

ధ	వీరుధ్	వ	దివ్
న	రాజన్	శ	దిశ్
ప	అప్	ష	త్విష్
భ	కకుభ్	స	యశస్
		హ	లిహ్

పైని చెప్పబడిన హల్లు లంతమందుగల శబ్దములకు ప్రథమా విభక్తి ఏకవచన ప్రత్యయము 'స్' చేర్చి పదమును చేయునప్పుడు ఆ హల్లులలో కొన్నిటికి మార్పులు వచ్చును. (విభక్తిచేరనిది శబ్దము విభక్తి చేరినది పదము).

వాచ్ > వాక్	చ్ > క్
భిషజ్ > భిషక్	జ్ > క్
అగ్నిమథ్ > అగ్నిమత్	థ్ > త్
శరద్ > శరత్	ద్ > త్
వీరుధ్ > వీరుత్	ధ్ > త్
రాజన్ > రాజా	అనునాసికలోపము.
కకుభ్ > కకుప్	భ్ > ప్
గిర్ > గీః	ర్ > ః
దిశ్ > దిక్	శ్ > క్
విశ్ > విట్	శ్ > ట్
త్విష్ > త్విట్	ష్ > ట్
యశస్ > యశః	స్ > ః
లిహ్ > లిట్	హ్ > ట్
దుహ్ > ధుక్	హ్ > క్
ఉపానహ్ > ఉపానత్	హ్ > త్

ఈపై పట్టికలను అనుసరించి క, ట, త, ప, ణ, మ, ః, అను వర్ణములు ప్రథమా-ఏకవచనమున ఉండునని గ్రహింపగలరు.

ఇవికాక కంఠ్యానునాసికము (ఙ), దంత్యానునాసికము (న) కూడ ప్రథమైక వచనాంతమున ఉండును. కంఠ్యానునాసికము-ఒక జాతి చకారాంత శబ్దములు కవర్గములోనికి మారునప్పుడువచ్చు అనునాసికము.

ఉదా॥ ప్రత్యఙ్చ్>ప్రత్యఙ్

దంత్యానునాసికము కొన్ని తకారాంత, సకారాంత శబ్దములకు ఉపధయందు ఆగమముగా వచ్చి శబ్దగత తకార సకారములు లోపింపగా ప్రథమా-ఏకవచనములో తాను మిగులును.

ఉదా॥ పచత్>పచన్త్>పచన్
ధీమత్>ధీమాన్త్>ధీమాన్
తస్థివస్>తస్థివాన్స్>తస్థివాన్
శ్రేయస్>శ్రేయాన్స్>శ్రేయాన్

కల్పితమైనను "సుగణ్" అనే శబ్దమునుకూడ అంగీకరిస్తే ప్రథమా-ఏకవచనమున ఈతొమ్మిది వర్ణములే ఉండునని సారాంశము:-

క, ట, త, ప, ఙ, ణ, న, మ, ః. (చవర్గము కాక తక్కిన నాల్గు వర్గములలో ఆది-అంత్య వర్ణములున్ను, విసర్గయున్ను పదాంతమందుండును.)

పైన చెప్పిన నామవిభక్తి ప్రత్యయములను అజంత శబ్దములకంటె హలంతశబ్దములకు చేర్చి, రూపనిష్పత్తిచేయుట సుకరము. కాని వాటినే ముందు చెప్పుట మంచిది.

పుంలింగ స్త్రీలింగ శబ్దములలో మొదటి ఐదుస్థానములకు సర్వనామ స్థానములని పేరు. (ఇవి ప్రథమావిభక్తి, ఏక ద్వి బహువచన

స్థానములున్ను, ద్వితీయావిభక్తి ఏక ద్వివచన స్థానములున్ను). మిగిలిన 16 స్థానములకు నివృత్తిస్థానములని పేరు. మొదటి ఐదింటిలో నామము సంపూర్ణ స్వరూపముతో నిలచి ఉంటుంది. అనగా ప్రాతిపదిక యొక్క సమగ్ర వికసిత రూపము ఉంటుంది. కాబట్టి దానికి సర్వనామ స్థానమని పేరు. ఆ స్థానముల ప్రాతిపదికలో తుది అచ్చునకు అట్టిది లేనప్పుడు ఉపధయందలి అచ్చునకు-(అదియే తుదిసిలబల్‌లోని అచ్చు) గుణముగాని, వృద్ధిగాని వచ్చుటగాని, ఒక అక్షరము ఆగమమగుటగాని జరుగును. అందుచేతనే సర్వనామ స్థానములను కొందరు గుణవృద్ధి స్థానములనియు మరికొందరు సగుణ స్థానములనియు అన్నారు. ఈ పెంపు కొత్తగా వచ్చేది కాదనియు ఆరూపమే అసలు ప్రాతిపదికమనియు ఒక మతము కలదు.

ఆరవ స్థలమునుండి శబ్దమునకు న్యూనత వచ్చును. సర్వనామ స్థానములలో కానవచ్చే గుణవృద్ధి దీర్ఘాగమాదులైన పెంపు కానరాదు. మరికొన్నిట ప్రాతిపదికలోని అక్షరములే లోపించును. లేదా సంప్రసారణము వచ్చును. ఇవన్నియు దుర్బలత్వ లక్షణములే.

ఉదా॥ సర్వనామ స్థానములలో వచ్చు పెంపు.

ద్యు > ద్యౌః — వృద్ధి — ప్ర. ఏకవచనము

గో > గౌః — వృద్ధి — ప్ర. ఏకవచనము

రాజన్ > రాజాన్ — దీర్ఘము(ఇక్కడ ఇది వృద్ధియే — ప్ర.ఏ.)

పచత్ > పచన్త్ — నకారాగమము — ప్ర. ఏ.

ధీమత్ > ధీమన్త్ > ధీమాన్త్—నకారాగమము దీర్ఘము. ప్ర.ఏ.

"సర్వమ్ నామ తిష్ఠతి అస్మిన్ ఇతి సర్వనామస్థానమ్. సర్వావయవ యుక్తమ్ యత్రనామతిష్ఠతి; అన్యత్రన్యూనమ్ తిష్ఠతి" (హరిదత్తుని పద పారిజాతం).

నివృత్తిస్థానములలోవచ్చే న్యూనరూపములకు ఉదాహరణములు:—

ప్రాఞ్చ్>ప్రాచః — ద్వి. బ. — అనునాసికలోపము.

శ్వన్>శునః — ద్వి. బ. — సంప్రసారణము.

ఈ నివృత్తి స్థానములు 16 లో అచ్ ప్రత్యయస్థానములు తొమ్మిది. ఈ స్థానముల యందలి ప్రాతిపదికకు 'భ' సంజ్ఞ గలదు. అది న్యూన ప్రాతిపదికము.

ద్వితీయా బహువచనము	"అస్"
తృతీయా ఏకవచనము	"ఆ"
చతుర్థీ ఏకవచనము	"ఏ"
పంచమీ ఏకవచనము	"అస్"
షష్ఠీ ఏక-ద్వి-బహువచనములు	"అస్, ఓస్, ఆమ్"
సప్తమీ ఏక, ద్వివచనములు	"ఇ, ఓస్"

మిగిలిన 7 హల్ ప్రత్యయ స్థానముల ప్రాతిపదికకు పదసంజ్ఞ కలదు. అవి :—

తృతీయా ద్వి—బహువచనములు	"భ్యామ్, భిస్"
చతుర్థీ ద్వి-బహువచనములు	"భ్యామ్, భ్యస్"
పంచమీ ద్వి-బహువచనములు	"భ్యామ్, భ్యస్"
సప్తమీ బహువచనము	"సు".

సర్వనామ స్థానములలో ప్రాతిపదిక బలపడగా నివృత్తిస్థానములలో అచ్ ప్రత్యయములకు ముందు దుర్బలమగును. హల్ ప్రత్యయములయందు కేవల ప్రాతిపదికయేనిలచి, సమాసములో పూర్వపదముగా ఉన్నప్పటి రూపములో ఉండును. ఈ రూపములోవచ్చు అక్షరలోపము సమాసాంత విధులలో వచ్చే లోపముకంటె భిన్నము కాదు.

ఉదా॥ రాజన్ (ప్రాతిపదిక). దీనికి సర్వనామస్థానములలో ఉండే రూపాలు ఇవి :—

ఏ.	ద్వి.	బ.
రాజా	రాజానౌ	రాజానః
రాజానమ్	రాజనౌ	

ఈ ఐదు స్థానములలో 'జ' మీది 'అ'కు వృద్ధి వచ్చినది. దాని వలన ప్రాతిపదిక బలపడినది. 'భ' సంజ్ఞగల ప్రాతిపదికలో 'జ' మీది 'అ' లోపించును. ఉదా॥ రాజ్ఞః.

ఇట్లే తక్కిన అచ్ ప్రత్యయములు చేరినప్పుడు రాజ్ఞా, రాజ్ఞే ఇత్యాదిగ అగును.

ఇచట అకారము లోపించుటయే ప్రాతిపదికకు న్యూనత వచ్చుట.

హల్ ప్రత్యయము పరమైనప్పుడు రాజభ్యామ్ మొదలగు చోట్ల ఈ శబ్దము సమాసములో పూర్వపదమైనప్పటి రూపములో ఉండును. అనగా అంత్య నకారము లోపించును. ఉదా॥ రాజభక్తి:- ఇందు రాజన్ శబ్దములో 'న్' పోయినది. 'రాజ' అనిమాత్రమే మిగిలినది. ఇక్కడవలెనే రాజభ్యామ్ మొదలగు చోట్లను రాజ శబ్దము మిగిలినది. ఈ మూడుస్థానములలో ఉండు ప్రాతిపదిక రూపములను భాషాశాస్త్రములో Strong stem, Weak stem, Middle stem అని అందురు. వీటికి దృఢ ప్రాతిపదికము, దుర్బల ప్రాతిపదికము, మధ్యమ ప్రాతిపదికము అని పేరు పెట్టవచ్చును.

దృఢ ప్రాతిపదికము—Strong stem —
సర్వనామస్థాన ప్రాతిపదికము.

మధ్యమ ప్రాతిపదికము — Middle stem—

పదసంజ్ఞక ప్రాతిపదికము.

దుర్బల ప్రాతిపదికము—Weak stem-

భసంజ్ఞక ప్రాతిపదికము.

మధ్యమ రూపములేనిచోట దృఢరూపము, దుర్బలరూపమున్ను మాత్రమే ఉండును. అప్పుడు దుర్బలరూపమునే మధ్యమ రూపమని అనుకొనవలెను. ఈ దృఢ. దుర్బల, మధ్యమ భేదము అన్ని శబ్దములలో కానరాదు. కొన్ని చకారాంతశబ్దములలో, కొన్ని తకారాంత శబ్దములలో, కొన్ని నకారాంతశబ్దములలో, కొన్ని సకారాంతశబ్దములలో మూడు రూపములుకాని (దృఢ, దుర్బల, మధ్యమ), రెండు రూపములు కాని కానవచ్చును. అజంత శబ్దములలో ఋకారాంతములందు ఈ భేదము కానవచ్చును. కానరాని శబ్దాలలోకూడ ఆ స్థానములకు ఆపేర్లు తప్పవు.

నపుంసకలింగ శబ్దములలో ఈ స్థానభేదము అన్నిశబ్దములలోను వచ్చును.

నపుంసక లింగములకు ప్రథమా, ద్వితీయా బహువచనములు దృఢస్థానములు. ప్రథమా, ద్వితీయా, ఏకవచనములు మధ్యమ స్థానములు. ప్రథమా ద్వితీయా ద్వివచనములు దుర్బలస్థానములు.

ఉదా॥ :—యశస్

	ఏక.	ద్వి.	బహు.
	మధ్యమ	దుర్బల	దృఢ
ప్ర.	యశః	యశసీ	యశాంసి
ద్వి.	యశః	యశసీ	యశాంసి

లిహ్>లిట్

ప్ర.	లిట్	లిహీ	లింహి
ద్వి.	లిట్	లిహీ	లింహి

పైనపుంసకశబ్దాల ప్రథమా, ద్వితీయా, బహువచన రూపములలో (దృఢస్థానాలలో వచ్చిన పెంపు యశస్ లో దీర్ఘము, అనునాసికము, లిట్‌లో అనునాసికము మాత్రము.

హలంతములు
(చకార జకారాంత శబ్దములు)

హలంతశబ్దములలో పుంలింగ స్త్రీలింగ విభక్త్యంత రూపభేదము విశేషణములకు ఉన్నదిగాని నామవాచకములకు లేదు.

చకారాంత స్త్రీలింగశబ్దము — వాచ్
చకారాంత పుంలింగశబ్దము — జలముచ్

ఈ రెండు ప్రాతిపదికలకు విభక్తిప్రత్యయములు చేర్చినప్పుడు ఒకే రూపము వచ్చును.

	ఏ.	ద్వి.	బహు.
ప్ర.	వాక్	వాచౌ	వాచః
	జలముక్	జలముచౌ	జలముచః

వాచ్ + స్. పదాంతమందలి చవర్గము కవర్గము అగును అని పూర్వము చెప్పబడినది. అట్లు అగుటకు దానికి హల్ ప్రత్యయము చేరవలెను. (వాక్ + స్) పదాంతమందు ఒక హల్లుకంటె ఎక్కువ హల్లులు నిలువవు. కావున 'స్' పోవును. 'వాక్' అనునది మిగులును. ఈ ప్రత్యయ సకారలోపము అన్ని హలంతములకు సాధారణము.

వాచౌ:- శ్వాసాక్షరమునకు అచ్చు పరమైనచో నాదాక్షరమగును, అను సూత్రము ఇక్కడ వర్తించదు. కారణము, ఇది పదమధ్యసంధి కావున,

వాచ్ + ఔ > వాచౌ
వాచ్ + అస్ > వాచః

వాచ్ + అమ్ > వాచమ్

వాచ్ + ఆ > వాచా

ఇవి హల్ ప్రత్యయములు కావు. కావున చవర్గము కవర్గముగ మారలేదు.

వాచ్ + భ్యామ్ > వాక్ + భ్యామ్ > వాగ్ + భ్యామ్ > వాగ్భ్యామ్

ఇచ్చట హల్ ప్రత్యయము పరమైనది కావున చ్ > క్ అయినది. భ్యామ్ నాదాక్షరము కావున క్ > గ్ అయినది. భ్యామ్ పరమైనపుడు, వాచ్ పదాంతము కాకపోయినను పదసంజ్ఞగల స్థానము గనుక వాక్ అయినది.

సప్తమిలో వాచ్ + సు > వాక్ + సు > వాక్షు

ఇక్కడ సకారము కవర్గాక్షరపూర్వకము గావున షకారమైనది.

	ఏక.	ద్వి.	బహు.
ప్రథమ	వాక్	వాచౌ	వాచః
సం. ప్ర.	హేవాక్	హేవాచౌ	హేవాచః
ద్వితీయ	వాచమ్	వాచౌ	వాచః
తృతీయ	వాచా	వాగ్భ్యామ్	వాగ్భిః
చతుర్థి	వాచే	వాగ్భ్యామ్	వాగ్భ్యః
పంచమి	వాచః	వాగ్భ్యామ్	వాగ్భ్యః
షష్ఠి	వాచః	వాచోః	వాచామ్
సప్తమి	వాచి	వాచోః	వాక్షు

పుంలింగమైన జలముక్ (మేఘము) శబ్దము ఇట్టి రూపములనే పొందును.

జలముక్	జలముచౌ	జలముచః
జలముచమ్	జలముచౌ	జలముచః
జలముచా	జలముగ్భ్యామ్	జలముగ్భిః

జకారాంత శబ్దములు ఇట్లే ఉండును.

జకారాంత పుంలింగ భిషక్ శబ్దము (భిషజ్)

భిషజ్ + స్ > భిషగ్ + స్

భిషగ్ + స్ > భిషక్ + స్ (స–శ్వాసాక్షరము) గనుక గ్ > క్

	ఏక.	ద్వి.	బహు.
ప్ర.	భిషక్	భిషజౌ	భిషజః
సం. ప్ర.	హేభిషక్	హేభిషజౌ	హేభిషజః
ద్వి.	భిషజమ్	భిషజౌ	భిషజః
తృ.	భిషజా	భిషగ్భ్యామ్	భిషగ్భిః
చ.	భిషజే	భిషగ్భ్యామ్	భిషగ్భ్యః
పం.	భిషజః	భిషగ్భ్యామ్	భిషగ్భ్యః
ష.	భిషజః	భిషజోః	భిషజామ్
స.	భిషజి	భిషజోః	భిషక్షు

ఇట్లే తనుత్యజ్, ఋత్విజ్ మొదలైన శబ్దములును.

తనుత్యజ్ అనునది ధాత్వంతశబ్దము కాబట్టి పుంలింగము కావచ్చును. లేదా స్త్రీలింగము కావచ్చును.

తనుత్యజ్ > తనుత్యక్ — (పుం, స్త్రీ)

ఋత్విజ్ > ఋత్విక్ — (పుం)

శుచ్ > శుక్ (శోకము) — (స్త్రీ)

త్వచ్ > త్వక్ (చర్మము) — (స్త్రీ)

స్రజ్ > స్రక్ (దండ) — (స్త్రీ)

వణిజ్ > వణిక్ (వ్యాపారి) — (పుం)

	ఏ.వ.	ద్వి.వ.	బ.వ.
ప్ర.	త్వక్	త్వచౌ	త్వచః
ప్ర.	స్రక్	స్రజౌ	స్రజః

సుఖభాజ్, యశోభాజ్ అను శబ్దములును ఇట్లే.

సుఖభాక్ — సుఖభాజౌ — సుఖభాజః

సుఖభాజమ్ — సుఖభాజౌ — సుఖభాజః

యశోభాక్ — యశోభాజౌ — యశోభాజః

సృజ్, యజ్, మృజ్, రాజ్, భ్రాజ్ అను జకారాంత ధాతువుల నుండి పుట్టు ధాత్వంత శబ్దములు మొదట 'ష'కారాంతములై, ప్రథమా విభక్తి ఏకవచనములో 'ట'కారాంతములగును. ఇందులో ఈ ధాతువుల మీదనుండి వచ్చు ధాత్వంతశబ్దముల (Root nouns) రూపములు ఇవి.

విశ్వసృజ్ > విశ్వసృట్

ఏక.వ.	ద్వి.వ.	బ.వ.
విశ్వసృట్	విశ్వసృజౌ	విశ్వసృజః

విభ్రాజ్ > విభ్రాట్

విభ్రాట్	విభ్రాజౌ	విభ్రాజః

సమ్రాజ్ > సమ్రాట్

సమ్రాజ్	సమ్రాజౌ	సమ్రాజః
రాట్	రాజౌ	రాజః

'పరివ్రాజ్' ఈవర్గములోనిది కాకపోయినను ఇదియు ఇటువంటిదే.

పరివ్రాజ్ > పరివ్రాట్

పరివ్రాట్	పరివ్రాజౌ	పరివ్రాజః

ఈపైన చెప్పిన శబ్దములలో ప్రాతిపదికకు పెంపుకాని, న్యూనత కాని రాకపోయినను, ఆ స్థానములకు సర్వనామ స్థానములు, నివృత్తి స్థానములు, భ సంజ్ఞ, పదసంజ్ఞ అను పేర్లు తప్పవు. ప్రాతిపదికకు మార్పురాని ఇటువంటి శబ్దములను స్థిర ప్రాతిపదికలని అందురు. (Unchangeable stems).

ఈ క్రింద చెప్పబోవు చకారాంత శబ్దములు అస్థిర ప్రాతిపదికలు. (Changeable stems). ఇవి విశేషణములు. వీటిలో పుంలింగ స్త్రీలింగ శబ్దములకు రూపభేదము ఉండును. ఇక్కడ పుంలింగములే చెప్పబడును.

వీటిలో కొన్ని ప్రాతిపదికలకు సర్వనామస్థానములలో దృఢరూపమున్ను, అచ్ నివృత్తిస్థానములలో దుర్బలరూపమున్ను, హల్ నివృత్తిస్థానములలో మధ్యమరూపమున్ను వచ్చును. కొన్ని ప్రాతిపదికలకు సర్వనామ స్థానములలో దృఢరూపములున్ను, మిగిలిన స్థానములలో దుర్బలరూపములును వచ్చును. ప్రాతిపదికలో య, వ ఉన్నప్పుడు దుర్బలరూపములో వాటికి సంప్రసారణమువచ్చి య, వ > ఇ, ఉ కావలసి ఉండగా 'ఈ', 'ఊ' అగును.*

ఉదా॥ చకారాంత పుంలింగము-ప్రత్యఙ్ (పడమటి వెనుకటి)
ప్రాతిపదిక-ప్రత్యఞ్చ్ — ప్రతి + అఞ్చ (ప్రత్యంచ్)
ప్రత్యఞ్ + చ్ + స్ > ప్రత్యఙ్ + క్ + స్ > ప్రత్యఙ్

ప్రథమావిభక్తి ప్రత్యయము సకారము పరముకాగా చ్ > క్ గాను, దానికి ముందుగల ఞ్ > ఙ్ గాను మారినవి. పదాంతమందు ఒక హల్లుకంటె ఎక్కువ మిగులవు. కావున ప్రత్యఙ్ మిగిలినది. ఇది ప్రథమావిభక్తి ఏకవచనము.

ప్రథమా ద్వివచనము—ప్రత్యఞ్చ్ + ఔ > ప్రత్యఞ్చౌ > ప్రత్యంచౌ
ప్రథమా బహువచనము—ప్రత్యఞ్చ్ + అస్ > ప్రత్యఞ్చః > ప్రత్యంచః

---

* అంతస్థములకు సంప్రసారణమువల్ల 'ఇ, ఉ, ఋ, ఌ' వచ్చునప్పుడు ఈయచ్చులు హ్రస్వములైనను కావచ్చును, దీర్ఘములైనను కావచ్చునని తోచును.

ఇతర స్థలములలోకూడ ఇటువంటి ఉదాహరణములున్నవై ఊహను సమర్థించును.
ఉదా :- 'వ్యా' ధాతువు. దీనికి 'క్త' ప్రత్యయము చేర్చగా 'వీత' అగును.

వ్య = వ్ + య్ + అ. సంప్రసారణమువల్ల - వ్ + ఈ + త = వీత.

ద్వితీయా ఏకవచనము—ప్రత్యఞ్చ్ + అమ్ > ప్రత్యఞ్చమ్ > ప్రత్యంచం
ద్వితీయా ద్వివచనము—ప్రత్యఞ్చ్ + ఔ > ప్రత్యఞ్చౌ > ప్రత్యంచౌ
ద్వితీయా బహువచనము—ప్రత్యఞ్చ్ + అస్ > ప్రతీచః.
(అనునాసికలోపము; య > ఇ-(సంప్రసారణము).

సంప్రసారణమువల్ల వచ్చిన ఇ దీర్ఘమగుట (ఇ > ఈ) విశేషము. ఇట్లే దుర్బలరూపము అన్నిటిలోను జరుగును.

తృ—ఏక. ప్రతీచ్ + ఆ > ప్రతీచా
చ—ఏక. ప్రతీచ్ + ఏ > ప్రతీచే

మధ్యమ ప్రాతిపదికకూడ ఒకవిధమైన దుర్బలరూపమే గనుక అనునాసిక లోపమువచ్చి హల్ ప్రత్యయము పరముకాగా "ప్రత్యక్" అగును. ఈ శబ్దస్వరూప మిది:—

	ఏ.వ.	ద్వి.వ.	బహు.వ.
ప్రథమ	ప్రత్యఙ్	ప్రత్యఞ్చౌ	ప్రత్యఞ్చః
ద్వితీయ	ప్రత్యఞ్చమ్	ప్రత్యఞ్చౌ	ప్రతీచః
తృతీయ	ప్రతీచా	ప్రత్యగ్భ్యామ్	ప్రత్యగ్భిః
చతుర్థి	ప్రతీచే	ప్రత్యగ్భ్యామ్	ప్రత్యగ్భ్యః
పంచమీ	ప్రతీచః	ప్రత్యగ్భ్యామ్	ప్రత్యగ్భ్యః
షష్ఠి	ప్రతీచః	ప్రతీచోః	ప్రతీచామ్
సప్తమి	ప్రతీచి	ప్రతీచోః	ప్రత్యక్షు.

పై శబ్దములో,

అఞ్చ్ (అంచ్)—దృఢరూపము (Strong stem)
అచ్—మధ్యమరూపము (Middle stem)
ఈచ్—దుర్బలరూపము (Weak stem)

ఇట్లే న్యఞ్చ్ (క్రింది); సమ్యఞ్చ్ (బాగైన); అన్వఞ్చ్ (అనుసరించువాడు).

న్యఙ్	న్యంచౌ	న్యంచః
న్యంచమ్	న్యంచౌ	నీచః
నీచా	న్యగ్భ్యామ్	న్యగ్భిః
సమ్యఙ్	సమ్యంచౌ	సమ్యంచః
సమ్యంచమ్	సమ్యంచౌ	సమీచః
సమీచా	సమ్యగ్భ్యామ్	సమ్యగ్భిః
అన్వఙ్	అన్వంచౌ	అన్వంచః
అన్వంచమ్	అన్వంచౌ	అనూచః (వ > ఊ)
అనూచా	అన్వగ్భ్యామ్	అన్వగ్భిః

ఉదఞ్చ్ (పైని, ఉత్తరపు) — ఈ శబ్దములో సంప్రసారణము వచ్చు 'య' లేకపోయినను ప్రత్యఞ్చ్ శబ్దముయొక్క అతిదేశమువల్ల (Anology) ఉదీచ్ అగును.

ఉదఙ్	ఉదంచౌ	ఉదంచః
ఉదంచమ్	ఉదంచౌ	ఉదీచః
ఉదీచా	ఉదగ్భ్యామ్	ఉదగ్భిః

ఈ క్రిందివి దృఢదుర్బల రూపములు రెండేగల శబ్దములు.

ప్రాఞ్చ్ > ప్రాఙ్—ప్రాంచౌ—ప్రాంచః
ప్రాంచమ్—ప్రాంచౌ—ప్రాచః
ప్రాచా—ప్రాగ్భ్యామ్—ప్రాగ్భిః

పరాఞ్చ్ > పరాఙ్—పరాంచౌ—పరాంచః
పరాంచమ్—పరాంచౌ—పరాచః
పరాచా—పరాగ్భ్యామ్—పరాగ్భిః

అవాఞ్చ్ > అవాఙ్—అవాంచౌ—అవాంచః

అవాంచమ్—అవాంచౌ—అవాచః

అవాచా—అవాగ్భ్యామ్—అవాగ్భిః

తిర్యఞ్చ్ > తిర్యఙ్—తిర్యంచౌ—తిర్యంచః

తిర్యంచమ్—తిర్యంచౌ—తిరశ్చః

తిరశ్చా—తిర్యగ్భ్యామ్—తిర్యగ్భిః

(ఈశబ్దమునకు దుర్బల స్థానములలో 'తిరస్' ఉండును. ఈ శబ్దముయొక్క మూలరూపమేఅది. తిరస్ + అంచ్ (అడ్డముగాపోయెడి) ఇది విశేషణము. నామమైనచో 'జంతువు'.

ఇందలి యకారమునకు దుర్బలస్థానములలో లోపమేగాని సంప్రసారణము లేదు.

'తిరశ్చః-తిరశ్చా' ఇత్యాది ప్రదేశములలో స>శ, అగుట, 'స'కు 'చ'తో సంయోగము వచ్చుటవల్ల, ప్రాతిపదికలో యకారము వచ్చుట ప్రత్యఙ్‌వంటి శబ్దముల అతిదేశమువల్లనే.

పై శబ్దములన్నియు చకారాంతములే. సర్వనామ స్థానములలో అనునాసికము వచ్చుటచేతను, ఆ అనునాసికము తాలవ్యానునాసికము అగుటచేతను ప్రథమా ఏకవచనాంతము కవర్గములోకి మారగా అది కంఠ్యానునాసికమైనది. (ప్రాఙ్—ప్రత్యఙ్ మొ॥).

చకారాంత సిద్ధ నపుంసకలింగములు లేవు. లాక్షణికములు, ముందు ప్రకరణములో చెప్పబడును.

జకారాంత నపుంసక లింగములు

అసృజ్ > అసృక్ (నెత్తురు) మొ॥

అసృక్ అసృజీ అసృంజి

అసృక్	అసృజీ	అసృంజి
అసృజా	అసృగ్భ్యామ్	అసృగ్భిః మొ॥

తకారాంత శబ్దములు

వీటిలో (1) సిద్ధములు (సహజములు, ధాత్వంతములు) (2)శత్రర్థకములు (Present and Future participles) (3) మత్, వత్ అనే మతుబంతములు (Possessive adjectives) (4) భూతకాల కర్త్రర్థక క్రియాజన్య విశేషణములు (Past active participles) (5) సర్వనామ పరిమాణార్థములు (Pronominal adjectives of quantity) అను 5 రకములు గలవు.

ఈ 5 రకములలో మొదటిరకము సిద్ధముగావున పుంలింగ స్త్రీ లింగ రూపభేదము లుండవు. మిగిలిన నాల్గును విశేషణములు గనుక అట్టి భేదము ఉండును. వాటికి ఇచ్చట పుంలింగరూపములే చెప్పబడును.

I ఉదా:– సహజములు.

మరుత్ (వాయువు) పుం.

మరుత్	మరుతౌ	మరుతః
మరుతం	మరుతౌ	మరుతః

హరిత్ (దిక్కు, పసుపు) స్త్రీ.

హరిత్	హరితౌ	హరితః
హరితం	హరితౌ	హరితః

(b) ధాత్వంతములు :—

హ్రస్వ ఇకార, ఉకార, ఋకారాంత ధాతువులకు తకారము చేర్చగా ఇవి ఏర్పడును. ఆ ధాతువులు తకారము చేరితేనేతప్ప తమంత ధాత్వంతశబ్దములు కాజాలవు. వీటికి సుబంతప్రక్రియ సహజ నామవాచకములవంటిదే. మరి ఈ ధాతువులు ఉపపద సమాసాంతములలోనేగాని వ్యస్తముగా ఉండవు.

ఉదా॥ జి (జయించుట); జి + త్ = జిత్ (జయించువాడు) శత్రుజిత్ (శత్రువును జయించువాడు).

శత్రుజిత్ శత్రుజితౌ శత్రుజితః

సు = (పిండుట); సు + త్ = సుత్ (పిండువాడు).

సోమసుత్ = సోమరసమును పిండువాడు.

సోమసుత్ సోమసుతౌ సోమసుతః

కృ = చేయుట కృ + త్ = కృత్ (చేయువాడు)

గ్రంథకృత్ = గ్రంథమును చేయువాడు.

గ్రంథకృత్ గ్రంథకృతౌ గ్రంథకృతః

భృ = భరించుట భృ + త్ = భృత్ (భరించువాడు).

భూభృత్ = భూమిని భరించువాడు (రాజు).

భూభృత్ భూభృతౌ భూభృతః.

II (a) వర్తమాన క్రియాజన్య విశేషణములు (శత్రర్థకములు)

శత్రర్థకములు:– ఇవి పరస్మైపద ధాతువులకు 'అత్' అను ప్రత్యయము చేరగా ఏర్పడును.

ఈ భాషలో ధాతువులన్నియు పరస్మైపదులు, ఆత్మనేపదులు అని స్థూలముగా రెండు రకములు. ఈ శత్రర్థక తకారాంత శబ్దములు పరస్మైపద ధాతువులనుండియే పుట్టును.

ఉదా॥ భూ > భవత్ (ఉండుచున్న)

అద్ > అదత్ (తినుచున్న)

హు > జుహ్వత్ (వ్రేల్చుచున్న)

ఇక్కడ ధాతువు అభ్యస్తమైనది.

పుష్ > పుష్యత్ (పోషించుచున్న)

చి > చిన్వత్ (ప్రోగుచేయుచున్న)

తుద్ > తుదత్ (పీడించుచున్న)
రుధ్ > రుంధత్ (అడ్డగించుచున్న)
కృ > కుర్వత్ (చేయుచున్న)
క్రీ > క్రీణత్ (కొనుచున్న)
కథ్ > కథయత్ (చెప్పుచున్న)

(ఈభాషలో ధాతువులన్నియు పది వికరణములుగ (Categories) భాగింపబడినవి గనుక ఇచట ఒక్కొక్క వికరణమునుండి ఒక్కొక్క ధాతువు గ్రహింపబడినది).

ఈ పది రకములు కాక, మరి నాలుగురకముల ధాతువులున్నవి. వాటికి ప్రత్యయాంత ధాతువులని పేరు. (Secondary roots) (ఒక మూలధాతువునకు వేరొకప్రత్యయముచేర్చి వేరొకధాతువునుపుట్టించుట).

(1) వాటిలో ఒక జాతి సన్నంతధాతువులు (Desiderative roots).:-ఇవి అభ్యస్తమైన ధాతువునకు 'స' అను ప్రత్యయము చేర్చుట వల్ల ఏర్పడును. ఇవి ఇచ్ఛార్థకములు.

ఉదా॥ గమ్ = వెళ్ళుట

జిగమ్ = (అభ్యస్తము) జిగమిషతి = వెళ్ళగోరుచున్నాడు;
జిగమిషత్ = వెళ్ళగోరుచున్న (శత్రర్థకము)

కృ = చేయుట

చికీర్షతి = చేయగోరుచున్నాడు; చికీర్షత్ = చేయగోరుచున్న;
(శత్రర్థకము).

(2) రెండవరకము. యఙంతము — యఙ్లుగంతమని రెండు విధములైన ధాతువులు. ఇవి ధాత్వర్థముయొక్క తీవ్రతను (Intensity) గాని లేదా దానియొక్క పునః పునః ప్రవర్తనమునుగాని (Frequency) తెల్పును. వీటికికూడ ధాతువు ద్విరుక్తమగును.

భూ = ఉండు; బోభూ (అభ్యస్తము)
బోభూ + అత్ > బోభవత్ (శత్రర్థకము)

(లేదా బోభూ + య > బోభూయ — ఇది ఆత్మనేపదము. అత్ చేరదుగాన దాని ప్రసక్తి ఇక్కడ అక్కరలేదు).

(3) మూడవరకము. నామధాతువులు:— వీటికి అభ్యస్తము రాదు. ఇవి నామవాచకములనుండి ఏర్పడును.

ఉదా॥ పుత్రీయతి = పుత్రుని కోరుచున్నాడు
పుత్రీయత్ = పుత్రుని కోరుచున్న (శత్రర్థకము)
రాజీయతి = రాజు కాగోరుచున్నాడు
రాజీయత్ = రాజు కాగోరుచున్న — (శత్రర్థకము)

(4) నాల్గవరకము. ప్రేరణాంతధాతువులు:—ఇవి ఏధాతువునుండి యైనను ఉత్పన్నములగును. ఇవి పదియవ వికరణ ధాతురూపములే కావున శత్రర్థకములో ప్రత్యేకత లేదు.

కృ > కుర్వత్ (చేయుచున్న); కారయత్ (చేయించుచున్న)
ప్రేరణార్థకము.

ఈపైన పేర్కొన్న 14 రకములలో ధాతువులు అభ్యస్తములైన స్థలములు 4 ఉన్నవి. వాటిలో ఆత్మనేపదియైన యజంతమును మినహాయిస్తే మిగిలే శతృప్రత్యయము చేర్చదగిన పరస్మైపదులు మూడింటిలో సన్నంతములుగాక తక్కిన రెండున్ను (3వ వికరణమున్ను, యఙ్లుగంతమున్ను) జక్ష్, జాగృ, చకాస్, శాస్, దరిద్రా అనెడి ఐదు ప్రత్యేక ధాతువులయొక్క జక్షత్, జాగ్రత్ శాసత్, చకాసత్, దరిద్రత్ అనెడి శత్రర్థకములున్ను సిద్ధనామవాచకములవంటివే. అనగా సన్నంత ధాతు శత్రర్థకములు తప్ప తక్కిన అభ్యస్తధాతు శత్రర్థకములన్నియు మరుత్ శబ్దమువంటివి. (శాస్ అభ్యస్తధాతువు కాదు.)

	ఏ వ.	ద్వి.వ.	బ.వ.
మూడవవికరణము	జుహ్వత్	జుహ్వతౌ	జుహ్వతః
యఙ్ లుగంతము	బోభవత్	బోభవతౌ	బోభవతః
జక్షత్వర్గము	జక్షత్	జక్షతౌ	జక్షతః

N.B:- అభ్యస్తధాతువైనను సన్నంతము ఈజాతిలో చేరదు.

(1) ఇవికాక తక్కిన శత్రర్థకములకు సుబంతప్రక్రియలో సర్వనామస్థానములయందు తుది తకారమునకుపూర్వము (ఉపధయందు) తవర్గానునాసికము (న్) వచ్చును, పచత్ > పచన్త్ + స్ > పచన్త్స్. చివరి రెండు హల్లులు పోగా 'పచన్' అనునదిమాత్రము మిగులును.

నివృత్తిస్థానములలో (ద్వితీయా బహువచనమునుండి) ఆగమమైన నకారము లోపించును.

ఇట్లే తక్కిన శత్రర్థకములును :—

		ఏ.వ.	ద్వి.వ.	బ.వ.
1.	భూ >	భవన్	భవన్తౌ	భవన్తః
		భవన్తమ్	భవన్తౌ	భవతః
		భవతా	భవద్భ్యాం	భవద్భిః
2.	అద్ >	అదన్	అదన్తౌ	అదన్తః
		అదన్తమ్	అదన్తౌ	అదతః
		అదతా	అదద్భ్యాం	అదద్భిః
	అస్ >	సన్	సన్తౌ	సన్తః
		సన్తమ్	సన్తౌ	సతః
		సతా	సద్భ్యామ్	సద్భిః మొ॥

3. దివ్ >	దీవ్యన్	దీవ్యన్తౌ	దీవ్యన్తః
	దీవ్యన్తమ్	దీవ్యన్తౌ	దీవ్యతః
	దీవ్యతా	దీవ్యద్భ్యాం	దీవ్యద్భిః
4.	పుత్రీయన్	పుత్రీయన్తౌ	పుత్రీయన్తః
	పుత్రీయన్తమ్	పుత్రీయన్తౌ	పుత్రీయతః
	పుత్రీయతా	పుత్రీయద్భ్యాం	పుత్రీయద్భిః
5.	కారయన్	కారయన్తౌ	కారయన్తః
	కారయన్తమ్	కారయన్తౌ	కారయతః
	కారయతా	కారయద్భ్యాం	కారయద్భిః
6.	చికీర్షన్	చికీర్షన్తౌ	చికీర్షన్తః
	చికీర్షన్తమ్	చికీర్షన్తౌ	చికీర్షతః
	చికీర్షతా	చికీర్షద్భ్యాం	చికీర్షద్భిః

(2) భవిష్యదర్థక క్రియాజన్యవిశేషణములు (Future participles): వీటికి భవిష్యత్ శత్రర్థకములని పేరు. ధాతువునకు భవిష్యదర్థక ప్రత్యయమైన 'స్య' చేర్చి ఆపైని పరస్మైపద ధాతువులకు అత్ చేర్చవలెను. వర్తమాన క్రియాజన్య విశేషణములో ఉపధా నకారము ఆగమముగా రాని ధాతువులకు కూడ ఈ భవిష్యదర్థక క్రియాజన్య విశేషణములలో వచ్చును.

భవిష్యత్ — కలగబోవుచున్న.

భవిష్యన్	భవిష్యన్తౌ	భవిష్యన్తః
భవిష్యన్తమ్	భవిష్యన్తౌ	భవిష్యతః
భవిష్యతా	భవిషద్భ్యామ్	భవిష్యద్భిః

గమిష్యత్ = వెళ్ళబోవుచున్న.

గమిష్యన్	గమిష్యన్తౌ	గమిష్యన్తః

గమిష్యన్తమ్ గమిష్యన్తౌ గమిష్యతః
గమిష్యతా మొ॥

హు> హోష్యన్ హోష్యన్తౌ హోష్యన్తః
హోష్యన్తమ్ హోష్యన్తౌ హోష్యతః
హోష్యతా మొ॥

దా> దాస్యన్ దాస్యన్తౌ దాస్యన్తః
దాస్యంతమ్ దాస్యన్తౌ దాస్యతః
దాస్యతా మొ॥

భూ> బోభవిష్యన్ బోభవిష్యంతౌ బోభవిష్యంతః
బోభవిష్యంతమ్ బోభవిష్యంతౌ బోభవిష్యతః
బోభవిష్యతా. మొ॥

N.B:- చివరి మూడిటికి వర్తమాన శత్రర్థకములో ఉపధా నకారము రాదు. ఇచ్చట వస్తుంది.

(3) మతుబంత తకారాంతములు:—ఇవి తద్ధితాంతములు. అనగా నామవాచకములమీద ఇంకొక ప్రత్యయము చేర్చి నిష్పత్తిచేయబడిన శబ్దాలు (Secondary derivatives). ఇవియును విశేషణములే. ఇంతకుపూర్వము చెప్పబడిన శత్రర్థక తకారాంతములు కృదంతములు (Primary derivatives). ధీ—(ఇది నామవాచకము) = (బుద్ధి) ధీ + మత్>ధీమత్ (బుద్ధిగలవాడు) ఈ ప్రత్యయము చేర్చవలసిన నామవాచకము అకారాంతమైనచో మ>వ గ మారును.

ఉదా॥ బలవత్; ధనవత్; గుణవత్

వీటికిని శత్రర్థకములవలెనే సర్వనామ స్థానములలో ఉపధా, 'న' కారము వచ్చును. అదియుగాక ప్రథమా ఏకవచనములో ప్రత్యయగతమైన అకారము దీర్ఘమగును. ధీమత్>ధీమన్త్>ధీమాన్త్>ధీమాన్త్స్ చివరి రెండు హల్లులును పోగా ధీమాన్ మిగులును.

ధీమత్ >	ధీమాన్	ధీమన్తౌ	ధీమన్తః
సం.ప్ర.	హేధీమన్	హే ,,	హే ,,
	ధీమన్తమ్	ధీమన్తౌ	ధీమతః
	ధీమతా	ధీమద్భ్యామ్	ధీమద్భిః మొ॥
శ్రీమత్ >	శ్రీమాన్	శ్రీమన్తౌ	శ్రీమన్తః
సం.ప్ర.	హేశ్రీమన్	హే ,,	హే ,,
	శ్రీమన్తమ్	శ్రీమన్తౌ	శ్రీమతః
	శ్రీమతా	శ్రీమద్భ్యామ్	శ్రీమద్భిః
గుణవత్ >	గుణవాన్	గుణవన్తౌ	గుణవన్తః
	హేగుణవన్	హే ,,	హే ,,
	గుణవన్తమ్	గుణవన్తౌ	గుణవతః
	గుణవతా మొ॥		
మఘవత్ >	మఘవాన్	మఘవన్తౌ	మఘవన్తః
	హేమఘవన్	హే ,,	హే ,,
	మఘవ నమ్	మఘవన్తౌ	మఘవతః
	మఘవతా మొ॥		

(4) భూతకాల కర్త్రర్థక క్రియాజన్య విశేషణములు.

(Past active participles).

ఇవి ధాతువునకు 'తవత్' ప్రత్యయము చేర్చగా ఏర్పడును.

కృ>కృతవత్ = చేసిన; గమ్>గతవత్ = వెళ్ళిన;

వంద్>వందితవత్ = నమస్కరించిన

సుబంతప్రక్రియలో ఇవి గుణవత్‌వంటి మతుబర విశేషణముల వలెనే ఉండును.

కృతవాన్ = (చేసినవాడు); కృతవాన్—కృతవంతౌ—కృతవంతః
గతవాన్ = (వెళ్ళినవాడు); గతవాన్—గతవంతౌ—గతవంతః
వందితవాన్ = (నమస్కరించినవాడు); వందితవాన్—వందితవంతౌ—వందితవంతః

(5) పరిమాణార్థక సర్వనామ విశేషణములు (Pronominal Adjectives of Quantity).

ఇవి యద్, తద్, ఏతద్ అను సర్వనామములకు 'వత్' అను ప్రత్యయమును చేర్చుటచేతను, ఇదమ్, కిమ్ అను సర్వనామములకు యత్ అను ప్రత్యయము చేర్చుటవల్లను ఏర్పడును. సుబంతప్రక్రియలో ఇవియు 'గుణవత్' వంటివే.

యద్ + వత్ > యావత్ — (పుం):-

యావాన్	యావంతౌ	యావంతః
యావంతం	యావంతౌ	యావతః
యావతా మొ॥		

తద్ + వత్ > తావత్ — (పుం):—

తావాన్	తావంతౌ	తావంతః
తావన్తమ్	తావంతౌ	తావతః
తావతా మొ॥		

ఏతద్ + వత్ > ఏతావత్ — (పుం):—

ఏతావాన్	ఏతావంతౌ	ఏతావంతః
ఏతావంతం	ఏతావంతౌ	ఏతావతః
ఏతావతా మొ॥		

ఇదం + యత్ > ఇయత్ — (పుం):—

ఇయాన్	ఇయంతౌ	ఇయంతః

ఇయంతం	ఇయంతౌ	ఇయతః
ఇయతా మొ॥		

కిమ్ + యత్ > కియత్ — (పుం):—

కియాన్	కియంతౌ	కియంతః
కియంతం	కియంతౌ	కియతః
కియతా మొ॥		

అనియతములు (Irregular)

భవత్ :— ఇది భూధాతువుయొక్క శతృర్థకరూపమైన 'భవత్' కాదు. మరి గుణవత్, బలవత్ ల వలె తద్ధితాంతమును కాదు. ఇది ఒక సర్వనామము. 'పూజ్యుడవయిన నీవు' అని దీని అర్థము. (Your Honour) వంటిది. ప్రథమపురుష, మధ్యమపురుష కాదు. సుబంత ప్రక్రియలో ఇది 'గుణవత్' వలె ఉండును.

భవాన్	భవన్తౌ	భవన్తః
హే భవన్	హే భవన్తౌ	హే భవన్తః
భవన్తమ్	భవన్తౌ	భవతః
భవతా మొ॥		

మహత్ :— పుట్టుకచే ఈ శబ్దము ఆదియందు మహ్ ధాతువు యొక్క శతృర్థకమే. కాని ఇప్పుడు ఆ అర్థమునందుకాని సుబంత ప్రక్రియయందుగాని దానికి శతృర్థకత్వమే లేదు. మతుబంత శబ్దముల క్రమమును లేదు. మతుబంతమువలె ఉపధా 'న' కారము వచ్చుటయే కాక ఉపధయందలి 'అ' ఐదు స్థానములలోను దీర్ఘమగును.

మహాన్	మహాన్తౌ	మహాన్తః
మహాన్తమ్	మహాన్తౌ	మహతః
మహతా మొ॥		

ఈ ఐదుస్థానములలోని దీర్ఘము, రాజన్ శబ్దమువంటి నకారాంత శబ్దముల అతిదేశమువలన వచ్చియుండును. ఈ దీర్ఘము 'అ'కు వృద్ధి.

బృహత్ :— ఇదియు విశేషణమే. సుబంత ప్రక్రియలో శత్ర ర్థకమువలె ఉండును.

బృహన్ బృహన్తౌ బృహన్తః
బృహన్తమ్ బృహన్తౌ బృహతః
బృహతా మొ॥

పృషత్ :— (లేడి) ఇది సహజనామవాచకమైనను మరుత్ వలె కాక, శత్రర్థకమువలె ఉండును.

పృషన్ పృషన్తౌ పృషన్తః
పృషన్తం పృషన్తౌ పృషతః
పృషతా మొ॥

తకారాంత నపుంసకములు, సహజనామవాచకములు :—

యకృత్ (పిత్తకోశము = Liver)

(1) యకృత్—యకృతీ—యకృంతి
యకృత్—యకృతీ—యకృంతి
యకృతా—యకృద్భ్యామ్—యకృద్భిః మొ॥

(2) జగత్ జగతీ జగంతి
జగత్ జగతీ జగంతి
జగతా జగద్భ్యామ్ జగద్భిః మొ॥

దకారాంత శబ్దములు

వీటిలోకూడ సహజములు, ధాత్వంతములు అని సిద్ధములలో రెండు విధములు. సుబంతప్రక్రియలో ఈ రెండింటికి భేదము లేదు. స్త్రీలింగ పుంలింగములలోను భేదము లేదు.

(1) మొదటిరకము:- సహజములు.

శరద్ (స్త్రీ) (శరత్కాలము)>శరత్—శరదౌ—శరదః
దృషద్ (స్త్రీ) (రాయి) >దృషత్ >దృషదౌ—దృషదః
ముద్ (స్త్రీ) (సంతోషము)>ముత్—ముదౌ—ముదః (ఇది ధాతువే)
సుహృత్—సుహృదౌ—సుహృదః (ఇది సమాసము పుం. స్త్రీ.)

(2) రెండవరకము:- ధాత్వంతములు. క్రవ్యాద్ వంటివి.

[క్రవ్యం 'అత్తి ఇతి' = (పచ్చి మాంసమును తినువాడు అని అర్థము. ఇది 'అద్' అను ధాతువు అంతమందుగల శబ్దము కావున ఇది ధాత్వంతము (పుం. స్త్రీ.)].

	క్రవ్యాత్	క్రవ్యాదౌ	క్రవ్యాదః
('విద్')	వేదవిత్	వేదవిదౌ	వేదవిదః

దివి + సద్

దివిషద్ = (స్వర్గమైన ఉండువాడు).

దివిషత్ దివిషదౌ దివిషదః

తమోనుద్ = సూర్యుడు (చీకటిని పోగొట్టువాడు)

తమోనుత్ తమోనుదౌ తమోనుదః

N:B: ఇట్టివే దకారాంత ధాత్వంతములన్నియు. ఈ ధాత్వంత సమాసపదములు, రూఢార్థకములు కానప్పుడు, ఏలింగమైనను కావచ్చును.

ఉదా॥ మహీరుట్ — ఇది వృక్షము అనే అర్థమున రూఢమైనది. వృక్షశబ్దము పుంలింగము గనుక, ఇదియు పుంలింగమేయైనది. మరి 'క్రవ్యాద్'కు అట్టి రూ ములేదు. ఇది ధర్మివాచకము. (Functional Adjective) కావున పుం, స్త్రీ, నపుంసక లింగములలో ఒకేరూపము. నపుంసకలింగ ప్రయోగము సాధారణముగ ఉండదు.

N.B: 'క్రవ్యాదీ' అనే స్త్రీలింగశబ్దము, 'క్రవ్యాదః' అనే అకారాంత పుంలింగ శబ్దమునకు స్త్రీలింగరూపము.

దకారాంత నపుంసకము (సహజము):—

హృద్ > హృత్ (హృదయము)

హృత్	హృదీ	హృంది
హృత్	హృదీ	హృంది
హృదా	హృద్భ్యామ్	హృద్భిః మొదలగునవి.

థకార, ధకారాంత శబ్దములు

వీటిలోనూ సిద్ధములలో సహజములు, ధాత్వంతములు అని రెండు విధములు.

1. మొదటిరకము:- వీరుధ్ (తీగ) స్త్రీ.

వీరుధ్ > వీరుద్ > వీరుత్

క్షుధ్ (ఆకలి) స్త్రీ.	క్షుధ్ > క్షుద్ > క్షుత్
సమిధ్ (సమిధ) స్త్రీ.	సమిధ్ > సమిద్ > సమిత్

వీరుత్	వీరుధౌ	వీరుధః
క్షుత్	క్షుధౌ	క్షుధః
సమిత్	సమిధౌ	సమిధః

2. రెండవరకము :- బుధ్ (పుం) [తెలిసినవాడు]. బుధ్ > భుద్ > భుత్. 'ధ'లోని మహాప్రాణము పశ్చాద్గతిపొంది, హల్ ప్రత్యయము పరమైనపుడు 'బు'మీద నిల్చును.

భుత్—బుధౌ—బుధః

అగ్నిమథ్ (అగ్నిని మథించువాడు)

అగ్నిమథ్ > అగ్నిమత్

మర్మవిధ్ (మర్మములను వేధించువాడు)

మర్మవిధ్ > మర్మవిద్ > మర్మవిత్

యుధ్ > యుద్ > యుత్ [యుద్ధము (స్త్రీ); యోధుడు (పుం)]

అగ్నిమత్	అగ్నిమథౌ	అగ్నిమథః
మర్మవిత్	మర్మవిధౌ	మర్మవిధః
యుత్	యుధౌ	యుధః

బుధ్.

	ఏ.వ.	ద్వి.వ.	బ.వ.
ప్ర.	భుత్	బుధౌ	బుధః
ద్వి.	బుధమ్	బుధౌ	బుధః
తృ.	బుధా	భుద్భ్యామ్	భుద్భిః
చ.	బుధే	భుద్భ్యామ్	భుద్భ్యః
పం.	బుధః	బుద్భ్యామ్	భుద్భ్యః
షష్ఠి.	బుధః	బుధోః	బుధామ్
సప్త.	బుధి	బుధోః	భుత్సు.

N.B.: ఈమహాప్రాణ పశ్చాద్గమనము మర్మవిధ్, అగ్నిమథ్ శబ్దములలో రాకపోవుటకు కారణము అయ్యేడ 'థ, ధ' ల పూర్వమందున్న వ, మ లకు మహాప్రాణములు లేకపోవుటయే.

నకారాంత శబ్దములు

వీటిలో పెక్కు రకములున్నవి. చెప్పబోయే వన్నియు పుంలింగములు.

I సహజ నామవాచకములు: సిద్ధములు: ఇవన్నీ అన్ ప్రత్యయాంతములు. (Last syllable "అన్").

రాజన్, బ్రహ్మన్, మూర్ధన్

II ధాతువునకు ఇన్ ప్రత్యయము చేర్చుటవలన ఏర్పడు కర్త్రర్థకములు—

క్రీడిన్; కామిన్; ఉపకారిన్; హారిన్; సంయమిన్ మొదలగునవి.

III నామవాచకములకు ఇన్, విన్, మిన్ అను మతుబర్థ ప్రత్యయములు చేరిన తద్ధితాంతములు (Possessive adjectives)—

గుణిన్, యశస్విన్, వాగ్మిన్ మొదలగునవి

1. అన్నంతములలో భేదములు :—

(a రాజన్, వృషన్, గ్రావన్, సుత్రామన్, సీమన్, గరిమన్, లఘిమన్, మహిమన్ మొ॥ ఇవన్నీ అసంయుక్తాక్షరము మీద అన్ చేరినవి. (చివరి మూడును, గురు, లఘు, మహత్ అను విశేషణముల మీదనుండివచ్చు భావార్థక తద్ధితాంతములు. (Secondary abstract nouns).

(b) శర్మన్, వర్మన్, బ్రహ్మన్, ఆత్మన్, యజ్వన్, పాప్మన్, సహకృత్వన్ (కలసి పనిచేసినవాడు; దీని మొదటిరూపము "సహకృతవాన్") ఇవి సంయుక్తాక్షరములమీద అన్ చేరిన శబ్దములు.

(c) శ్వన్, యువన్, మఘవన్ }
(d) పూషన్, అర్యమన్ } విశేష శబ్దములు.

(e) వృత్రహన్, బ్రహ్మహన్, భ్రూణహన్ మొ॥ ఇవి హన్ (చంపుట) అనే ధాతువు అంతమున గలవి.

2. పై అయిదు తరగతుల విశేష లక్షణములు :—

(1) 'హల్' ప్రత్యయము పరమైనప్పుడు తుది నకారము అన్నిటను లోపించును. ఉదా॥ రాజభిః, ఆత్మసు, మహిమభ్యః, యువభ్యామ్, వృత్రహభ్యామ్.

(2) a తరగతిలో వాటికి నివృత్తిస్థానములలో అచ్ ప్రత్యయము పరమైనప్పుడు ఉపధా అకారము లోపించును. (అనగా తుది సిలబిల్ లోని అచ్చు.)

ఉదా॥ రాజ్ఞః; రాజ్ఞా; సప్తమీ ఏకవచనములో అలోపము వైకల్పికము. ఉదా॥ రాజ్ఞి—రాజని.

(3) b తరగతి వాటిలో అకారము, మకార వకారములు రెండవ అక్షరముగాగల సంయుక్తాక్షరముమీద ఉన్నది కనుక అకారము లోపింపదు. ఉదా॥ఆత్మనః, యజ్వనః, బ్రహ్మణః.

N.B.:— మూర్ధన్ — సంయుక్తాక్షరమైనను, సంయోగములోని రెండవ అక్షరము మకారముగాని, వకారముగాని కాదుగనుక అకారము లోపించు మొదటి వర్గములో చేరినది. ఉదా॥ మూర్ధ్నః, మూర్ధ్నా.

(4) a, b. c. తరగతులకు సర్వనామస్థానములు ఐదింటను తుది సిలబిల్ అకారమునకు వృద్ధివచ్చును.

ఉదా॥	రాజా	రాజానౌ	రాజానః
	రాజానం	రాజానౌ	(రాజ్ఞః)
	ఆత్మా	ఆత్మానౌ	ఆత్మానః
	ఆత్మానం	ఆత్మానౌ	(ఆత్మనః)
	యువా	యువానౌ	యువానః
	యువానం	యువానౌ	(యూనః)

(5) d, e, తరగతులలో అవృద్ధి ఒక్క ప్రథమా ఏకవచనములోనే వచ్చును.

ఉదా॥	పూషా	పూషణౌ	పూషణః
	పూషణం	పూషణౌ	(పూష్ణః)
	అర్యమా	అర్యమణౌ	అర్యమణః

అర్యమణం	అర్యమణౌ	(అర్యమ్ణః)
వృత్రహా	వృత్రహణౌ	వృత్రహణః
వృత్రహణం	వృత్రహణౌ	(వృత్రఘ్నః)

(6) c తరగతివాటికి నివృత్తిస్థానములలో అచ్ ప్రత్యయము పరమైనప్పుడు ప్రాతిపదికలో వకారమునకు సంప్రసారణము వచ్చును.

ఉదా॥ శునః, శునా, శునే, శునః, శునః, శునోః, శునాం, శుని;

యూనః, యూనా, యూనే, యూనః, యూనః, యూనోః యూనాం, యూని;

మఘోనః, మఘోనా, మఘోనే, మఘోనః, మఘోనః, మఘోనోః, మఘోనాం, మఘోని.

(7) e తరగతివాటికి నివృత్తిస్థానములలో అచ్ ప్రత్యయము పరమైనప్పుడు, హకారము ఆంతరతమ్యమువల్ల ఘకారమగును. ఉదా॥

వృత్రఘ్నః, వృత్రఘ్నా, వృత్రఘ్నే, వృత్రఘ్నః, వృత్రఘ్నః, వృత్రఘ్నోః, వృత్రఘ్నామ్, వృత్రఘ్ని.

(8) వీటి అన్నిటికి సంబోధన ప్రథమలో అకారమునకు వృద్ధి రాదు. నకారము లోపింపదు.

ఉదా॥ హే రాజన్, హే ఆత్మన్, హే శర్మన్, హే పూషన్, హే వృత్రహన్;

(1) రాజన్:

రాజా	రాజానౌ	రాజానః
హే రాజన్	హే రాజానౌ	హే రాజానః
రాజానమ్	రాజానౌ	రాజ్ఞః (అకారలోపము)

(రాజ్ + అన్ + అస్ > రాజ్ + న్ + అస్ > రాజ్ + ఞ్ + అస్ > రాజ్ఞః).

రాజ్ఞా	రాజభ్యామ్	రాజభిః
రాజ్ఞే	రాజభ్యామ్	రాజభ్యః
రాజ్ఞః	రాజభ్యామ్	రాజభ్యః
రాజ్ఞః	రాజ్ఞోః	రాజ్ఞామ్
రాజ్ఞి, రాజని	రాజ్ఞోః	రాజసు

(2) మూర్ధన్ :

మూర్ధా	మూర్ధానౌ	మూర్ధానః
మూర్ధానం	మూర్ధానౌ	మూర్ధ్నః

(3) శ్వన్ :

శ్వా	శ్వానౌ	శ్వానః
శ్వానమ్	శ్వానౌ	శునః

శ్వన్ + అస్ > శ్ + వ్ + అన్ + అస్ > శ్ + వ్ + న్ + అస్ > శ్ + ఉ + న్ + అస్ > శున్ + అస్ > శునః.

N.B. :— సంప్రసారణమువల్ల 'వ' లోని హల్ అంశకు మాత్రమే 'ఉ' వచ్చినది. దానిమీద ఉన్న 'అ' సంప్రసారణములో లోపించును. ఇట్లే శునా, శునః, శునాం, శుని మొదలగు రూపములు.

(4) యువన్ :

యువా	యువానౌ	యువానః
హే యువన్	హే యువానౌ	హే యువానః
యువానం	యువానౌ	యూనః
యూనా	యువభ్యాం	యువభిః

(5) మఘవన్ :

మఘవా	మఘవానౌ	మఘవానః
హే మఘవన్	హే మఘవానౌ	హే మఘవానః
మఘవానం	మఘవానౌ	మఘోనః

(6) ఆత్మన్ :

ఆత్మా	ఆత్మానౌ	ఆత్మానః
హే ఆత్మన్	హే ఆత్మానౌ	హే ఆత్మానః
ఆత్మానం	ఆత్మానౌ	ఆత్మనః

(7) పూషన్ :

	పూషా (అకారవృద్ధి ప్ర.ఏ. లోనే).	పూషణౌ	పూషణః
	హే పూషన్	హే పూషణౌ	హే పూషణః
	పూషణం	పూషణౌ	పూష్ణః
	పూష్ణా	పూషభ్యాం	పూషభిః
సప్త:	పూష్ణి, పూషణి	పూష్ణోః	పూషసు

(8) అర్యమన్ :

అర్యమా	అర్యమణౌ	అర్యమణః
హే అర్యమన్	హే అర్యమణౌ	హే అర్యమణః
అర్యమణం	అర్యమణౌ	అర్యమ్ణః
అర్యమ్ణా	అర్యమభ్యాం	అర్యమభిః

(9) వృత్రహన్ :

	వృత్రహా	వృత్రహణౌ	వృత్రహణః
	హే వృత్రహన్	హే వృత్రహణౌ	హే వృత్రహణః
	వృత్రహణం	వృత్రహణౌ	వృత్రఘ్నః
సప్త:	వృత్రఘ్ని, వృత్రహణి	వృత్రఘ్నోః	వృత్రహసు

సిద్ధ నకారాంత నామవాచకములలో అనియతములు :—

(1) పథిన్ :— దీనికి సర్వనామస్థానములలో పంథన్ రూపము వచ్చి అకారమునకు వృద్ధివచ్చును. ప్రథమా ఏకవచనములో హల్

ప్రత్యయము పరమగునుగనుక, నకారము లోపించును. విసర్గ చేరుటయే ఇట విశేషము. — పంథాః.

నివృత్తిస్థానములలో అచ్ ప్రత్యయము పరమైనప్పుడు ప్రాతిపదికలో ఇకారము లోపించి పథ్ మిగులును. కాబట్టి పంథన్-దృఢ ప్రాతిపదిక; పథి — మధ్యమ ప్రాతిపదిక—పథ్ — దుర్బల ప్రాతిపదిక.

పంథాః	పంథానౌ	పంథానః
పంథానమ్	పంథానౌ	పథః
పథా	పథిభ్యాం	పథిభిః

N.B.:- ఇతర నకారాంత శబ్దములకురాని ప్ర. ఏ. వ. 'స్' ఈ పథిన్ శబ్దములో ఉండుటకు కారణమిది:—

అతి ప్రాచీనకాలములో ఈ పథిన్ శబ్దానికి రెండు ప్రాతిపదికము లుండెను.

ఒకటి పంథా—అకారాంతము.

దాని ప్ర.ఏ.వ. పంథాః (గోపాః వలె)

రెండవది—పంథన్ (నకారాంతము)

దాని ప్ర. ఏ. వ. పంథా (రాజావలె)

పథిన్ శబ్దములో ఈ రెండున్ను కొంతవరకు కలసిపోయినవి అని, భాషాచరిత్రజ్ఞుల సిద్ధాంతము.

(2) మథిన్ శబ్దము పథిన్ శబ్దము వంటిది.

మంథాః	మంథానౌ	మంథానః
మంథానం	మంథానౌ	మథః
మథా	మథిభ్యాం	మథిభిః

(3) అర్వన్ (జవనాశ్వము):—ఇది ప్రథమా ఏకవచనములో మాత్రమే నకారాంత శబ్దలక్షణముకలది. అపైని మతుబంత తకారాంత శబ్దమువలె ఉండును.

అర్వా	అర్వన్తౌ	అర్వ న్తః
హే అర్వన్	హే అర్వన్తౌ	హే అర్వ న్తః
అర్వ న్తమ్	అర్వన్తౌ	అర్వతః

N.B. : మత్వర్థీయమైన వత్ ప్రత్యయము (మ>వ) వంటి ప్రత్యయము, కృత్ ప్రత్యయములలో కూడ ఉన్నట్లు ఈ శబ్దమును నిదర్శనముగా చూపుదురు. అట్లే 'ఇన్' ప్రత్యయము కృత్తులలోను, తద్ధితములలోను కలదు.

క్రీడ్ + ఇన్ = క్రీడిన్ — కృదంతము

బల + ఇన్ = బలిన్ — తద్ధితాంతము.

II ధాతువునకు ఇన్ ప్రత్యయము చేర్చుటవలన ఏర్పడు కర్త్రర్థకములు (కృదంతములు).

ఉదా॥ క్రీడ్ + ఇన్ > క్రీడిన్
కృ + ఇన్ > కారిన్ (ఉపకారిన్)
గమ్ + ఇన్ > గామిన్ (శీఘ్రగామిన్)
పా + ఇన్ > పాయిన్ (మద్యపాయిన్)
శీ + ఇన్ > శాయిన్ (శేషశాయిన్)
ద్విష్ + ఇన్ > ద్వేషిన్
ద్రుహ్ + ఇన్ > ద్రోహిన్.

N.B. :— ధాతువులకు గుణవృద్ధులు రాదగిన అవకాశము ఉన్నచో ప్రత్యయము ముందు ఆ రూపములు వచ్చును.

వీటికి ప్రథమా ఏకవచనములో మాత్రమే అంత్యాచ్చునకు దీర్ఘము ఉండును. హల్ ప్రత్యయము పరమైనప్పుడు ప్రాతిపదికలో నకారము లోపించుట సహజ నామవాచకములలోవలెనే జరుగును.

(1)	క్రీడీ	క్రీడినౌ	క్రీడినః
	హే క్రీడిన్	హే క్రీడినౌ	హే క్రీడినః
	క్రీడినం	క్రీడినౌ	క్రీడినః
	క్రీడినా	క్రీడిభ్యాం	క్రీడిభిః
(2)	ఉపకారీ	ఉపకారిణౌ	ఉపకారిణః
	హే ఉపకారిన్	హే ఉపకారిణౌ	హే ఉపకారిణః
	ఉపకారిణం	ఉపకారిణౌ	ఉపకారిణః
	ఉపకారిణా	ఉపకారిభ్యాం	ఉపకారిభిః
(3)	ద్రోహీ	ద్రోహిణౌ	ద్రోహిణః
	హే ద్రోహిన్	హే ద్రోహిణౌ	హే ద్రోహిణః
	ద్రోహిణం	ద్రోహిణౌ	ద్రోహిణః
	ద్రోహిణా	ద్రోహిభ్యాం	ద్రోహిభిః
(4)	హారీ	హారిణౌ	హారిణః
	హే హారిన్	హే హారిణౌ	హే హారిణః
	హారిణం	హారిణౌ	హారిణః
	హారిణా	హారిభ్యాం	హారిభిః

III నామవాచకములకు ఇన్, విన్, మిన్ అను మతుబర్థ ప్రత్యయములు చేర్చిన తద్ధితాంతములు. (Possessive Adjectives).

(1) ఇన్ అను ప్రత్యయము ఒక్క అకారాంత శబ్దములకే చేరును.

గుణ + ఇన్ > గుణిన్ (గుణముగలవాడు)
ప్రథమా ఏ. వ. రూపము గుణీ
బల + ఇన్ > బలిన్ (బలముకలవాడు) > బలీ
శశ + ఇన్ > శశిన్ (చంద్రుడు) > శశీ

కర + ఇన్ > కరిన్ (ఏనుగు) > కరీ

చక్ర + ఇన్ > చక్రిన్ > చక్రీ

పక్ష + ఇన్ > పక్షిన్ > పక్షీ

సుబంతప్రక్రియలో క్రీడిన్ మొదలగువాటికి వీటికి భేదములేదు.

పక్షీ   పక్షిణౌ   పక్షిణః

(2) విన్ ప్రత్యయము ముఖ్యముగా అస్ చివరి సిలబిల్‌గా గల యశస్, మనస్ మొదలగు నపుంసకలింగ పదములకు చేరును. (అసంతములు).

యశస్ + విన్ > యశస్విన్ (యశస్సుగలవాడు)—యశస్వీ

మనస్ + విన్ > మనస్విన్—మనస్వీ

ఇవికాక మేధా, మాయా, స్రజ్ అనే స్త్రీలింగ శబ్దములకు విన్ చేరును.

మేధా + విన్ > మేధావిన్ (మేధగలవాడు)

మేధావీ   మేధావినౌ   మేధావినః

మాయావీ   మాయావినౌ   మాయావినః

స్రగ్వీ   స్రగ్విణౌ   స్రగ్విణః

(స్రజ్ + విన్ > స్రక్ + విన్ > స్రగ్ + విన్ = స్రగ్విన్).

(ఇన్, విన్ చేరినంతమాత్రమున వత్, మత్ చేరరాదని లేదు).

(3) వాక్ + మిన్ > వాగ్మిన్ > వాగ్మి

ఇది గ్మిన్ ప్రత్యయమని వైయాకరణు లందురు.

వాచ్ + గ్మిన్ > వాగ్మిన్.

భాషా శాస్త్రజ్ఞులు 'మిన్' ప్రత్యయమందురు.

వాగ్మీ   వాగ్మినౌ   వాగ్మినః

స్వా + మిన్ > స్వామిన్ (స్వామీ)

స్వామీ స్వామినౌ స్వామినః

—: నకారాంత నపుంసకములు. (సహజములు) :—

ఇవి రెండు విధములు.

1. ధామన్, దామన్, నామన్ మొదలగు అసంయుక్తాక్షర పూర్వక నకారాంతములు.

2. శర్మన్ — వర్మన్ — మర్మన్ — చర్మన్ — భస్మన్ — బ్రహ్మన్ (పరబ్రహ్మన్) — ఇత్యాది సంయుక్తాక్షరపూర్వక నకారాంతములు.

వీటిలో అసంయుక్తపూర్వకములకు ప్రథమా ద్వితీయా ద్వివచనములలో ఉపధయందలి అకారమునకు వైకల్పికముగా లోపము.

ఉదా॥ నామ నామనీ, నామ్నీ నామాని
నామ నామనీ, నామ్నీ నామాని

శేషము రాజన్ శబ్దమువలె.

3. సంయుక్త పూర్వకములకు అట్టి అకారలోపము రాదు. (సంయుక్తములో రెండవది మ, వ, అగుచో అకారము లోపింపదని పుంలింగ శబ్దములలో చెప్పబడినది.)

వర్మ వర్మణీ వర్మాణి
వర్మ వర్మణీ వర్మాణి మొ॥

శేషము ఆత్మన్ శబ్దమువలె.

N.B. బ్రహ్మన్ (పుం) చతుర్ముఖ బ్రహ్మ
(న) పరబ్రహ్మ

శర్మన్ (పుం) బ్రాహ్మణ వాచకము
(న) శుభము
వర్మన్ (పుం) క్షత్రియ వాచకము
(న) కవచము

—: అనియతము—అహన్ (దినము) :—

ఇది అచ్ ప్రత్యయము చేరునపుడు నకారాంతముగ, హల్ ప్రత్యయము చేరునపుడు సకారాంతముగ ఉండును. ఆ సకారము విసర్గ స్థానీయముగావున విసర్గ సంధికార్యములు జరుగును.

	అహః	అహనీ, అహ్నీ	అహాని
	అహః	అహనీ, అహ్నీ	అహాని
తృ.	అహ్నా	అహోభ్యాం	అహోభిః
స.	అహని, అహ్ని	అహ్నోః	అహస్సు

సమాసములలో అహర్పతిః, అహరహః అని రేఫాంతముగాకూడ కానవచ్చును. వాటికొరకు వేరే సూత్రములు చెప్పబడినవి.

N:B:-అతి ప్రాచీనకాలములో నకారాంత, రేఫాంత శబ్దములుకొన్ని తారుమారైనవి. అట్లే సకారాంత రేఫాంత శబ్దములును తారుమారైనవి.

ఈ అహన్ శబ్దము వ్యస్తముగాను, సమాసములలోను పైసిద్ధాంతమునకు దృష్టాంతమగును.

పకారాంత శబ్దములు

పకారాంత సిద్ధములలో (1) సహజ నామవాచకములు (2) ధాత్వంతములు అని రెండు విధములు. వీటికిని పుంలింగ స్త్రీలింగ శబ్దముల రూపభేదము లేదు.

(1) అప్ > (నీళ్ళు) (స్త్రీ) (నిత్యబహువచనము) ప్రథమా బహువచనములో 'అ'కు వృద్ధివచ్చి 'ఆపః' అగును. భ్యామ్, భిస్ లు పరమైనప్పుడు 'ప'కు 'ద' ఆదేశము వచ్చును.

ఆపః, అపః, అద్భిః, అద్భ్యః అద్భ్యః, అపాం, అప్సు

(2) ధాత్వంతములు :— ధర్మ + గుప్ > ధర్మగుప్ (ధర్మమును కాపాడువాడు).

ధర్మగుప్	ధర్మగుపౌ	ధర్మగుపః

భకారాంత శబ్దములు

కకుభ్ (దిక్కు) (స్త్రీలింగము)

కకుప్	కకుభౌ	కకుభః

రేఫాంత శబ్దములు

వీటిలో పుంలింగములు లేవు. గిర్, పుర్, ధుర్, ద్వార్ ఇవి సహజ నామవాచకములు. స్త్రీలింగములు.

గిర్, పుర్, ధుర్ శబ్దములకు హల్ప్రత్యయము పరమైనప్పుడు ప్రాతిపదికలో అచ్చు దీర్ఘమగును.

1.	గీః	గిరౌ	గిరః
	గిరం	గిరౌ	గిరః
	గిరా	గీర్భ్యామ్	గీర్భిః
స.	గిరి	గిరోః	గీర్షు
2.	పూః	పురౌ	పురః
3.	ధూః	ధురౌ	ధురః
4.	ద్వాః	ద్వారౌ	ద్వారః

రేఫాంత నపుంసకలింగము వార్ (నీరు)

వార్ >	వాః	వారీ	వారి
	వాః	వారీ	వారి
	వారా	వార్భ్యామ్	వార్భిః

N.B. :—సముద్రవాచకములైన వార్ధిః, వారిధిః అను రెండు శబ్దములలో 'వార్ధిః' అనునది ఈ శబ్దమునుండి వచ్చినది. రెండవది వారిధిః,ఇకారాంత నపుంసక శబ్దమైన 'వారి' శబ్దమునుండి పుట్టినది.

వకారాంత శబ్దములు

అంతస్థములలో రేఫాంతములు తప్ప వకారాంతమైనది వ్ శబ్దము సందిగ్ధమైనది ఒకటి ఉన్నది. ఇది స్త్రీలింగము. ఇది వకారాంతమే అని వైయాకరణులును, ఉకారాంతమైన 'ద్యు' శబ్దమే ప్రాతిపదికగా కలది అని భాషాశాస్త్రజ్ఞులును చెప్పుదురు. అంతమేదైనను విభక్త్యంత రూపములు రెంటికీ ఒకటే.

ప్ర. ఏ. వ. ద్యౌః ('ద్యు'కు వృద్ధి 'ద్యౌః) ఆపైన అచ్ ప్రత్యయములు చేరునపుడు, దివ్ రూపమును, హల్ ప్రత్యయములు చేరునపుడు ద్యు రూపమును ఉండును.

ప్రాతిపదిక 'ద్యు' అనుకొంటే ప్రక్రియ ఇది:— ప్ర.ఏ.వ. లో వృద్ధి ద్యు>ద్యౌః.

ప్ర.ద్వి.వ.లో 'ద్ + య్ + ఉ' అను వర్ణములలో రెండవది బలహీనమై మూడవది బలపడగా ద్ + ఇ + వ్ అగును.

ద్ + ఇ + వ్ > దివ్; దివ్ + ఔ > దివౌ; దివ్ + అస్ > దివః

హల్ ప్రత్యయములు పరమైనప్పుడు ప్రాతిపదికయే ఉండును. ద్యుభ్యాం—ద్యుభిః మొ॥

అట్లుగాక ప్రాతిపదిక దివ్ అనుకొంటే ప్రక్రియ ఇది :-

ద్ + ఇ + వ్ — ఈ మూడు వర్ణములలో రెండవది బలపడి మూడవది బలహీనము కాగా (ద్ + య్ + ఉ) 'ద్యు' అగును.

ద్యౌః	దివౌ	దివః
దివమ్	దివౌ	దివః
దివా	ద్యుభ్యామ్	ద్యుభిః
దివే	ద్యుభ్యామ్	ద్యుభ్యః
దివః	ద్యుభ్యామ్	ద్యుభ్యః
దివః	దివోః	దివామ్
దివి	దివోః	ద్యుషు

శవర్ణాంతములు

వీటిలోకొన్నిట ప్రథమపురుష ఏకవచనములలో శ>క అగును. మరికొన్నిట శ>ట అగును. ఈమార్పు అన్ని హల్ ప్రత్యయములు ముందును ఉండును. ఇందు సిద్ధములలో సహజములు, ధాత్వంతములు అని రెండు రకములును. ఉపమావాచక సర్వనామ విశేషణములు కొన్నియు ఉన్నవి. వీటిలో ఉపమావాచక సర్వనామ విశేషములకు మాత్రము పుంలింగ స్త్రీలింగ శబ్దముల రూపభేదముండును. ఇక్కడ పుంలింగ రూపములే చెప్పబడును.

(1) సహజ నామవాచకములు :-

a. దిక్	దిశౌ	దిశః
దిశం	దిశౌ	దిశః
దిశా	దిగ్భ్యాం	దిగ్భిః

b. విట్	విశౌ	విశః
విశం	విశౌ	విశః
విశా	విడ్భ్యాం	విడ్భిః

(2) ధాత్వంతము :—

తత్వదృక్	తత్వదృశౌ	తత్వదృశః

(3) ఉపమావాచక సర్వనామ విశేషణములు :—

యాదృశ్>యాదృక్; తాదృశ్>తాదృక్; మాదృశ్>మాదృక్; త్వాదృశ్>త్వాదృక్; ఈదృశ్>ఈదృక్; కీదృశ్>కీదృక్; అస్మాదృశ్>అస్మాదృక్; యుష్మాదృశ్>యుష్మాదృక్ మొ॥

ఇంకొక విశేషశబ్దము — "పురోడాశ్" ఇది హల్ ప్రత్యయము ముందు సకారాంతముగను, అచ్ ప్రత్యయముముందు శవర్ణాంతముగను ఉండును.

పురోడాః (హవిస్సు)	పురోడాశౌ	పురోడాశః
పురోడాశం	పురోడాశౌ	పులోడాశః
పురోడాశా	పురోడోభ్యామ్ (అశ్>అస్)	పురోడోభిః
స. పురోడాశి	పురోడాశోః	పురోడస్సు (అశ్>అస్)

షకారాంతములు

ష>ట

ద్విష్>ద్విట్ (శత్రువు) ముష్>ముట్-రత్నముట్-(రత్నాలదొంగ)	ఇవి ధాత్వంతములు
ప్రావృష్>ప్రావృట్ (వర్షాకాలము) త్విష్>త్విట్ (కాంతి)	సహజ నామవాచకములు స్త్రీలింగములు.

1.	ద్విట్	ద్విషౌ	ద్విషః
	ద్విషం	ద్విషౌ	ద్విషః
	ద్విషా	ద్విడ్భ్యామ్	ద్విడ్భిః
2.	రత్నముట్	రత్నముషౌ	రత్నముషః
	రత్నముషం	రత్నముషౌ	రత్నముషః
	రత్నముషా	రత్నముడ్భ్యాం	రత్నముడ్భిః
3.	ప్రావృట్	ప్రావృషౌ	ప్రావృషః
	ప్రావృషం	ప్రావృషౌ	ప్రావృషః
	ప్రావృషా	ప్రావృడ్భ్యాం	ప్రావృడ్భిః

సకారాంతములు

ఇందు సహజ నామవాచకములు, విశేషణములు అని రెండు రకములున్నవి. సహజములు మూడు లింగములలోను ఉన్నవి. వీటిలో పుంలింగ స్త్రీలింగాలలో ప్రథమా ఏకవచనములోగల తుది హ్రస్వాచ్చు దీర్ఘమగును.

వేధస్ > వేధాః (పుం)

	వేధాః	వేధసౌ	వేధసః
	హే వేధః	హే వేధసౌ	హే వేధసః
	వేధసమ్	వేధసౌ	వేధసః
	వేధసా	వేధోభ్యాం	వేధోభిః
స.	వేధసి	వేధసోః	వేధస్సు

చంద్రమస్ > చంద్రమాః (పుం)

చంద్రమాః	చంద్రమసౌ	చంద్రమసః

జాతవేదస్ > జాతవేదాః (అగ్ని పుం)

జాతవేదాః	జాతవేదసౌ	జాతవేదసః

మాస్ (నెల) (పుం)

మాః	మాసౌ	మాసః
మాసం	మాసౌ	మాసః
మాసా	మాభ్యాం	మాభిః

పురోధస్ > పురోధాః (పురోహితుడు)

పురోధాః	పురోధసౌ	పురోధసః
పురోధసం	పురోధసౌ	పురోధసః
పురోధసా	పురోధోభ్యాం	పురోధోభిః

దోస్ > దోః (భుజము పుం)

దోః	దోషౌ	దోషః
దోషం	దోషౌ	దోషః
దోషా	దోర్భ్యామ్	దోర్భిః

ఇక్కడ సకారమునకు పూర్వమందు అకారేతరమైన అచ్చు ఉన్నది. కావున స > ష; నాదాక్షరముపరమైనది కావునను, పదస్థానము కావునను స > ః రేఫగా మారి దోర్భ్యాం; దోర్భిః అయినది.

పుంస్ (మగవాడు):—ఈశబ్దప్రక్రియలో ప్రాతిపదికకు ఈక్రింది మార్పులు వచ్చును.

దృఢస్థానము — పుమాంస్
దుర్బలస్థానము — పుంస్
మధ్యమస్థానము — పుమ్

పుమాన్	పుమాంసౌ	పుమాంసః
హే పుమన్	హే పుమాంసౌ	హే పుమాంసః
పుమాంసమ్	పుమాంసౌ	పుంసః
పుంసా	పుంభ్యామ్	పుంభిః

ఉశనస్ — (శుక్రుడు) } వీటికి ప్ర. ఏ. వచనములలో విసర్గ
అనేహస్—(కాలము) } రాదు.

ఉశనా	ఉశనసౌ	ఉశనసః
ఉశనసం	ఉశనసౌ	ఉశనసః
ఉశనసా	ఉశనోభ్యాం	ఉశనోభిః

సంబోధన ప్రథమావిభక్తి :

హే ఉశనస్
హే ఉశనః } హే ఉశనసౌ హే ఉశనసః
హే ఉశన

అనేహా	అనేహసౌ	అనేహసః
అనేహసం	అనేహసౌ	అనేహసః
అనేహసా	అనేహోభ్యాం	అనేహోభిః

N.B:— పుం. అను అక్షరమునకు సమాసములో ఊష్మేతర శ్వాసాక్షరము (వర్గప్రథమ, ద్వితీయాక్షరములు) పరమైనచో మధ్య సకారము ఆగమముగా వచ్చునని శాస్త్రము.

ఉదా॥ పుం + కోకిలః > పుం + స్ + కోకిలః > పుంస్కోకిలః

N.B:— సమాసమున మధ్యమ ప్రాతిపదిక రూపమునకుబదులు దుర్బల ప్రాతిపదికరూపము వచ్చినది.

పుంలింగః — పుంభావః — ఇవి సమాసములు. కావున మధ్యమ ప్రాతిపదికయే పూర్వపదముగా ఉన్నది. పుం + కోకిలః కూడా సమాసమే. కాని ఇక్కడ పుంకోకిలః అగుటకు బదులు పుంస్ అనే దుర్బల ప్రాతిపదిక నిలచి పుంస్కోకిలః అయినది.

స్త్రీ లింగములు.

అప్సరస్ > అప్సరాః — అప్సరసౌ — అప్సరసః

ఉషస్ > ఉషాః — ఉషసౌ — ఉషసః

అశిస్ > ఆశీః — (దీనికి హల్ ప్రత్యయము ముందు 'ఇ' దీర్ఘమగును.

ఆశీః	ఆశిషౌ	ఆశిషః
ఆశిషం	ఆశిషౌ	ఆశిషః
ఆశిషా	ఆశీర్భ్యాం	ఆశీర్భిః

భాస్ — భాః — భాసౌ — భాసః
భాసం — భాసౌ — భాసః
భాసా — భాభ్యాం — భాభిః

సకారాంత నపుంసకలింగ శబ్దములు

ఇందు — a) యశస్, తమస్, చేతస్, మనస్, వచస్ అను అసంతములును.

b) రోచిస్, శోచిస్, హవిస్ మొదలగు ఇసంతములును.

c) ధనుస్, ఆయుస్ మొదలగు ఉసంతములును కలవు.

a.	ప్ర.	యశః	యశసీ	యశాంసి
	ద్వి.	యశః	యశసీ	యశాంసి
	తృ.	యశసా	యశోభ్యాం	యశోభిః
	సప్త.	యశసి	యశసోః	యశస్సు
b.	ప్ర.	రోచిః	రోచిషీ	రోచింషి
	ద్వి.	రోచిః	రోచిషీ	రోచింషి
	తృ.	రోచిషా	రోచిర్భ్యాం	రోచిర్భిః
	సప్త.	రోచిషి	రోచిషోః	రోచిష్షు
c.	ప్ర.	ధనుః	ధనుషీ	ధనూంషి
	ద్వి.	ధనుః	ధనుషీ	ధనూంషి

తృ.	ధనుషా	ధనుర్భ్యాం	ధనుర్భిః
స.	ధనుషి	ధనుషోః	ధనుష్షు

N.B:—పై శబ్దములలో ద్వివచనములలో వచ్చిన 'ఈ' ప్రత్యయ దీర్ఘము. దానిని ప్రాతిపదికలో పెంపుగా భావింపరాదు. ప్రాతిపదికకు వచ్చేది పెంపే దృఢస్థాన లక్షణము.

సకారాంత విశేషణములు
(పుంలింగ శబ్దములు)

(1) తరభావాత్మక విశేషణములు (Adjectives of comparative degree.)

ఇవి విశేషణముయొక్క ప్రకృతి రూపమునకు (Positive) ఈయస్. అను ప్రత్యయము చేర్చుటచేత ఏర్పడును.

ఉదా॥ అణు > అణీయస్; గురు > గురీయస్; లఘు > లఘీయస్

వీటికి సర్వనామస్థానములలో 'స'కారమునకు ముందు 'న'కారమున్ను తుది సిలబిల్‌లోని అకారమునకు దీర్ఘమున్ను వచ్చును.

గరీయస్ > గరీయాన్స్ > గరీయాన్

లఘియస్ > లఘీయాన్స్ > లఘీయాన్

	గరీయాన్	గరీయాంసౌ	గరీయాంసః
	గరీయాంసమ్	గరీయాంసౌ	గరీయసః
	గరీయసా	గరీయోభ్యాం	గరీయోభిః
సప్త.	గరీయసి	గరీయసోః	గరీయస్సు

కొన్నిటికి 'ఈయన్'కు బదులు 'యస్' చేరును.

ఉదా॥ భూయన్ > భూయాన్స్ > భూయాన్

భూయాన్	భూయాంసౌ	భూయాంసః
భూయాంసం	భూయాంసౌ	భూయసః
భూయసా	భూయోభ్యాం	భూయోభిః

(2) వస్ ప్రత్యయాంతములు (Past active prefect participles·):- ఈప్రత్యయము సాక్షాత్తు ధాతువునకుచేర్పబడదు. ధాతువునకు పరోక్ష భూతకాలములో వచ్చు అభ్యస్తరూపముమీద ఇది చేర్పబడును.

గమ్ > 'జగమ్' ఈ అభ్యస్తరూపమునకు వస్ చేర్చినచో 'జగ్మివస్' (వెళ్ళిన) అగును.

సీద్ > సేదివస్ (సమీపమున ఉండిన)

ఉప + ఈః > ఉపేయివస్ (దగ్గరకు వెళ్ళియుండిన)

స్థ > తస్థ్ > తస్థివస్ (నిలుచుండిన)

వస్ కు ముందు కొన్ని ధాతువులకు 'ఇ' చేరును. కొన్నిటికి చేరదు. ఆ వివరణము స్థలాంతరమున చెప్పబడును.

వీటికికూడ సర్వనామస్థానములలో పైవాటికివలెనే నకారాగమము ఉపధాచ్చునకు దీర్ఘము వచ్చును. వివృత్తిస్థానములలో అచ్ ప్రత్యయముపరమైనప్పుడు ప్రత్యయములోని 'వ'కారమునకు సంప్రసారణము వచ్చి వస్ > ఉస్ అగును. ఈ వస్ ప్రత్యయము కారణముగా ప్రాతిపదికలో వచ్చిన ఇకారము లోపించును. హల్ ప్రత్యయములకుముందు సకారము దకారమగును. వస్ > వద్, ఈ మార్పునకు ఉపపత్తిలేదు.

ప్ర.	తస్థివాన్	తస్థివాంసౌ	తస్థివాంసః
ద్వి.	తస్థివాంసం	తస్థివాంసౌ	తస్థుషః

[తస్థివస్ > తస్థ్ + ఉస్ + అః > తస్థుషః]

తృ.	తస్థుషా	తస్థివద్భ్యామ్	తస్థివద్భిః
సప్త.	తస్థుషి	తస్థుషోః	తస్థివత్సు

ఈజాతి శబ్దములలో విద్వస్ (విద్వాన్) శబ్దము వస్ ప్రత్యయాంతమే యైనను శత్రర్థకముగా గ్రహింపబడినది. ఈ శబ్దములో వస్ ప్రత్యయము అనభ్యస్త ధాతువునకే చేరుచున్నది. విద్ + వస్ > విద్వస్.

	విద్వాన్	విద్వాంసౌ	విద్వాంసః
	విద్వాంసమ్	విద్వాంసౌ	విదుషః
	విదుషా	విద్వద్భ్యామ్	విద్వద్భిః
స.	విదుషి	విదుషోః	విద్వత్సు

హకారాంత శబ్దములు

హకారాంత శబ్దములు సాధారణముగా ధాత్వంతములు. వీటికిని లింగభేదమునుబట్టి శబ్ద రూపభేదము లేదు. ధాతువు చివర ఉన్న హకారము ఆంతరతమ్యమువలన ఘ, ఢ, ధ అనే అక్షరములుగా మారును. అవి క్రమముగా క, ట, తగా మారును. దుహ్ > దుఘ్ > దుక్ (పాలు పితుకువాడు—పుంలింగము). ఇక్కడ మహాప్రాణత్వముయొక్క పశ్చాద్గతి పూర్వము చెప్పబడినది. మధులిహ్ (పుం) > మధులిడ్ > మధులిట్ (మధువును పీల్చునది—తుమ్మెద).

రుహ్ :—మహీరుహ్ > మహీరుఢ్ > మహీరుట్ (వృక్షము-పుం.)

నహ్ :—ఉపానహ్ > ఉపానధ్ > ఉపానత్ (పాదరక్ష స్త్రీ)

N·B:—[చెప్పులు, పాదములకు త్రాటితో కట్టుకొన్న ఆచారము నాటి శబ్దము].

(1)	ధుక్	దుహౌ	దుహః
	దుహమ్	దుహౌ	దుహః

	దుహే	దుగ్భ్యామ్	దుగ్భిః
స.	దుహి	దుహోః	ధుక్షు
(2)	మధులిట్	మధులిహౌ	మధులిహః
	మధులిహమ్	మధులిహౌ	మధులిహః
	మధులిహే	మధులిడ్భ్యామ్	మధులిడ్భిః
స.	మధులిహి	మధులిహోః	మధులిట్సు
(3)	ఉపానత్	ఉపానహౌ	ఉపానహః
	ఉపానహమ్	ఉపానహౌ	ఉపానహః
	ఉపానహే	ఉపానద్భ్యామ్	ఉపానద్భిః
స.	ఉపానహి	ఉపానహోః	ఉపానత్సు

తురాసాహ్ > తురాషాట్ (పుం) = ఇంద్రుడు.

(తురా + సహ్ = శత్రువుల తొందరను సహించువాడు)

దీనిలో హల్ ప్రత్యయము పరమైనప్పుడు సా > షాగ మారును.

(4)	తురాషాట్	తురాసాహౌ	తురాసాహః
	తురాసాహమ్	తురాసాహౌ	తురాసాహః
	తురాసాహే	తురాషాడ్భ్యాం	తురాషాడ్భిః
స.	తురాసాహి	తురాసాహోః	తురాషాట్సు

అనియతములు :– అనడ్వహ్ (పుం) = ఎద్దు (బండిలాగునది) ప్రాతిపదిక–అనడుహ్. మధ్యమ ప్రాతిపదిక రూపమునుబట్టి ఇది 'అనుడుహ్' శబ్దముగా గణింపబడినది. దీనికి నివృత్తిస్థానములన్నిటిలోను 'వ'కు సంప్రసారణము వచ్చి అనడుహ్, అను రూపము ఏర్పడును. హల్ ప్రత్యయము పరమైనపుడు హకారము దకారముగా మారును. హ > ధ > ద. ప్రథమా ఏకవచనములో మతుబంతమువలె అనడ్వాన్ అగును.

అనడ్వాన్	అనడ్వాహౌ	అనడ్వాహః
అనడ్వాహమ్	అనడ్వాహౌ	అనడుహః
అనడుహా	అనడుద్భ్యామ్	అనడుద్భిః
స. అనడుహి	అనడుహోః	అనడుత్సు

N.B:— 'అనస్' అనగా బండి. దీనిలోని తుది సకారము ఉచ్చారణలో షకారముగా ఒకప్పుడు ప్రచురమగుటవలన అది షకారాంత శబ్దముగ రూపొంది 'ష' 'ట' కాగా 'ట' 'వ' ముందు 'డ' గా మారియుండును. అనస్>అనష్>అనట్>అనడ్ + వహ్>అనడ్వహ్. అట్లు కాకున్నచో స్>డ్ అగుటకు నిమిత్తమే కానరాదు.

హకారాంత నపుంసకలింగ శబ్దములు

రుహ్ ధాతువు అంతమందుగల అంభోరుహ్ (పద్మము) అను శబ్దము ప్ర.ద్వి. విభక్తులలో అంభోరుట్—అంభోరుహీ—అంభోరుంహి అని అగును. తృతీయ నుండి పుంలింగము వంటిదే.

లిహ్ ధాతువునకు నపుంసకలింగమున ప్రక్రియ ఇట్లే ఉండును.

ఉదా॥ లిట్ లిహీ లింహి

హలంత లాక్షణిక పుంలింగ శబ్దములనుండి నిష్పన్నమయ్యే నపుంసకలింగ, స్త్రీలింగ శబ్దములు

హలంతములలో సహజ స్త్రీలింగశబ్దములకు సుబంతప్రక్రియలో భేదములేదు. కావున ఆ స్త్రీలింగములను విడిగా చెప్పలేదు. లాక్షణికములైన స్త్రీలింగములకు పుంలింగములకు భేదము ఉండును. కావున అవి ఈ ప్రకరణములో చెప్పబడును.

నపుంసకలింగ శబ్దములు సహజములైనను లాక్షణికములైనను ప్రథమ, ద్వితీయ విభక్తులలోమాత్రము పుంలింగములకంటె భిన్నములుగా ఉండి తృతీయా విభక్తి మొదలు పుంలింగముల వంటివే అగును.

చకారాంత లాక్షణిక నపుంసక లింగములు

పుంలింగములలో అస్థిర ప్రాతిపదికలక్రింద చెప్పబడిన ప్రత్యజ్ మొదలగు శబ్దములకు నపుంసకలింగ రూపములు ఈక్రింది విధముగా నుండును.

ప్రత్యక్	ప్రతీచీ	ప్రత్యంచి
ప్రాక్	ప్రాచీ	ప్రాంచి
ఉదక్	ఉదీచీ	ఉదంచి
సమ్యక్	సమీచీ	సమ్యంచి
అన్వక్	అనూచీ	అన్వంచి
తిర్యక్	తిరశ్చీ	తిర్యంచి

ఈ శబ్దములకు పుంలింగములలో దుర్బలస్థాన రూపములు ఉదీచ్, ప్రాచ్, ప్రతీచ్ మొదలగునవి ఉండునని చెప్పబడినది. వాటికి ఈకారము చేర్చగా నపుంసక ప్ర,ద్వి. ద్వివచన రూపములు ఏర్పడును,

పుంలింగములో దృఢస్థానములో అచ్చు పరమైనపుడు ఉండే ప్రాతిపదిక రూపమునకు 'ఇ' చేర్చగా బహువచనరూపములు ఏర్పడును. ఉదా॥ ఉదంచి, ప్రాంచి. ప్రత్యంచి.

అక్కడ పదస్థానములోని ప్రాతిపదికరూపము ఇక్కడ ప్రథమా, ద్వితీయా ఏకవచనములగును. (ఉదక్, ప్రాక్, ప్రత్యక్).

వీటి స్త్రీలింగ రూపములు నపుంసకలింగ ప్ర. ద్వి. ద్వివచన రూపములే. అనగా పుంలింగ దుర్బలస్థానములలో ప్రాతిపదికకు 'ఈ,

చేర్చుటవల్ల ఏర్పడును. ఇవి ఈకారాంత స్త్రీలింగములు. హలంతములు కావు.

ప్రతీచ్ + ఈ > ప్రతీచీ
ప్రాచ్ + ఈ > ప్రాచీ
అనూచ్ + ఈ > అనూచీ

లాక్షణికములైన హలంత శబ్దముల స్త్రీలింగరూపములు, ప్రాతిపదికకు 'ఈ' చేరిన వచ్చునని చెప్పుట ఒక పద్ధతి. దీనినే ఇంకొక విధముగా చెప్పవలెనన్న ప్రాతిపదికయొక్క దుర్బల రూపమునకు 'ఈ' చేరిన వచ్చును అనుట. రూపమే లాక్షణిక నపుంసకలింగముల ప్ర. ద్వి. విభక్తుల ద్వివచన రూపములు. ఇది సర్వసామాన్య సూత్రము.

కాని, వర్తమాన భవిష్య క్రియాజన్య విశేషణ తకారాంత శబ్దములలో, పుంలింగ దృఢ ప్రాతిపదికలో వచ్చే నకారాగమము వాటి స్త్రీ నపుంసక సబ్దములలో కొన్నిట నిల్చియుండును. కొన్నిట వైకల్పికము. కొన్నిట ఉండదు. కాబట్టి సమూహాముమీద స్త్రీలింగ శబ్దములు, దుర్బల ప్రాతిపదికమునకు 'ఈ' చేర్చినచో ఏర్పడునని చెప్ప రాదు. 'న'కారమురాని పుంలింగ ప్రాతిపదికమే దుర్బలము.

తకారాంతములు

లాక్షణికములలో వర్తమాన క్రియాజన్య విశేషణ పుంలింగములలో తకారాంత శబ్దములకు కొన్నిటికి ఉపధా 'న'కారము చేరుననియు, కొన్నిటికి చేరదనియు చెప్పబడినది. నపుంసక లింగములో 'న'కారము 1, 4, 10 వికరణ ధాతుజన్యములలోను సన్నంత ధాతుజన్యములలోను నామ ధాతుజన్యములలోను ప్రథమా, ద్వితీయా, ద్వివచన బహువచన ప్రత్యయములైన 'ఈ, ఇ' ప్రత్యయములకు పూర్వము వచ్చును. ఏకవచన రూపములో రాదు.

1వ వికరణము :—	భవత్	భవన్తీ	భవన్తి
4వ వికరణము ;—	దీవ్యత్	దీవ్యన్తీ	దీవ్యన్తి
10వ వికరణము :—	తాడయత్	తాడయన్తీ	తాడయన్తి
సన్నంతము :—	చికీర్షత్	చికీర్షన్తీ	చికీర్షన్తి
నామధాతుజన్యము :—	పుత్రీయత్	పుత్రీయన్తీ	పుత్రీయన్తి

6-వ వికరణ ధాతుజన్యములకును, భవిష్యదర్థక ధాతుజన్యములకును అకారాంతములైన 2-వ వికరణ ధాతుజన్యములకును 'న'కారము వైకల్పికము.

ఉదా॥ 6 వ వికరణము :—

	తుదత్	తుదన్తీ	తుదన్తి
		తుదతీ	తుదతి
భవిష్యదర్థకం:-	భవిష్యత్	భవిష్యన్తీ	భవిష్యన్తి
		భవిష్యతీ	భవిష్యతి
2 వ వికరణ అకారాంతము	యా > యాత్	యాన్తీ	యాన్తి
		యాతీ	యాతి

ఇతర ధాతుజన్య తకారాంత నపుంసక లింగములకు 'న' కారము రాదు.

2 వ విక. అకారేతరధాతువు	రుదత్	రుదతీ	రుదతి
3-వ విక.	జుహ్వత్	జుహ్వతీ	జుహ్వతి
5-వ విక.	చిన్వత్	చిన్వతీ	చిన్వతి
7-వ విక.	రుంధత్	రుంధతీ	రుంధతి
8-వ విక.	కుర్వత్	కుర్వతీ	కుర్వతి
9-వ విక.	క్రీణత్	క్రీణతీ	క్రీణతి

స్త్రీలింగ శబ్దములు (ఈకారాంతములు)

1-వ వికః.	భవన్తీ
4-వ వికః.	పుష్యన్తీ
10-వ వికః.	కథయన్తీ
సన్నంతము	చికీర్షన్తీ
నామధాతు	పుత్రీయన్తీ

పైవాటిలో నకారాగమము నిత్యము. ఈ క్రిందివాటిలో వైకల్పికము.

వర్తమాన శతృ	2-వ వికః. ఆకారాంతధాతువు	యాతీ యాన్తీ
	6-వ వికః.	తుదతీ తుదన్తీ
భవిష్యత్ శతృ		గమిష్యతీ గమిష్యన్తీ కథయిష్యతీ కథయిష్యన్తీ

తక్కినవాటికి నకారము రాదు.

2-వ వికరణము (ఆకారాంతముకానిది)	రుదతీ
3-వ వికః.	జుహ్వతీ
5-వ వికః.	చిన్వతీ
7-వ వికః.	రుంధతీ
8-వ వికః.	కుర్వతీ
9-వ వికః.	క్రీణతీ

మతుబంత తకారాంత శబ్దములకు నపుంసకలింగ రూపములు

ధీమత్ ధీమతీ ధీమన్తి
గుణవత్ గుణవతీ గుణవన్తి

వీటి స్త్రీలింగ రూపములుకూడ పుంలింగ దుర్బలస్థాన ప్రాతిపదికకు 'ఈ' చేర్చిన వచ్చును.

ఉదా॥ ధీమతీ, గుణవతీ.

పరిమాణార్థక సర్వనామ విశేషణములకును, భూతకాల కర్త్రర్థక క్రియాజన్య విశేషణములకును నపుంసకశబ్దరూపములు ఇట్లేయుండును.

(1) కియత్ కియతీ కియన్తి (పరిమాణార్థకము)
(2) కృతవత్ కృతవతీ కృతవన్తి (భూతకాల కర్త్రర్థక క్రియాజన్య విశేషణము).

మహత్ శబ్దమునకు నపుంసకలింగము.

మహత్ మహతీ మహన్తి

పైవాటి స్త్రీలింగములు :—కియతీ, కృతవతీ, మహతీ.

భవత్ అను సర్వనామ శబ్దమునకు స్త్రీలింగరూపము — భవతీ.

లాక్షణిక నకారాంత నపుంసకలింగములలో, ఇతర నపుంసకములలోవలెనే ప్రథమా ద్వితీయా రూపములుండును.

గుణి గుణినీ గుణీని
యశస్వి యశస్వినీ యశస్వీని

నకారాంత స్త్రీలింగ శబ్దములు

రాజన్ శబ్దమునుండి రాజ్ఞీ అను ఈకారాంత స్త్రీలింగము దుర్బల ప్రాతిపదికకు 'ఈ'కారము చేర్చుటచేత ఏర్పడును. (అనగా ద్వితీయా,

బహువచన ప్రత్యయము 'అస్' తొలగించి 'ఈ' చేర్చుటచేత వచ్చును.)
ఉదా॥ రాజ్ఞః>రాజ్ఞ్ + ఈ>రాజ్ఞీ.

'నామ్నీ' అను ఈకారాంత స్త్రీలింగశబ్దము నామన్ అను నపుంసకలింగ ప్రాతిపదిక దుర్బలరూపమునకు ఈ చేర్చుటవల్ల ఏర్పడెను. నామన్>నామ్న్ + ఈ>నామ్నీ.

'నామన్' నపుంసకలింగము. దీనికి పుంలింగ స్త్రీలింగరూపాలు లాక్షణికములు. అవి వ్యస్తముగా ఉండవు. బహువ్రీహి సమాసాంతమున ఉండును.

ఉదా॥ దశరథనామారాజా (దశరథ ఇతినామ యస్యసః)
కౌసల్యానామ్నీరాజ్ఞీ (కౌసల్యా ఇతినామ యస్యాఃసా)

'దశరథోనామరాజా' అనే వాక్యములో 'నామ' అవ్యయము. (దశరథుడను ప్రసిద్ధిగలరాజు అని అర్థము) ఇంగ్లీషులో 'known as' వంటిది.

నకారాంత పుంలింగములలో దుర్బలస్థానములో సంప్రసారణము వచ్చు శ్వన్, మఘవన్ అను శబ్దముల స్త్రీలింగ రూపములుకూడ పై వానివలెనే దుర్బల ప్రాతిపదికకు ఈకారము చేర్చుటచేత ఏర్పడును.

శ్వన్>శున్ + ఈ>శునీ (ఆడకుక్క)
మఘవన్>మఘోన్ + ఈ>మఘోనీ (శచీదేవి)

యువన్ శబ్దమునకు మాత్రము స్త్రీలింగము 'యువతిః' అగును. 'యువతీ' అను ప్రయోగములుకూడ కలవు.

లాక్షణికములైన ఇతర 'న'కారాంత శబ్దములన్నిటికి అనగా మతుబర్థకములైన యశస్విన్, గుణిన్ మొదలగు శబ్దములకును క్రీడిన్, హారిన్ మొదలగు కర్త్రర్థక శబ్దములకును దుర్బల ప్రాతిపదికకు 'ఈ' చేర్చుటవల్లనే స్త్రీలింగరూపములు ఏర్పడును.

యశస్విన్>యశస్వినీ; హారిన్>హారిణీ; స్రగ్విన్>స్రగ్విణీ.

శవర్ణాంత లాక్షణిక నపుంసకలింగములు

తాదృశ్, మాదృశ్ మొదలగు సర్వనామవిశేషణములకు తాదృక్, తాదృశీ, తాదృంశి మొ॥ రూపములుండును.

పుంలింగ దుర్బల ప్రాతిపదికకు 'ఈ' చేర్చిన తాదృశీ, మాదృశీ మొ॥ స్త్రీలింగము లేర్పడును. అవి ఈకారాంతములు.

సకారాంత లాక్షణిక నపుంసకములు

1. ఈయస్ ప్రత్యయాంతములు :—

గరీయస్	గరీయసీ	గరీయాంసి
శ్రేయస్	శ్రేయసీ	శ్రేయాంసి
బలీయస్	బలీయసీ	బలీయాంసి

II వస్ ప్రత్యయాంతములు—నపుంసకములు :—

తస్థివత్	తస్థుషీ	తస్థివాంసి

(తస్థివస్ > తస్థివద్ > తస్థివత్)

సకారాంత లాక్షణికశబ్దముల స్త్రీలింగములు

(1) ఈయస్ ప్రత్యయాంతముల దుర్బల ప్రాతిపదికకు 'ఈ' చేర్చిన ఏర్పడును.

గరీయస్ > గరీయసీ
ప్రేయస్ > ప్రేయసీ

(2) వస్ ప్రత్యయాంతముల స్త్రీలింగములు కూడా దుర్బల ప్రాతిపదికకు ఈకారము చేర్చిన వచ్చును. ఆ స్థానములో వస్ > ఉష్

ఉదా॥ తస్థివస్ > తస్థుష్ + ఈ > తస్థుషీ
విద్వస్ > విదుష్ + ఈ > విదుషీ
జగ్మివస్ > జగ్ముష్ + ఈ > జగ్ముషీ

అజంతశబ్దములు

అకారాంత పుంలింగ శబ్దములు

హలంతశబ్దములకు విధింపబడిన విభక్తిప్రత్యయములు యథాతథముగా అజంతశబ్దములకు వర్తింపవు. ఆ ప్రత్యయములకు ఆదేశములుగా ఎన్నియోమార్పులు వచ్చును. వాటికి ఉపపత్తి ఏమియులేదు. అందుచేత శబ్దనిష్పత్తి ప్రక్రియను వివరించుట పొసగదు. కాబట్టి ఈ శబ్దములను శబ్దమంజరిలో చెప్పియున్నట్లు కంఠపాఠముచేయవలసినదే. ఈ అజంతశబ్దములలోకూడా కేవలము నిరుపపత్తికములైన ఆదేశములు అకారాంత శబ్దములలో ఎక్కువ కానవచ్చును.

ప్రథమ. ఏ. రామః—ప్రథమా ఏకవచనప్రత్యయము 'స్' ఇక్కడకూడ ఉన్నది.

ద్వి. రామౌ—'ఔ'లో మార్పులేదు.
బ. రామాః—'అస్'లో మార్పులేదు.

సం.ప్ర. హేరామ—ప్రాతిపదిక రూపమే.
హేరామౌ—ప్రథమా రూపము
హేరామాః—ప్రథమా రూపము

ద్వితీయ. రామమ్—'అమ్'లో మార్పులేదు. కాని సవర్ణదీర్ఘసంధి రాక, పూర్వరూపసంధి వచ్చినది.

రామౌ—'ఔ'లో మార్పులేదు

రామాన్—ఇక్కడ 'అస్' కు 'న్' ఆదేశము, పూర్వాచ్చునకు దీర్ఘము.

తృతీయ. రామేణ—ఇక్కడ 'ఆ'కు 'ఇన' ఆదేశము
రామాభ్యామ్—'భ్యామ్'కు మార్పులేదు. పూర్వాచ్చునకుదీర్ఘము.
రామైః—'భిస్'కు 'ఐస్' ఆదేశము

చతుర్థి. రామాయ—'ఏ'కు 'య' ఆదేశము. పూర్వాచ్చునకు దీర్ఘము.
రామాభ్యామ్—భ్యామ్‌కు మార్పులేదు. పూర్వాచ్చునకుదీర్ఘము.
రామేభ్యః—'భ్యస్,లో మార్పులేదు. 'అ'కు 'ఏ' ఆదేశము.

పంచమి రామాత్—'అస్'కు 'అత్' ఆదేశము.
రామాభ్యామ్—చతుర్థిలో వలెనే.
రామేభ్యః—చతుర్థిలో వలెనే.

షష్ఠి రామస్య—'అస్'కు 'స్య' ఆదేశము
రామయోః—'ఓస్'కు 'యోస్' ఆదేశము
రామాణామ్—'ఆమ్'కు 'నామ్' ఆదేశము, పూర్వాచ్చునకుదీర్ఘము

స. రామే—'ఇ'కి మార్పులేదు.
రామయోః—షష్ఠీ ద్వివచనములో వలెనే
రామేషు—ప్రత్యయములో మార్పులేదు. ప్రాతిపదికలో 'అ'కు బదులు 'ఏ' వచ్చినది.

ఏక వ.	ద్వి.వ.	బహు. వ.
రామః	రామౌ	రామాః
హే రామ	హే రామౌ	హే రామాః
రామమ్	రామౌ	రామాన్
రామేణ	రామాభ్యాం	రామైః
రామాయ	రామాభ్యామ్	రామేభ్యః

రామాత్	రామాభ్యామ్	రామేభ్యః
రామస్య	రామ యోః	రామాణామ్
రామే	రామయోః	రామేషు

పుంలింగములైన ఈక్రింది శబ్దములన్నియు 'రామ' శబ్దము వలెనే ప్రక్రియను కలిగియుండును.

(1) కృష్ణ, ముకుంద, శివ, నిలయ మొదలగు అకారాంత సహజ నామవాచకములు.

(2) భవ, లయ, పాక, లాభ మొదలగు అకారాంత ధాతుజన్య భావార్థకములు.

(3) క్రూర, ఘోర, మంద, వక్ర, కుటిల, సరళ మొదలగు అకారాంత సహజ విశేషణములు.

(4) ఆత్మనే పదధాతువులనుండి పుట్టు వర్తమానార్థక క్రియా జన్య విశేషణములు (Present participles). [సేవమాన, వందమాన, లభమాన, రుంధాన, క్రీణాన, దధాన, దదాన].

(5) ఆత్మనేపద భవిష్యదర్థ క్రియాజన్య విశేషణములు. (Future participles) [వందిష్యమాణ, గమిష్యమాణ మొదలైనవి]

(6) కర్మార్థక వర్తమాన భవిష్యదర్థ క్రియాజన్యవిశేషణములు. (Passive present and future participles) [లభ్యమాన, సేవ్యమాన, వంద్యమాన, వందిష్యమాణ, సేవిష్యమాణ మొదలైనవి]

(7) ధాతువునుండి యోగ్యార్థమునందువచ్చెడు, అనీయ, తవ్య, య, అను కృత్య ప్రత్యయములు అంతమందు గలవి (Potential participles) [పూజనీయ, పూజితవ్య, పూజ్య]

(8) కర్త్రర్థ, కర్మార్థక, భూతకాలిక 'త' ప్రత్యయాంతములు. (Past participles-active and passive) [గత, వందిత, లబ్ధ, బుద్ధ, హత, కృత]

(9) కర్త్రర్థక పరోక్ష భూతకాల ఆత్మనేపద ధాతుజన్యములైన 'ఆన' ప్రత్యయాంతములు. [దధాన, దదాన, చక్రాణ మొదలైనవి] వీటికి పరస్మైపదిలో వస్ వచ్చును.

పైన చెప్పిన అకారాంత శబ్దజాతులలో సహజ నామవాచకములును, ధాతుజన్య భావార్థకములునుకాక తక్కిన విశేషణములయొక్కయు, క్రియాజన్య విశేషణములయొక్కయు స్త్రీలింగములు, ఆకారాంతములగును. కాని సుందర>సుందరీ; కోమల>కోమలీ; తరుణ>తరుణీ మొ॥ కొన్ని అపవాదములు.

అకారాంత విశేష శబ్దములు

(1) దారశబ్దము నిత్యబహువచనము (భార్య)

దారాః–దారాన్ – దారైః – దారేభ్యః – దారేభ్యః – దారాణామ్– దారేషు

ప్రాణశబ్దముకూడ నిత్యబహువచనమే–ప్రాణాః–ప్రాణాన్ మొ॥

(2) నిర్జర (వేలుపు) శబ్దము–ఇది అచ్ ప్రత్యయాలు పరమైనప్పుడు సకారాంత శబ్దరూపములు వైకల్పికముగా గ్రహించును.

ఏ.	ద్వి.	బ.
నిర్జరః	నిర్జరౌ / నిర్జరసౌ	నిర్జరాః / నిర్జరసః
హే నిర్జర	హేనిర్జరౌ / హేనిర్జరసౌ	హేనిర్జరాః / హేనిర్జరసః

(3) "ప్రథమ, చరమ, అల్ప, కతిపయ" అనే అకారాంత విశేషణములకు ప్ర. బ. వచనములో సర్వనామ విభక్తిరూపములు వైకల్పికముగా వచ్చును.

ఏ.	ద్వి.	బ.
ప్రథమః	ప్రథమౌ	ప్రథమే / ప్రథమాః
చరమః	చరమౌ	చరమే / చరమాః
అల్పః	అల్పౌ	అల్పే / అల్పాః

(4) ద్వితీయ, తృతీయ శబ్దములు చతుర్థినుండి (షష్ఠితప్ప) ఏకవచనములలో సర్వనామ రూపములను వైకల్పికముగా పొందును.

చ.	పం.	స.
ద్వితీయాయ / ద్వితీయస్మై	ద్వితీయాత్ / ద్వితీయస్మాత్	ద్వితీయే / ద్వితీయస్మిన్

N·B:— అకారాంత స్త్రీలింగశబ్దములు లేవు.

అకారాంత నపుంసకలింగములు
('జలమ్')

ప్ర.	జలమ్	జలే	జలాని
ద్వి.	జలమ్	జలే	జలాని

తక్కిన విభక్తులలో అకారాంత పుంలింగము వలెనే.

(1) సహజ నామవాచకములైన వనమ్, ధనమ్, ఫలమ్, మొదలగు శబ్దములు.

(2) అకారాంత పుంలింగముక్రింద చెప్పబడిన సహజ విశేషణముల నపుంసకలింగ రూపములు (క్రూరమ్, కుటిలమ్ మొ॥)

(3) అకారాంత క్రియాజన్య విశేషణముల నపుంసకలింగ రూపములు (వంద్యమానమ్ మొ॥).

(4) 'అన' ప్రత్యయము అంతమందుగల ధాతుజన్య భావార్థకములు (గమనమ్, వందనమ్, బోధనమ్, సేవనమ్, జ్ఞానమ్, క్రీడనమ్, కథనమ్, తాడనం మొదలగునవన్నియు) 'జలమ్' శబ్దమువలెనే రూపములు కలిగియుండును.

నపుంసకలింగ శబ్దములలో ఒక్క అకారాంత శబ్దములలో తప్ప తక్కిన అన్నిటికీ—అజంతములుగాని, హలంతములుగాని—ప్రాతిపదిక రూపమే ప్రథమా, ద్వితీయా-ఏకవచనముల రూపము. (అనగా ప్రత్యయ రహితరూపములు (Uninflected stem).

ఆకారాంత పుంలింగ శబ్దములు

ఇవి ధాత్వంతములు :

గోపా — గోవును పాలించువాడు (గాః పాతి ఇతి)
సోమపా — సోమపానము చేయువాడు (సోమం పిబతి ఇతి)
విశ్వపా — విశ్వమును పాలించువాడు (విశ్వం పాతి ఇతి)
శంఖధ్మా — శంఖమును ఊదువాడు (శంఖం ధమతి ఇతి)

ఇవి ఆకారాంత ధాతువులు ఉత్తరపదములుగాగల ఉపపద సమాసములు, వీటికి నివృత్తిస్థానములలో అచ్ ప్రత్యయము పరమైనప్పుడు తుది అచ్చు లోపించి హలంతములగును. (గోప్)

గోపాః	గోపౌ	గోపాః
గోపామ్	గోపౌ	గోపః
గోపా	గోపాభ్యామ్	గోపాభిః
గోపే	గోపాభ్యామ్	గోపాభ్యః

గోపః	గోపాభ్యామ్	గోపాభ్యః
గోపః	గోపోః	గోపామ్
గోపి	గోపోః	గోపాసు

అకారాంత స్త్రీలింగములు

రమా	రమే	రమాః
హేరమే	హేరమే	హేరమాః
రమామ్	రమే	రమాః
రమయా	రమాభ్యామ్	రమాభిః
రమాయై	రమాభ్యామ్	రమాభ్యః
రమాయాః	రమాభ్యాం	రమాభ్యః
రమాయాః	రమయోః	రమాణామ్
రమాయామ్	రమయోః	రమాసు

ఈజాతిలో సీతా, పద్మా, అంబా, అక్కా మొదలగు సహజ నామవాచకములున్ను, అకారాంత పుంలింగ విశేషణములుగా చెప్పబడిన సహజ విశేషణములయొక్కయు, క్రియాజన్య విశేషణములయొక్కయు స్త్రీలింగములున్ను, 'రమా' శబ్దమువలెనే ఉండును.

అంబా, అక్కా అనువాటికి 'తల్లి' అని అర్థము. సంబోధన ప్రథమలో హే అంబ, హే అక్క అని ఉండుట విశేషము.

'జరా' (ముదుసలితనము)— ఈ శబ్దము నిర్జర శబ్దమువలెనే అచ్ ప్రత్యయము పరమైనప్పుడు సకారాంత శబ్దరూపములను వైకల్పికముగా గ్రహించును.

జరా	జరే / జరసౌ	జరాః / జరసః

హేజరే	హేజరే హేజరసౌ	హేజరాః హేజరసః
జరామ్ జరసమ్	జరే జరసౌ	జరాః జరసః
జరయా జరసా	జరాభ్యామ్	జరాభిః
జరాయై జరసే	జరాభ్యామ్	జరాభ్యః
జరాయాః జరసః	జరాభ్యామ్	జరాభ్యః
జరాయాః జరసః	జరయోః జరసోః	జరాణామ్ జరసామ్
జరాయామ్ జరసి	జరయోః జరసోః	జరాసు

'వర్షా' (వానకాలము) నిత్యబహువచనము.

వర్షాః—వర్షాః—వర్షాభిః—వర్షాభ్యః—వర్షాభ్యః—వర్షాణామ్—వర్షాసు

N.B:—తెలుగులోకూడ "వానలలో" అనగా వానకాలములో అనియే అరము. 'వాన' అనే అర్థములో వర్షశబ్దము అకారాంత పుంలింగము. దానికి సంవత్సరము అనియు అర్థము కలదు.

ఇకారాంత పుంలింగ శబ్దములు

ఇకారాంత ఉకారాంత శబ్దములకును, అకారాంత శబ్దములకును సుబంతప్రక్రియలో చాల భేదమున్నది.

ఇకారాంత శబ్దము — హరి

ప్ర.ఏ. — మార్పులేదు — హరిః

ప్ర.ద్వి. — అంత్యాచ్చుకు దీర్ఘము — హరీ

ప్ర.బ. — అంత్యాచ్చుకు గుణము — అస్
(హరి>హరే + అస్>హరయ్ + అస్>హరయః)

ద్వి.ఏ. — అమ్>మ్ — హరిమ్

ద్వి.ద్వి. — ప్ర.ద్వి. వలెనే — హరీ

ద్వి.బ. — అంత్యాచ్చుకు దీర్ఘము + న్ (రామశబ్దములోవలె)-
హరీన్

తృ.ఏ — అ>నా — హరిణా

తృ.ద్వి. — మార్పులేదు — హరిభ్యామ్

తృ.బ. — మార్పులేదు — హరిభిః

చ.ఏ.-అచ్చుకుగుణము(హరే + ఏ>హరయ్ + ఏ>హరయే)

చ.ద్వి. — మార్పులేదు — హరిభ్యామ్

చ.బ. — మార్పులేదు — హరిభ్యః

పం.ఏ. — అచ్చుకు గుణము + అస్ (అకారలోపము, హరే +
అస్>హరేః)

పం.ద్వి. — మార్పులేదు — హరిభ్యామ్

పం.బ. — మార్పులేదు — హరిభ్యః

ష.ఏ. — పంచమివలెనే — హరేః

ష.ద్వి. — మార్పులేదు (హరి + ఓస్>హర్యోః)

ష.బ. — అంత్యాచ్చుకు దీర్ఘము + నామ్ (హరీ + నామ్>
హరీణామ్)

స.ఏ. — ఇ>ఔ—హరౌ (ప్రాతిపదికలోని అంత్యాచ్చులోపము)

ప.ద్వి. — ష.ద్వి. వలెనే — హర్యోః

ప.బ. — మార్పులేదు — హరిషు

హరిః	హరీ	హరయః
హేహరే	హేహరీ	హేహరయః
హరిమ్	హరీ	హరీన్
హరిణా	హరిభ్యాం	హరిభిః
హరయే	హరిభ్యాం	హరిభ్యః
హరేః	హరిభ్యామ్	హరిభ్యః
హరేః	హర్యోః	హరీణామ్
హరౌ	హర్యోః	హరిషు

కవి, రవి, అగ్ని, దాశరథి మొ॥ సహజ నామవాచకములు ఈ విధముగానే యుండును.

N.B:-పదాంతసంధిలో ఏ, ఓలకు పరమైన 'అ' లోపించునని చెప్పబడినది.

ఉదా॥ హరే + అవ>హరేవ; శంభో + అవ>శంభోవ. అట్టి 'అ'లోపము పదమధ్యసంధిలోకూడా కానవచ్చును. హరి శబ్దములో పంచమీ, షష్ఠి ఏకవచనములలో 'అ' లోపించుటకు ఉదా॥ హరే + అస్ >హరేః

అయితే పదాంతసంధిలో లోపించే 'అ' వేదములలో ఛందస్సు యొక్క అవసరమునుబట్టి ఉచ్చరింపబడును. అది ఉచ్చరించినగాని గణము కొన్నిట సరిపోదు.

ఉదా॥ అనశ్నన్నన్యోఽభిచాకసీతి (పాఠము)

అనశ్నన్నన్యో అభిచాకసీతి (పఠనము)

పదమధ్యసంధిలో అట్టి ఉచ్చారణయుండదు. పూర్తిగా 'అ' లోపమే. శంభు మొ॥ ఉకారాంత శబ్దముల పంచమీ, షష్ఠి ఏకవచనములలోను ఇదే ప్రక్రియ. శంభు>శంభో + అస్>శంభోః

దంపతి :— ఈశబ్దము నిత్యద్వివచనము. ఇది 'ఇ'కారాంతము. 'దంపతీ' అని అందురని 'ఈకారాంత మనుకొనరాదు. ఆ దీర్ఘము ద్వివచనములో వచ్చినది. హరి శబ్దముయొక్క ద్వివచనరూపములే దంపతి శబ్దమునకును వచ్చును.

అనియతములు

"పతి" శబ్దమునకు తృతీయ మొదలు సప్తమి వరకు ఏకవచనములలో పత్యా, పత్యే, పత్యుః, పత్యుః, పత్యౌ అను రూపములు హరి శబ్దరూపములకంటె భిన్నములైనవి వచ్చును. తక్కిన అన్ని రూపములును హరి శబ్దమునందువలెనే ఉండును. ఈ శబ్దము సమాసమున ఉత్తరపదమైనచో ఈభేదము ఉండదు. (భూపతిః, నృపతిః, మహీపతిః) అన్ని విభక్త్యంత రూపములును హరి శబ్దములోవలెనే ఉండును.

"సఖ" శబ్దమునకు పతి శబ్దమునకు వలెనే తృతీయ మొదలు సప్తమి వరకు ఎకవచన రూపములుండును.

సర్వనామ స్థానములలో ప్రాతిపదికలోని ఇకారమునకు వృద్ధి వచ్చి సఖి>సఖై అగును. దీనికి ఔ, అస్, అమ్, ఔ అను ప్రత్యయములు చేర్చగా సఖాయౌ, సఖాయః, సఖాయమ్, సఖాయౌ అను రూపములు ఏర్పడును. ప్రథమా ఏకవచనములో సఖా అను రూపము ఉండుట, ప్రథమా ద్వివచన రూపప్రభావమువలన సఖా<సఖాయౌ

సఖా	సఖాయౌ	సఖాయః
హేసఖే	హేసఖాయౌ	హేసఖాయః
సఖాయమ్	సఖాయౌ	సఖీన్

సఖ్యా	సఖిభ్యామ్	సఖిభిః
సఖ్యే	సఖిభ్యామ్	సఖిభ్యః
సఖ్యుః	సఖిభ్యామ్	సఖిభ్యః
సఖ్యుః	సఖ్యోః	సఖీనామ్
సఖ్యౌ	ఖ్యోః	సఖిషు

ఇకారాంత స్త్రీలింగములు

రుచి, ఘృణీ మొ॥ కొలది శబ్దములుతప్ప ఇకారాంత స్త్రీలింగము లన్నియు, ధాతువులమీద 'తి' చేర్చిన వచ్చు భావార్థకములు.

మన్ + తి > మతి; గమ్ + తి > గతి;

రమ్ + తి > రతి; కృ + తి > కృతి; స్మృ + తి > స్మృతి;

శక్ + తి > శక్తి; బుధ్ + తి > బుద్ధి మొ॥

వీటికి చతుర్థి, పంచమి, షష్ఠి, సప్తమి, ఏకవచనములలో హరి శబ్దమువలె పుంలింగరూపములు వైకల్పికముగావచ్చును. (ఏ శబ్దములో నైనను వైకల్పికరూపములు సాధారణముగా దానివంటి ఇతర లింగ శబ్దముల సామ్యమునుబట్టి వచ్చును.)

మతిశబ్దము :

ప్ర.ఏ. మతిః — హరి శబ్దమువలెనే

ప్ర. ద్వి. అంత్యాచ్చు దీర్ఘము. మతీ—హరివలె

ప్ర.బ. గుణము + అస్ > మతే + అస్ > మతయః 'హరి' వలె

ద్వి.ఏ.వ. అమ్ > మ్—మతిమ్—హరివలె

ద్వి.ద్వి.—ప్ర. ద్వి. వలె—మతీ

ద్వి.బ. మతీః—'రమా' శబ్దమువలె(స్త్రీలింగములిన్నిటికి ద్వి.బ. లో విసర్గ అంతమున ఉండును)

తృ.ఏక, ద్వి.బహు వచనములలో మార్పులేదు-మతి + ఆ>
మత్యా; మతిభ్యామ్; మతిభిః

చ.ఏ, ఏ>ఐ>మత్యై; మతయే

పం.ష.ఏ, అస్>అస్-మతి + అస్>మత్యాః; మతేః

స.ఏ. ఇ>ఆమ్; మతి + ఆమ్>మత్యామ్; మతౌ

మతిః	మతీ	మతయః
హేమతే	హేమతీ	హేమతయః
మతిం	మతీ	మతీః
మత్యా	మతిభ్యామ్	మతిభిః
మత్యై, మతయే	మతిభ్యామ్	మతిభ్యః
మత్యాః, మతేః	మతిభ్యామ్	మతిభ్యః
మత్యాః, మతేః	మత్యోః	మతీనామ్
మత్యాం, మతౌ	మత్యోః	మతిషు

N.B:-ఈ 'తి' ప్రత్యయము అంతమందుగల శబ్దములలో జ్ఞాతి, యతి, పతి. అరాతి, పదాతి అనునవియు ప్రయోగములోలేని మరికొన్ని మాత్రము పుంలింగములు. మిగిలినవన్నియు స్త్రీలింగములు.

యతి, జ్ఞాతి ఇత్యాది శబ్దములకు చేరు 'తి' స్త్రీలింగములలో చేరు 'తి' కాదని శాస్త్రము ఒక యుక్తి చెప్పును. (యతిః మోక్షాయ యతతే ఇతి).

ఇకారాంత నపుంసక లింగములు

ఈభాషలో వీటి సంఖ్య చాల తక్కువ. హలంత నపుంసకలింగ ముల వలెనే వీటికిని ప్రథమ ద్వితీయా విభక్తుల ద్వివచన, బహువచన ప్రత్యయములు ఈ, ఇ అగును. కాని ఈ ప్రత్యయములకు ముందు

'స'కారము ఆగమముగా వచ్చును. ఈ ఆగమము తృతీయావిభక్తి తరువాత కూడా అచ్ ప్రత్యయము పరమైనప్పుడు వచ్చును.

(1)	వారి	వారిణీ	వారీణి
	వారి	వారిణీ	వారీణి
	వారిణా	వారిభ్యామ్	వారిభిః

తక్కినవి హరి శబ్దము వలెనే

(2)	ప్రక్వి (పెదవులమూల)	ప్రక్విణీ	ప్రక్వీణి
	ప్రక్వి	ప్రక్విణీ	ప్రక్వీణి

అనియత శబ్దములు

దధి, అక్షి, సక్థి, అస్థి అనునవి అనియతములు. వీటికి తృతీయా ఏకవచనములనుండి అచ్ ప్రత్యయములు పరమైనప్పుడు తుది ఇకారము లోపించును. ఆలోపించుట సప్తమీ ఏకవచనములలో వైకల్పికము.

అక్షి	అక్షిణీ	అక్షీణి
అక్షి	అక్షిణీ	అక్షీణి
అక్ష్ణా	అక్షిభ్యామ్	అక్షిభిః
అక్ష్ణే	అక్షిభ్యామ్	అక్షిభ్యః
అక్ష్ణః	అక్షిభ్యామ్	అక్షిభ్యః
అక్ష్ణః	అక్ష్ణోః	అక్ష్ణామ్
అక్ష్ణి, అక్షిణి	అక్ష్ణోః	అక్షిషు

ఈకారాంత పుంలింగ శబ్దములు

ఈకారాంత పుంలింగములు రెండు రకములుకలవు. (1) ధాత్వంతములు, (2) ఈకారాంత స్త్రీలింగము ఉత్తరపదగా గల పుంలింగ బహువ్రీహి సమాసములు.

ఉదా॥ సేనానీః (సేనను నడుపువాడు), గ్రామణీః (గ్రామమును నడుపువాడు); అగ్రణీః (ముందుండి నడుపువాడు); ప్రధీః (ప్రకృష్టమైన ధ్యానము చేయువాడు.

వీటిలో మొదటిమూడును, 'నీ' (నడువు) ధాతువు అంతమందు గలవి. నాల్గవది 'ధీ' (ధ్యానించు) ధాతువు అంతమందుగలది. వీటికి హలంత శబ్దములదగ్గర చెప్పిన నామవిభక్తులు యథాతథముగా చేరును. సప్తమీ ఏకవచనములో మాత్రము 'ఇ' ప్రత్యయముకు బదులుగా ఆమ్ ప్రత్యయము చేరును. ప్రధీ శబ్దమున సప్తమీ ఏకవచనములో ప్రధ్యి అనురూపము ఏర్పడును. ప్రధ్యి; ప్రధ్యోః; ప్రధీషు

(1)	సేనానీః	సేనాన్యౌ	సేనాన్యః
	సేనాన్యమ్	సేనాన్యౌ	సేనాన్యః
	సేనాన్యా	సేనానీభ్యామ్	సేనానీభిః
	సేనాన్యే	సేనానీభ్యామ్	సేనానీభ్యః
	సేనాన్యః	సేనానీభ్యామ్	సేనానీభ్యః
	సేనాన్యః	సేనాన్యోః	సేనాన్యామ్
	సేనాన్యామ్	సేనాన్యోః	సేనానీషు

(2) సుధీ = మంచి బుద్ధిగలవాడు 'ధీ' అనునది ఈకారాంత స్త్రీలింగము. ఇది ఉత్తరపదముగాగల సమాసము సుధ. దీనికి అచ్ ప్రత్యయము పరమైనప్పుడు చివరి 'ఈ' అను అచ్చునకు 'ఇయ్' ఆదేశమగును. [ఇట్టిదే 'సుశ్రీ' అను శబ్దమున్ను.]

సుధీః	సుధియౌ	సుధియః
హే సుధీః	హేసుధియౌ	హేసుధియః
సుధియమ్	సుధియౌ	సుధియః
సుధియా	సుధీభ్యామ్	సుధీభిః

సుధియే	సుధీభ్యామ్	సుధీభ్యః
సుధియః	సుధీభ్యామ్	సుధీభ్యః
సుధియః	సుధియోః	సుధియామ్
సుధియి	సుధియోః	సుధీషు

సేనానీ మొ॥ ధాత్వంత శబ్దములలో అచ్ ప్రత్యయము పరమగునపుడు సంధియగును. ఉదా॥ సేనానీ + ఔ > సేనాన్యౌ సుధీ,సుశ్రీ మొ॥ సమాసములలో అచ్ ప్రత్యయము పరమగునపుడు సంధి జరుగదు. సంధిలేనిచోట ప్రకృతీభావమును నివారించుటను (Prevention of Hiatus) ద్రావిడభాషలోవచ్చెడి యడాగమమువలెనే, ఈశబ్దములలో 'ఇయ్' ఆదేశమగును. దీనివంటిదే ఊకారాంత శబ్దములలో వచ్చెడి 'ఉవ్' కూడ. నీ + అది = నీయది; తిరు + ఆరాధన = తిరువారాధన (అరవము).

ప్రధీ శబ్దము, సుధీ శబ్దమువలెనే సమాసమని చెప్పెడి మతమొకటి కలదు. ప్రకృష్టాధీః యస్యసః (గొప్పబుద్ధికలవాడు) అని విగ్రహము చెప్పి, అది సమాసమనుకొనుటలో తప్పులేదు. కాని విభక్తి ప్రక్రియలో సుధీలోవలె ఇయ్ ఆదేశముగాక సేనానీ వలె సంధి జరుగుచుండుటచే ఇది ధాత్వంతమే అనుకొనుట లెస్స.

ఈకారాంత స్త్రీలింగములు

ఈకారాంత స్త్రీలింగములలో ఏకాక్షర శబ్దములుకొన్ని. అనేకాక్షర శబ్దములుకొన్ని ఉన్నవి. (1) శ్రీ, ధీ, హ్రీ, భీ, స్త్రీ మొ॥ ఏకాక్షరశబ్దములు. (2) గౌరీ, నదీ, తంత్రీ, లక్ష్మీ మొ॥ అనేకాక్షరములు. ఇవిగాక హలంత శబ్దములలో చకారాంత, తకారాంత, నకారాంత, సకారాంత పుంలింగములకు 'ఈ' చేర్చి నిష్పన్నముచేసిన స్త్రీలింగ శబ్దములును గలవు. అవి లాక్షణికములు. అనేకాక్షరములు.

ఏకాక్షర శబ్దములలో (Monosyllabic), శ్రీ శబ్దమునకు తప్ప తక్కిన అన్నిటికి ప్రథమా ఏకవచనములో విసర్గ ఉండును. అచ్ ప్రత్యయము పరమైనప్పుడు 'ఈ'కి పైన చెప్పిన సుధీ శబ్దములోవలె ఇయ్, ఆదేశమగును. చతుర్థీ, పంచమీ, షష్ఠీ, సప్తమీ ఏకవచనముల లోను, షష్ఠీ బహువచనములలోను రూపద్వయము వచ్చును.

చ. ఏ.	ఇయే;	ఇయై
పం.ఏ.	ఇయః;	ఇయాః
ష. ఏ.	ఇయః;	ఇయాః
ష.బ.	నామ్;	ఇయాం
స.ఏ.	ఇయి;	ఇయాం

శ్రీః	శ్రియౌ	శ్రియః
శ్రియమ్	శ్రియౌ	శ్రియః
శ్రియా	శ్రీభ్యామ్	శ్రీభిః
శ్రియే, శ్రియై	శ్రీభ్యామ్	శ్రీభ్యః
శ్రియః, శ్రియాః	శ్రీభ్యామ్	శ్రీభ్యః
శ్రియః, శ్రియాః	శ్రియోః	శ్రియామ్, శ్రీణామ్
శ్రియి, శ్రియామ్	శ్రియోః	శ్రీషు

N.B.—చతుర్థ్యాది విభక్తులలో వచ్చిన రెండవరూపము స్త్రీలిం ములలో అనేకాక్షర శబ్దముల అతిదేశమువల్ల వచ్చినది.

'స్త్రీ' శబ్దము ఏకాక్షరశబ్దము అయినను అనేకాక్షర శబ్దప పోలికగలది. ప్రథమా ఏకవచనములో విసర్గ రాదు. చతుర్థ్యాది క్తులలో రూపద్వయము ఉండదు. చతుర్థినుండి శ్రీ శబ్దమునకు వః మొదటి రూపముకాక వైకల్పికరూపము ఈ శబ్దమునకు నిత్యప

వచ్చును. అచ్ ప్రత్యయము పరమైనప్పుడు ఇయ్ ఆదేశము సర్వత్ర నిత్యమే. కాని ద్వితీయా ఏకవచనములో 'స్త్రీమ్' అనియు, బహువచనములో 'స్త్రీః' అనియు రెండవరూపము వచ్చును.

స్త్రీ	స్త్రియౌ	స్త్రియః
హే స్త్రీ	హే స్త్రియౌ	హే స్త్రియః
స్త్రియమ్, స్త్రీమ్	స్త్రియౌ	స్త్రియః, స్త్రీః
స్త్రియా	స్త్రీభ్యామ్	స్త్రీభిః
స్త్రియై	స్త్రీభ్యామ్	స్త్రీభ్యః
స్త్రియాః	స్త్రీభ్యామ్	స్త్రీభ్యః
స్త్రియాః	స్త్రియోః	స్త్రీణామ్
స్త్రియామ్	స్త్రియోః	స్త్రీషు

అనేకాక్షర శబ్దములలో లక్ష్మీ, తంత్రీ, అవీ (ఆడగొఱ్ఱె), తరీ (ఓడ) అనువాటికి తప్ప తక్కిన శబ్దములకు ప్రథమా ఏకవచనములో ఏకాక్షర శబ్దములకువలె విసర్గ రాదు. ఈజాతి ఏశబ్దమునకును ఇయాదేశము రాదు.

I. a)	లక్ష్మీః	లక్ష్మ్యౌ	లక్ష్మ్యః
	హే లక్ష్మి	హే లక్ష్మ్యౌ	హే లక్ష్మ్యః
	లక్ష్మీమ్	లక్ష్మ్యౌ	లక్ష్మీః
(b)	తంత్రీః	తంత్ర్యౌ	తంత్ర్యః
	తంత్రీమ్	తంత్ర్యౌ	తంత్రీః
II.	గౌరీ	గౌర్యౌ	గౌర్యః
	హే గౌరి	హే గౌర్యౌ	హే గౌర్యః
	గౌరీమ్	గౌర్యౌ	గౌరీః
	గౌర్యా	గౌరీభ్యామ్	గౌరీభిః

గౌర్యై	గౌరీభ్యామ్	గౌరీభ్యః
గౌర్యాః	గౌరీభ్యామ్	గౌరీభ్యః
గౌర్యాః	గౌర్యోః	గౌరీణామ్
గౌర్యామ్	గౌర్యోః	గౌరీషు

నదీ, పార్వతీ మొ॥ సహజములున్ను. లాక్షణికములైన గుణవతీ, ధీమతీ, భవిష్యన్తీ, పచన్తీ, శ్రేయసీ, ప్రాచీ, ప్రతీచీ, రాజ్ఞీ, మొ॥ వన్నియు ఇట్లే.

ఉకారాంత పుంలింగములు

వీటిలో సహజ నామవాచకములును, లాక్షణికములును అని రెండు రకములు గలవు.

సహజములు :— శంభు, గురు, భాను, ఊరు మొదలగునవి. వీటికిని హరిశబ్దములవంటి ఇకారాంత పుంలింగములకును చక్కని పోలిక ఉన్నది. ఎట్లనగా, ప్రక్రియ రెండింటికిని ఒకటే. హరిశబ్దములో తుది అచ్చునకు దీర్ఘమువచ్చి, 'హరీ' ఐనట్లు శంభు శబ్దమునకు ఆ స్థానమున చివరి అచ్చునకు దీర్ఘమువచ్చి శంభూ అగును. హరి శబ్దములో 'య' వచ్చినచోట శంభు శబ్దములో 'వ' వచ్చును. అక్కడ 'ఇ' కారమునకు గుణము వచ్చి 'ఏ' కాగా, ఇక్కడ 'ఉ' కారమునకు గుణము వచ్చి 'ఓ' అగును.

శంభుః	శంభూ	శంభవః
హేశంభో	హేశంభూ	హేశంభవః
శంభుమ్	శంభూ	శంభూన్
శంభునా	శంభుభ్యామ్	శంభుభిః
శంభవే	శంభుభ్యామ్	శంభుభ్యః

శంభోః	శంభుభ్యామ్	శంభుభ్యః
శంభోః	శంభ్వోః	శంభూనామ్
శంభౌ	శంభ్వోః	శంభుషు

లాక్షణికములు :—సన్నంతధాతువుమీద వచ్చే కర్త్రర్థ ఉకా శబ్దము — జిగమిషుః మొ॥.

ఇవి విశేషణములు. పుంలింగములో శంభు శబ్దమువలెను లింగములో చెప్పబోవు ధేను శబ్దమువలెను ఉండును. ఇట్లే, చికీర్షు చేయగోరువాడు, జిగీషుః = జయింపగోరువాడు; తితీర్షుః = తరింప వాడు.

అనియతములు

క్రోష్టు :—(నక్క) ఇది శాస్త్రమున ఉకారాంతముగా పఠి విభక్త్యంత రూపములలో కొన్నిట 'ఋ'కారాంత శబ్దరూప కూడ కలిగియుండును అని చెప్పబడినది. శబ్దవ్యుత్పత్తినిబట్టి చు ఇది ఋకారాంతమనియే తోచును.

క్రోశ్ — తృ > క్రోష్టృ. ఈ ధాతువు ఉపసర్గపూర 'ఆక్రోశ్'లో కానవచ్చును.

క్రోశ్ (అరచుట) అను ధాతువునకు కర్త్రర్థకమున తృ యమును చేర్చినచో క్రోష్టృ అని అగును. గమ్ + తృ నీ + తృ = నేతృ; ధా + తృ = ధాతృ మొదలగునవియు

ఈ శబ్దముయొక్క స్త్రీలింగరూపముకూడ (క్రోష్ట్రీ) తత్త్వమునే సమర్థించును. కాని క్రోశ్ ధాతువునకు తృ కాక, 'తు' అనే ప్రత్యయము చేర్చుటవలన ఈశబ్దము

ఉకారాంతమైనదని చెప్పుదురు. ఏమైనను ఇది ఉకారాంత, ఋకారాంత సాంకర్యముగల శబ్దము.

క్రోష్టా	క్రోష్టారౌ	క్రోష్టారః
హే క్రోష్టా	హే క్రోష్టారౌ	హే క్రోష్టారః
క్రోష్టారమ్	క్రోష్టారౌ	క్రోష్టూన్
క్రోష్ట్రా, క్రోష్టునా	క్రోష్టుభ్యామ్	క్రోష్టుభిః
క్రోష్ట్రే, క్రోష్టవే	క్రోష్టుభ్యామ్	క్రోష్టుభ్యః
క్రోష్టుః, క్రోష్టోః	క్రోష్టుభ్యామ్	క్రోష్టుభ్యః
క్రోష్టుః, క్రోష్టోః	క్రోష్ట్రోః, క్రోష్ట్వోః	క్రోష్టూనామ్
క్రోష్టరి, క్రోష్టౌ	క్రోష్టోః, క్రోష్ట్వోః	క్రోష్టుషు

ఉకారాంత స్త్రీలింగములు

ధేనుః, తనుః, ఇషుః మొ॥ ఉకారాంత స్త్రీలింగములు. వీటికి చతుర్థి, పంచమి, షష్ఠి, సప్తమీ ఏకవచనములలో ఉకారాంత పుంలింగ రూపములు, ఇకారాంత స్త్రీలింగశబ్దములోవలె వైకల్పికముగా వచ్చును. ఇకారాంత, ఉకారాంత పుంలింగములైన హరి, శంభు శబ్దములలో గల అక్షరభేదమే ఇకారాంత స్త్రీలింగ శబ్దములైన మతి, ధేను శబ్దములకు కలదు.

ధేనుః	ధేనూ	ధేనవః
హే ధేనో	హే ధేనూ	హే ధేనవః

ధేనుమ్	ధేనూ	ధేనూః
ధేన్వా	ధేనుభ్యామ్	ధేనుభిః
ధేన్వై, ధేనవే	ధేనుభ్యామ్	ధేనుభ్యః
ధేన్వాః, ధేనోః	ధేనుభ్యామ్	ధేనుభ్యః
ధేన్వాః, ధేనోః	ధేన్వోః	ధేనూనామ్
ధేన్వామ్, ధేనౌ	ధేన్వోః	ధేనుషు

ఉకారాంత నపుంసకలింగములు

మధు, అంబు, జత్రు, శ్మశ్రు మొదలగునవి ఉకారాంత నపుంసకలింగములు. ఇకారాంత, ఉకారాంత భేదముతప్ప ఇవి 'వారి' శబ్దము వంటివే,

మధు	మధునీ	మధూని
మధు	మధునీ	మధూని
మధునా	మధుభ్యామ్	మధుభిః

ఊకారాంత పుంలింగములు

ఇవి ధాత్వంతములు. స్వయంభూ, ఆత్మభూ, స్వభూ, పద్మభూ అనునవి ఈజాతిలో ముఖ్యమైనవి. వీటికి ఈకారాంత స్త్రీలింగములలో చెప్పిన ఇయ్ వంటి 'ఉవ్' ఆదేశము, అచ్ ప్రత్యయము పరమైనప్పుడు చివరి అచ్చునకు వచ్చును.

ఆత్మభూః	ఆత్మభువౌ	ఆత్మభువః
ఆత్మభువమ్	ఆత్మభువౌ	ఆత్మభువః
ఆత్మభువా	ఆత్మభూభ్యామ్	ఆత్మభూభిః
ఆత్మభువే	ఆత్మభూభ్యామ్	ఆత్మభూభ్యః
ఆత్మభువః	ఆత్మభూభ్యామ్	ఆత్మభూభ్యః

ఆత్మభువః	ఆత్మభువోః	ఆత్మభువామ్
ఆత్మభువి	ఆత్మభువోః	ఆత్మభూషు

ఊకారాంత స్త్రీలింగములు

వీటిలో ఈకారాంత శబ్దములవలె ఏకాక్షరశబ్దములు కొన్ని ఉన్నవి. ఏకాక్షరశబ్దములలో అచ్ ప్రత్యయము పరమైనప్పుడు పుంలింగములోవలెనే ఉవ్ ఆదేశము వచ్చును. చతుర్థీ, పంచమీ, షష్ఠి, సప్తమీ ఏకవచనములలోనున్ను, షష్ఠి బహువచనములలోనున్ను వరుసగా ఐ, ఆః, ఆః, ఆమ్, నామ్ అనునవి అంతమందుగల రెండవరూపములు 'శ్రీ' శబ్దమువలె వచ్చును.

భ్రూః	భ్రువౌ	భ్రువః
భ్రువమ్	భ్రువౌ	భ్రువః
భ్రువా	భ్రూభ్యామ్	భ్రూభిః
భ్రువే, భ్రువై	భ్రూభ్యామ్	భ్రూభ్యః
భ్రువః, భ్రువాః	భ్రూభ్యామ్	భ్రూభ్యః
భ్రువః, భ్రువాః	భ్రువోః	భ్రువామ్, భ్రూణామ్
భ్రువి, భ్రువామ్	భ్రువోః	భ్రూషు

భూ శబ్దమును ఇట్టిదే.

అనేకాక్షర శబ్దములు :— వధూ, చమూ మొదలైనవి. వీటికి ఉవ్ ఆదేశము రాదు. ఉకారాంత స్త్రీలింగము ధేను శబ్దములో చతుర్థి మొదలు ఏకవచనములో వచ్చు పుంలింగరూపములు ఈ శబ్దములలో రావు. సంబోధన ప్రథమలో ధేను శబ్దము చివరి అచ్చునకు గుణము రాగా ఇక్కడ రాదు.

వధూః	వధ్వౌ	వధ్వః
హేవధు	హేవధ్వౌ	హేవధ్వః
వధూమ్	వధ్వౌ	వధూః
వధ్వా	వధూభ్యామ్	వధూభిః
వధ్వై	వధూభ్యామ్	వధూభ్యః
వధ్వాః	వధూభ్యామ్	వధూభ్యః
వధ్వాః	వధూభ్యామ్	వధూభ్యః
వధ్వాః	వధ్వోః	వధూనామ్
వధ్వామ్	వధ్వోః	వధూషు

ఋకారాంత శబ్దములు

పుం స్త్రీలింగములు

ఇందులో సహజ నామవాచకములు ఒక రకము, లాక్షణికములు ఇంకొక రకము ఉండును. సహజములన్నియు బంధుత్వ ద్యోతకములు. వాటిసంఖ్య 11. అవి పితృ, మాతృ, స్వసృ, భర్తృ, దుహితృ, జామాతృ, దేవృ (మరది లేక బావ), ననాంద్రృ (ఆడుబిడ్డ లేక భర్త సోదరి), యాతృ (తోడికోడలు), నప్తృ (మనుమడు), భ్రాతృ అనునవి.

రెండవరకము ధాతువుకు తృచ్ ప్రత్యయమును చేర్చుటచేత వచ్చు కర్త్రర్థక పుంలింగములు.

(1) ఈరెండు తెగల శబ్దములకు పంచమీ, షష్ఠి ఏకవచనములలో 'అస్'కు బదులు 'ఉస్' వచ్చును.

(2) షష్ఠి బహువచనములో 'అమ్'కు బదులు 'నామ్'ను, ప్రాతిపదికలోని ఋకారమునకు దీర్ఘమున్ను వచ్చును. (ౠణామ్). 'నృ' శబ్దమునకు దీర్ఘము వైకల్పికము. నృణామ్–నౄణామ్.

(3) సప్తమీ ఏకవచనములో 'ఋ'కు గుణమువచ్చి 'ఇ' చేరి 'అరి' అగును

(4) సంబోధన ప్రథమలో 'ఋ'కుగుణమువచ్చి 'అర్' అగును.

(5) ద్వితీయా బహువచనములో ప్రాతిపదికలోని 'ఋ' కు దీర్ఘము వచ్చును. దానిమీద పుంలింగ శబ్దములకు 'న'కారమున్ను, స్త్రీలింగ శబ్దములకు విసర్గయున్ను వచ్చును.

(6) ప్రథమా ఏకవచనములో వృద్ధివచ్చును. విభక్తిప్రత్యయ సకారమున్ను, వృద్ధివల్లవచ్చు 'అర్' లోని రేఫయున్ను లోపించును.

ధాతార్స్>ధాతా. ఇవి అన్నియు రెండురకములకు సమాన లక్షణములు.

ఇక భేదములు :—

తృచ్ ప్రత్యయాంతములకు సర్వనామ స్థానములన్నింటిలోను వృద్ధి వచ్చును. బంధుత్వ ద్యోతకములైన వాటిలో భర్తృ, స్వసృ, నప్తృ అనువాటికి తప్ప, తక్కినవాటికి ప్రథమా ఏకవచనములోనే వృద్ధియున్ను, తక్కిన నాల్గు సర్వనామస్థానములలో గుణమున్ను వచ్చును. భర్తృ, స్వసృ, నప్తృ అనువాటికి తృచ్ ప్రత్యయాంతము లందువలె సర్వనామస్థానము లైదింటను వృద్ధియే వచ్చును.

'నృ' శబ్దము బంధుత్వమును తెల్పునది కాకున్నను వాటివలెనే ప్రథమా ఏకవచనమున వృద్ధియు, తక్కిన నాల్గు స్థానములలో గుణమును వచ్చును.

ఉదా॥	నా	నరౌ	నరః
	నరమ్	నరౌ	నౄన్

భర్తృ శబ్దమునకు, పెనిమిటి అనే అర్థముగాక, (అన్నముపెట్టి) భరించువాడు అనే అర్థముకూడా ఉన్నదిగనుక అది కేవల బంధువాచకము కాదు; తక్కిన తృచ్ అంతములవలె కర్త్రర్థకమే. ఈకారణముచే ధాతృ శబ్దమువలె సర్వనామ స్థానములలో దానికి వృద్ధి వచ్చుట సహేతుకమే. కాని స్వసృ, నప్తృ శబ్దముల వృద్ధికి ఉపపత్తియేమియులేదు.

I సహజములు, బంధుత్వ ద్యోతకములు :—

(1)	పితా	పితరౌ	పితరః
	హేపితః	హేపితరౌ	హేపితరః
	పితరమ్	పితరౌ	పితౄన్
	పిత్రా(పితృ + ఆ)	పితృభ్యామ్	పితృభిః
	పిత్రే(పితృ + ఏ)	పితృభ్యామ్	పితృభ్యః
	పితుః	పితృభ్యామ్	పితృభ్యః
	పితుః	పిత్రోః	పితౄణామ్
	పితరి	పిత్రోః	పితృషు
(2)	మాతా	మాతరౌ	మాతరః
	హేమాతః	హేమాతరౌ	హేమాతరః
	మాతరమ్	మాతరౌ	మాతౄః

మిగిలిన రూపములు పితృశబ్దములోవలెనే.

వీటికి అపవాదము :—

(1)	నప్తా	నప్తారౌ	నప్తారః
	హే నప్తః	హేనప్తారౌ	హేనప్తారః
	నప్తారమ్	నప్తారౌ	నప్తౄన్

మిగిలిన రూపములు పితృశబ్దము వలెనే.

(2) స్వసా	స్వసారౌ	స్వసారః
హేస్వసః	హేస్వసారౌ	హేస్వసారః
స్వసారమ్	స్వసారౌ	స్వసౄః

II లాక్షణికములు, కర్త్రర్థకములు :—

వీటిలో స్త్రీలింగములు లేవు. వీటి స్త్రీలింగములు ఈకారాంతములు. ఋకారాంతములు కావు.

ధాతృ>ధా+తృ

ధాతా	ధాతారౌ	ధాతారః
హేధాతః	హేధాతారౌ	హేధాతారః
ధాతారమ్	ధాతారౌ	ధాతౄన్

తక్కిన రూపములు పితృశబ్దములోవలెనే.

నృ శబ్దము :—

నా	నరౌ	నరః
హేనః	హేనరౌ	హేనరః
నరమ్	నరౌ	నౄన్
న్రా	నృభ్యామ్	నృభిః
న్రే	నృభ్యామ్	నృభ్యః
నుః	నృభ్యామ్	నృభ్యః
నుః	న్రోః	నృణామ్, నౄణామ్
నరి	న్రోః	నృషు

సంధ్యచ్చులు అంతమందుగల శబ్దములు

(1) ఏకారాంత శబ్దములు లేనేలేవు

(2) ఐకారాంత శబ్దము 'రై'

(3) ఓకారాంతములు 'గో', 'ద్యో'

(4) ఔకారాంతములు 'గ్లౌ', 'నౌ'

'రై' శబ్దము (పుం. ధనము) ;— ఈశబ్దము అచ్ ప్రత్యయముల ముందు ఆయాదేశసంధివల్ల 'రాయ్' అగును. హల్ ప్రత్యయముల ముందు 'రా' అగును.

రాః	రాయౌ	రాయః
రాయమ్	రాయౌ	రాయః
రాయా	రాభ్యామ్	రాభిః
రాయే	రాభ్యామ్	రాభ్యః
రాయః	రాభ్యామ్	రాభ్యః
రాయః	రాయోః	రాయామ్
రాయి	రాయోః	రాసు

గో (పుం. స్త్రీ) :— ఈశబ్దము స్త్రీలింగమునను, పుంలింగమునను ఒకేరూపము. సందర్భమునుబట్టి అర్థమును ఊహింపవలెను.

దీనికి సర్వనామ స్థానములలో (సంబోధన ప్రథమలోకూడా) వృద్ధివచ్చును. (గో>గౌ). ద్వితీయా ఏకవచనమున మాత్రము 'గావమ్' అను రూపమునకు బదులు 'గామ్' అను రూపమేర్పడును. ద్వితీయా బహువచనరూపము 'గాః' అగును. ఈరెండు స్థానములలో 'ఓ'కు 'ఆ' ఆదేశము వచ్చినది. పంచమీ, షష్ఠి విభక్తులలో, గో + అస్ > పూర్వరూపసంధి వచ్చి, 'హరేః, శంభోః' అను రూపములవలె 'గోః' అను రూపము ఏర్పడును.

గౌః	గావౌ	గావః
హేగౌః	హేగావౌ	హేగావః
గామ్	గావౌ	గాః

గవా	గోభ్యామ్	గోభిః
గవే	గోభ్యామ్	గోభ్యః
గోః	గోభ్యామ్	గోభ్యః
గోః	గవోః	గవామ్
గవి	గవోః	గోషు

ఇట్లే 'ద్యో' శబ్దము (స్త్రీ) = ఆకాశము.

గ్లౌ (పుం) = చంద్రుడు

ఈశబ్దమునకు విభక్తిప్రత్యయములు చేర్చునప్పుడు ఏమార్పున్ను రాదు. ఆవాదేశ సంధికార్యము జరుగును.

గ్లౌః (గ్లౌ + స్) హేగ్లౌః	గ్లావౌ (గ్లౌ + ఔ) హేగ్లావౌ	గ్లావః (గ్లౌ + అస్) హేగ్లావః
గ్లావం (గ్లౌ + అం)	గ్లావౌ	గ్లావః
గ్లావా (గ్లౌ + ఆ)	గ్లౌభ్యామ్	గ్లౌభిః
గ్లావే (గ్లౌ + ఏ)	గ్లౌభ్యామ్	గ్లౌభ్యః
గ్లావః (గ్లౌ + అస్)	గ్లౌభ్యామ్	గ్లౌభ్యః
గ్లావః (గ్లౌ + అస్	గ్లావోః	గ్లావాం
గ్లావి (గ్లౌ + ఇ)	గ్లావోః	గ్లౌషు

ఇట్లే 'నౌ' (స్త్రీ) = ఓడ

సర్వనామములు

సర్వనామ శబ్దములు అని చెప్పబడినవి సుమారు 35 కలవు. కొన్ని వ్యాకరణ గ్రంథములలో అవి 40 అని చెప్పబడినది. ఈ గణమునకు మొదట సర్వశబ్దము ఉన్నది కనుక సర్వనామము అని పేరు

వచ్చినదని సాధారణ నిర్వచనము (సర్వాదీని సర్వనామాని). ఇదికాక 'సర్వేషామ్ నామాని సర్వనామాని' అను ఇంకొక నిర్వచన మున్నది. దీని అర్థమిది :- ఇతః పూర్వము చెప్పిన అజంత హలంత శబ్దములలో కొన్ని నామవాచకములు, కొన్ని విశేషణములుకలవు. ఆ నామవాచకము లలో కొన్ని వస్తువాచకములు, కొన్ని భావవాచకములు, కొన్ని జాతి వాచకములు, కొన్ని గుణవాచకములు పెక్కు రకములు గలవు. ఈ సర్వనామ శబ్దములతో, పైని పేర్కొన్న నానాజాతుల నామములను, ప్రథమ, మధ్యమ, ఉత్తమ పురుష సర్వనామములతో పేర్కొన వచ్చును.

ప్రథమపురుష వాచకములైన సః, సా, తత్ అనునవి సమస్త నామవాచకములకు, విశేషణములకు బదులుగా వాడబడునవి కనుక అవి అన్ని శబ్దములకు వాచకములగును. వాటిలో నీవు. నేను గాక మిగిలిన అన్ని పదార్థములను వాటివాటిపేర్లతో, గుణములతో సంబంధములేకయే పిలువవచ్చును. మధ్యమపురుష 'త్వమ్'తో తన ఎదుటనున్నవానిని వాని గుణములతోగాని, పేరుతోగాని సంబంధములేకుండ పిలువవచ్చును.

'సర్వేషామ్ నామ' అనిపించుకొనదగినవి ప్రథమ ,మధ్యమ, ఉత్తమపురుష సర్వనామములే మిగిలిన సర్వనామములకును ఆనిర్వచ నము సార్థకము కాదు. కాని ఆ శబ్దములు సుబంతప్రక్రియలో నామ విభక్తులనుగాక సర్వనామ విభక్తులను స్వీకరించుటచేత వాటినన్నిటిని కలిపి సర్వనామములనిరని తలపవచ్చును.

ఈక్రిందివి సర్వనామ శబ్దములు :—

సర్వ	విశ్వ	ఉభ	ఉభయ	కతర	కతమ
యతర	యతమ	తతర	తతమ	అన్య	అన్యతర
ఇతర	త్వత్	త్వ	నేమ	సమ	సిమ

పూర్వ పర అపర దక్షిణ ఉత్తర అధర
స్వ అంతర త్యద్ తద్ ఏతద్ ఇదమ్
అదస్ ఏక ద్వి యుష్మద్ అస్మద్ భవత్;
కిమ్; యద్.

వీటిలో అస్మద్ (నేను), యుష్మద్ (నీవు), తద్ (వాడు), ఏతద్, ఇదమ్, అదస్ (వీడు), అనునవి ఉత్తమ, మధ్యమ, ప్రథమ పురుష వాచకములైన సర్వనామములు. (Personal Pronouns).

అస్మద్, యుష్మద్-శబ్దములు తప్ప తక్కిన శబ్దములన్నియు నామములుగాని, సర్వనామములుగాని, ప్రథమపురుష శబ్దములుగానే గ్రహింపబడును.

కిమ్, కతర, కతమ ప్రశ్నార్థక సర్వనామములు (Interrogative Pronouns).

యద్, యతర, యతమ సంబంధార్థక లేక సాపేక్ష సర్వనామములు (Relative Pronouns).

ఉభ, ఉభయ, ఏక, ద్వి ఇవి సంఖ్యావాచకములు (Numerical Pronouns).

ఈక్రిందివి విశేషణ సర్వనామములు (Pronominal Adjectives):-సర్వ,విశ్వ,అన్య, అన్యతర ఇతర పూర్వ, పర, అపర, దక్షిణ, ఉత్తర, అధర, అంతర, స్వ—(మిగిలినవానిని వదలిపెట్టవచ్చును.)

భవత్ శబ్దము మధ్యమపురుష వాచకమైనను సర్వనామ విభక్తులు రావు. కనుక ఈ గణములో చేర్చుటకు వీలులేదు. ఇది పూర్వమే చెప్పబడినది. మరియు ఆత్మన్ శబ్దము ఒక విధమైన సర్వనామార్థము కలదే (Reflexive Pronoun). అయినను దానికిని సర్వనామ విభక్తులు రావుగనుక ఈ గణములో చేరదు.

నామవిభక్తులుగా చెప్పబడిన విభక్తులు హలంత శబ్దములకు చేరినట్లు, అజంతశబ్దములకు చేరవు అని పూర్వము చెప్పబడినది. వాటిలోను, అకారాంత శబ్దములకును, ఇతర అజంత శబ్దములకును భేదమున్నది. ఈ సర్వనామ శబ్దములలో హలంతములు కానివన్నియు అకారాంతములేగనుక నామవాచకములలోని అకారాంతములకున్ను, వీటికిన్ని చాల సామ్యమున్నది. వీటి ప్రభావము అకారాంత నామవాచకములమీదను, వాటి ప్రభావము వీటిమీదను కనబడును.

ఈ సర్వనామములలో 'ద్వి' శబ్దము ఒకటి ఇకారాంతముగా కనబడునుగాని అదికూడా అకారాంతము అని అనగా 'ద్వ'గా భాషాశాస్త్రవేత్తలు చెప్పుదురు. ఈవిషయము సంఖ్యావాచకములలో ప్రసక్తమైనప్పుడు వివరింపబడును.

ఇక 'అకారాంత నామవాచకములకు, సర్వనామములకు ఉన్న భేదము 5 స్థానములలో ఉన్నది. అవి :—

ప్రథమా బహువచనము: 'అస్'బదులు 'ఇ' రామాః—సర్వే;

చతుర్థి ఏకవచనము : 'య'బదులు 'స్మై'రామాయ—సర్వస్మై;

పంచమి ఏకవచనము : 'అత్' బదులు 'స్మాత్' రామాత్—సర్వస్మాత్;

షష్ఠి బహువచనము : 'నామ్' బదులు 'సామ్' రామాణామ్—సర్వేషామ్;

సప్తమి ఏకవచనము : 'ఇ' బదులు'స్మిన్' రామే—సర్వస్మిన్; ద్వివచనములలో భేదమే ఉండదు.

21 ప్రత్యయములలో పై 5 తప్ప తక్కినవన్నియు అకారాంత శబ్దప్రత్యయములే. మరియు అన్యతమ శబ్దమునకు ఈ విభక్తులు పట్టకపోవుటచేతనే దానిని సర్వనామ శబ్దములనుండి తొలగించిరి.

—: పురుషవాచక సర్వనామ పుంలింగములు :—

(1) 'ద'కారాంత పుంలింగము 'తద్' = వాడు.

సః	తౌ	తే
తం	తౌ	తాన్
తేన	తాభ్యామ్	తైః
తస్మై	తాభ్యామ్	తేభ్యః
తస్మాత్	తాభ్యామ్	తేభ్యః
తస్య	తయోః	తేషామ్
తస్మిన్	తయోః	తేషు

(2) 'ద'కారాంత పుంలింగ ఏతద్శబ్దము = వీడు :—

దీనికి ద్వితీయావిభక్తి మూడు వచనములలోను తృ. ఏ. లోను షష్ఠి, సప్తమి, ద్వివచనములలోను, 'త'కు బదులు 'న' ఆదేశమువచ్చు రెండవరూపముకూడ ఉండును.

ఏషః (ఏ + సః)	ఏతౌ	ఏతే
ఏతమ్, ఏనమ్	ఏతౌ, ఏనౌ	ఏతాన్. ఏనాన్
ఏతేన, ఏనేన	ఏతాభ్యామ్	ఏతైః
ఏతస్మై	ఏతాభ్యామ్	ఏతేభ్యః
ఏతస్మాత్	ఏతాభ్యామ్	ఏతేభ్యః
ఏతస్య	ఏతయోః, ఏనయోః	ఏతేషామ్
ఏతస్మిన్	ఏతయోః, ఏనయోః	ఏతేషు

(3) 'మ'కారాంత పుంలింగము ఇదమ్శబ్దము = వీడు :—

దీనికికూడ ద్వితీయ మూడు వచనములలోను, తృతీయ ఏకవచనములోను, షష్ఠి, సప్తమి ద్వివచనములోను రెండు రూపములుండును. ఈ రెండవరూపము ఏతద్ శబ్దరూపము.

అయమ్	ఇమౌ	ఇమే
ఇమమ్, ఏనమ్	ఇమౌ, ఏనౌ	ఇమాన్, ఏనాన్
అనేన, ఏనేన	ఆభ్యామ్	ఏభిః
అస్మై	ఆభ్యామ్	ఏభ్యః
అస్మాత్	ఆభ్యామ్	ఏభ్యః
అస్య	అనయోః, ఏనయోః	ఏషామ్
అస్మిన్	అనయోః,ఏనయోః	ఏషు

(4) 'స'కారాంత పుంలింగ శబ్దము అదస్ = వీడు :—

అసౌ	అమూ	అమీ
అముమ్	అమూ	అమూన్
అమునా	అమూభ్యామ్	అమీభిః
అముష్మై	అమూభ్యామ్	అమీభ్యః
అముష్మాత్	అమూభ్యామ్	అమీభ్యః
అముష్య	అముయోః	అమీషామ్
అముష్మిన్	అముయోః	అమీషు

N.B:— ఈ శబ్దములో కానవచ్చే 'ష' అకారేతరమైన అచ్చు పూర్వమందుండుటవల్ల మారిన 'స'యే. ఏషః అట్టిదే.

(5) సంబంధార్థక సర్వనామము(Relative Pronoun) దకారాంతము యద్ శబ్దము.

యః	యౌ	యే
యమ్	యౌ	యాన్
యేన	యాభ్యామ్	యైః
యస్మై	యాభ్యామ్	యేభ్యః

యస్మాత్	యాభ్యామ్	యేభ్యః
యస్య	యయోః	యేషామ్
యస్మిన్	యయోః	యేషు

(6) ప్రశ్నార్థక సర్వనామము (Interrogative Pronoun) 'మ'కారాంత 'కిమ్' శబ్దము.

కః	కౌ	కే
కమ్	కౌ	కాన్
కేన	కాభ్యామ్	కైః
కస్మై	కాభ్యామ్	కేభ్యః
కస్మాత్	కాభ్యామ్	కేభ్యః
కస్య	కయోః	కేషామ్
కస్మిన్	కయోః	కేషు

(7) 'ద'కారాంత అస్మద్ శబ్దము = నేను :—

అహమ్	ఆవామ్	వయమ్
మామ్, మా	ఆవామ్, నౌ	అస్మాన్, నః
మయా	ఆవాభ్యామ్	అస్మాభిః
మహ్యమ్, మే	ఆవాభ్యామ్, నౌ	అస్మభ్యమ్, నః
మత్	ఆవాభ్యామ్	అస్మత్
మమ, మే	ఆవయోః, నౌ	అస్మాకమ్, నః
మయి	ఆవయోః	అస్మాసు

(8) 'ద'కారాంత యుష్మద్ = నీవు :—

త్వమ్	యువామ్	యూయమ్
త్వామ్, త్వా	యువామ్, వామ్	యుష్మాన్, వః
త్వయా	యువాభ్యామ్	యుష్మాభిః

తుభ్యమ్, తే	యువాభ్యామ్, వామ్	యుష్మభ్యమ్, వః
త్వత్	యువభ్యామ్	యుష్మత్
తవ, తే	యువయోః, వామ్	యుష్మాకమ్, వః
త్వయి	యువయోః	యుష్మాసు

N.B:—అస్మత్, యుష్మత్ శబ్దములకు లింగము లేదు. వీటిలో 'త్వామ్'కు 'త్వా'; 'తవ'కు 'తే'; 'మమ'కు 'మే' ఇత్యాది అల్పాక్షర రూపములు వాక్యమునకు ముందు వాడరాదు.

—: పురుషవాచక స్త్రీలింగ సర్వనామములు :—

అజంత శబ్దములలో ఆకారాంత స్త్రీలింగములకును, సర్వనామ స్త్రీలింగములకును, చతుర్థి, పంచమి, షష్ఠి, సప్తమి ఏకవచనములలోను, షష్ఠి బహువచనములోను భేదము గలదు.

'యై'కు బదులుగా 'స్యై' (రమాయై—సర్వస్యై); 'యాః'కు బదులుగ 'స్యాః' (రమాయాః—సర్వస్యాః); 'యామ్'కు బదులుగ 'స్యామ్' (రమాయామ్—సర్వస్యామ్); 'నామ్'కు బదులుగ 'సామ్' (రమాణామ్—సర్వాసామ్); పైన చెప్పిన భేదములతో 'రమా' శబ్దము వలె ఈశబ్దములుండును.

(1) దకారాంత స్త్రీలింగము 'తద్' శబ్దము = (ఆమె) :—

సా	తే	తాః
తామ్	తే	తాః
తయా	తాభ్యామ్	తాభిః
తస్యై	తాభ్యామ్	తాభ్యః
తస్యాః	తాభ్యామ్	తాభ్యః
తస్యాః	తయోః	తాసామ్
తస్యామ్	తయోః	తాసు

(2) 'ద'కారాంత స్త్రీలింగము 'ఏతద్' శబ్దము = ఈమె:—

పుంలింగములో రూపద్వయము వచ్చు స్థానములలోనే ఇక్కడ కూడా రూపద్వయము వచ్చును.

ఏషా	ఏతే	ఏతాః
ఏతామ్, ఏనామ్	ఏతే, ఏనే	ఏతాః, ఏనాః
ఏతయా, ఏనయా	ఏతాభ్యామ్	ఏతాభిః
ఏతస్యై	ఏతాభ్యామ్	ఏతాభ్యః
ఏతస్యాః	ఏతాభ్యామ్	ఏతాభ్యః
ఎతస్యాః	ఏతయోః, ఏనయోః	ఏతాసామ్
ఏతస్యామ్	ఏతయోః, ఏనయోః	ఏతాసు

(3) 'మ'కారాంత స్త్రీలింగము 'ఇదమ్' శబ్దము = ఈమె :—

పుంలింగములో వలెనే రూపద్వయము, ఆ శబ్దములో వలెనే వచ్చును

ఇయమ్	ఇమే	ఇమాః
ఇమామ్, ఏనామ్	ఇమే, ఏనే	ఇమాః, ఏనాః
అనయా, ఏనయా	ఆభ్యామ్	ఆభిః
అస్యై	ఆభ్యామ్	ఆభ్యః
అస్యాః	ఆభ్యామ్	ఆభ్యః
అస్యాః	అనయోః, ఏనయోః	ఆసామ్
అస్యామ్	అనయోః, ఏనయోః	ఆసు

(4) 'స'కారాంత స్త్రీలింగము 'అదస్' శబ్దము = ఈమె :—

అసౌ	అమూ	అమూః
అమూమ్	అమూ	అమూః
అముయా	అమూభ్యామ్	అమూభిః
అముష్యై	అమూభ్యామ్	అమూభ్యః

అముష్యాః	అమూభ్యామ్	అమూభ్యః
అముష్యాః	అముయోః	అమూషామ్
అముష్యామ్	అముయోః	అమూషు

(5) 'ద'కారాంత స్త్రీలింగము 'యద్' శబ్దము :—

యా	యే	యాః
యామ్	యే	యాః
యయా	యాభ్యాం	యాభిః
యస్యై	యాభ్యాం	యాభ్యః
యస్యాః	యాభ్యాం	యాభ్యః
యస్యాః	యయోః	యాసాం
యాస్యాం	యయోః	యాసు

(6) 'మ'కారాంత స్త్రీలింగము 'కిమ్' శబ్దము (ప్రశ్నార్థకము) :—

కా	కే	కాః
కాం	కే	కాః
కయా	కాభ్యాం	కాభిః
కస్యై	కాభ్యాం	కాభ్యః
కస్యాః	కాభ్యాం	కాభ్యః
కస్యాః	కయోః	కాసామ్
కస్యాం	కయోః	కాసు

నపుంసకలింగములు

అజంత హలంతనపుంసకలింగ శబ్దములవలెనే సర్వనామ నపుంసక లింగ శబ్దములకు కూడ ప్రథమా, ద్వితీయా విభక్త్యంత రూపములు సమానమే. తృతీయనుండి వీటికికూడా, పుంలింగరూపములే వచ్చును.

(1) 'ద'కారాంత 'తద్' శబ్దము :—

తత్	తే	తాని
తత్	తే	తాని

(2) 'ద'కారాంత 'ఏతద్' శబ్దము :—

ఏతత్	ఏతే	ఏతాని
ఏతత్, ఏనత్	ఏతే, ఏనే	ఏతాని, ఏనాని

(3) 'మ'కారాంత 'ఇదమ్' శబ్దము :—

ఇదం	ఇమే	ఇమాని
ఇదం, ఏనం	ఇమే, ఏనే	ఇమాని, ఏనాని

(4) 'స'కారాంత 'అదస్' శబ్దము :—

అదః	అమూ	అమూని
అదః	అమూ	అమూని

(5) 'మ'కారాంతము 'కిమ్' శబ్దము (ప్రశ్నార్థకము) :—

కిం	కే	కాని
కిం	కే	కాని

(6) 'ద'కారాంతము 'యద్' శబ్దము :—

యత్	యే	యాని
యత్	యే	యాని

సర్వనామ విశేషణములు

(PRO-NOMINAL ADJECTIVES)

పుంలింగములో అకారాంతములు — ఉదా॥ సర్వః

స్త్రీలింగములో ఆకారాంతములు — ఉదా॥ సర్వా

నపుంసకములో అకారాంతములు — ఉదా॥ సర్వం

(A) సర్వ, విశ్వ, కతర, కతమ, యతర, యతమ, తతర, తతమ, ఏకతర, ఏకతమ, అన్య, అన్యతర, ఇతర — వీటి పుంలింగ స్త్రీలింగ శబ్దముల రూపములు 'తద్' శబ్దరూపములవలె ఉండును.

పుం.	సర్వః	సర్వౌ	సర్వే
	సర్వం	సర్వౌ	సర్వాన్
	సర్వేణ	సర్వాభ్యాం	సర్వైః
	సర్వస్మై	సర్వాభ్యాం	సర్వేభ్యః
	సర్వస్మాత్	సర్వాభ్యాం	సర్వేభ్యః
	సర్వస్య	సర్వయోః	సర్వేషామ్
	సర్వస్మిన్	సర్వయోః	సర్వేషు
స్త్రీ.	సర్వా	సర్వే	సర్వాః
	సర్వాం	సర్వే	సర్వాః
	సర్వయా	సర్వాభ్యాం	సర్వాభిః
	సర్వస్యై	సర్వాభ్యాం	సర్వాభ్యః
	సర్వస్యాః	సర్వాభ్యాం	సర్వాభ్యః
	సర్వస్యాః	సర్వయోః	సర్వాసామ్
	సర్వస్యామ్	సర్వయోః	సర్వాసు

(B) పూర్వ, పర, అపర, దక్షిణ, ఉత్తర, అధర, స్వ, అంతర, — వీటికి ప్రథమా బహువచనములోను, పంచమీ సప్తమీ ఏకవచనములలోను అకారాంత నామవాచకరూపములు వైకల్పికముగా వచ్చును. మిగిలినరూపములు సర్వశబ్దమునకు వలెనే.

ప్ర.	పూర్వః	పూర్వౌ	పూర్వే, పూర్వాః
పం.	పూర్వస్మాత్, పూర్వాత్	పూర్వాభ్యామ్	పూర్వేభ్యః
స.	పూర్వస్మిన్, పూర్వే	పూర్వయోః	పూర్వేషు

స్త్రీలింగములలో రూపద్వయము రాదు.

పూర్వా	పూర్వే	పూర్వాః
పూర్వాం	పూర్వే	పూర్వాః
పూర్వయా	పూర్వాభ్యాం	పూర్వాభిః
పూర్వస్యై	పూర్వాభ్యాం	పూర్వాభ్యః
పూర్వస్యాః	పూర్వాభ్యాం	పూర్వాభ్యః
పూర్వస్యాః	పూర్వయోః	పూర్వాసాం
పూర్వస్యాం	పూర్వయోః	పూర్వాసు

నపుంసకలింగములు

A వర్గముక్రింద చెప్పబడినవాటిలో సర్వ, విశ్వ, ఏకతర శబ్దముల ప్రథమా ద్వితీయా విభక్తులలో, అకారాంత నపుంసకమైన 'జల' శబ్దమువలె ఉండును.

సర్వం	సర్వే	సర్వాణి
సర్వం	సర్వే	సర్వాణి

శేషము—పుంలింగ 'సర్వ' శబ్దమువలె.

A వర్గములో మిగిలినవాటికి ప్రథమా, ద్వితీయా ఏకవచనములలో "త్" చేరును.

(1)	కతరత్	కతరే	కతరాణి
	కతరత్	కతరే	కతరాణి

(2)	అన్యత్	అన్యే	అన్యాని
	అన్యత్	అన్యే	అన్యాని
(3)	అన్యతరత్	అన్యతరే	అన్యతరాణి
	అన్యతరత్	అన్యతరే	అన్యతరాణి
(4)	ఇతరత్	ఇతరే	ఇతరాణి
	ఇతరత్	ఇతరే	ఇతరాణి

శేషము పుంలింగములవలెనే.

B వర్గముక్రిందచెప్పబడిన వాటియొక్క నపుంసక లింగములలో పంచమీ, సప్తమీ ఏకవచనములలో నామవిభక్తుల రూపములు పుంలింగములో వలేనే వైకల్పికముగా వచ్చును.

పం. పూర్వస్మాత్, పూర్వాత్
స. పూర్వస్మిన్, పూర్వే

పురుషవాచక సర్వనామములనుండి నిష్పన్నమయ్యే విశేషణములు (తద్ధితాంతములు) సుబంతప్రక్రియలో ఇవి నామవాచకముల వంటివే (సర్వనామ విభక్తులురావు)

(a) మత్వర్థీయములు (Possessive adjectives) :—

ఇవి ప్రాతిపదికకు 'ఈయ' ప్రత్యయముచేర్చిన నిష్పన్నమగును

ఉదా॥ తద్—తదీయ; ఏతద్—ఏతదీయ
యద్—యదీయ; అస్మద్—అస్మదీయ
యుష్మద్—యుష్మదీయ

అస్మద్, యుష్మద్ శబ్దములకు తద్ధిత వృత్తియందును సమాస వృత్తియందును ఏకవచనార్థమున మద్, త్వద్ అను రూపములు వచ్చును.

మద్—మదీయ (తద్ధితవృత్తి); మత్పుస్తకమ్ (సమాసము)
త్వద్—త్వదీయ (,,); త్వద్ధనమ్ (,,)

ఉత్తమ, మధ్యమ పురుష శబ్దములకు, అస్మాక—యుష్మాక మమ>మామక; తవ>తావక; అనే రూపములుకూడా 'క' అనే ప్రత్యయమువల్ల కలుగును. ఈ ప్రత్యయమువల్ల భవత్ నుండి 'భావత్క' అనే తద్ధితాంతము ఏర్పడును. ఇవన్నియు పుంలింగ నపుంసకలింగములలో అకారాంతములు. స్త్రీలింగములో ఆకారాంతములు. మామక, తావక ఏకవచనార్థమున వచ్చును.

	పుం.	స్త్రీ.	నపుం.
ఉదా॥	తదీయః	తదీయా	తదీయం
	మదీయః	మదీయా	మదీయం
	యుష్మాకః	యుష్మాకా	యుష్మాకం మొ॥

(b) ఉపమానారక సర్వనామములు :—

ఇవి పురుషవాచక సర్వనామములకు దృశ్, దృశః, దృక్ష అనే సహాయ శబ్దములు చేరుటవలన ఏర్పడును. ఈ సహాయ శబ్దములను ప్రత్యయములనుట భావ్యముకాదు.

ఉదా॥ తద్ + దృశ్ > తాదృశ్ > తాదృక్
ఏతద్ + దృశ్ > ఏతాదృశ్ > ఎతాదృక్
ఇదం + దృశ్ > ఈదృశ్ > ఈదృక్
కిం + దృశ్ > కీదృశ్ > కీదృక్ (ప్రశ్నార్థకము)
యద్ + దృశ్ > యాదృశ్ > యాదృక్
మద్ + దృశ్ > మాదృశ్ > మాదృక్
త్వద్ + దృశ్ > త్వాదృశ్ > త్వాదృక్

అస్మద్ + దృశ్ > అస్మాదృశ్ > అస్మాదృక్

యుష్మద్ + దృశ్ > యుష్మాదృశ్ > యుష్మాదృక్

పైవి శవర్ణాంత హలంత శబ్దములు, పుం, స్త్రీ, నపుంసకలింగములకు ఒకే ప్రాతిపదిక.

పుం.	తాదృక్	తాదృశౌ	తాదృశః
స్త్రీ.	తాదృక్	తాదృశౌ	తాదృశః
నపుం.	తాదృక్	తాదృశీ	తాదృంశి

దృశః చేరినప్పుడు పుం నపుంసకలింగములు అకారాంతములు స్త్రీలింగములు ఈకారాంతములు.

	పుం.	స్త్రీ.	నపుం.
ఉదా॥	తద్ > తాదృశః	తాదృశీ	తాదృశమ్
	ఏతద్ > ఏతాదృశః	ఏతాదృశీ	ఏతాదృశమ్
	కిమ్ > కీదృశః	కీదృశీ	కీదృశమ్
	మద్ > మాదృశః	మాదృశీ	మాదృశమ్

దృక్షః చేరినప్పుడు పుం నపుంసకములు అకారాంతములు. స్త్రీలింగము ఆకారాంతము.

	పుం.	స్త్రీ.	నపుం.
ఉదా॥	తద్ > తాదృక్షః	తాదృక్షా	తాదృక్షమ్
	ఏతద్ > ఏతాదృక్షః	ఏతాదృక్షా	ఏతాదృక్షమ్
	మద్ > మాదృక్షః	మాదృక్షా	మాదృక్షమ్
	త్వద్ > త్వాదృక్షః	త్వాదృక్షా	త్వాదృక్షమ్
	ఇదమ్ > ఈదృక్షః	ఈదృక్షా	ఈదృక్షమ్

అనిర్దిష్టార్థమున 'కిమ్'శబ్దమునకు 'చిత్', 'చన' ప్రత్యయములు చేర్పబడును — కశ్చిత్, కేచిత్ అన్ని విభక్తులలోను ఇట్లే విభక్తిప్రత్యయములు చేర్చి 'చిత్', 'చన' చేర్పవలెను. నపుంసకలింగమున వీటికి 'కొంచెము' అనికూడా అర్థము ఉండును. కించిత్, కించన = A little

కతి (ఎన్ని); తతి (అన్ని)—So many — అధిక బహుత్వమును సూచించునది. కిమ్>కతి; తత్>తతి ఈ రెండును నిత్యబహువచనములు. అన్ని లింగములలోను ఈ సుబంతరూపములే ఉండును. ఇవి 'శుచి' శబ్దము వంటి భాషిత పుంస్కములు. ప్రథమ, ద్వితీయా విభక్తులలో మూడు లింగములలోను ప్రాతిపదికయే ఉండుట విశేషము.

(1) కతి—కతి—కతిభిః—కతిభ్యః—కతిభ్యః—కతీనాం—కతిషు

(2) తతి—తతి—తతిభిః—తతిభ్యః—తతిభ్యః—తతీనాం—తతిషు

సంఖ్యావాచకములు (Numerals)

A. సంఖ్యానార్థకములు (Gardinals)

ఏక — అకారాంతము, నిత్యైకవచనము

ద్వి (ద్వ) — ఇ (అ) కారాంతము, నిత్యద్వివచనము

ఇది ఇకారాంతమని సంప్రదాయము. అకారాంతమనుట సమంజసమని భాషాశాస్త్రము. ఏమనగా, ఇది అకారాంతమైన రామశబ్దము యొక్క ద్వివచనరూపములు కలది గనుక, సమాసములలో పూర్వపదమైనప్పుడు 'ద్వి' అని ఉండును గనుక, అదే ప్రాతిపదికగా శాస్త్ర సంప్రదాయ మేర్పడినది.

త్రి — ఇకారాంతము, నిత్యబహువచనము. ఇది హరి శబ్దము యొక్క ద్వివచన రూపములు గలది.

'త్రి' మొదలు నవదశన్ (19) వరకు నిత్యబహువచనములు. వీటిలో. చతుర్—రేఫాంతము; 'పంచన్' మొదలు, 'నవదశన్' వరకు (షష్ తప్ప) నకారాంతములు. 'షష్' సుబంతప్రక్రియలో 'షట్'గా మారును.

ఈ 19 లో మొదటి 4 తప్ప తక్కినవాటికి విశేష్యములయొక్క లింగము ఉండదు. (విశేష్యలింగమును బట్టి విశేషణము మారదు). మొదటి నాల్గింటికి విశేష్యమునుబట్టి లింగము మారును. ఈ 19 కి విశేష్యముల విభక్తులే వచ్చును. వచనములో 'ఏక' శబ్దము ఒక్క ఏకవచన విశేష్యమునకే విశేషణమగును. ద్విశబ్దము ద్వివచన విశేష్యమునకే విశేషణము. మిగిలినవన్నియు బహువచన విశేష్యములకే విశేషణములు.

ఈ నకారాంతముల కన్నింటికి సుబంతప్రక్రియతో సకారము లోపించును. ప్రథమ, ద్వితీయలలో నకారములోపించిన ప్రాతిపదికయే రూపము, అపైని భిః, భ్యామ్ మొ॥ యథాతథముగా చేరును. షష్ఠి విభక్తిలో ప్రాతిపదికలోని అంత్యాచ్చునకు దీర్ఘము వచ్చును. అష్టన్ శబ్దమునకు ప్రథమా, ద్వితీయా విభక్తులలో 'అష్టౌ' అను రూపము వైకల్పికముగా వచ్చును. ఈరూపము ఇతర విభక్తులలో 'అష్టా'గా మారును. అష్టన్ శబ్దమునకు షష్ఠీవిభక్తిలో తక్కిన విభక్తులలోవలె అష్ట అను రూపము రాదు.

ఏకశబ్దమునకు సర్వనామ విభక్తులువచ్చును. అందువల్లనే సర్వనామ శబ్దములలో చేర్చబడినది.

ద్విశబ్దమునకు సర్వనామవిభక్తులువచ్చు అవకాశము లేదు. కారణము, అవి ద్వివచనములో కానరావుకనుక.

మొదటి నాలుగు శబ్దములు, మూడు లింగములలోను ఈ క్రింది విధముగా నుండును:

	పుం.	స్త్రీ.	నపుం.
ఏక	ఏకః	ఏకా	ఏకం
ద్వి	ద్వౌ	ద్వే	ద్వే
త్రి	త్రయః	తిస్రః	త్రీణి
చతుర్	చత్వారః	చతస్రః	చత్వారి

ఏకశబ్దము :—

పుం. ఏకః—ఏకం—ఏకేన—ఏకస్మై— ఏకస్మాత్—ఏకస్య— ఏకస్మిన్
స్త్రీ. ఏకా-ఏకాం-ఏకయా-ఏకస్యై-ఏకస్యాః-ఏకస్యాః- ఏకస్యాం
నపుం. ఏకం—ఏకం — తక్కినవి పుంలింగములే.

ద్విశబ్దము :—

పుం. ద్వౌ—ద్వౌ—ద్వాభ్యాం-ద్వాభ్యాం-ద్వాభ్యాం-ద్వయోః-ద్వయోః
స్త్రీ. ద్వే—ద్వే—తక్కినవి పుంలింగమువలె
నపుం. ద్వే—ద్వే—తక్కినవి పుంలింగమువలె

త్రిశబ్దము :—

పుం. త్రయః-త్రీన్-త్రిభిః-త్రిభ్యః-త్రిభ్యః-త్రయాణాం-త్రిషు
స్త్రీ. తిస్రః-తిస్రః-తిసృభిః-తిసృభ్యః-తిసృణాం-తిసృషు
నపుం త్రీణి-త్రీణి — మిగిలినవి పుంలింగమువలె

చతుర్ శబ్దము :—

పుం. చత్వారః-చతురః-చతుర్భిః-చతుర్భ్యః-చతుర్భ్యః- చతుర్ణాం-చతుర్షు
స్త్రీ. చతస్రః-చతస్రః-చతసృభిః-చతసృభ్యః-చతసృభ్యః-చతసృణాం-చతసృషు
నపుం. చత్వారి-చత్వారి—తక్కినవి పుంలింగమువలె

'పంచ' మొదలుగా మిగిలిన శబ్దములకు లింగభేదములేదు.

పంచ—పంచ—పంచభిః—పంచభ్యః-పంచభ్యః-పంచానాం—పంచసు.

షష్>షట్;

షట్-షట్-షడ్భిః-షడ్భ్యః-షడ్భ్యః-షణ్ణామ్-షట్సు

ప్రథమా విభక్తి	అష్ట / అష్టౌ
ద్వితీయా „	అష్ట / అష్టౌ
తృతీయా „	అష్టభిః / అష్టాభిః
చతుర్థీ „	అష్టభ్యః / అష్టాభ్యః
పంచమీ „	అష్టభ్యః / అష్టాభ్యః
షష్ఠీ „	అష్టానామ్
సప్తమి „	అష్టసు / అష్టాసు

మిగిలినవి. నవదశన్‌శబ్దమువరకు పంచన్‌శబ్దమువలెనే మొదటి నాలుగింటికి లింగము మారిన రూపములు :—

పుం.	స్త్రీ.	నపుం.
ఏకః, పురుషః	ఏకామహిళా	ఏకంఫలమ్
ద్వౌపురుషౌ	ద్వేమహిళే	ద్వేఫలే

త్రయః పురుషాః	తిస్రః మహిళాః	త్రీణిఫలాని
చత్వారః పురుషాః	చతస్రః మహిళాః	చత్వారిఫలాని

మిగిలినవాటికి ఈలింగభేదము లేదు.

పంచపురుషాః	పంచమహిళాః	పంచఫలాని
పంచభిః పురుషైః	పంచభిః నారీభిః	పంచభిః ఫలైః
పంచానామ్ పురుషాణాం	పంచానాం నారీణాం	పంచానాం ఫలానాం
పంచసు పురుషేషు	పంచసునారీషు	పంచసుఫలేషు

'నవదశన్' అనుదానిని 'ఏకోనవింశతిః' అని కూడా అందురు'

(ఏక + ఊన + వింశతిః = ఒకటితక్కువ ఇరవై)

అప్పుడది ఇకారాంత స్త్రీలింగము. 19

వింశతిః	ఇకారాంత స్త్రీలింగము	20
త్రింశత్	తకారాంత స్త్రీలింగము	30
చత్వారింశత్	తకారాంత స్త్రీలింగము	40
పంచాశత్	తకారాంత స్త్రీలింగము	50

షష్టిః — 60
సప్తతిః — 70
అశీతిః — 80
నవతిః — 90

ఈ నాలుగున్ను ఇకారాంత స్త్రీలింగములే. ప్రత్యేకము లింగము ఉన్నది. కాబట్టి అవి విశేష్యములుగా పరిగణింపబడినవి.

19 వరకు గలవాటికి ప్రత్యేకముగా లింగము లేదు. కావున విశేషణలైమునవి.

ఒకటినుండి నాలుగు వరకుగల శబ్దములు, విశేష్యముల లింగ వచన విభక్తులను తీసుకొనును. కావున వాటికి విశేషలక్షణములు పూర్తిగా పట్టును. 5 నుండి 19 వరకు ఉన్న సంఖ్యలకు ప్రత్యేకముగ

లింగము లేదు. ఇవి విశేష్య లింగమునుబట్టి మారవు. వింశతి నుండి శతమ్ (నపుం.) వరకు ఉన్న సంఖ్యలకు ప్రత్యేకము లింగము ఉన్నది. వీటి లింగము విశేష్యమునుబట్టి మారదు. అది ఏకవచనములోనే ఉండును—వింశతిః పురుషాః; వింశతిః స్త్రియః; వింశతిః ఫలాని; త్రింశత్ పురుషాః; త్రింశత్ స్త్రియః; త్రింశత్ ఫలాని. వీటి బహువచన రూపములు, సమూహములు, గుంపులు, అనే అర్థములో ఉండును.

ఉదా॥ పురుషాణామ్ వింశతయః (పురుషులయొక్క 20, 20 గుంపులు): స్త్రీణామ్‌త్రింశతః (స్త్రీలయొక్క 30, 30 గుంపులు); బాలకానామ్‌వింశతిః (20 మంది బాలకుల గుంపు.)

వింశతిః; త్రింశత్ మధ్య, త్రింశత్, చత్వారింశత్ మధ్య ఉన్న వాటికి తక్కువసంఖ్యకు ద్వి మొదలగునవి నవ వరకు కలుపవలెను. ఏక, ఏకవింశతిః, పంచవింశతిః, నవవింశతిః— ఇవి సమాసములు కనుక పదాంత నకారములోపించును. ద్వి < ద్వా; త్రి < త్రయః; అష్టన్ < అష్టా, అగును, చత్వారింశత్, పంచాశత్, షష్టి, సప్తతి, నవతి శబ్దములకు ద్వి, త్రి అష్టన్ చేర్చినప్పుడు ఆ మార్పులు వైకల్పికము, 'అశీతి' శబ్దమునకు వీనిని చేర్చినపుడు అ మార్పేరాదు.

A) ఏకవింశతిః (21); ద్వావింశతిః (22)
త్రయోవింశతిః (23); చతుర్ వింశతిః (24)
పంచవింశతిః (25); షడ్ వింశతిః (26)
సప్తవింశతిః (27); అష్టావింశతిః (28)
నవవింసతిః (లేక) ఏకోనత్రింశత్ (29)

(B) ఏకచత్వారింశత్ (41); ద్వాచత్వారింశత్; ద్విచత్వారింశత్ } (42)

	త్రయశ్చత్వారింశత్, త్రిచత్వారింశత్	(43)
చతుశ్చత్వారింశత్ (44);	పంచచత్వారింశత్	(45)
షట్చత్వారింశత్ (46);	సప్తచత్వారింశత్	(47)
	అష్టాచత్వారింశత్, అష్టచత్వారింశత్	(48)
	నవచత్వారింశత్ ఏకోనపంచాశత్	(49)

(C) ఏకాశీతిః ఏక + అశీతిః—81 ద్వ్యశీతిః ద్వి + అశీతిః—82
త్ర్యశీతిః త్రి + అశీతిః—83 చతురశీతిః—84
పంచాశీతిః — —85 షడశీతిః —86
సప్తాశీతిః — —87 అష్టాశీతిః —88
నవాశీతిః, ఏకోననవతిః-89

సారాంశము :— ద్వి>ద్వా; త్రి>త్రయః; అష్టన్>అష్టా; అను మార్పులు వింశతిః, త్రింశత్ అనువానికిచేర్చునప్పుడు నిత్యము. 'అశీతి' శబ్దమునకు చేర్చునప్పుడు ఈమార్పులు రావు. చత్వారింశత్. పంచాశత్ షష్టి, సప్తతి, నవతి శబ్దములకు చేర్చునప్పుడు వైకల్పికము.

'శతమ్' శబ్దము నపుంసకలింగము.

ఏకశతమ్—100; ద్వేశతే—200; త్రీణిశతాని—300 ఇందలి శతే, శతాని అనునవి సంఖ్యావాచక విశేష్యములు. వీటిని ద్విశతమ్, త్రిశతమ్ అనియు చెప్పవచ్చును. నూరు తర్వాత సంఖ్యలకు 'ఏక' మొదలగు వానితో ఉత్తర అను పదమును చేర్చి చెప్పవలెను.

ఏక + ఉత్తర + శతం>ఏకోత్తరశతం. ఇట్లే అష్టోత్తరశతం.

B. పూరణార్థక సంఖ్యావాచకములు (Ordinals)

(పుంలింగములు)

ఏక, ద్వి, త్రి, చతుర్, షష్ అను వాటికి పూరణార్థకములు క్రమముగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ, షష్ఠ అగును. ప్రథమ అనుదానికి బదులు ఆదిమ, అగ్రిమ అనవచ్చును. 'చతుర్థి' అను దానికిబదులు తురీయ, తుర్య అనవచ్చును. 'తురీయ'లో వర్ణలోపము రాబట్టి ('ఈ' లోపించగా—Syncopation) తుర్య అగును.

పంచన్, సప్తన్ నుండి దశన్ వరకు నకారముపోయి మకారము వచ్చును. పంచమ, సప్తమ, అష్టమ, నవమ, దశమ (అయిదవ, ఏడవ, ఎనిమిదవ, తొమ్మిదవ, పదియవ).

11 మొ॥ 19 వరకు నకారములోపించును. ఏకాదశ, ద్వాదశ, త్రయోదశః మొదలగునవి. 20 మొ॥ 'తమ' ప్రత్యయము చేర్చవలెను. వింశతితమ, ఏకవింశతితమ, త్రింశత్తమ, చత్వారింశత్తమ.

మరియొకవిధముగా 'వింశతి'లో 'తి' లోపించగా వింశః అగును. 20 వ — ఇది వింశతితమః అనుదాని రూపాంతరము. త్రింశత్, చత్వారింశత్, పంచాశత్ అనువాని 'త్' లోపింపచేయగా త్రింశః, చత్వారింశః పంచాశః అగును.

షష్టి, సప్తతి' అశీతి, నవతి అనువాటికి వరుసగా షష్టితమ, సప్తతితమ. అశీతితమ, నవతితమ అగును.

వీటికి ముందు ఏక, ద్వి పదములు చేర్చగా ఏకషష్ట, లేక ఏకషష్టతమ అగును.

పూరణార్థక స్త్రీలింగములు

ప్రథమః — ప్రథమా;	అగ్రిమః — అగ్రిమా
ఆదిమః — ఆదిమా;	ద్వితీయః — ద్వితీయా

తృతీయః — తృతీయా; తురీయః — తురీయా

తుర్యః — తుర్యా

ఇట్లు ఇవి ఆకారాంత స్త్రీలింగములగును. మగిలినవానికి 'అ'కు బదులు 'ఈ' చేర్చిన స్త్రీలింగమగును — చతుర్థీ, పంచమీ, షష్ఠీ, ఏకవింశత్తమీ, ఏకవింశీ.

పూరణార్థక నపుంసకలింగములు

నపుంసకలింగములన్నియు అకారాంతములే.

ప్రథమం, ఆదిమం, అగ్రిమం. ద్వితీయం, తృతీయం, చతుర్థం పంచమం మొదలగునవి.

వీటి సుబంతప్రక్రియలో పుంలింగ ప్రథమ శబ్దమునకు ప్రథమా విభక్తి ప్రథమే అను సర్వనామరూపమును, ప్రథమాః అను నామవాచక రూపములును ఉండును.

ద్వితీయ తృతీయ శబ్దములకు మూడు లింగములలోను చతుర్థీ, పంచమీ, షష్ఠీ, సప్తమీ విభక్తులలో సర్వనామవిభక్తి రూపములును, నామవిభక్తి రూపములును రెండును ఉండును.

—: ద్వితీయ శబ్దము :—

చతుర్థి	....	ద్వితీయస్మై } ద్వితీయాయ }	ద్వితీయస్యై } ద్వితీయాయై }
పంచమి	....	ద్వితీయస్మాత్ } ద్వితీయాత్ }	ద్వితీయస్యాః } ద్వితీయాయాః }
షష్ఠి	....	ద్వితీయస్య }	ద్వితీయస్యాః } ద్వితీయాయాః }

సప్తమి	....	ద్వితీయస్మిన్ ద్వితీయే	ద్వితీయస్యాం ద్వితీయాయాం

—: తృతీయ శబ్దము :—

చతుర్థి	....	తృతీయస్మై తృతీయాయై	తృతీయస్యై తృతీయాయై
పంచమి	....	తృతీయస్మాత్ తృతీయాత్	తృతీయాస్యాః తృతీయాయాః
షష్ఠీ	....	తృతీయస్య	తృతీయస్యాః తృతీయాయాః
సప్తమి	....	తృతీయస్మిన్ తృతీయే	తృతీయస్యాం తృతీయాయాం

N.B:— నపుంసకలింగ రూపములు పుంలింగ రూపములవలెనే.

భాషిత పుంస్కములు

—: (a) అజంతములు :—

భాషితపుంస్కమనగా స్థూలముగా విశేషణమని అర్థము. ఆ విశేషణము సహజమైననుకావచ్చును, లాక్షణికమైనను కావచ్చును. క్రూర, వక్ర, గంభీర, సరళ, ఘోర మొ॥ గుణవాచకములు సహజములు. అన్నిరకముల క్రియాజన్య విశేషణములు, నామ సర్వనామ శబ్దముల నుండి సంబంధార్థమున నిష్పన్నమయ్యే తద్ధితాంతములు, మత్వర్థీయ తద్ధితాంతములు, తర, తమ ప్రత్యయాంత విశేషణములు, తర తమార్థములోవచ్చే ఈయస్, ఇష్ఠ ప్రత్యయాంతములు, అవ్యయములనుండి ఉత్పన్నమయ్యే విశేషణములు మొదలగునవి లాక్షణికములు.

ఇవి అజంతములలోను గలవు, హలంతములలోను గలవు. అజంతము లలో సహజములైనను, లాక్షణికములైనను అకారాంతములైన భాషిత పుంస్కములకు స్త్రీలింగరూపములు తరుణీ, కోమలీ, సుందరీ మొ॥ కొన్ని తప్ప తక్కినవన్నియు ఆకారాంతములగును. నపుంసకలింగ రూపము అకారాంతము ('అమ్' అంతము).

పుం.	స్త్రీ.	నపుం.
సరళః	సరళా	సరళం
సనాతనః	సనాతనా	సనాతనం
ప్రాచీనః	ప్రాచీనా	ప్రాచీనం
శ్రేష్ఠః	శ్రేష్ఠా	శ్రేష్ఠం
వందనీయః	వందనీయా	వందనీయం
పూజితః	పూజితా	పూజితం
గతః	గతా	గతం
మదీయః	మదీయా	మదీయం
సేవమానః	సేవమానా	సేవమానం
వంద్యమానః	వంద్యమానా	వంద్యమానం

ఈ అకారాంత భాషిత పుంస్కములు పుంలింగమునకు విశేషణములైనప్పుడు 'రామ' శబ్దమువలెను, స్త్రీలింగమునకు విశేషణములైనప్పుడు 'రమా' శబ్దమువలెను, నపుంసకలింగమునకు విశేషణములైనప్పుడు 'జల' శబ్దమువలెను ఉండును.

ఇకారాంత, ఉకారాంత భాషిత పుంస్కములకు లింగమునుబట్టి అంతము మారదు. అనగా పుంలింగములో ఇకారాంత, ఉకారాంత పుంలింగముగాను, స్త్రీలింగములో ఇకారాంత, ఉకారాంత స్త్రీలింగముగాను,

నపుంసకలింగములో ఇకారాంత, ఉకారాంత నపుంసకలింగముగాను— విశేషణములుగా ఉండును.

ఉదా॥ శుచి — ఇది పుంలింగ శబ్దమునకు విశేషణమైనప్పుడు 'హరి' శబ్దమువలె, స్త్రీలింగశబ్దమునకు విశేషణమైనప్పుడు 'మతి' శబ్దమువలె, నపుంసకలింగ శబ్దమునకు విశేషణమైనప్పుడు 'వారి' శబ్దమువలెను ఉండును.

పుం.	స్త్రీ.	నపుం.
రామః శుచిః	సీతాశుచిః	గంగాజలంశుచి
(హరి శబ్దమువలె)	(మతిశబ్దమువలె)	(వారిశబ్దమువలె)
రామః మృదుః	సీతామృదుః	పుష్పంమృదు
(శమ్భుశబ్దమువలె)	(ధేనుశబ్దమువలె)	(మధుశబ్దమువలె)

మరియు ఇకారాంత ఉకారాంత నపుంసకముల సంబోధన ప్రథమ, చతుర్థి, పంచమి, షష్ఠీ, సప్తమి ఏకవచనములలో, షష్ఠీ, సప్తమీ ద్వివచనము లోను, ఇకారాంత, ఉకారాంత పుంలింగ రూపములుకూడ వచ్చును.

(1) ఇకారాంత నపుంసకలింగము, భాషితపుంస్కము "శుచి" శబ్దము.

శుచి	శుచినీ	శుచీని
హేశుచే, హేశుచి	హేశుచినీ	హేశుచీని
శుచి	శుచినీ	శుచీని
శుచినా	శుచిభ్యాం	శుచిభిః
శుచినే, శుచయే	శుచిభ్యాం	శుచిభ్యః
శుచినః, శుచేః	శుచిభ్యాం	శుచిభ్యః

శుచినః, శుచేః	శుచినోః, శుచ్యోః	శుచీనాం
శుచిని, శుచౌ	శుచినోః, శుచ్యోః	శుచిషు

(2) ఉకారాంత నపుంసకలింగము, భాషితపుంస్కము 'మృదు' శబ్దము.

మృదు	మృదునీ	మృదూని
హేమృదో, హేమృదు	హేమృదునీ	హేమృదూని
మృదు	మృదునీ	మృదూని
మృదునా	మృదుభ్యాం	మృదుభిః
మృదునే, మృదవే	మృదుభ్యాం	మృదుభ్యః
మృదునః మృదోః	మృదుభ్యాం	మృదుభ్యః
మృదునః, మృదోః	మృదునోః, మృద్వోః	మృదూనాం
మృదుని, మృదౌ	మృదునోః, మృద్వోః	మృదుషు

ఇంకొక విశేషమేమనగా కొన్ని ఉకారాంత భాషిత పుంస్కములకు స్త్రీలింగరూపము, ప్రాతిపదికకు 'ఈ' చేర్చుటచే వైకల్పికముగా రావచ్చును—మృదు + ఈ>మృద్వీ; గురు + ఈ>గుర్వీ; పృథు + ఈ>పృథ్వీ; సాధు + ఈ>సాధ్వీ; తను = ఈ>తన్వీ.

N.B:— పై గురుశబ్దము ఉపాధ్యాయుడు అను నామవాచకము కాదు; పెద్ద గొప్ప అనే విశేషణము.

—: B. హలంతములు :—

హలంతములలో లాక్షణికములైన విశేషణములు:—పరస్మైపద వర్తమాన భవిష్యదర్థ క్రియాజన్య విశేషణములును, భూతకాలిక తవత్ ప్రత్యయాంత క్రియాజన్య విశేషణములున్ను, వస్ ప్రత్యయాంతము

లున్ను. మత్వర్థీయములున్ను. ఈయస్ ప్రత్యయాంతములున్ను మొదలగు వాటికి మూడు లింగములలోను భిన్న భిన్న రూపములు గలవు.

పుం.	స్త్రీ.	నపుం.
గుణవాన్	గుణవతీ	గుణవత్
కృతవాన్	కృతవతీ	కృతవత్
ధీమాన్	ధీమతీ	ధీమత్
గచ్ఛన్	గచ్ఛంతీ	గచ్ఛత్
నేష్యన్	నేష్యన్తీ	నేష్యత్
శ్రేయాన్	శ్రేయసీ	శ్రేయస్
తస్థివాన్	తస్థుషీ	తస్థివద్

ఈ భాషితపుంస్కములు సమాసములో పూర్వపదములైనప్పుడు ఉత్తరపదము ఏ లింగములో ఉన్నను, తాము పుంలింగ ప్రాతిపదిక రూపములోనే ఉండును. వ్యస్తముగ ఉన్నప్పుడు లింగములనుబట్టి అంతము మారుచుండును:—

వ్యస్తములు.	సమాసములు,
గంభీరః సముద్రః	గంభీరసముద్రః
గంభీరా నదీ	గంభీరనదీ
వన్యః ఆహారః	వన్యాహారః
వన్యా వృత్తిః	వన్యవృత్తిః
వన్యం ఫలం	వన్యఫలం
రమమాణః బాలకః	రమమాణబాలకః
రమమాణా బాలికా	రమమాణబాలికా
రసవాన్ గ్రంథః	రసవద్గ్రంథః
రసవతీ వాక్	రసవద్వాక్

రసవత్ వాక్యం	రసవద్వాక్యం
గతః కాలః	గతకాలః
గతం జలం	గతజలం
మదీయః గ్రంథః	మదీయగ్రంథః
మదీయం ధనం	మదీయధనం
మదీయా సంపత్	మదీయసంపత్
ప్రాచీనః ఆచారః	ప్రాచీనాచారః
ప్రాచీనా విద్యా	ప్రాచీనవిద్యా
ప్రాచీనం ధనం	ప్రాచీనధనమ్

వృ త్తు లు

(సమాస—ఏకశేష—తద్ధితములు)

సంస్కృతములో పదములన్నియు తిజంతములు సుబంతములు అని రెండు విధములని పూర్వము చెప్పబడినది. సుబంతజాతిలో ధాతువునకు ఒక ప్రత్యయము చేర్చి ఉత్పన్నముచేయు నామవాచకములును. విశేషణములును, సర్వనామములును, అవ్యయములును చేరును. వాటి కన్నిటికి కృదంతములని పేరు.

సుబంతములలో రెండవది తద్ధితాంతము. ఇది ఒక కృదంతమునకు, ఇంకొక ప్రత్యయముచేర్చి నిష్పన్నముచేయబడు ఇంకొకపదము.

మూడవది సమాసము. ఇది కొన్ని కృదంతములుగాని, కొన్ని తద్ధితాంతములుగాని, కొన్ని కృదంతములు కొన్ని తద్ధితాంతములు కలిసి గాని వాక్యమున ఏకపదముగా భాసించు పదము. (Syntactical Unit)

నాల్గవది ఏకశేషము. ఇది సమాసములోకలియు రెండు పదములకు బదులు, ఆ అర్థమును ఇచ్చు ఒకేపదము మిగులుట.

ఐదవది ధాతుజము. ఇది కేవల తిజంతమువలె ధాతువునకు క్రియావిభక్తులుచేరుటవల్ల నిష్పన్నముకాదు. ఆ ధాత్వర్థములో కలుగు అర్థవిశేషమునకు అనురూపముగ ధాతు స్వరూపమును మార్చి ఇంకొక ధాతువుగా నిష్పన్నముచేసి దానికి తిజ్ ప్రత్యయము చేర్చిన వచ్చు క్రియ. వీటిని ప్రత్యయాంత ధాతువులందురు. (Secondary roots derived from Primary roots).

ఈ ఐదువిధములైన పదములకు వృత్తులు అనిపేరు. అవి :—
(1) కృద్వృత్తి (2) తద్ధితవృత్తి (3) సమాసవృత్తి (4) ఏకశేషవృత్తి (5) ధాతువృత్తి.

దీనినిబట్టి వృత్తియనగా శబ్దనిష్పత్తి ప్రక్రియా వివరణమును అపేక్షించునట్టియు, అ వివరణము చెప్పదగినట్టియు శబ్దస్వరూపమని అనవచ్చును. (Complex formation of a word which requires resolution and which can be resolved)

కేవల తిజంతమునకు అట్టి వివరణము ఉండదు.

మరి, వృత్తి అల్పాక్షరములలో ఉద్దిష్టార్థమును చెప్పును.

ఉదా॥ కృద్వృత్తి —	కుంభంకరోతి ఇతి	—7	అక్షరాలు
	కుంభంకారః	—4	అక్షరాలు.
తద్ధిత ,, —	జనకస్య అపత్యం స్త్రీ	—8	అక్షరాలు
	జానకీ	—3	అక్షరాలు.
సమాస ,, —	రామశ్చ లక్ష్మణశ్చ	—7	అక్షరాలు
	రామలక్ష్మణౌ	—5	అక్షరాలు.
ఏకశేష ,, —	పితాచ, మాతాచ	—6	అక్షరాలు
	పితరౌ	—3	అక్షరాలు.
ధాతు ,, —	కృష్ణ ఇవ ఆచరతి	—8	అక్షరాలు
	కృష్ణాయతే	—4	అక్షరాలు.

వీటిలో కృత్, తద్ధిత, ధాతు వృత్తులనుగూర్చి పూర్వమే అవసరమైనంతవరకు అక్కడక్కడ చెప్పబడినది. మిగిలిన భాగము, ముందు ప్రకరణములలో చెప్పబడును, ఈ ప్రకరణములో సమాసవృత్తిని, ఏకశేషవృత్తిని, తద్ధితవృత్తినిగురించి చెప్పబడును.

సమాసములు-ద్వంద్వము

సమాసముల స్థూల స్వరూపమిది :— సమాసములో కలుపదగిన సుబంతములలో నామవాచకములు, సర్వనామములు, విశేషణములు, అవ్యయములు ఉండును.

సమాసములో కలుపకముందు వాక్యములో వ్యస్తముగ ఉన్నప్పుడు ఏ రెండు విశేష్యములు ప్రథమావిభక్తిలో ఉండునో ఆ రెండు సమసించినపుడు ఆ సమాసము ద్వంద్వసమాసము అనబడును. రెండు కలసినప్పుడు ద్వివచనమును, రెంటికంటె ఎక్కువ పదములు సమసించినపుడు బహువచనమును సమాసాంతమున వచ్చును. ఆద్వివచన బహువచనములు ఉత్తరపదముయొక్క ద్వివచన బహువచనములు. అట్లే ద్వంద్వసమాసమునందలి లింగముకూడ ఉత్తరపదలింగమే ఉండును.

ఉదా॥ (రామశ్చ లక్ష్మణశ్చ) వ్యస్తముగా ఉన్న ఈ రెండు పదములు సమసించినపుడు రామలక్ష్మణౌ అని ఇరువురిని సూచించు ద్వివచనము, రెండవపదమైన లక్ష్మణ శబ్దమునకు వచ్చినది. అనేక పదములు సమసించినపుడు,

రామశ్చ, లక్ష్మణశ్చ, భరతశ్చ, శత్రుఘ్నశ్చ>రామ లక్ష్మణ భరత శత్రుఘ్నాః.

సీతాచ రామశ్చ = సీతారామౌ. ఈసమాసములో ఒక స్త్రీలింగ పదము, ఒక పుంలింగపదము ఉన్నను ఉత్తరపదమైన, పుంలింగమైన రామ శబ్దమునకే ద్వివచనము వచ్చినది.

నలశ్చ దమయంతీచ = నలదమయంత్యౌ

ఇచట లింగవచనములు, ఉత్తరపదమైన 'దమయంతీ' అను స్త్రీలింగ శబ్దమునకే వచ్చినవి.

ఇట్లు సమసించిన రెండు పదములలో ఏది పూర్వపదముగా ఉండదగును అను ప్రశ్న పుట్టినపుడు పాటింపవలసిన నియమములు చాల కలవు. ఆ నియమములన్నియు సమాసపదము చెవికి ఇంపుగా ఉండుటకై ఏర్పరచబడినవి. అందువల్లనే ఒకదానికొకటి అపవాదముగ ఉంటవి.

(1) ఏ శబ్దములో తక్కువ సంఖ్యగల అక్షరములు ఉండునో అది పూర్వమందు ఉండును.

శివశ్చ కేశవశ్చ = శివకేశవౌ.

నలశ్చ దమయంతీచ = నలదమయంత్యౌ.

(2) కొన్నిచోట్ల స్త్రీలింగపదము ముందు ఉండును.

రుక్మిణీచ కృష్ణశ్చ = రుక్మిణీకృష్ణౌ.

సీతాచ రామశ్చ = సీతారామౌ.

(3) మహిమవల్లగాని, జ్యేష్ఠత్వమువల్లగాని, పూజ్యార్థముగల శబ్దమును ముందుంచవలయును. ఉదా॥ యుధిష్ఠిర భీమార్జునాః

(4) సమానాక్షరములు గల శబ్దములలో 'ఇ, ఉ'లు అంతమున గలశబ్దములు ముందుండవలయును. ఉదా॥ హరిహరౌ; హరిగురు హరాః

(5) రక్తసంబంధముగాని, విద్యాసంబంధముగాని కల్గిన 'ఋ' కారాంత శబ్దములు ద్వంద్వసమాసములో వచ్చినపుడు మొదటి పదమునకు 'ఋ' స్థానములో 'ఆ' వచ్చును. ఉదా॥ మాతృ + పితృ (మాతాచ పితాచ) = మాతాపితరౌ; హోతృ + పోతృ (యజ్ఞపురోహితులు) > హోతాచపోతాచ = హోతాపోతారౌ.

(6) రక్తసంబంధము ఉన్న 'పుత్ర' శబ్దము ఋకారాంతము కాకపోయినను, ఋకారాన్త శబ్దముతో ఉత్తరపదముగా సమసించినపుడు పూర్వ శబ్దమునకు 'ఆ'కారమువచ్చును. ఉదా॥ పితాపుత్రౌ; మాతాపుత్రౌ

N.B:- వేదములో దేవతా ద్వంద్వములను పేరుతో, ఇరువురు దేవతలపేర్లు సమసించిన ద్వంద్వసమాసములు గలవు. ఆ పదములలో రెండిటికివి ద్వివచన ప్రత్యయము లుండును వేదములో ద్వివచన

ప్రత్యయములు 'ఆ' 'ఔ' అనునవి. వీటిలో మొదటి పదమునకు 'ఆ', రెండవ పదమునకు 'ఔ' చేర్చి దేవతా ద్వంద్వసమాసమును చేసెడివారు.

ఉదా॥ మిత్రావరుణౌ; ద్యావాపృథివ్యౌ; సూర్యాచంద్రమసౌ.

లౌకిక భాషలో మనము సూర్య, చంద్ర శబ్దములను సమసింప చేయవలసి వచ్చినప్పుడు 'సూర్యచంద్రౌ' అనవలెను. అందుచే సూర్య శబ్దమునకు చంద్రమస్ శబ్దము పరమైన పూర్వశబ్దాంత అచ్చునకు దీర్ఘముపచ్చునని సూత్రించుకొనవలసివచ్చినది. మాతాపితరౌ, హోతా పోతారౌ అనునవి దేవతా ద్వంద్వముల అతిదేశమువల్ల వచ్చినవే అని భాషాశాస్త్రము చెప్పును.

మాతా పుత్రౌ వలెనే 'మాతా శిశూ' అనే సమాసముకూడ ఉన్నది. అది ఈ సూత్రమునకు విరుద్ధము. కాబట్టి మాతా అనే ఆకారాంత స్త్రీ లింగ శబ్దముకూడ ఒకటి ఉన్నదని యందురు.

—: సమాహార ద్వంద్వము :—

ఈ సమాసములో పదములన్నియు ఏకవద్భావములో ఉండును. అనగా అన్నియు కలిసి ఒకే సమూహార్థమును ఇచ్చును. (Cellective neuter Singular) ఈ సమాసము నపుంసకము, ఏకవచనము. ఉదా॥

(1) ఆహారశ్చ నిద్రాచ భయంచ = ఆహారనిద్రాభయమ్.

ఇచ్చట ఈ మూడు శబ్దములకు విడివిడి అర్థముకాక సర్వప్రాణి సాధారణ లక్షణముగా స్వీకరింపబడును.

(2) పుత్రాశ్చ పౌత్రాశ్చ = పుత్రపౌత్రం

సంతానము అను అర్థములో సమూహముగా వాడబడినది.

(3) రథాశ్చ గజాశ్చ తురగాశ్చ పదాతయశ్చ = రథగజతురగ పదాతమ్.

ఇవన్నియు కలసి సేన అను ఏకవద్భావములో వాడబడినది. ఈ సమాహార ద్వంద్వములో తుదిపదము అకారాంతమగును.

తత్పురుష సమాసము

తత్పురుషసమాసములో సమసించుశబ్దములు రెండున్ను ద్వంద్వ సమాసములోవలెనే విశేష్యములే. అవి విడిగా వ్రాసినపుడు పూర్వ పదము ప్రథమేతర విభక్తిలో ఉండును. (Oblique cases).

తత్పురుష అను శబ్దవ్యుత్పత్తినిబట్టియు (తస్యపురుషః) భాషలో ప్రయోగములో ఉన్న బాహుళ్యమునుబట్టియు చూచిన ఈ సమాసము ఎక్కువగా షష్ఠీసమాసమునకు చెందినదని బోధపడును. కాని ఇతర విభక్తులకు చెందిన సమాసములుకూడ విరివిగనే ఉన్నవి.

I. ప్రథమాతత్పురుష రూపములు లేవు.

II. ద్వితీయా తత్పురుష :—ఇందు ఉత్తరపదము సకర్మధాతుజన్యము పూర్వపదము కర్మస్థానీయము.

రాజాశ్రితః (రాజానమ్ ఆశ్రితః)
అశ్వారూఢః (అశ్వమ్ ఆరూఢః)
తత్వజిజ్ఞాసుః (తత్త్వం జిజ్ఞాసుః)
విదేశగమనమ్ (విదేశమ్ ప్రతిగమనమ్)

III. (a) తృతీయాతత్పురుష—తృతీయా తత్పురుషలో సాధారణ ముగ ఉత్తరపదము తాంతముగ ఉండును (Past passive participle) అది సకర్మక ధాతుజన్యమైనపుడు పూర్వపదము కర్తృతృతీయయో, కరణతృతీయయో అగును.

(a) హరిత్రాతః (హరిణా త్రాతః —కర్తృతృతీయ)
శత్రుపరాజితః (శత్రుణా పరాజితః — ,,)

ధనహీనః (ధనేన హీనః —కర్తృతృతీయ)
విద్యాహీనః (విద్యయా హీనః — ,,)
బాణవిద్ధః (బాణేన విద్ధః — కరణతృతీయ)
శంకులాఖండః (శంకులయా ఖండః — ,,)

ఇది తృతీయాతత్పురుషగా చెప్పబడును. శంకులచేత ఖండము అంటే అర్థమే లేదు. ఇచట ఈఖండశబ్దము 'ఖండితః' అను అర్థములో వాడబడినది అనుకొంటే ఉపపత్తి కుదురును. శంకుల అనగా ఉలి (ఇది కరణతృతీయ).

N.B:— పైవాటిలో 'హీన' శబ్దము 'హా' ధాతువుయొక్క తాంతము. దానికి 'విసర్జింపబడిన' అని అర్థము. ధనముచేత విసర్జింపబడినవాడు; విద్యచేత విసర్జింపబడినవాడు (Forsakan by money and Knowledge)

(b) అకర్మక క్రియాజన్యమైన తాంతపదము, ఉత్తరపదమైనచో పూర్వపదము తృతీయేతర విభక్తులలోకూడ ఉండవచ్చును.

వీరజాతః (వీరాత్ జాతః)
జలజాతం (జలాత్ జాతం)
ఆకాశపతితం (ఆకాసాత్ పతితం)
ఆతపశుష్కం (ఆతపే శుష్కం)

N.B:-'శుష్క' ఇచట శుష్ ధాతువుమీద 'త'కుమారుగ 'క'వచ్చినది

(c) సదృశార్థములో తృతీయ వచ్చును.
దేవసమః గురుః (దేవేనసమః గురుః)
మాతృసదృశః బాలకః (మాత్రాసదృశః బాలకః)

(d) పూర్వ, కలహ, నిపుణ, ఊన అవరశబ్దములు ఉత్తర పదముగా ఉన్నప్పుడు తృతీయా తత్పురుష అగును.

మాసపూర్వః (మాసేన పూర్వః)

వాక్కలహః (వాచా కలహః)

ఏకోనవింశతిః (ఏకేన ఊన వింశతిః ఒకటిచేత తక్కువైన ఒకటి తక్కువ ఇరవై)

IV చతుర్థీ తత్పురుషః :—

బ్రహ్మార్పణం (బ్రహ్మణే అర్పణం)

గోహితం (గోభ్యః హితం)

భూతబలిః (భూతేభ్యో బలిః)

V పంచమీతత్పురుష :—సాధారణముగ 'భీ' ధాతువుయొక్క కృదంతము (భీతి, భీత, భయ) ఉత్తరపదముగా ఉన్నప్పుడు ముక్త, అపేత, పతిత శబ్దములు ఉత్తరపదముగా ఉన్నప్పుడును పంచమీ తత్పురుష అగును.

చోరభీతః (చోరాత్ భీతః) చోరునివలన భయపడిన

చోరభయమ్ (చోరాత్ భయమ్)

చోరభీతిః (చోరాత్ భీతిః)

సంసారముక్తః (సంసారాత్ ముక్తః)

సుఖాపేతః (సుఖాత్ అపేతః) సుఖమునుండి తొలగినవాడు

స్వర్గపతితః (స్వర్గాత్ పతితః)

VI (a) షష్ఠీతత్పురుషః :—అర్థములో ఉత్తరపదము పూర్వపదమునకు సంబంధించి ఉన్నప్పుడు (Related to) షష్ఠీతత్పురుష వచ్చును.

రాజపురుషః (రాజ్ఞః పురుషః) రాజునకు సంబంధించినపురుషుడు.

మద్వచః (మమ వచః) నాయొక్కమాట

N.B:—పురుషవాచకములైన సర్వనామ శబ్దములలో, అస్మద్, యుష్మద్ శబ్దములు షష్ఠీతత్పురుష సమాసములో మాత్రమే పూర్వపదముగా ఉండును. ప్రథమపురు శబ్దములు, తత్పురుషలోను, కర్మధారయములోను కూడ పూర్వపదముగా నుండును.

ఉదా॥ యుష్మద్ధనం — మీ ధనము
అస్మద్ధనం — మా ధనము

వీటిని కర్మదారయములో పూర్వపదముగా వాడవలెనన్నచో ఈ శబ్దముల తద్ధిత విశేషణాలను వాడవలెను.

ఉదా॥ యుష్మదీయధనం అస్మదీయ ధనం
త్వదీయధనం మదీయధనం
ప్రథమపురుషలో - తద్ధనం - తస్యధనం - తత్పురుష (వానిధనము)
తత్‌చ ధనంచ - కర్మధారయము (అధనము)
వృక్షశాఖా (వృక్షస్యశాఖా) చెట్టుయొక్క కొమ్మ

(b. ఒకవర్గములో విశిష్టార్థముగల శబ్దము ఉత్తరపదముగా ఉండిన షష్ఠితత్పురుష అగును.

పురుషశ్రేష్ఠః - (పురుషాణామ్‌శ్రేష్ఠః) - పురుషులలో శ్రేష్టుడు. ఈ జాతిలో శ్రేష్ఠార్థమున రాజన్ శబ్దము ప్రయోగింపబడినపుడు అది పూర్వపదముగా మారును.

రాజదంతః (దంతానాం రాజా) - దంతములలో శ్రేష్ఠము
రాజహంసః (హంసానాం రాజా) హంసలలో శ్రేష్ఠము.

(c) కర్త్రర్థకమున "తృ" "అక" ప్రత్యయములు అంతమందు వచ్చే నామవాచకములు, ఉత్తర పదములుగా ఉన్న సమాసములు పూర్వ

పదము కర్మార్థకమైనప్పటికిని షష్ఠీతత్పురుషలే. విగ్రహము చెప్పునపుడు పూర్వపదమును షష్ఠీవిభక్త్యంతము చేయవలెను.

ఉదా॥ లోకరక్షితా — లోకస్యరక్షితా

ప్రజాపాలకః — ప్రజానామ్ పాలకః

VII సప్తమీతత్పురుష :-

అక్షనిపుణః (అక్షేషునిపుణః) పాచికలయందు నిపుణుడు

ఆతపశుష్కః (ఆతపేశుష్కః) ఎండయందు శుష్కించిన

VIII అలుక్ సమాసము:— తత్పురుష సమాసములలో పూర్వపదముయొక్క విభక్తి లోపించకయే ఉత్తరపదముతో సమసించినపుడు ఆ సమాసమునకు అలుక్ (లోపించని) సమాసమని పేరు. ఈ అలుక్ సమాసము, అన్ని ప్రథమేతర విభక్తులలోను ఉన్నది.

ద్వితీయ — ధనంజయః (ధనం జయతి ఇతి)

విధుంతుదః (విధుంతుదతి ఇతి)

తృతీయ — జనుషాంధః (జనుషా అంధః)

చతుర్థి — పరస్మైపదమ్ (పరస్మైపదమ్)

ఆత్మనేపదమ్ (ఆత్మనే పదమ్)

పంచమి — పరాత్పరః (పరాత్ పరః)

దూరాన్ముక్తః (దూరాత్ముక్త:) (దూరముగావదలిపెట్టబడినవాడు)

షష్ఠి — విశాంపతిః (విట్ శబ్దమునకు షష్ఠి విశాం)

సప్తమి — యుధిష్ఠిరః (యుధి-స్థిరః)

సరసిజాతమ్ (సరసి-జాతమ్)

N.B.—భాషలలో ఏకపదములుగా రూఢమైఉన్న ఇట్టివిమాత్రమే అలుక్ సమాసము లనబడును. ఇట్టివాటిని కొత్తగా కూర్చరాదు.

IX నఞ్ తత్పురుష:—వ్యతిరేకార్థము నందు వచ్చు 'న' అను నిపాత నగ, నఖ, నాక, నక్షత్ర, నకుల—మొదలగు కొలది సహజ నామవాచకములలోను, "నైక, నశ్వర" మొదలగు కొలది సమాసములలోను తప్ప ధాతువుతో గాని కృదంతముతో గాని సాధారణముగా సమసించదు.

N.B.—"వేదపురాణ శాస్త్రపదవీనదవీయసి" యని శ్రీనాధుని ప్రయోగముకలదు. వ్యతిరేకార్థమున 'న' సమాసములో ప్రయుక్తము కావలసి వచ్చినచో, దాని దుర్బలరూపమైన 'అన్'గా మారును ఈ అన్ హలాది శబ్దములకు పూర్వము చేర్చబడినపుడు 'న' కారములోపించును. అజాది శబ్దములముందు లోపింపదు.

న + ఋతమ్ > అన్ + ఋతమ్ > అనృతం

న + ఉచితమ్ > అన్ + ఉచితమ్ > అనుచితమ్

న + జ్ఞానమ్ > అన్ + జ్ఞానమ్ > అజ్ఞానమ్

N.B.—వ్యతిరేకార్థమున 'నో' (No) అనే నిపాతకూడా కలదు.

—: కర్మధారయ సమాసము :—

ఒక విశేషణము ఒక విశేష్యము సమాన లింగవచనములలో సమసించినపుడు అది కర్మధారయ సమాసమగును. దీని పేరే సమానాధికరణము (In Apposition with). ఈ రెండు పదములలో ఒకటి పూర్వపదముగా మరియొకటి ఉత్తరపదముగా ఉండుటలో మొదటిది విశేషణము, రెండవది విశేష్యముగా, మొదటిది విశేష్యము, రెండవది విశేషణముగా రెండును విశేషణములుగా ఉండవచ్చును. వీటినే క్రమముగా విశేషణ పూర్వపద, విశేషణ ఉత్తరపద, విశేషణ-ఉభయపద కర్మధారయములని అందురు. ఈ సమాసమునకు విగ్రహము

చెప్పునప్పుడు రెండుపదములకు మధ్య తత్ శబ్దమునుగాని, అదస్ శబ్ద మునుగాని ప్రయోగింతురు. ఇందులో అదస్ శబ్దము ఉత్తరపదము పుంలింగము ఏకవచనము అయినప్పుడు మాత్రమే ప్రయోగింతురు. తక్కిన అన్నిచోట్ల తత్ శబ్దమే ఉండును.

(1) విశేషణ పూర్వపద కర్మధారయ :—

వీరరాఘవః > వీరశ్చ అసౌ రాఘవః—వీరరాఘవః
వీరపురుషాః > వీరాశ్చతే.పురుషాః—వీరపురుషాః
వీరనారీ > వీరాచ సానారీ—వీరనారీ
మధురఫలమ్ > మధురంచ తత్ఫలమ్—మధురఫలమ్
తద్ధనమ్ > తచ్చ ధనంచ—(అసౌమ్మ్యం)
సర్వధనం (సర్వంచ తత్ ధనంచ) సౌమ్మంతయు.

కొన్ని కర్మధారయ సమాసాలలో నామవాచకమే విశేషణముగా వాడబడును.

ఉదా॥ సువర్ణాభరణమ్ — (బంగరునగ)

ఇచట సువర్ణశబ్దము నామవాచకమైనను, విశేషణముగా వాడబడినది.

కాని విగ్రహము చెప్పునపుడు, 'సువర్ణవికారమ్ అభరణమ్' అని చెప్పవలెను. అప్పుడది మధ్యమపదలోప కర్మధారయ సమాసమగును.

N.B:—ఇంగ్లీషులో (Gold ring) అన్నచోట Gold విశేషణముగానే వాడబడినది.

(2) విశేషణ ఉత్తరపద కర్మధారయ :—

పురుషాధమః—అధమశ్చ అసౌ పురుషః (అధముడైన పురుషుడు)
బ్రాహ్మణవటుః—వటుశ్చ అసౌ బ్రాహ్మణః(వటువగుబ్రాహ్మణుడు)

(3) విశేషణ ఉభయపద కర్మధారయ :—

మృదుమధురమ్ వచః — మృదుచ మధురంచ తత్ వచః
సుప్తోత్థితః (నిద్రపోయి లేచినవాడు)
మృతజాతః (చచ్చి పుట్టినవాడు)

ఈ సమాసముయొక్క విశేష్యము విడిగా ఉండును. విశేషణముతో కలసి ఉండినచో విశేషణపూర్వపద కర్మధారయమే అగును.

(4) ఉపమిత సమాసము :—

ఉపమానవాచకమైన కర్మధారయములో ఉపమానము పూర్వపదముగా గానీ, ఉత్తరపదముగా గానీ ఉండిన దానిని ఉపమాన పూర్వపద కర్మధారయమని, ఉపమాన ఉత్తరపదకర్మధారయమనియు అందురు. వీటినే ఉపమిత సమాసమని అందురు.

ఘనశ్యామః— ఘన ఇవశ్యామః (మేఘమువలె నల్లనివాడు)
(ఉపమానపూర్వపద కర్మధారయ)

పురుషసింహః—పురుషః సింహఇవ (సింహమువంటి పురుషుడు)
(ఉపమాన ఉత్తరపద కర్మధారయ)

(5) అవధారణ పూర్వపదకర్మధారయ.

ముఖచంద్రః—ముఖమ్ ఏవచంద్రః (ముఖమే చంద్రుడు)

దీనిని రూపక సమాసమనియు అందురు. కాని ఇది రూపకాలంకార వాక్యములో మాత్రమే సార్థకము అగును.

(6) సంభావనాపూర్వపద కర్మధారయ: —

ఇందులో ఉత్తరపదము జాతివాచకము; పూర్వపదము విశేష వాచకము (Aparticular of a class).

కాళిదాసకవిః — కాళిదాస ఇతి (అనే) కవిః

మహేంద్రగిరిః — మహేంద్ర ఇతి గిరిః

కర్మధారయ సమాసములో ఉత్తరపదమైన విశేష్యము ఏ లింగమైనా, పూర్వపదమైన విశేషణము — సహజముగాని, లాక్షణికముగాని పుంలింగ ప్రాతిపదికలోనే ఉండును. ఆ విశేషణమునకు, విగ్రహములో విశేష్యముయొక్క లింగమునుబట్టి, లింగభేద రూపమేర్పడును.

వక్రరేఖా — వక్రాచ సా రేఖా స్త్రీలింగము. వక్ర అనే విశేషణము పుంలింగ ప్రాతిపదికము.

నపుంసకలింగ విశేష్యములును ఇట్లే, పుంలింగవిశేషణ ప్రాతిపదికములనే స్వీకరించును.

ఉదా॥ విశాలనయనం (విశాలంచ తత్ నయనం)

కొన్ని కర్మధారయములలో పూర్వపదముగ విశేషణమునకు బదులు ఒక అవ్యయము గాని, ఒక నిపాత గాని (Particle) ఉండవచ్చును. అట్టివాటికి విగ్రహముచెప్పునపుడు పూర్వపదమునకు సుబంత రూపము ఉండదు. కావున తత్సమానార్థకమైన విశేషణమును ఊహించి విగ్రహవాక్యమును చెప్పుదురు.

అధిరాజః — అధికో రాజా; సుజనః — శోభనః జనః

కుపురుషః — కుత్సితః పురుషః ఇందలి 'కు' కొన్నియెడల 'కిం' అగును.

కుత్సితః సఖా > కింసఖా

కుత్సితః పురుషః > కింపురుషః

అచ్చు పరమైనపుడు 'కు' 'కత్' అగును.

కు + అన్నమ్ > కదన్నం (అల్పాన్నము)

ఉష్ణ శబ్దము పరమైన 'కు' 'కవ' లేక 'క'గ మారును.

కు + ఉష్ణం > కవ + ఉష్ణం > కవోష్ణం

కు + ఉష్ణం > క + ఉష్ణం > కోష్ణం

'అన్య' అనే అర్థములో 'అంతర'శబ్దము ఉత్తరపదముగా ఉండే కర్మధారయకు విగ్రహము చెప్పునపుడు 'అన్య' శబ్దమునే పూర్వపదముగా ప్రయోగించి చెప్పవలెను.

ఉదా॥ వనాంతరం > అన్యద్వనం

ద్విగు సమాసము

కర్మధారయములో పూర్వపదము సంఖ్యా వాచకమైన ద్విగు సమాస మగును.

త్రిపురుషాః > త్రయః పురుషాః

ఈ ద్విగువులో సమాహార ద్విగువని ఒక జాతి ఉన్నది. అందలి సంఖ్య సాముదాయికార్థమును ఇచ్చును. అది ఏకవచనాంత ముగ ఉండును. అది అకారాంతముగానీ, ఈకారాంతముగాని కావచ్చును.

పంచవటీ = పంచానాం వటానాం సమాహారః

త్రిలోకీ = త్రయాణాం లోకానాం సమాహారః

త్రిభువనం = త్రయాణాం భువనానాం సమాహారః

బహువ్రీహి

ఇది విశేషణము. దీని విశేష్యము వాక్యములో విడిగా ఉండును. కర్మధారయ సమాసమునుగాని, తత్పురుష సమాసమునుగాని అన్య పదార్థ ప్రాధాన్యముచేత బహువ్రీహిగా మార్చవచ్చును. అనగా ఇది బహువ్రీహి కాకముందు కర్మధారయగానో, తత్పురుషగానో ఉండును.

ఆ సమాసము ఇంకొక విశేష్యమునకు విశేషణమైనప్పుడు బహువ్రీహి అగును.

పీతాంబరం > పీతం అంబరం (కర్మధారయము)

పీతాంబరః > పీతం అంబరం యస్యసః (బహువ్రీహి)

బహువ్రీహియొక్క ఉత్తరపదము విశేష్యముయొక్క లింగవచనములను గ్రహించును. ఈ సమాసమునకు విగ్రహము చెప్పునపుడు యత్, తత్ అను సర్వనామముల సహాయము కావలసివచ్చును. దీనికే యత్ తత్ యోగమని అందురు.

వీరపుత్రః = వీరస్య పుత్రః (తత్పురుష)

వీరపుత్రః రాజా = వీరః పుత్రః యస్యసః (బహువ్రీహి)

అధీతావిద్యా = అధీత విద్యా (కర్మధారయ)

అధీతవిద్యఃశిష్యః = అధీతా విద్యా యేనసః (బహువ్రీహి)

సూర్యతేజః = సూర్యస్య తేజః (షష్ఠీతత్పురుష)

సూర్యతేజాఃఋషిః = సూర్యస్యతేజః ఇవతేజః యస్యసః (బహువ్రీహి)

మహాయశః = మహత్ యశః (కర్మధారయ)

మహాయశాఃరామః = మహత్యశఃయస్యసః(బహువ్రీహి)

మహాయశాఃసీతా = మహత్ యశః యస్యాః సా (సీతా)

అగ్నితేజాఃసీతా = అగ్నేరివ తేజః యస్యాః సా (సీతా)

ఈ యత్ శబ్దము అన్ని విభక్తులలోను రావచ్చును.

జితశత్రుః = జితః శత్రుః యేనసః (జయింపబడిన శత్రువు కలవాడు)

కల్పితార్ఘ్యః (అతిథిః) = కల్పితం అర్ఘ్యం యస్మైసః (ఎవనికొరకు అర్ఘ్యము కల్పింపబడినదో)

బహుఫలః (వృక్షః) = బహూని ఫలాని యస్మిన్ సః(వృక్షః)
నిర్గతజనః (గ్రామః) = నిర్గతాః జనాః యస్మాత్ సః (గ్రామః
నఞ్ బహువ్రీహి — నాస్తి అపత్యం యస్యసః = అనపత్యః
(సంతానము లేనివాడు)
నాస్తి ధనం యస్యసః = అధనః (ధనము లేనివాడు)

అవ్యయీభావ సమాసము

అవ్యయీభావ సమాసము వాక్యములో ఎప్పుడును అవ్యయముగా ఉండును. ఈ సమాసమునకు పూర్వపదముగాని, ఉత్తరపదముగాని, రెండుగాని అవ్యయములుగా ఉండును. రెండింటిలో ఏదియు అవ్యయము కాకున్నను వాక్యములో అవ్యయముగా వర్తించు సమాసము అవ్యయీభావ సమాసమేయగును. అవ్యయీభావసమాసము ఎప్పుడును నపుంసకలింగ ఏకవచన రూపమున ఉండును.

యథాశక్తి = శక్తిం అనతిక్రమ్య(శక్తిని అతిక్రమించకుండా)
'శక్తిః' — ఇది ఇకారాంత స్త్రీలింగము. ఇక్కడ ఇకారాంత నపుంసకలింగమువలె ఉండును.

అనుపదం = పదం అనుసృత్య (పదమును అనుసరించి)
అనుదినం = దినే దినే
ప్రతిగృహం = గృహే గృహే
ఉపగంగం = గంగాయాః సమీపే
ఆనాకం > నాకస్య పర్యంతం.
శాకప్రతి > శాకస్యలేశః (ఉత్తరపదము అవ్యయము)
ఆసాయం > సాయంపర్యంతం (ఆ. సాయం - రెండు అవ.
యములు

దివానక్తం	దివాచనక్తంచ	రెండును అవ్యయములే.
నక్తందివం	నక్తంచదివాచ	
మద్యేమార్గం = మార్గస్య మధ్యం		అవ్యయము లేని
పారేగంగం = గంగాయాః పారే		అవ్యయీభావసమాసము

చివరి మూడు ఉదాహరణములున్ను, రెండు పదములు అవ్యయములుగాఉన్న ఒకవిధమైన అవ్యయీభావద్వంద్వము.

ఉపపద సమాసము

ఈ సమాసమునకు విగ్రహము చెప్పేటప్పుడు ఉత్తరపదమును క్రియారూపములో చెప్పవలసియుండును గాని, సుబంత రూపములో చెప్పలేము ఏమనగా, ఆ యుత్తరపదమును, వాక్యరచనలో వ్యస్తముగా ప్రయోగింపలేము.

ఆ యుత్తరపదము సకర్మక క్రియాజన్యమైతే విగ్రహములో పూర్వ పదమును ద్వితీయాంతముగా చెప్పుకోవలెను.

ఉదా॥ ధనంజయః-విధుంతుదః-కుంభకారః-అంభోరుహః-క్రావ్యాదః

ధనంజయతిఇతి > ధనంజయః

విధుంతుదతిఇతి > విధుంతుదః

కుంభం కరోతిఇతి > కుంభకారః

అంభసిరోహతి ఇతి>అంభోరుహః

క్రవ్యం అత్తి ఇతి>క్రవ్యాదః

వీటిలో, కారః, తుదః రుహః, అదఃఅనేవి వ్యస్తముగా ప్రయోగింపబడవు అవి కృత్ ప్రత్యయాంతము లైనప్పటికీ, స్వతంత్ర సుబంతములుకావు. జయ: అనేది వ్యస్తముగా ప్రయుక్తమగునుగావి, అయ్యేద దాని అర్థము గెలుపు అనియేకావి, 'జయించినవాడు' అనికాదు. శుభకరః,

సోమయాజీ – మొదలైనవి' ఇట్టివే. ఇచ్చటి 'కరః' చేయువాడను అర్థము కలదేగాని 'చేయి' అనే అర్థము కలదికాదు. అట్లే సోమయాజీ > 'సోమేనఇష్టవాన్' అని విగ్రహము చెప్పుకోవాలి, (సోమముతో యజ్ఞము జేసినవాడు) కాని 'యాజిన్' శబ్దము వ్యస్తముగా ప్రయోగాలలో ఉన్నది.

కొన్ని ముఖ్య సమాసాంత విధులు

(1) అజంత శబ్దములకును, సర్వనామ శబ్దములకును సమాసములో పూర్వపదముగా ప్రాతిపదికయే ఉండును.

రామభక్తిః; హరిసేవా; శంభుదాసః; గౌరీపుత్రః; గోసహస్రమ్;
నౌశతమ్; పితృధనమ్; మాతృసేవా; వధూసౌభాగ్యమ్
తత్పుస్తకమ్; తద్ధనమ్; అస్మద్గృహమ్;
ఇదంగదాప్రహారః; అదస్తాళ వృక్షః.

(2) హలంత శబ్దములలో మాత్రము పదసంజ్ఞక ప్రాతిపదిక రూపము వచ్చును, (Middle Stem.

విద్వస్ + పరిషత్ > విద్వద్పరిషత్ > విద్వత్పరిషత్
రాజన్ + భక్తిః > రాజభక్తిః

(3) హలంతములలో సకారాంత శబ్దములకు విసర్గ సంధి సూత్రానుసారము వచ్చు రూపము ఉండును,

శ్రేయః + ప్రాప్తిః > శ్రేయఃప్రాప్తిః
తమస్ + వ్యాప్తిః > తమోవ్యాప్తిః
తపస్ + బలమ్ > తపోబలమ్
తపస్ + ఫలమ్ > తపఃఫలమ్

(4) రాజన్, అహన్, సఖి అను శబ్దములు సమాసములో ఉత్తరపదములుగా ఉన్నప్పుడు అకారాంతములగును.

రాజ్ఞామ్ రాజా > రాజరాజః; ప్రియః సఖా > ప్రియసఖః
పుణ్యమ్ + అహః > పుణ్యాహమ్; సప్త + అహాని > సప్తాహమ్

(5) అహన్ శబ్దమునకు పూర్వము సర్వశబ్దముగాని, సంఖ్యా వాచకముగాని, దినభాగార్థకమైన పదముగాని ఉన్నప్పుడు అచ్ లోపము వల్ల 'అహ్నః' అని అగును. అనగా దుర్బల ప్రాతిపదిక వచ్చును.

సర్వాహ్ణః (రోజంతా)—పూర్వాహ్ణః
ఇక్కడ 'అహన్' శబ్దము పుంలింగమగును.

(6) బ్రహ్మ శబ్దము పూర్వపదముగా ఉన్నప్పుడు వర్చస్ శబ్దము అకారాంతమగును.

బ్రహ్మణః వర్చస్ > బ్రహ్మవర్చసమ్

(7) ఉత్తరపదముగా ఉన్న పతి శబ్దము హరి శబ్దము వలెనే ఉండును.

ఉదా॥ భూపతినా — భూపతియే మొ॥

(8) పథిన్ శబ్దము సమాసమున ఉత్తరపదముగా ఉన్నప్పుడు అకారాంత మగును.

రాజ్ఞః పంథా > రాజపథః

(9) 'రాత్రి' శబ్దము ఉత్తరపదముగా ఉండి ఒక సంఖ్యావాచకముగాని, ఒక అవ్యయముగాని, ఒక దినభాగముగాని, అహన్‌గాని పూర్వపదముగా ఉన్నప్పుడు అది అకారాంత మగును.

ద్విరాత్రః; అతిరాత్రః; అహశ్చ రాత్రిశ్చ > అహోరాత్రః
(ఇక్కడ ద్వివచనమునకు బదులు ఏకవచన ముండును)

(10) కర్మధారయమున 'మహత్' పూర్వపదముగా ఉన్నప్పుడు అది 'మహా' అని మారును.

మహత్ + అరణ్యం > మహారణ్యం
మహత్ దేవః > మహాదేవః

(11) 'అంధ' 'సమ్' పూర్వమందుగల 'తమస్' శబ్దము అకారాంతమగును.

ఉదా॥ అంధతమసం; సంతమసమ్

(12) బహువ్రీహిలో అక్షి శబ్దము ఉత్తరపదముగా ఉన్నప్పుడు పుంలింగములో అక్ష అనియు, స్త్రీలింగములో 'అక్షీ' అనియు అగును.

ఉదా॥ పద్మాక్షః — పద్మాక్షీ

(13) ధనుస్ శబ్దము, ఉత్తరపదములో 'ధన్వన్' అని 'న'కారాంతమగును

ఉదా॥ అధిజ్యం ధనుః యస్యసః > అధిజ్యధన్వన్

Note:– వేదములో ధన్వన్ అను నకారాంత శబ్దము ధనుస్సునకు పర్యాయపదముగా ఉన్నది. పై సమాసములో ఉత్తరపదముగా వచ్చినది ఆ వైదికశబ్దమే.

(14) ఉత్తరపదముగా ఉన్న 'ధర్మ' శబ్దము పూర్వమందు ఒకే శబ్దము ఉన్నప్పుడు నకారాంత మగును.

ఉదా॥ వైదికధర్మన్ > వైదికధర్మా (వైదికోధర్మః యస్యసః)

Note:— వేదభాషలో ధర్మ శబ్దముకూడ 'న' కారాంతముగ 'ధర్మన్' అని ఉన్నది. అది ఇట్టి సమాసములలో తిరిగి కనపడుచున్నది.

(15) నకారాంత నపుంసకలింగ శబ్దములు పుంలింగములకు విశేషణము కాదగిన సమాసములో ఉత్తరపదముగా వచ్చినపుడు 'క' చేర్చ

బడును.

వ్యూఢోరస్కః; విమలయశస్కః

ఈ 'క' ప్రత్యయము చేర్చకముందు ఈ రెండు సమాసములును కర్మధారయములు. ఇట్టి కర్మధారయ సమాసముమీద ఈ అర్థమున మతుప్ ప్రత్యయము రాకూడదు. మహాయశస్వీన్, వ్యూఢోరస్వీన్ అని చెప్పరాదు. వ్యూఢోరస్కః, వీమలయశస్కః అనుచో చేర్చిన 'క' ప్రత్యయము మతుప్ ప్రత్యయము కాదు. ఇట్టి ప్రత్యయము ఏమియు చేర్చక ఆ నపుంసక శబ్దములను పుంలింగములలోనికి మార్చిన అవి బహువ్రీహి అగును.

వ్యూఢోరాః; మహాయశాః (పుం; స్త్రీ)

ఆంధ్ర భారతములో కర్మధారయమీద మతుప్ ప్రతయము చేర్చిన బహువ్రీహి సమానములు కలవు.

ఉదా॥ 'విపులార్థవంతములు'–(ఆదిపర్వము)

(16) ఉద్, పూతి, సు, సురభి అను పదములు పూర్వపదము లుగ ఉన్నప్పుడు ఉత్తరపదముగా ఉన్న 'గంధ' శబ్దము ఇకారాంత మగును.

ఉద్గంధి; పూతిగంధి; సురభిగంధి

(17) ఉపమావాచక పదము పూర్వపదముగా ఉన్నప్పుడును ఇట్లే అగును.

పద్మగంధీ

(18) సమాసములో ఉత్తరపదముగా ఉన్న 'జాయా' పదము 'జాని' అగును.

ఉదా॥ భూః జాయా యస్యసః >భూజానిః

Note:— ఈ జాని శబ్దమునకు సంస్కృతభాషలో వ్యస్తముగా ప్రయోగము లేదు. కాని ఒకప్పుడు ఈశబ్దము భాషలో ఉండి లుప్తమై పోయినది. ఇది సమాసములో ఉత్తరపదముగా మాత్రము కనబడు చున్నది. అట్లే 'జాయా' శబ్దమునకు బహువ్రీహి సమాసములో ఉత్తర పదముగా ప్రయోగము లేదు. ఈ సమస్యను పరిష్కరించుటకు 'జాయ' కు 'జాని' ఆదేశమగునని చెప్పబడినది.

(19) మేధా, ప్రజా శబ్దములు బహువ్రీహిలో ఉత్తరపదము లుగా ఉన్నప్పుడు సకారాంతము లగును.

శోభనా మేధా యస్యసః }
శోభనా మేధా యస్యా స్సా } సుమేధాః

శోభనా ప్రజా యస్యసః }
శోభనా ప్రజా యస్యా స్సా } సుప్రజాః

ఉదా॥ కౌసల్యా సుప్రజాః
దశరథః సుప్రజాః

(20) బహువ్రీహిలో ఉత్తరపదమైన ఊరు శబ్దము స్త్రీలింగ ములో ఊకారాంతమగును.

ఉదా॥ రంభోరూః

(21) సంఖ్యావాచకము పూర్వపదముగా గల 'పాద' శబ్దము హలంత మగును.

చత్వారః పాదాః యస్యసః > చతుష్పాద్
ద్వౌపాదౌ యస్యసః > ద్విపాద్

N.B:—అతి ప్రాచీనకాలములో హలంతములుగా ఉండిన కొన్ని శబ్దములు, కాలాంతరమున అజంతములైనవి. అయినా, అవి కొన్ని

విభక్త్యంత రూపములలో రెండవరూపముగాను, మరికొన్ని సమాసములలో ఉత్తరపదములు గాను తిరిగి పొడచూపుచున్నవి. మరికొన్ని అజంతములతోపాటు స్వతంత్రముగా ప్రయోగింపబడుచుంటవి.

1. పద్ >పాద్ >పాదః—సమాసాంతములో చతుష్పాద్ మొ॥
2. పద్ >పదం
3. మాస్ >మాసః
4. జరస్ >జరా—ఉపజరసం (ముసలితనపు సమీపము)

(జరా, నిర్జర శబ్దాలలో సకారాంత రూపాలుకూడా రావటానికి ఇదే కారణము.)

5. దత్ >దంతః—సమాసములో 'సుదతీ'

ఇది మూల హలంత పదమునకు 'ఈ' చేర్చగా వచ్చినది, మరి విభక్త్యంత రూపాలలో కొన్నిట రెండురూపములుగా కానవస్తుంది.

6. ధర్మన్ >ధర్మః—సమానధర్మన్
7. మాంస్ >మాంసం
8. క్రవ్యాద్ >క్రవ్యాదః
9. మహీరుట్ >మహీరుహమ్
10. అంభోరుట్ >అంభోరుహమ్
11. వార్ >వారి
12. పథిన్ >పథః
13. హృద్ >హృదయం—(సమాసములో సుహృద్)
14. దిశ్ >దిశా
15. విశ్ >విశా

16. నస్ > నాసికా – ఉన్నసంముఖం = ఎత్తైన ముక్కుగల ముఖము

17. ద్వార్ > ద్వారం

18. పూర్ > పురం

ఏకశేషవృత్తి

ఏకశేషవృత్తిలో సరూప ఏకశేషము, విరూప ఏకశేషము అని రెండు విధములు కలవు. సరూపమనాగా సమాన రూపములు గలది. ద్వంద్వసమాసములో ఒకటి లోపింపగా శేషించిన ఒకటే రెండిటి అర్థము నిచ్చు వృత్తిని సరూప ఏకశేషవృత్తి అని అందురు. ఇది ద్వంద్వ సమాసమునకు అపవాదముగావచ్చిన వృత్తి అని కొందరి అభిప్రాయము.

రామశ్చ — రామశ్చ = రామౌ

ఇక్కడ సరూపత్వము శబ్దమువరకేగాని అర్థమునకు కాదు. దీని అర్థము 'రామశబ్ద వాచ్యులైన రాములిద్దరు' అని వారు ఒకేరూపములో నుండనక్కర లేదు.

రామశ్చ—రామశ్చ—రామశ్చ = రామాః

N·B:— సంజ్ఞావాచకములకు ద్వి. బహువచనము లేల? అను సందేహమును ఈ విగ్రహము తీర్చును. ద్వివచన బహువచనములు ఒకేవ్యక్తినిగూర్చి చెప్పినవికావు; అదేపేరుగల ఇద్దరిని లేక ముగ్గురిని గూర్చి చెప్పినవి.

విరూప ఏకశేషవృత్తి :— భిన్నరూపములుగల రెండు పదములలో ఒకటి లోపించి మిగిలినది రెండిటి అర్థము నిచ్చినచో అది విరూప ఏకశేషవృత్తి.

శివాచ శివశ్చ > శివౌ - (పార్వతీపరమేశ్వరులు) (పుంలింగము శేషించును)

మాతాచ పితాచ>పితరౌ-తల్లిదండ్రులు (పుం. శేషము)

భ్రాతాచస్వసాచ>భ్రాతరౌ-అన్నాచెల్లెండ్రు (,,)

సోదరీచ సోదరశ్చ>సోదరౌ-అన్నాచెల్లెండ్రు (,,)

పుత్రశ్చ దుహితాచ>పుత్రౌ-కొడుకుకూతురు (,,)

సాచ సచ>తౌ-ఆమె, అతడు (,,)

సాచ, తచ్చ>తే-అతడు, అది (నపుం. శేషము)

సాచ, సచ, తచ్చ>తాని-ఆమె-వాడు-అది (,,)

ఈవృత్తి భిన్నలింగములకు సంబంధించినపుడు స్త్రీ. పుంలింగములలో పుంలింగశబ్దమున్ను, స్త్రీ. పుం. నపుంసకలింగములలో నపుంసకలింగ శబ్దమున్ను, స్త్రీ నపుంసకలింగములలో నపుంసంకలింగ శబ్దమున్ను, పుం నపుంసక లింగములలో నపుంసకలింగ శబ్దమున్ను శేషించును.

ఈ వృత్తి, నామములకు, సర్వనామములకే కాక, విశేషణములకుకూడ ఉండును.

ఉదా॥ భాస్వన్తి రత్నాని మహౌషధీశ్చ దుదుహూర్ధరిత్రీం
(కుమారసంభవం)

(ప్రకాశమానములగు రత్నములను, ఓషధులను పితికిరి). ఇక్కడి 'భాస్వన్తి' అను విశేషణము రత్నములకును, ఓషధులకును సమానమే. రత్నశబ్దము నపుంసకము, ఓషధీ శబ్దము స్త్రీలింగము, ఈ రెండింటికీ ఒకే విశేషణము, నపుంసక లింగములో ఉన్నది.

తద్ధితములు

కృదంతము మీద ఇంకొక ప్రత్యయము చేర్చుటచేత ఏర్పడునట్టి శబ్దమునకు తద్ధితాంతమని పేరు. తత్ + హిత = తస్మిన్ హిత > తద్దిత. ప్రతి కృదంతమునుండి ఒక తద్ధితాంతము పుట్టునని అనుకోరాదు. మరి ప్రతి తద్ధితమునకు ప్రాతిపదిక కృదంతమైయుండును. ఈ తద్ధితాంతములు కృదంతములైన అన్నిరకముల శబ్దములనుండి (నామములు, విశేషణములు, సర్వనామములు, అవ్యయములు) అనేకార్థములలో ఏర్పడును. (1) విశేషణార్థము (adjectval sense); (2) భావార్థకము (Abstract); (3) అపత్యార్థకము (4) గోత్రార్థకము (5) సమూహార్థకము (6) మతుబర్థకము (Possessive sense), వీటన్నిటికి సాధారణ సూత్రము — ప్రాతిపదికయొక్క ఆది అచ్చునకు వృద్ధివచ్చును. అంతమున 'అ', 'య', 'త్య', 'ఈ', 'న', 'ఏయ' మొదలైన అజంత ప్రత్యయములు వచ్చును. మతుబర్థకమునకు మాత్రము మత్, వత్, విన్, ఇన్ మొదలగు కొన్ని హలంత ప్రత్యములు ఉంటవి. వాటి ప్రాతిపదికకు ఆది వృద్ధిరాదు.

అచ్చుతోగాని, యకారముతోగాని ప్రారంభమగు ప్రత్యయముల ముందు పదాంతమందలి అ ఆ ఇ ఈ ఐ లోపించును. ఉ ఊ లకు గుణము వచ్చును.

ఉ॥ దరిద్ర + య > దారిద్ర్యమ్ (అలోపము).

మను + అ > మనో + అ > మానో + అ > మానవ.

(ఉ > ఓ గుణము).

ప్రాతిపదిక సమాసమైనపుడు వృద్ధి కొన్నిచోట్ల రెండు పదములకును, కొన్నిచోట్ల ఒకపదమునకును వచ్చును.

1. విశేషణార్థకము:–(సంబంధార్థకమనియు అందురు).

(A) నామజన్యములు :

గంగా>గాంగ; గాంగః ప్రవాహః (పుం).

గాంగం జలమ్; (న) గాంగా ఆపః (గంగాజలములు) (స్త్రీ)

యమునా>యామున; యామునః ప్రవాహః

యామునమ్‌జలమ్; యామునాః ఆపః

వన>వన్య; వన్యమ్‌ఫలమ్; వన్యఃమృగః; వన్యామృగీ.

గ్రామ>గ్రామ్య; గ్రామ్యమ్ జీవనమ్; గ్రామ్యఃపురుషః;

గ్రామ్యానారీ.

చంద్ర>చాంద్ర; చంద్రమస్>చాంద్రమస

ఇంద్ర>ఐంద్ర; అగ్ని>ఆగ్నేయ

లోక — లౌకిక

వేద = వైదిక

సువర > సౌవర్ణ; అయస్ > ఆయస

రజత > రాజత; జతు > జాతుష.

N. B.:-కృదంతముగా ఈ 'జతు' శబ్దము ఉకారాంతమైనా, తద్ధిత రూపములో సకారాంత కృదంతముగా గోచరించుట విశేషము. నిజమునకు సకారాంతమునకుగాని ఇట్టి తద్ధిత రూపమురాదు.

ప్రాక్; ప్రత్యక్; ఉదక్; సమ్యక్; తిర్యక్ :— ఇట్టి చకారాంత శబ్దముల దుర్బల ప్రాతిపదికకు "ఈ న" ప్రత్యయము చేర్చిన విశేషణము లేర్పడును.

ప్రాచీన; ప్రతీచీన; ఉదీచీన; అవాచీన; సమీచీన; తిరశ్చీన మొ॥

—: B. స ర్వ నా మ జ న్య ము లు :—

అస్మద్ > అస్మదీయ

యుష్మద్ > యుష్మదీయ

మద్ > మదీయ

త్వద్ > త్వదీయ

తద్ > తదీయ

ఏతద్ > ఏతదీయ

యద్ > యదీయ

భవత్ > భవదీయ

యుష్మద్ > 1) యుష్మాక 2) యుష్మాకీన అస్మద్ > 1) అస్మాక 2) అస్మాకీన మద్ > మమ > 1) మామక 2) మామకీన త్వద్ > తవ > 1) తావక 2) తావకీన భవత్ > భావత్క.	ఇట్టివి ప్రథమ పురుష సర్వ నామములనుండి ఉత్పన్నము కావు.

—: C. ఉపమానార్థక సర్వనామ జన్యములు :—

ఇవి సర్వనామములకు దృక్, దృశ, దృక్ష అనే ప్రత్యయాలు చేర్చుటవల్ల ఏర్పడును. ఉదా॥

(1)	తద్ > తాదృక్	తాదృశ,	తాదృక్ష
(2)	యుష్మద్ > యుష్మాదృక్	యుష్మాదృశ	యుష్మాదృక్ష
(3)	అస్మద్ > అస్మాదృక్	అస్మాదృశ	అస్మాదృక్ష
(4)	మద్ > మాదృక్	మాదృశ	మాదృక్ష
(5)	త్వద్ > త్వాదృక్	త్వాదృశ	త్వాదృక్ష

వీటిలో దృక్ పరమైనవాటికి మూడు లింగములలోను ఒకే ప్రాతిపదిక రూపము.

దృశ పరమైనవి పుంలింగములలో అకారాంతములు, స్త్రీలింగములలో ఈకారాంతములగును. నపుంసకము అకారాంతమే (అం)

ఉదా॥ తాదృశః (పుం.) తాదృశీ (స్త్రీ.) తాదృశమ్ (నపుం.)

దృక్షపరమైనవి స్త్రీలింగములో ఆకారాంతములగును. ఉదా॥

తాదృక్షః (పుం.) తాదృక్షా (స్త్రీ) తాదృక్షం (నపుం.)

—: D. అవ్యయజన్యములు :—

సాయమ్ + తన > సాయంతన: సాయంతనః సూర్యః

అధునా (ఇప్పుడు); అధునా + తన > అధునాతన

పురా (పూర్వము); పురా + తన > పురాతన

సదా (ఎల్లప్పుడు); సదాతన; సనాతన (ఇవి సమానార్థకములు)

చిరం + తన > చిరంతన; వర్ణలోపముచే వచ్చిన దీని రూపాంతరము 'చిరత్న' అనునది.

నూ + తన = నూతన

N.B:—అక్షరలోపమువలన 'నూతన' నూత్నముగా మారును. ఈ ప్రాతిపదిక 'నూ' (New) భాషలో వ్యస్తముగా లేదు.

శశ్వత్ > శాశ్వత

ఇహ > ఐహిక

బహిః > బాహ్యః బాహిర

2. మత్వర్థీయములు

(1) మత్—బుద్ధి + మత్ > బుద్ధిమత్

బుద్ధిమాన్ (పుం) బుద్ధిమతీ (స్త్రీ) బుద్ధిమత్ (నపుం)

(2) పదాంతమందు గాని, ఉపధయందుగాని, అకారముగాని, మకారముగాని ఉన్నచో 'మ>వ'గా మారును.

గుణ + మత్ > గుణ + వత్ = గుణవాన్ (పుం) గుణవతీ(స్త్రీ)
విద్యా + మత్ > విద్యా + వత్ = విద్యావాన్ (పుం)
లక్ష్మీ + మత్ > లక్ష్మీ + వత్ = లక్ష్మీవాన్ (పుం)
భాస్ + మత్ > భాస్ + వత్ = భాస్వాన్ (పుం)
యశస్ + మత్ > యశస్ + వత్ = యశస్వాన్ (పుం)

(3) ఝయ్ ప్రత్యాహారములోని అక్షరము అంతమందున్నను 'మ>వ'గా మారును.

విద్యుత్ + మత్ > విద్యుత్ + వత్ = విద్యుత్వాన్ (మేఘం)
తడిత్ + మత్ > తడిత్ + వత్ = తడిత్వాన్ (మేఘం)

పైనచెప్పిన సూత్రములు రెండింటికి చాల అపవాదములున్నవి. ఆ శబ్దములకు యవాది గణమని పేరు.

యవమాన్; గరుత్మాన్; కకుద్మాన్ (ఎద్దు)

(4) విన్, యశస్, తమస్ మొ॥ అసంతములకును, మాయా మేధా, స్రజ్ అనే మూడు స్త్రీలింగశబ్దములకును, విన్ కూడా వచ్చును.

యశస్విన్; మనస్విన్; తమస్విన్
మేధావిన్; మాయావిన్; స్రగ్విన్

(5) ఇన్—ఇది అకారాంత శబ్దములమీదనే వచ్చును.

గుణ + ఇన్ > గుణిన్; బల + ఇన్ > బలిన్
దండిన్, సుఖిన్, దుఃఖిన్, చక్రిన్, వజ్రిన్ మొదలగునవి.

(6) ర—పాండు + ర = పాండుర
మధు + ర = మధుర

(7) ఆళు—దయాళుః; కృపాళుః; హృదయాళుః

(8) ఇత—కోరక + ఇత = కోరకిత; తారక + ఇత = తారకిత; కిసలయ + ఇత = కిసలయిత మొ॥ వీటికి తారకాది గణమని పేరు.

N.B:—ఇవి క్తాంత విశేషణములని భ్రమపడరాదు. అవి కృదంతములు, ధాతుజన్యములు. ఇవి తద్ధితాంతములు.

మత్వర్థీయప్రత్యయము కర్మధారయ సమాసముమీద రాకూడదు అని సమాసములలో చెప్పబడెను.

ఉదా॥ మహాత్ ధనం యస్యసః = మహాధనః. 'మహాధనీ' 'మహాధనవాన్' అని అనరాదు.

(9) యు—అహంయుః — శుభంయుః

3. భావార్థక తద్ధితములు (Abstract Nouns)

(1) లఘు > లాఘవమ్—లఘుత్వమ్—లఘుతా

మృదు > మార్దవమ్—మృదుత్వమ్—మృదుతా

శుచి > శౌచమ్—శుచిత్వమ్—శుచితా

దరిద్ర > దారిద్ర్యమ్—దరిద్రత్వమ్—దరిద్రతా

వీటిలో ఆకారాంతములు స్త్రీలింగ శబ్దములు. అకారాంతములు నపుంసకములు. 'త్వ, తా' ప్రత్యయములు పరమైనప్పుడు వృద్ధిరాదు.

(2) కొన్ని యప్రత్యయాంత భావార్థకములకు 'య' లోపము జరిగి 'ఈ' వచ్చి స్త్రీలింగములగును.

పాండిత్య > పాండితీ; ఔచిత్య > ఔచితీ: చాతుర్య > చాతురీ; మాధుర్య > మాధురీ; సామగ్ర్య > సామగ్రీ; వైదగ్ధ్య > వైదగ్ధీ మైత్ర్యం > మైత్రీ

(3) దూత శబ్దమునకు భావార్థక తద్ధితలో ఆది వృద్ధివచ్చిన రూపమొకటియు, రానిదొకటియు కలవు.

ఉదా॥ దౌత్యమ్, దూత్యమ్

(4) అట్లే వృద్ధ శబ్దమునకు 'య' ప్రత్యయాంతమొకటి, 'అ' ప్రత్యయాంతమొకటి రెండు భావార్థక రూపములున్నవి.

ఉదా॥ వార్ధక్యమ్ — వార్ధకమ్

(5) ఇమన్—అణు > అణిమా; లఘు > లఘిమా; గురు > గరిమా
మహత్ > మహిమా

ఇవి నకారాంత పుంలింగ భావార్థకములు.

4. సమూహార్థకములు

(a) గజ + తా > గజతా = ఏనుగుల సమూహము

బంధు + తా > బంధుతా = బంధు సమూహము

జన + తా > జనతా = జన సమూహము

గ్రామ + తా > గ్రామతా = గ్రామ సమూహము

ఇవి స్త్రీలింగములు. వీటికి ప్రకృతిలో మార్పురాదు.

(b) సమూహార్థముననే, కొన్నిటికి ఆది వృద్ధివచ్చి, అకారాంత నపుంసకలింగములగును.

యౌవతం — యువతుల సమూహము

పైకం — పికముల సమూహము

శౌకం — శుకముల సమూహము మొద॥

5. అపత్యార్థక తద్ధితములు

(a) ఈయ, ఏయ, ఇ, ఇక, మొ॥ అపత్యార్థక తద్ధితములకు చేరు ప్రత్యయములు.

విగ్రహము చెప్పునపుడు ఆ అపత్యము పుమాన్ అనియు స్త్రీ అనియు చెప్పుచుండవలెను.

వైనతేయః > వినతాయాః అపత్యం పుమాన్

భాగినేయః > భగిన్యాః అపత్యం పుమాన్

దాసేయః > దాస్యాః అపత్యం పుమాన్

జనకస్య అపత్యం స్త్రీ > జానకీ

దశరథస్య అపత్యం పుమాన్ > దాశరథిః

మాతృష్వసాయాః అపత్యం పుమాన్ > మాతృష్వసేయః (పినతల్లి కొడుకు)

ఇటులనే భ్రాతృష్వసేయః (సోదరుని కొడుకు)

(b) గోత్రార్థక తద్ధితములు :—ఇదియును అపత్యార్థకమువంటిదే. అపత్యార్థకము సాక్షాత్ ఔరస సంతానార్థములో, గోత్రార్థకము, తద్వంశ జాతార్థములో వచ్చును.

ఉదా॥ కుశికస్య అపత్యం పుమాన్ > కౌశికః (ఇక్కడ సాక్షాత్ విశ్వామిత్రుడని అర్థము)

కుశికస్య గోత్రాపత్యం పుమాన్ > కౌశికః (ఇక్కడ ఆ కుశిక వంశములో పుట్టిన యే తరమువారైనను కావచ్చును)

రఘోరపత్యంపుమాన్ > రాఘవః (అజుడు)—అపత్యార్థకము

రఘోర్గోత్రాపత్యం పుమాన్ > రాఘవః (దశరథుడు, రాముడు, రాముని కొడుకులు మొదలగు వారందరికి వర్తించును.)

6. సమాస తద్ధితాంతములు

(1) సుహృద్ > సౌహృదం— } ఏకపద
(2) పితృపితామహ > పిత్రుపైతామహం— } వృద్ధి

(3) సుభగ>సౌభాగ్యం —
(4) సర్వభూమి>సార్వభౌమ
(5) సర్వకాల>సార్వకాలిక
(7) పరలోక>పారలౌకిక

} ఉభయపద వృద్ధి

7. స్వార్థమున తద్ధితములు

ధేయప్ ప్రత్యయాంతములు :—

నామ + ధేయం = నామధేయం—నామైవ నామధేయం
రూప + ధేయం = రూపధేయం—రూప ఏవ రూపధేయం
భాగ + ధేయం = భాగధేయం—భాగ ఏవ భాగధేయం

బంధు; శత్రు శబ్దములకు స్వార్థమునందే తద్ధితరూపములుకలవు.

ఉదా॥ బంధురేవ — బాంధవః
శత్రురేవ — శాత్రవః

8. ప్రకీర్ణములు

ఈక్రింద చెప్పబడు వివిధ ప్రత్యయములు వివిధార్థములలో ప్రాతిపదికలకు చేరుచుండును. నిజమునకు అవి శుద్ధప్రత్యయములు కావు. భాషలో ఒకప్పుడు శబ్దములుగానే ఉండి కొంతకాలమునకు ప్రత్యేక శబ్దత్వమును కోల్పోయి, ఇంకొక శబ్దముతో చేరి పదాంతములందు మాత్రము నిల్చియుండుటచే ప్రత్యయములుగా పరిగణింపబడినవి.

తెనుగున తోడ, వలన, అందు పట్టి శబ్దములు నామవిభక్తులైన విధమిట్టిదే.

1) పాశ—కేశ + పాశ = కేశపాశః (జుట్టు)
2) మయ—సువర్ణ + మయ = సువర్ణమయ (ద్రవ్యార్థకము)

బ్రాహ్మణమయః అగ్రహారః(పెక్కుమంది బ్రాహ్మణులుగలది (ప్రాచుర్యార్థకము)

3) కల్ప।— పుత్రకల్పః శిష్యః (ఇంచుమించు పుత్రునివంటి శిష్యుడు)

4) దేశ్య, దేశీయ—పంచవర్ష దేశ్యః; పంచవర్షదేశీయః బాలః (కొంచెము తక్కువ అయిదేండ్ల పిల్లవాడు)

5) చణ; చుంచు—విద్యాచణః (ప్రసిద్ధి అర్థము) అక్షరచుంచుః (నైపుణ్యార్థకము)

6) దఘ్న, ద్వయసం, మాత్ర మొ॥ (పరిమాణార్థకములు)

జానుదఘ్నం జలం }
జానుద్వయసం జలం } మోకాలిబంటి నీరు

మాత్ర—ఈషత్ + మాత్రం = ఈషన్మాత్రం

వీటిలో కొన్ని ఇప్పుడుకూడ ప్రత్యేక శబ్దములుగా వాడుకలో ఉన్నను వాటి అర్థము వేరు.

కొన్ని తద్ధితాంతములకు ప్రకృతి ప్రత్యయ విభాగమే విశ్వసనీయముగా ఉండదు.

ఉదా॥ పితృ + ఆమహ = పితామహః

మాతృ + ఆమహ = మాతామహః

అని శాస్త్రోపదేశము. కాని పితృ, మాతృ శబ్దముల ప్రథమైక వచన రూపములకు 'మహః' అనే ఇంకొక శబ్దము చేరుటవల్ల ఆ తద్ధితాంతము ఏర్పడియుండునని భాషాశాస్త్రవేత్తల అభిప్రాయము.

మాత్రాభేద విశేషణ ప్రత్యయములు

(Comparative and Superlative degrees of adjectives)

రెండు పదార్థములను పోల్చి ఒకదానికంటె రెండవది అతిశయముగలది అను అర్థములో 'తర' అనే ప్రత్యయమున్ను అనేక పదార్థములను పోల్చి వాటిలో ఒకటి తక్కిన అన్నిటికంటె అతిశయము గలది అను అర్థములో 'తమ' అను ప్రత్యయమున్ను సాధారణముగా వాడబడును. ఈ పోలిక లేకుండనే 'మిక్కిలి' అను అర్థములోగూడ ఈ ప్రత్యయములను వాడవచ్చును.

ఇవి నామములకుగాని, విశేషణములకుగాని, అవ్యయములకు గాని తుదకు క్రియలకుగాని కలుపవచ్చును. అయితే రెండింటిని పోల్చినప్పుడు 'తర' ప్రత్యయమును, పెక్కింటిని పోల్చినప్పుడే 'తమ' ప్రత్యయమును కలుపవలెనను నియమముపోయి చాలాకాలమైనది. ఈ ప్రత్యయములను క్రియలకు, అవ్యయములకు, కలిపినప్పుడు, ప్రత్యయము యొక్క అంత్యాచ్చు 'అ', 'అం'గా మారును.

ఉదా॥ పచతి తరాం — ఎక్కువగా వండుచున్నాడు
పచతి తమాం — మిక్కిలి ఎక్కువగా వండుచున్నాడు
గచ్ఛతి తరాం — వేగముగా నడచుచున్నాడు
గచ్ఛతి తమాం — మిక్కిలి వేగముగ నడచుచున్నాడు
ఉచ్చైస్తరాం ఆక్రోశతి—బిగ్గరగా ఆక్రోశించుచున్నాడు
ఉచ్చైస్తమాం ఆక్రోశతి—మిక్కిలి బిగ్గరగా ఆక్రోశించుచున్నాడు

ఈ ప్రత్యయములను నామములకు విశేషణములకు కలిపినప్పుడు పూర్వపదములు, సమాసములలో పూర్వపదము లైనప్పటి రూపములో ఉండును. అనగా 'పద' సంజ్ఞక ప్రాతిపదికరూపమును పొందును.

ఉదా॥ విద్వస్ + తర > విద్వద్ + తర = విద్వత్తర

విద్వస్ + తమ > విద్వద్ + తమ = విద్వత్తమ

యువన్ + తర > యువ + తర = యువతర

యువన్ + తమ > యువ + తమ = యువతమ

ధనిన్ + తర > ధని + తర = ధనితర

ధనిన్ + తమ > ధని + తమ = ధనితమ

శుచి + తర = శుచితర

గుణవత్ + తర = గుణవత్తర

ఉద్ + తర > ఉత్ + తర = ఉత్తర; ఇటులనే ఉత్తమ

గురు + తర = గురుతర; ఇటులనే గురుతమ

ప్రత్యఙ్ + తర > ప్రత్యక్ + తర = ప్రత్యక్తర; ప్రత్యక్తమ

ప్రాఙ్ + తర > ప్రాక్ + తర = ప్రాక్తర; ప్రాక్తమ; వీటి స్త్రీలింగములు ఆకారాంతములు.

ఉదా॥ శుచితరా, శుచితమా, గుణవత్తరా, గుణవత్తమా, ప్రాక్తరా, ప్రాక్తమా

తర తమ భావార్థక కృత్ప్రత్యయములు
(ఈయస్ – ఇష్ఠ)

పై తర, తమ ప్రత్యయాంతముల అర్థములోనే ఈయస్, ఇష్ఠ అనే కృత్ప్రత్యయములు కలవు. అవి తద్ధిత ప్రత్యయములు కావు. ప్రకరణ వశమున వాటిని ఇక్కడ చెప్పవలసి వచ్చెను. అవి కేవలము గుణవాచక శబ్దములకేగాని, 'తర, తమ'వలె అన్ని శబ్దములకు చేరవు. కొన్నిటికి 'ఈయస్' బదులు 'యస్' చేరును. అప్పుడు 'ఈ' లోపించినదని అనుకొనవలెను. వీటినిగూర్చి సకారాంత శబ్దములలో కొంత చెప్పబడినది.

ఇవి చేరునప్పుడు ఆ గుణవాచక శబ్దములు కృదంతములైనను తద్ధితాంతములైనను అకృత్ ప్రత్యయములను, ఆ తద్ధిత ప్రత్యయములను లోపింపజేసి, ప్రథమాక్షరమును మాత్రమే (First syllable) నిల్పవలెను.

బలవత్:—ఇది తద్ధితాంతము. తద్ధిత ప్రత్యయము 'వత్' లోపింపగా 'బల' మిగులును. అది రెండక్షరములు గలది. (Disyllabic) తుది అకారమును లోపింపజేసిన 'బల్' మిగులును. దీనికి 'ఈయస్' చేర్చిన,

బల్ + ఈయస్ = బలీయస్; బల్ + ఇష్ఠ = బలిష్ఠ;
మేధావిన్–మేధ్ + ఈయస్ = మేధీయస్; మేధ్ + ఇష్ఠ = మేధిష్ఠ

కృదంతములలో తృప్రత్యయాంతముల ప్రథమాక్షరము గుణము రాదగిన అచ్చుగలదియైనచో ఆ అచ్చునకు గుణమువచ్చును. ఇవి విశేషణములని చెప్పబడినది.

(i) కర్తృ :- ఇది కృధాతుజన్యము. ఈ ధాతువులోని ఋకార మునకు గుణము 'అర్' వచ్చిన 'కర్'అగును. దీనికి ఈయస్ చేర్చగా

కర్ + ఈయస్ = కరీయస్; కర్ + ఇష్ఠ = కరిష్ఠ (ఎక్కువగా చేయువాడు)

స్తోతృ + స్తు (root) = స్తో (గుణము)

స్తో + ఈయస్ > స్తవ్ + ఈయస్ = స్తవీయస్

స్తవ్ + ఇష్ఠ = స్తవిష్ఠ (మిక్కిలి స్తుతించువాడు)

(ii) సాధారణ గుణవాచకములు :—

లఘు—లఘ్ + ఈయన్ = లఘీయస్; లఘ్ + ఇష్ఠ = లఘిష్ఠ

మహత్—మహ్ + ఈయన్ = మహీయస్; మహ్ + ఇష్ఠ = మహిష్ఠ)

అల్ప — అల్ప్ + ఈయస్ = అల్పీయస్; అల్ప్ + ఇష్ఠ = అల్పిష్ఠ)

అణు—అణ్ + ఈయస్ = అణీయస్; అణ్ + ఇష్ఠ = అణిష్ఠ)

రంహ్—రఘ్ + ఈయన్ = రఘీయస్; రఘ్ + ఇష్ఠ = రఘిష్ఠ

గర్ (ఇది 'గౄ' ధాతువునకు గుణరూపము)

గర్ + ఈయస్ = గరీయస్; గర్ + ఇష్ఠ = గరిష్ఠ

N.B:—గర్ వాడుకలో లేకపోబట్టి, తజ్జన్యమైన 'గురు' అను దానిని ప్రకృతిగా గ్రహించి గురు>గరీయస్ అని చెప్పిరి.

(iii) మూల ప్రథమాక్షరములో ఒక హల్లుమీద ఉన్న ఋ కారము, ఈయస్, ఇష్ఠ ప్రత్యయములు చేరినప్పుడు రేఫగ మారును.

మృదు + మద్ > మ్రద్ + ఈయస్ = మ్రదీయస్; మ్రద్ + ఇష్ఠ > మ్రదిష్ఠ; పృథు > పృథ్ > పృథ్ + ఈయన్ = ప్రథీయస్; ప్రథ్ + ఇష్ఠ = ప్రథిష్ఠ

(iv) ఒక్కొక్కప్పుడు ఈయస్, ఇష్ఠ ప్రత్యయాంతములమీద మరల తర, తమ ప్రత్యయములను. చేర్చుటకూడ కలదు. శ్రేష్ఠతర, జ్యేష్ఠతర, శ్రేష్ఠతమ, జ్యేష్ఠతమ మొదలైనవి.

తరభావార్థకములు :—

ప్రేయస్, స్థేయస్ మొ॥

సకారాంతములు, వాటి స్త్రీలింగములు 'ఈ' చేర్చుటవల్ల ఏర్పడును

శ్రేయసీ, ప్రేయసీ, స్థేయసీ మొ॥

తమ భావార్థకములు, అకారాంతములు, వాటి స్త్రీలింగములు ఆకారాంతములు.

శ్రేష్ఠా, వరిష్ఠా మొ॥

నపుంసకములు అకారాంతములు 'అమ్' అంతములు)

శ్రేష్ఠమ్, వరిష్ఠమ్ మొ॥

భాషలో ఉన్న ఈయస్, ఇష్ఠ ప్రత్యయాంతశబ్దములకు ప్రకృతి రూపములు(Positives) అన్నిటికిదొరకవు. అందుచేత శబ్దరూపములలో కాకపోయినను, అర్థములోనైనను సరిపోవు వేరుశబ్దములను ఊహించి వీటికి ప్రకృతులుగా చూపింతురు. ఇంగ్లీషులోకూడ Better, Best అను Comparative and superlitive రూపములకు good అనునది శాస్త్రీయముగా Positive కాదు. అయినను ఆ వరుసను సరిపెట్టుటకు కల్పింపబడినవి. అట్లే ఇయ్యెడను. ఈక్రింది పట్టికలో కొన్ని అట్టివి కలవు.

ప్రకృతి	తరభావము	తమభావము
	(ఈయస్)	(ఇష్ఠ)
ప్రశస్య (లేక)వృద్ధ	జ్యాయస్	జ్యేష్ఠ

ప్రకృతి	తరభావము	తమభావము
ప్రశస్య	శ్రేయస్	శ్రేష్ఠ
వృద్ధ	వర్షీయస్	వర్షిష్ఠ
అంతిక	నేదీయస్	నేదిష్ఠ
ప్రియ	ప్రేయస్	ప్రేష్ఠ
స్థిర	స్థేయస్	స్థేష్ఠ
ఉరు	వరీయస్	వరిష్ఠ
బహుళ	బంహీయస్	బంహిష్ఠ
దీర్ఘ	ద్రాఘీయస్	ద్రాఘిష్ఠ
బహు	భూయస్	భూయిష్ఠ
అల్ప	కనీయస్	కనిష్ఠ
స్థూల	స్థవీయస్	స్థవిష్ఠ
దూర	దవీయస్	దవిష్ఠ

తి జం త ప్ర క్రి య

(Verbal system)

(సార్వధాతుకములు)

(Conjugational Tenses and Mood's)

సుప్ అనే ప్రత్యాహారము నామవిభక్తులకు సంజ్ఞమైనట్లుగా తిజ్ అనే ప్రత్యాహారము క్రియావిభక్తులకు సంజ్ఞ తిజంతమనగా ప్రత్యయము చేరుటవలన క్రియారూపము దాల్చిన ధాతువు అని యర్థము. సుప్ ప్రత్యయముచేరని నామముగాని, తిజ్ ప్రత్యయముచేరని ధాతువుగాని వాక్యములో ప్రయోగార్హ్యములు కావు.

సంస్కృత భాషలో సుమారు 2000 ధాతువులు గలవు. వాటిలో నిజానికి సగమైనా ప్రయోగమున లేవు. అందులోను ప్రచురముగా వాడబడినవి. 500 కంటె ఎక్కువ ఉండవట.

ఒక ధాతువునకు అనేక అర్థములు ఉండును. ధాతువులకు ఉపసర్గలు చేరుటవల్ల అర్థభేదముతో వేరు ధాతువులు పుట్టును.

ఈ ధాతురాశిని అంతా వ్యాకరణ రచనాసౌకర్యార్థమై 10 భాగాలు చేసిరి. ఈ భాగములకు వికరణములని పేరు. (Divisions).

ఈ పది వికరణాలకు ఆ వర్గములోని ఒక ధాతువును మొదటి దానినిగా పేర్కొని ఆ వికరణమునకు నామకరణము చేసిరి.

ఉదా॥ భూ అనే ధాతువును మొదట ఉంచి ఈ ధాతువు ఆదిగా గల వర్గమునకు 'భ్వాది' అని పేరుపెట్టిరి.

ప్రథమ వికరణము : భ్వాది—భూ + ఆది
ద్వితీయ వికరణము : అదాది—అద్ + ఆది
తృతీయ వికరణము : జుహోత్యాది

(ఇది హుధాతువు; జుహోతి + ఆది. ఈ వికరణములో ధాతువు ద్విరుక్తమై హు>జు అవుతుంది.)

చతుర్థ వికరణము : దివాది–దివ్ + అది
పంచమ వికరణము : స్వాది–సు + ఆది
షష్ఠ వికరణము : తుదాది–తుద్ + ఆది
సప్తమ వికరణము : రుధాది–రుధ్ + ఆది
అష్టమ వికరణము : తనాది–తన్ + ఆది
నవమ వికరణము : క్ర్యాది–క్రీ + అది
దశమ వికరణము : చురాది–చుర్ + ఆది

ఈ పది వికరణములలో 2, 3 వికరణములకు తప్ప తక్కిన వాటికి, వాటికి సంబంధించిన ప్రత్యేక వికరణ సంజ్ఞలున్నవి. (Conjugational Signs) వాటికి వికరణ ప్రత్యయములని పేరు.

ధాతువునకు తిఙ్ ప్రత్యయము చేరుటకుముందు ఆ వికరణ సంజ్ఞలు చేరవలెను. అట్లు చేరినదానికి అంగము అని పేరు. (ధాతువు + వికరణసంజ్ఞ = అంగము-Base). రెండవ మూడవ వికరణములకు అట్టి సంజ్ఞలు లేవు గనుక రెండవదానిని లుగ్వికరణము అందురు. మూడవదానికి కూడ వికరణసంజ్ఞ లేదు. కాని ఆ వర్గధాతువు ద్విరుక్తమగుటయే దానికి సంజ్ఞ.

వికరణ ప్రత్యయాలు :–

ప్రథమ విపరణము, భ్వాదికి 'అ' వికరణ సంజ్ఞ
చతుర్థ వికరణము, దివాదికి 'య'
పంచమ వికరణము; స్వాదికి 'సు'

షష్ఠి వికరణము; తుదాదికి 'అ'
సప్తమ వికరణము; రుధాదికి 'న'
(ఇది ధాతువు మధ్యభాగములో వచ్చును.)
అష్టమ వికరణము; తనాదికి 'ఉ'
నవమ వికరణము; క్ర్యాదికి 'నా'
దశమ వికరణము; చురాదికి 'అయ'

వీటిలో 1, 4, 6, 10 వర్గములయొక్క అంగములు అకారాంతములు అని వికరణ ప్రత్యయములనుబట్టియే గ్రహింపవచ్చును.

1వ వికరణములో వికరణ సంజ్ఞ ప్రభావమువల్ల ధాతువులలో అచ్చునకు గుణము వచ్చును. అది 4, 6 వికరణ ధాతువులకు రాదు. 10వ వికరణ ధాతువులకు కొన్నిట వృద్ధివచ్చును. కొన్నిట ఏదీ రాదు.

(1) భూ + అ > భో + అ > భవ్ + అ = భవ
బుధ్ + అ > బోధ్ + అ > బోధ

(4) దివ్–దివ్ + య > దివ్య
పుష్ + య = పుష్య

(6) తుద్ + అ = తుద
కృష్ + అ = కృష

(10) కథ్ > కథ్ + అయ = కథయ ఇక్కడ గుణవృద్ధులురావు.
చుర్ > చోర్ + అయ = చోరయ (గుణ)
తడ్ > తాడ్ + అయ = తాడయ (వృద్ధి)

ఈ కారణముచేత అకారాంతములైన అంగములుగల నాలుగు వికరణములును (1, 4, 6, 10) ప్రత్యేకము ఒక వర్గముగా ఏర్పాట య్యెను. ఈ నాలుగు వికరణాంగములకు తిజ్ ప్రత్యయములు చేరు నపుడు అంగములకు ఏవిధమైన మార్పు రాదు. తక్కిన 6 వికరణము లకు మార్పులు వచ్చును.

మరి ఈ ధాతువుల కన్నిటికి కాలబోధకములు (Tenses), అర్థ బోధకములు (Moods), పది లకారములు గలవు. ఈ శాస్త్రములో లకారమనగా కాలబోధకము, అర్థబోధకము నైన సంజ్ఞ, అని యర్థము. ఈ పదిలకారములలో ఆరు కాలవాచకములు నాలుగు అర్థవాచకములు.

ఆరు కాలములు

వర్తమానము ఒకటి, (లట్), భవిష్యత్తులు రెండు, (లుట్, ల్ృట్); భూతములు మూడు, (లజ్, లిట్, లుజ్);

వర్తమానము: ప్రస్తుతము జరుగుచున్నది. (Present).

మరియు, వర్తమానము (1) శాశ్వత సత్యములను (General Truths), (2) నిత్యాభ్యాసములను (Habits), (3) అవ్యవహిత భవిష్యత్తును (Immediate future) తెలుపును.

ఉదా॥ (1) సూర్యః ప్రాతరుదేతి. సూర్యుడు ప్రాతఃకాలమున ఉదయించును (General Truth).

(2) సః అతిమాత్రం సురాంపిబతి. వాడు కల్లు తెగ త్రాగును (Habit).

ఇవి తెలుఁగులో తద్ధర్మకాలము వంటివి.

(3) గచ్ఛ = పొమ్ము — గచ్ఛామి పోవుచున్నాను.

"ఇక్కడ గచ్ఛామి అనగా ఇదిగో వెళ్ళబోవుచున్నాను" అని అర్థము. ఇది అవ్యవహిత భవిష్యత్.

మరియు. వర్తమాన క్రియకు 'స్మ' అనే అక్షరమును చేర్చితే భూతకాలార్థము వచ్చును.

ఉదా॥ గచ్ఛతిస్మ = అగచ్ఛత్ (వెళ్లెను)

భవిష్యత్ :— జరుగనున్నది. ఇందులో ఒకటి సమీప భవిష్యత్ (లుట్ First future) రెండవది దూర భవిష్యత్ (ల్భట్ Second future);

దూర భవిష్యత్ రేపు తర్వాత జరుగబోవునది ; సమీప భవిష్యత్ అనగా రేపటి దినమున జరుగబోవునది. దీనికి ఒక ప్రాచీన వ్యాకరణమున 'శ్వస్తన' అను పేరుగలదు. శ్వః అనగా రేపు. దీనినే సామాన్య భవిష్యత్ అందురు.

భూతకాలములు :—

1. దూరభూతము (లిట్) దీనికే పరోక్ష భూతమని పేరు. వక్తచూడని వ్యాపారము (Perfect).

2. సమీప భూతము (లఙ్) (Imperfect).

దీనికే అనద్యతన భూతమని పేరు. అనగా నేడు గడచిపోయిన కాలమున కాదు అని అర్థము. దీనిని ఒక ప్రాచీన వ్యాకరణమున హ్యస్తన అనిరి. (హ్యః = నిన్న ; హ్యస్తన = నిన్నటి)

3. సామాన్య భూతము (లుఙ్) ఇది ఏ భూతకాలమునైనా తెల్పును.

ఇదంతయు శాస్త్రవ్యపదేశమే కాని ఈ మూడు భూతకాలములు గాని ఆ రెండు భవిష్యత్తులుగాని ఇప్పుడు ఆయా అర్థభేదములతో వాడబడుటలేదు.

N. B.:- ఈ మూడు భూతకాలములలో లఙ్ను Imperfect అని ఇంగ్లీషులో అనుట భావ్యముకాదు. ఆ భాషలో Imperfect అనగా ప్రారంభమైన కార్యము పూర్తికాక ఇంకను జరుగుచుండుటను తెల్పును. అది భూతములోను, వర్తమానములోను ఉండవచ్చును. Eg: He was going. He is going సంస్కృతమున లఙ్కు అట్టి అర్థము లేదు. ఇది కేవలము భూతార్థకమే. అయినా, లఙ్ను Imperfect అనుట ఆచారమైపోయినది.

నాలుగు - అర్థబోధకములు

1. ఆజ్ఞార్థకము – లోట్ Imperative.

   ఇది విధి, ప్రార్థన, శాప, అభీష్ట, ఆశీర్వచన, అనుమతి మొదలగు అర్థములలో కూడ వాడబడును.

2. విధ్యర్థకము :- విధిలిఙ్ Potential.

   ఇది లోట్ వాడబడే అన్ని అర్థములలోను వాడబడును.

3. ఆశీరర్థకము :- ఆశీర్లిఙ్ Benedictive.

4. సంకేతార్థకము :- లృఙ్ Conditional.

ఈ పది లకారములు గాక లేట్ అనే ఇంకొక అర్థకము వేద భాషలో కలదు. (Subjunctive mood) దానిని సంకల్పార్థము మొదలైనవాటిలో వాడుదురు. దాని ప్రత్యయాలు లోట్ లో ఇమిడ్చి లౌకిక భాషనుండి దానిని తొలగించిరి. ముందు చెప్పబోయే లోట్ ప్రత్యయాలలో ఉత్తమ పురుష ప్రత్యయాలు 'అని, అవ, అమ' అనేవి ఆ లేట్ లోనివే.

మరియు నిషేధార్థమునకు వేరే లకారము లేదు. 'మా' అనే ఒక నిపాతకు లోట్, లుజ్ లకు ప్రథమ, మధ్యమ పురుషల క్రియా రూపాలు కలిపి నిషేధార్థమున వాడుదురు.

ఈ దశవిధ లకారములలో లట్. లోట్, లజ్. విధిలిజ్ (వర్తమాన, అనద్యతన భూత, ఆజ్ఞార్థ, విధ్యర్థకములు) నాలుగింటికి సార్వధాతుకములు అని పేరు. తక్కిన ఆరింటికి ఆర్ధధాతుకములు అని పేరు. ఈభేదము ఈ లకారములలోనేకాక ధాతుజన్యములైన విశేషణములకును కర్మణికికూడ వర్తించును. అవి ప్రసక్తమైనపుడు చెప్పబడును.

అతి ప్రాచీనకాలములో ధాతువు వేరు, వికరణప్రత్యయం వేరుగా కాకుండ వికరణ ప్రత్యయముతో కలిపియే ధాతువును పేర్కొనేవారు. ఉదా॥ ధాతువును 'భూ' అని కాకుండ 'భవ' అని పేర్కొనేవారు. ఇది ధాతువుయొక్క సమగ్రరూపము. 'భూ' ను మాత్రమే పేర్కొంటే అది ధాతువులో కొంత భాగమును మాత్రమే పేర్కొనినట్లు, అని దీని తాత్పర్యము. ఈ సంప్రదాయమును బట్టి పైన పేర్కొన్న నాలుగు లకారములలో ధాతువుల సమగ్ర రూపము (వికరణ సంజ్ఞాసమేతము) కానవచ్చును. గనుక వీటికి సార్వధాతుకములని (సర్వధాతువు కలది) పేరు వచ్చినది. తక్కిన ఆరు లకారములలోను ధాతువుయొక్క కొంత భాగమే (వికరణ సంజ్ఞారహితము) కానవస్తుంది. అందుచే అవి అర్థధాతుకములు అర్థము = కొంతభాగము ఉదా॥ గమ్ (గచ్ఛ్) దీనికి వికరణసంజ్ఞ అ చేరగా 'గచ్ఛ' అంగము. గచ్ఛ అనేదానినే పూర్వము ధాతువుగా పేర్కొనేవారు. వికరణ సంజ్ఞాసహితమైన ఆ ధాతురూపమునకు ఈ నాలుగు లకారములలోను మార్పురాదు.

ఉదా॥ గచ్ఛతి — (లట్) (Present)
గచ్ఛతు — (లోట్) (Imperative)
గఅచ్ఛత్ — (లఙ్) (Imperfect)
గచ్ఛేత్ — (విధిలిఙ్) (Potential
} సార్వ ధాతుకాలు

ఈ ధాతువే ఆర్ధ ధాతుకాలలో ఈ క్రిందిరూపాలలో ఉంటుంది.

జగామ — (లిట్) (Perfect)
గంతా — (లుట్) (1st Future)
గమిష్యతి — (ల్రుట్) (2nd Future)
గమ్యాత్ — (ఆశీర్లిఙ్) (Benedictive)
అగాత్ — (లుఙ్) (Aorist)
అగమిష్యత్ — (ల్రుఙ్) (Conditional)
} ఆర్ధ ధాతుకములు

ఇట్లే సార్వధాతుకములలో 'భూ' ధాతువుయొక్క వికరణ సహిత రూపమైన 'భవ' రూపములు ఉండును. ఆర్ధధాతుకములలో ఆ రూపము లుండవు.

సార్వధాతుకాలు {
భవతి — లట్ (Present)
భవతు — లోట్ (Imperative)
అభవత్ — లఙ్ (Imperfect)
భవేత్ — విధిలిఙ్ (Potential)

ఆర్ధ ధాతుకాలు {
బభూవ — లిట్ (Perfect)
భవితా — లుట్ (1st Future)
భవిష్యతి — ల్రుట్ (2nd Future)
భూయాత్ — ఆశీర్లిఙ్ (Benedictive)
అభూత్ — లుఙ్ (Aorist)
అభవిష్యత్ — ల్రుఙ్ (Conditional)

కనుక సారాంశమేమనగా 1, 4, 6, 10 వికరణములు అకారాంత అంగములు. వీటికి ఆ నాలుగు సార్వధాతుక లకార ప్రత్యయాలు చేరునపుడు అంగములకు ఏవిధమైన మార్పులు రావు. ఈ క్రియారూపములలో వికరణసహితమైన ధాతువు స్పష్టముగా ఉంటుంది. ఈ నాలుగు వికరణములను 'భూ' వర్గమని పేర్కొనవచ్చును. తక్కిన 2, 3, 5, 7, 8, 9 వికరణములను 'వా' వర్గము అన వచ్చును. వీటిలో కూడ సార్వధాతుకములలో వికరణసహితత్వము కానవస్తూనే ఉంటుంది.

కాని 'వా' వర్గమునకు పైనిచెప్పిన నాలుగు సార్వధాతుక లకార ప్రత్యయములు పరమైనప్పుడు ఆ ప్రత్యయముల ప్రభావమువల్ల ధాత్వంగములలో మార్పులు వస్తవి. అందుచే 'భూ' వర్గ సార్వధాతుక లకారములు (లట్, లోట్, లఙ్, విధిలిఙ్) మొదట వివరించబడును.

మరి ప్రతి ధాతువర్గములోను పరస్మైపద ధాతువులు కొన్ని ఆత్మనేపద ధాతువులుకొన్ని ఉండును. క్రియాఫలము కర్తకుగాక ఇతరులకు చెందుతూ ఉంటే అది పరస్మైపదము (పరస్మై = ఇతరునకు) క్రియాఫలము కర్తకే చెందుతూ ఉంటే అది ఆత్మనేపదము.(ఆత్మనే = తనకొరకు) ఈ అర్థభేదము భాషలో అంతరించిపోయి చాలకాలమైనది. ప్రాచీన కాలములో ఈ అర్థభేదము పాటింపబడినదట.

ఉదా॥ కుంభం కరోతి = కుండ చేయుచున్నాడు (తన వాడుకకు కాదు అమ్ముకొనుటకు) ఇది పరస్మైపది.

కుంభం కురుతే = కుండ చేసికొనుచున్నాడు (తనవాడుకకు ఇది ఆత్మనేపది).

అనాడు ఈ అర్థభేదముతో రెండు భాగాలైన ధాతువులు అర్థం లేకపోయినా నేడు రెండుగనే చీలిపోయి ఉన్నవి. కొన్ని ధాతువులు

ఉభయపదులుగా ఉంటవి. కొన్ని ఉపసర్గలు ధాతువులకు చేరి వాటి పదత్వములో మార్పులు తెస్తవి.

పరస్మై > ఆత్మనే; ఆత్మనే > పరస్మై.

దీనినిబట్టి తిఙ్ ప్రత్యయాలలో పరస్మైపద ప్రత్యయాలు వేరుగా ఆత్మనేపద ప్రత్యయాలు వేరుగా రెండు రకములు ఉండును.

ఒక్కొక్క లకారములో ప్రథమ, మధ్యమ, ఉత్తమ అనే మూడు పురుషలున్ను, ప్రతి పురుషకు ఏక, ద్వి, బహు వచనము లున్ను కలిసి మొత్తము తొమ్మిది క్రియారూపములు నిష్పన్నమగును. అట్టివి పరస్మైపద ప్రత్యయాలు తొమ్మిదిన్ని, ఆత్మనేపదులు తొమ్మి దిన్ని వెరసి 18 తయారవుతవి. ఈ లెక్కప్రకారము పది లకారాలకు 18 × 10 = 180 ప్రత్యయాలు ధాతువులకు కలుపవలసి వస్తుంది.

మరియు 'భూ' వర్గ ప్రత్యయాలకు, 'వా' వర్గ ప్రత్యయాలకు కొంత భేదమున్నది.

ఈ క్రిందివి 'భూ' వర్గ సార్వధాతుక ప్రత్యయాలు.

(1) వర్తమాన కాలము లట్ Present :—

పరస్మై.			ఆత్మనే.		
[redacted]	తః	అంతి	తే	ఇతే	అంతే
సి	థః	[redacted]	సే	ఇథే	ధ్వే
మి	వః	మః	ఇ	వహే	మహే

(2) అనద్యతన భూతము లఙ్ Imperfect :—

త్	తాం	అన్	త	ఇతాం	అంత
స్(ః)	తమ్	త	థాస్	ఇథామ్	ధ్వమ్
అమ్	వ	మ	[redacted]	వహి	మహి

ఈ లఙ్ ప్రత్యయములు ధాతువులకు విధించునపుడు ధాత్వాదిని 'అ' కారము ఆగముగా వచ్చును. (అ + ధాతువు + ప్రత్యయము)

(3) ఆజ్ఞార్థకము లోట్ Imperative :—

తు (తాత్)	తామ్	అంతు	తాం	ఇతాం	అంతాం
హి (తాత్)	తం	త	స్వ	ఇథాం	ధ్వం
అని	అవ	అమ	ఐ	అవహై	అమహై

ప్ర. మ. పురుష ఏకవచనాలలో తాత్ కేవల ఆశీరర్థకములో వైకల్పికము.

(4) విధిలిఙ్ Potential :—

ఈత్	ఈతాం	ఈయుః	ఈత	ఈయాతాం	ఈరన్
ఈస్	ఈతం	ఈత	ఈథాస్	ఈయాథాం	ఈధ్వం
ఈయం	ఈవ	ఈమ	ఈయ	ఈవహి	ఈమహి

N.B:—పరస్మైపద అనద్యతన భూత ప్రత్యయాలలో (లఙ్) హలాదులకు 'ఈ', అజాదులకు 'ఈయ్' చేర్చి ప్ర.బ. 'అన్'కు బదులు 'ఉస్' చేరిస్తే పరస్మైపద విధిలిఙ్ ప్రత్యయాలు వస్తవి.

	ఏ.	ద్వి.	బ.
ప్ర పు.	త్ > ఈత్	తామ్ > ఈతామ్	అన్ > ఈయుః
మ. పు.	స్ > ఈస్	తం > ఈతం	త > ఈత
ఉ. పు.	అమ్ > ఈయమ్	వ > ఈవ	మ > ఈమ

పరస్మైపద లోట్ మధ్యమపురుష ఏకవచన ప్రత్యయ 'హి'. అది (1) అకారాంత అంగములమీద వచ్చునపుడు లోపించును.(అనగా, 'భూ' వర్గ వికరణములలో).

ఉదా॥ భవ; పుష్య; ముంచ; కథయ.

(2) అసంయోగ పూర్వక ఉవర్ణమునకు పరమైనప్పుడు లోపించును. ఉదా॥ చిను, కురు, తను, శృణు : సంయోగపూర్వకము మీద లోపించదు. ప్రాప్నుహి — శక్నుహి. పైవి 5, 8 వికరణ ధాతువులు.

(3) హు ధాతువులో 'ధి' యగును. జుహుధి— (మూడవ వికరణము).

(4) ఝల్ ప్రత్యాహార వర్ణమునకు పరమైనపుడు 'ధి'యగును ఉదా॥ శాస్ > శాధి; విద్ > విద్ధి.

(5) నవమ వికరణములో హలంత ధాతువులకు 'హి'కి బదులు 'ఆన' వచ్చును. ఉదా॥ గృహాణ — మథాన.

'వా' వర్గ ధాతువులకు పైని చెప్పిన నాలుగు లకార ప్రత్యయములు కొన్ని సమానమే. కొన్నిటిలో మార్పులు ఉన్నవి.

పరస్మైపద ధాతువులకు, ఒక్క విధిలిఙ్‌లో తప్ప తక్కిన మూడు లకారములలోను ఉభయవర్గములకు అవే ప్రత్యయాలు.

విధలిఙ్‌లో మాత్రము 'ఈ'కి బదులు 'యా' వస్తుంది. ఆ 'యా'కు ప్రత్యయములో ఉన్న ఇంకొక యకారము పరముగా ఉంటే మొదటిదానికి లోపము వచ్చును.

ఉదా॥ ప్ర.	1.	ఈత్	ఈతాం	ఈయుః
	2.	యాత్	యాతాం	యుః

మ.	1.	ఈస్	ఈతం	ఈత
	2.	యాస్	యాతం	యాత
ఉ.	1.	ఈయం	ఈవ	ఈమ
	2.	యాం	యావ	యామ

ఆత్మనే పద ధాతువులలో విధిలిఙ్ మాత్రము రెండు వర్గాలకు సమము. తక్కిన మూడు లకారములలో భేదము ఉన్నది.

'భూ' వ ప్రత్యయాలలో కొద్దిపాటి మార్పులు చేస్తే 'వా' వర్గ ప్రత్యయాలు ఏర్పడును.

లట్ (వర్తమానము)

1. మొదటి వర్గంలో ఉ, పు ఏ, వ లో తప్ప ఇతరత్ర వచ్చే ఇ > ఆ గా మారును.

2. ఉత్తమ పురుష ఏ, వ, లో ఇ > ఏ

3. ప్రథమ పురుష బహువచనములో అంతే > అతే

ప్రథమ పురుషము	1.	తే	ఇతే	అంతే
	2.	తే	ఇతే	అతే
మధ్యమ పురుషము	1.	సే	ఇథే	ధ్వే
	2.	షే	అథే	ధ్వే
ఉత్తమ పురుషము	1.	ఇ	వహే	మహే
	2.	ఏ	వహే	మహే

లఙ్ Imperfect

1. ప్రథమ ద్వివచనం-ఇతాం > ఆతాం
2. మధ్యమ ద్వివచనం-ఇథాం > అథాం

} ఇ > ఆ

3. ప్రథమ బహువచనం అంత>అత కావున.

ప్రథమ :-	1.	త	ఇతాం	అంత
	2.	త	అతాం	అత
మధ్యమ:-	1.	థాస్	ఇథాం	ధ్వం
	2.	థాస్	అథాం	ధ్వం
ఉత్తమ :-	1.	ఇ	వహి	మహి
	1.	ఇ	వహి	మహి

లోట్ Imperative Mood.

లఙ్ లో వచ్చిన మార్పులే లోట్ లో కూడ వచ్చును.

ప్రథమ	1	తాం	ఇతాం	అంతాం
	2	తాం	అతాం	అతాం
మధ్యమ	1	స్వ	ఇథాం	ధ్వం
	2	స్వ	అథాం	ధ్వం
ఉత్తమ	1	ఐ	అవహై	అమహై
	2	ఐ	అవహై	అమహై

కొన్ని సూత్రాలు

(భూవర్గ ధాతువులకు సంబంధించినవి)

1. అంగాంతమందలి అకారమునకు ప్రత్యయ అకారము పరమైనపుడు సవర్ణదీర్ఘసంధి రాదు. పరమైన అకారము లోపిస్తుంది. పూర్వరూప సంధి.

భవ + అంతి = భవంతి

అభవ + అన్ = అభవన్

2. వకార మకార ప్రత్యయములు (మి - వః - మః) పరమైనపుడు అంగాంతమైన అకారమునకు దీర్ఘం వస్తుంది.

భవ + మి — భవామి

భవ + వః — భవావః

భవ + మః — భవామః

3. లఙ్ లో ధాతువునకు పూర్వము 'అ' దాత్వాదిని అగమముగా వచ్చునపుడు, ధాతు ప్రథమాక్షరము అచ్చు అయితే రెండింటి స్థానమున గుణము బదులు వృద్ధి వస్తుంది.

ఉదా॥ అ + ఇచ్ఛత్ = ఐచ్ఛత్

అ + ఉంఛత్ = ఔంఛత్.

ఈ ఆగమము హలాది ధాతువుకుచేరేది హ్రస్వ అకారమనిన్ని అజాది ధాతువునకు దీర్ఘచేరేది 'ఆ' అనిన్నీ శాస్త్రములో చెప్పబడియుంది.

అజాది ధాతువునకు వచ్చే ఆగమము హ్రస్వమైనా దీర్ఘమైనా కార్యము సమానమే. గుణము బదులు వృద్ధి.

మరి ఈ అగమమును రెండువిధముల అకారముగా చెప్పటంలో అంత సార్థకత లేదు. కాని వీటికి కొంత శాస్త్రీయమైన భేదము ఉంది:- హల్ ముందు వచ్చే ఆగమము ప్రత్యేక అక్షరముగా, కానవస్తుంది. దానికి అక్షరాగమము అని పేరు. (Syllabic Augment). అచ్చు ముందు వచ్చే దానికి ప్రత్యేక అక్షరత్వముండదు. పరమయ్యే అచ్చుతో కలసిపోతుంది. కాబట్టి దానికి (Temporal augment) అని పేరు. (శరాగమము) ఈభేదమును చూచించటానికి పాణిని మొదటిదానిని 'అ'గా రెండవదానిని 'ఆ'గా పేర్కొన్నాడు.

4. భ్వాదులలో మొదటి వికరణ ధాతువులలో వికరణ ప్రత్యయము చేరునపుడు ధాతువు చివర ఉన్న 'ఇ, ఉ, ఋ'లకు (హ్రస్వమైనా, దీర్ఘమైనా) గుణము వచ్చును. ఉపధలో ఉన్నప్పుడు హ్రస్వమునకే వచ్చును.

భూ + అ > భో + అ > భవ్ + అ = భవ

బుధ్ + అ > బోధ్ + అ = బోధ

5. 4, 6 వికరణముల ధాతుగత అచ్చుకు గుణము రాదు.

ఉదా॥ పుష్ + య + తి = పుష్యతి

నశ్ + య + తి — నస్యతి

తుద్ + అ + తి = తుదతి

6. 6వ వికరణములో అంతములైన 'ఇ, ఉ' (హ్రస్వములుగాని, దీర్ఘములుగాని) ఇయ్, ఉవ్ అగును. ఋ (హ్రస్వము) రియ్ అగును. ౠ (దీర్ఘము) ఇర్ అగును.

ఇ ఈ > ఇయ్

ఉ ఊ > ఉవ్

ఋ > రియ్

ౠ > ఇర్

ఉదా॥ ఋ (వెళ్ళుట) > రియ్—రియతి

ధూ (ఊపివేయుట) > ధువ్—ధువతి

మృ (చనిపోవుట) > మ్రియ్—మ్రియతే

కౄ (వెదజల్లుట) > కిర్—కిరతి

7. పదవ వికరణములో, కొన్నిటికి గుణము, కొన్నిటికి వృద్ధి వచ్చును. అట్టివేవైన కొన్నిటికి ఏదియును రాదు.

(a) అంత్యాచ్చునకు వృద్ధి వచ్చును.

ఉదా॥ దౄ > దార్ + అయ + తి = దారయతి (చీల్చుట)

(b) ఉపధలోని లఘు హ్రస్వ అకారమునకు సాధారణముగా వృద్ధి వచ్చును. ఆ అకారము గురువైనచో రాదు. లఘువైనను కొన్నిటికి రాదు.

ఉదా॥ తడ్ > తాడ్ > తాడయతి (కొట్టుట)

క్షళ్ > క్షాళ్ > క్షాళయతి (కడుగుట)

అర్థ్ > అర్థయతే (వేడుకొనుట)

చివరి దానిలో అకారము గురువు.

కథ్—రచ్—ప్రథ్—ఘట్—గణ్ ఉపధయందలి అకారము లఘువైనను ఈ ధాతువులకు వృద్ధి రాదు :—

కథయతి—రచయతి—ప్రథయతి

ఘటయతి—గణయతి

(c) ఉపధలోని అకారేతర అచ్చునకు సాధారణముగ గుణము వచ్చును. కొన్నిటికి రాదు.

ఉదా॥ చుర్ > చోర్ > చోరయతి (దొంగిలించుట)

తుల్ > తోల్ > తోలయతి (తూచుట)

రానివి:— మృగ్ > మృగయతి; స్పృహ్ > స్పృహయతి;

స్ఫుట్ > స్ఫుటయతి.

లట్, లోట్, లఙ్, విధిలిఙ్ తిఙంత రూపములు.

1-వ వికరణము 'అ'

పరస్మై.				ఆత్మనే.		
	భూ = ఉండుట				లభ్ = పొందుట	
లట్.	భవతి	భవతః	భవంతి	లభతే	లభేతే	లభంతే
	భవసి	భవథః	భవథ	లభసే	లభేథే	లభధ్వే
	భవామి	భవావః	భవామః	లభే	లభావహే	లభామహే
లోట్	భవతు	భవతాం	భవంతు	లభతాం	లభేతాం	లభంతాం
	భవ	భవతం	భవత	లభస్వ	లభేథాం	లభధ్వం
	భవాని	భవావ	భవామ	లభై	లభావహై	లభామహై
లఙ్.	అభవత్	అభవతాం	అభవన్	అలభత	అలభేతాం	అలభంత
	అభవః	అభవతం	అభవత	అలభథాః	అలభేథాం	అలభధ్వం
	అభవం	అభవావ	అభవామ	అలభే	అలభావహి	అలభామహి

విధిలిఙ్ :—

భవేత్	భవేతాం	భవేయుః	లభేత	లభేయాతాం	లభేరన్
భవేః	భవేతం	భవేత	లభేథాః	లభేయాథాం	లభేధ్వం
భవేయం	భవేవ	భవేమ	లభేయ	లభేవహి	లభేమహి

4-వ వికరణము 'య'

పరస్మై.	ఆత్మనే
అస్ = విసరుట	విద్ = ఉండుట

అస్యంతి	అస్యతః	అసంతి	విద్యతే	విద్యేతే	విద్యంతే
అస్యసి	అస్యథః	అస్యథ	విద్యసే	విద్యేథే	విద్యధ్వే
అస్యామి	అస్యావః	అస్యామః	విద్యే	విద్యావహే	విద్యామహే

లోట్ :—

అస్యతు	అస్యతాం	అస్యంతు	విద్యతాం	విద్యేతాం	విద్యంతాం
అస్య	అస్యతం	అస్యత	విద్యస్వ	విద్యేథాం	విద్యధ్వం
అస్యాని	అస్యావ	అస్యామ	విద్యై	విద్యావహై	విద్యామహై

లఙ్ :—

ఆస్యత్	ఆస్యతాం	ఆస్యన్	అవిద్యత	అవిద్యేతాం	అవిద్యంత
ఆస్యః	ఆస్యతం	ఆస్యత	అవిద్యథాః	అవిద్యేథాం	అవిద్యధ్వం
ఆస్యం	ఆస్యావ	ఆస్యామ	అవిద్యే	అవిద్యావహి	అవిద్యామహి

విధిలిఙ్ :—

అస్యేత్	అస్యేతాం	అస్యేయుః	విద్యేత	విద్యేయాతాం	విద్యేరన్
అస్యేః	అస్యేతం	అస్యేత	విద్యేథాః	విద్యేయాథాం	విద్యేధ్వం
అస్యేయం	అస్యేవ	అస్యేమ	విద్యేయ	విద్యేవహి	విద్యేమహి

6-వ వికరణము 'అ'

పరస్మై.

తుద్ = బాధించుట.

లట్:	తుదతి	తుదతః	తుదంతి
	తుదసి	తుదథః	తుదథ
	తుదామి	తుదావః	తుదామః

లోట్:	తుదతు	తుదతాం	తుదంతు
	తుద	తుదతం	తుదత
	తుదాని	తుదావ	తుదామ
లఙ్:	అతుదత్	అతుదతాం	అతుదన్
	అతుదః	అతుదతం	అతుదత
	అతుదం	అతుదావ	అతుదామ
విధిలిఙ్:	తుదేత్	తుదేతాం	తుదేయుః
	తుదేః	తుదేతం	తుదేత
	తుదేయం	తుదేవ	తుదేమ

ఆత్మనే

నుద్ = త్రోసివేయుట.

లట్.	నుదతే	నుదేతే	నుదంతే
	నుదసే	నుదేథే	నుదధ్వే
	నుదే	నుదావహే	నుదామహే
లోట్:	నుదతాం	నుదేతాం	నుదంతాం
	నుదస్వ	నుదేథాం	నుదధ్వం
	నుదై	నుదావహై	నుదామహై
లఙ్:	అనుదత	అనుదేతాం	అనుదంత
	అనుదేథాః	అనుదేథాం	అనుదధ్వం
	అనుదే	అనుదావహి	అనుదామహి
విధిలిఙ్:	నుదేత	నుదేయాతాం	నుదేరన్
	నుదేథాః	నుదేయాథాం	నుదేధ్వం
	నుదేయ	నుదేవహి	నుదేమహి

10వ వికరణము 'అయ'

పరస్మైపదము

తడ్ = కొట్టుట.

లట్:	తాడయతి	తాడయతః	తాడయంతి
	తాడయసి	తాడయథః	తాడయథ
	తాడయామి	తాడయావః	తాడయామః
లోట్:	తాడయతు	తాడయతాం	తాడయంతు
	తాడయ	తాడయతం	తాడయత
	తాడయాని	తాడియావ	తాడయామ
లఙ్:	అతాడయత్	అతాడయతాం	అతాడయన్
	అతాడయః	అతాడయతం	అతాడయత
	అతాడయం	అతాడయావ	అతాడయామ
విధిలిఙ్:	తాడయేత్	తాడయేతాం	తాడయేయుః
	తాడయేః	తాడయేతం	తాడయేత
	తాడయేయం	తాడయేవ	వాడయేమ

ఆత్మనేపదము

మృగ్ = వెదకుట.

లట్:	మృగయతే	మృగయేతే	మృగయంతే
	మృగయసే	మృగయేధే	మృగయధ్వే
	మృగయే	మృగయావహే	మృగయామహే
లోట్:	మృగయేతాం	మృగతాయేతాం	మృగయంతాం
	మృగయస్వ	మృగథాయేం	మృగయధ్వం
	మృగయై	మృగయావహై	మృగయామహై

లఙ్:	అమృగయత	అమృగయేతాం	అమృగయంత
	అమృగయథాః	అమృగయేథాం	అమృగయధ్వం
	అమృగయే	అమృగయావహి	అమృగయామహి
విధిలిఙ్:	మృగయేత్	మృగయేతాం	మృగయేరన్
	మృగయే ః	మృగయేథాం	మగయేధ్వం
	మృగయేయ	మృగయేవహి	మృగయేమహి

భూ వర్గములో కొన్ని అనియత ధాతువులు
(Irregular Roots)

వీటిలో వచ్చే మార్పులు వికరణ ప్రత్యయాలకుముందు వస్తవి. అవి సార్వధాతుక రూపములలోనేగాని, ఆర్ధ ధాతుక రూపాలలో రావు.

1-వ వికరణములో:-

గమ్ > గచ్ఛ్—గచ్ఛతి (నడచుట)
యమ్ > యచ్ఛ్—యచ్ఛతి (అణచుట)
ఋ > ఋచ్ఛ్—ఋచ్ఛతి (వెళ్ళుట)
దా > యచ్ఛ్—యచ్ఛతి (ఇచ్చుట)
} ధాతువులు ద్విత్వచ్ఛ కారాంతములగుట

క్రమ్ > క్రామ్—క్రామతి (అడుగుపెట్టుట)
ఆ + చమ్ > ఆచామ్—ఆచామతి (ఆచమించుట)
గుహ్ > గూహ్—గూహతి (దాచుట)
షివ్ > ష్ఠీవ్—ష్ఠీవతి (ఉమ్మట)
} ఉపధలోని అచ్చు దీర్ఘ మగుట.

మృజ్ > మార్జ్ > మార్జతి (తుడుచుట) గుణమునకుబదులు వృద్ధి.

పా > పిబ్—పిబతి (త్రాగుట)
ఘ్రా > జఘ్ర్—జిఘ్రతి (వాసనచూచుట)
స్థా > తిష్ఠ్—తిష్ఠతి (నిల్చుండుట)
} ధాతువు ద్విరుక్త మగుట. Re-duplication.

కిత్>చికిత్–చికిత్సతి (మందిచ్చుట)
ఇది సన్నంత రూపము. ఆ యర్థముమాత్రము లేదు.
వి + చికిత్సతి (సందేహించుట)

దంశ్ > దశ్ (కరచుట) — దశతి మంథ్ > మథ్ (చిలుకుట) — మథతి సంజ్ > సజ్ (కూడుట) — సజతి	అనునాసిక లోపము

దృశ్ > పశ్య (చూచుట) – పశ్యతి–ఉపపత్తి అనూహ్యము.

N.B.: దృశ్‌కు సార్వధాతుకములలోను, పశ్యకు అర్ధధాతుకములలోనురూపములు లేవు.

ధ్మా > ధమ్ (ఊదుట) — ధమతి. ఒక విధమగు ధాతు శిథిలత (Splitting of the Conjunct consonant of the root).

4 వ వికరణములో —

తమ్>తామ్ (కృశించుట) – తామ్యతి భ్రమ్>భ్రామ్ (తిరుగుట)–భ్రామ్యతి శమ్>శామ్ (శమించుట) – శామ్యతి శ్రమ్>శ్రామ్(శ్రమించుట)-శ్రామ్యతి క్రమ్>క్రామ్ (దాటుట) – క్రామ్యతి క్షమ్>క్షామ్ (సహించుట) – క్షామ్యతి మద్>మాద్ (ఉప్పొంగుట)–మాద్యతి దివ్>దీవ్ (ప్రకాశించుట) – దీవ్యతి	ధాతుగతమగు అచ్చు దీర్ఘమగుట.
భ్రంశ్>భ్రశ్ (జారిపోవుట)–భ్రశ్యతి రంజ్>రజ్ (మక్కువపడుట)–రజ్యతి	అనునాసిక లోపము.

వ్యధ్>విధ్ (కొట్టుట) — విధ్యతి — సంప్రసారణము.
జన్>జా (పుట్టుట) — జాయతే.

6 వ వికరణములో –

సద్ > సీద్ (అలయుట, నశించుట) – సీదతి (అ>ఈ)

ఇష్ > ఇచ్ఛ్ (కోరుట) - ఇచ్ఛతి (గమ్>గచ్ఛ్ వంటిది)

N.B:– ప్రచ్ఛ్ ధాతువునకు వర్తమాన కర్మణిలో (Present passive) కూడ పృచ్ఛ్ అనే రూపం ఉండుట విశేషము. అది ఆర్ధ ధాతుకము (పృచ్ఛ్యతే).

4, 6 వికరణధాతువులకు వర్తమానంలో గుణం రాకపోయినా ఇక్కడ వస్తుంది.

ఉదా॥ 4వ వికరణం పుష్ — వర్తమానకాలం — పుష్యతి.
భవిష్యత్ — పోషిష్యతి.

6వ వికరణము తుద్; తుదతి (వర్తమానం)
తోత్స్యతి (భవిష్యత్)

3వ వికరణ ధాతువులు అభ్యస్తములు కావు.

హు > జుహోతి > హోష్యతి } ధాతువులకు అ
దా > దదాతి > దాస్యతి } భ్యాసం రాలేదు

AORIST

లుఙ్ సామాన్యభూతము.

ఈ లకారములో ఏడు విధములుగలవు. వీటి అన్నిటికి 'భూ' వర్గ ధాతువులయొక్కగాని, 'వా'ః ర్గ ధ తువులయొక్కగాని లఙ్ ప్రత్యయములు చేరును.

ఈ ఏడు రకములలో నాలుగింటికి ప్రత్యయమునకు ముందు 'స' అను ఊష్మాక్షరము ఆగమముగా వచ్చును. ఆ అక్షరము ఒక అంతర్భాగములో 'స' ఇంకొకదానిలో 'స్' మరియొకదానిలో 'ఇష్' వేరొకదానిలో 'సిష్'గా కానవచ్చును

ఈ నాలుగు అక్షరముల ఆగమముయొక్క క్రమమిది :-రెండవ అంతర్భాగముతో ప్రారంభించినచో ఆ ఊష్మాక్షరము ఈ క్రింది విధముగ మారును.

1) స్.

2) స—స్ కు పరమున ఒక అచ్చు (అకారము) చేర్చిన స్ + అ = స.

3) ఇష్ — స్కు పూర్వమున వేరొక అచ్చు (ఇ) కలిపిన ఇ + స్ = ఇష్.

4) సిష్ — ఇష్‌కు పూర్వము స్ చేర్చిన స్ + ఇష్ = సిష్.

ఈ నాలుగున్నూ ఒక వర్గము. ఇట్టి ఊష్మాగమములేని తక్కిన మూడును వేరొకవర్గము. ఈ సకార ఆగమము వచ్చుటయు, రాకపోవుటయే ఈ రెండు వర్గములకు గల భేదము.

మరియు, రెండవ వర్గములో మూడవదానికో ధాతువు ద్విరుక్తమగును. దాని విశిష్టత అదియే.

ప్రథమ వర్గములో మొదటిది 'స' ఆగమము.

ఇది పరస్మైపద ధాతువులలో భూవర్గముయొక్క లఙ్ రూపములు గ్రహించును. ఆత్మనేపద ధాతువులలో ఉత్తమపురుష ఏకవచనము. మధ్యమపురుష ద్వివచనములలో మాత్రము 'వా'వర్గముయొక్క లఙ్ రూపములు పొందును. ఇకార, ఉకార. ఋకారములు ఉపధయందున్ను, శవర్ణ హకారములు అంతమందున్ను గల ధాతువులు ఈజాతికి చెందును. ఆ అచ్చులకు గుణ, వృద్ధులు రావు. ఉదా॥

పరస్మైపది.

దిశ్ = ఇచ్చుట.

అదిక్షత్	అదిక్షతాం	అదిక్షన్
అదిక్షః	అదిక్షతం	అదిక్షత
అదిక్షం	అదిక్షావ	అదిక్షామ

ఆత్మనేపది

అదిక్షత	అదిక్షాతాం	అదిక్షంత
అదిక్షథాః	అదిక్షాథాం	అదిక్షధ్వం
అదిక్షి	అదిక్షావహి	అదిక్షామహి

ప్రథమ వర్గంలో రెండవది స్—ఆగమము.

దీనికి 'వా' ఐర్గ లజ్ ప్రత్యయములు వచ్చును. మరి దీనిని హలంతధాతువులున్ను, 'ఆ'తో అంతముగాని ధాతువులున్ను గ్రహించును. పరస్మైపదులలో అచ్చునకు వృద్ధివచ్చును. ఆత్మనేపదులలో గుణము వచ్చును. అంత్య ఋకారమునకు మార్పురాదు. ఉపధయందలి అచ్చునకు మార్పురాదు. పరస్మైపద ప్రథమ మధ్యమపురుష ఏకవచన ప్రత్యయములకు పూర్వం ఈ చేరగా ఈత్, ఈస్, అగును. ప్రథమ పురుష బహువచనము ఉస్. ఉదా॥

నీ = నడపుట.

పరస్మైపది

అనైషీత్	అనైష్టాం	అనైషుః
అనైషీః	అనైష్టం	అనైష్ట
అనైషం	అనైష్వ	అనైష్మ

ఆత్మనేపది

అనేష్ట	అనేషాతాం	అనేషత
అనేష్ఠాః	అనేషాథాం	అనేఢ్వం
అనేషి	అనేష్వహి	అనేష్మహి

ప్రథమ వర్గంలో మూడవది ఇష్ ఆగమము.

రెండవ అంతర్భాగములో చూపిన సకారమునకు ముందు ఈ చేర్చబడిన ఆగమమిది. దీనికినిభూఎర్గ లజ్ రూపములే. దీనిరూపములను పూర్వపుదానివంటివే. దానివలెనే ఇదికూడ 'ఆ'గాకతక్కిన అచ్చులు అంతమందు గలట్టిగాని, హల్లులు అంతమందుగలట్టిగాని ధాతువులకువచ్చును పరస్మైపదులలో అంత్యాచ్చునకు వృద్ధియు, ఉపధయందలి అచ్చునకు గుణమున్ను వచ్చును. ఆత్మనేపదిలో సర్వత్ర గుణము. పరస్మైపదుల ప్రథమ మధ్యమపురుష ఏకవచనములు ఈత్, ఈస్ అను అక్షరము

లతో అంతమగును. ప్రథమపురుష బహువచనప్రత్యయము ఉస్. కాని అజంతములైన ధాతువులకు సాధారణముగా ఈ రూపము రాదు. పూ (పవిత్రముచేయు) అను ధాతువుమాత్రము ఉభయపదులలో ఉండును.

ఉదా॥ పూ—పరసై. అంతటను వృద్ధి వచ్చుట గమనించునది.

అపావీత్	అపావిష్టాం	అపావిషుః
అపావీః	అపావిష్టం	అపావిష్ట
అపావిషం	అపావిష్వ	అపావిష్మ

ఆత్మనేపది అంతటను గుణమువచ్చుట గమనించునది.

అపవిష్ట	అపవిషాతాం	అపవిషత
అపవిష్ఠాః	అపవిషాథాం	అపవిధ్వం
అపవిషి	అపవిష్వహి	అపవిష్మహి

బుధ్ = మేలుకొనుట

పరస్మైపది.

ఇది పరస్మైపది యైనను వృద్ధిరాక గుణమే వచ్చును.

అబోధీత్	అబోధిష్టాం	అబోధిషుః
అబోధీః	అబోధిష్టం	అబోధిష్ట
అబోధిషం	అబోధిష్వ	అబోధిష్మ

మద్, వద్ అను ధాతువులకు గుణముగాక వృధియే వచ్చును.

ఉదా॥ వద్ — పరస్మైపది.

అవాదీత్	అవాదిష్టాం	అవాదిషుః
అవాదీః	అవాదిష్టం	అవాదిష్ట
అవాదిషం	అవాదిష్వ	అవాదిష్మ

ప్రథమవర్గంలో నాల్గవది సిష్ ఆగమము.

మూడవదియైన ఇష్‌కు ఆదియందు సకారముచేరిస్తే సిష్ అగును. దీని ధాతువులు కొద్దిమాత్రమే. అన్నీ పరస్మైపదులే. అన్నీ ఆకారాంతములే. భూవర్గ లజ్ రూపములే. ప్రత్యయానికి ముందు సర్వత్ర సకారము వచ్చును.

ఉదా॥ యా = వెళ్ళుట. పరస్మైపది

అయాసిత్	అయాసిష్టాం	అయాసిషుః
అయాసీః	అయాసిష్టం	అయాసిష్ట
అయాసిషం	అయాసిష్వ	అయాసిష్మ

రెండవ వర్గము : ప్రథమ అంతర్భాగము.

ఇది భూవర్గ ధాతువులలో తుదాదుల వంటిది. ధాతుగత అచ్చునకు గుణముగాని, వృద్ధిగాని రాదు. ఈ లకారము ఆర్ధధాతుకముగనుక సార్వధాతుకనులలో వచ్చే విశేష రూపములు ఇచ్చట రావు.

ఉదా॥ సిచ్ = చల్లుట. (పరస్మైపది)

అసిచత్	అసిచతాం	అసిచన్
అసిచః	అసిచతం	అసిచత
అసిచం	అసిచావ	అసిచామ

కొన్ని విశేషాలు.

ఖ్యా = చెప్పుట అను ధాతువునకు దీర్ఘముపోయి అఖ్యత్ అను రూపము వచ్చును. దృశ్ = చూచుట అను ధాతువునకు గుణము వచ్చును—అదర్శత్. వచ్ = పలుకుట అనే ధాతువునకు ఒక విధమైన అసాధారణ సంప్రసారణము 'అవోచత్' అయ్యెను.

ఉదా॥ వచ్ = పలుకుట (పరస్మైపది)

అవోచత్	అవోచతాం	అవోచన్
అవోచః	అవోచతం	అవోచత
అవోచం	అవోచావ	అవోచామ

రెండవ వర్గంలో: ద్వితీయ అంతర్భాగము.

దీనికి వావర్గ ప్రత్యయములు వచ్చును. ఆకారాంతములైన ధాతువులు దీనిని గ్రహించును. ఆకారాంతము కాకపోయినను భూ ధాతువు ఈ వర్గంలో చేరును. ఇందులో ఆత్మనేపదులు లేవు.

ఉదా॥ దా = ఇచ్చుట.

అదాత్	అదాతాం	అదుః
అదాః	అదాతం	అదాత
అదాం	అదావ	అదామ

భూ = ఉండుట

అభూత్	అభూతాం	అభూవన్
అభూః	అభూతం	అభూత
అభూవం	అభూవ	అభూమ

రెండవ వర్గము: తృతీయ అంతర్భాగము.

ఇందు ధాతువు అభ్యస్తమగును. పదియవ వికరణ ధాతువులున్ను, ఇతర ప్రేరణధాతువులున్ను దీని క్రిందకు వచ్చును. కాని ఆర్ధధాతుకములలో ఇతరత్ర కనబడు 'అయ్' కూడ ఇక్కడ ఉండదు. దీని ప్రత్యయములన్నీ 'భూ' వర్గ లఙ్ ప్రత్యయములే. అ, ఆ, ఋ, అను అచ్చులు అభ్యాసములో 'ఇ' అగును. పూర్వాక్షరము దీర్ఘమగును.

ఉదా॥ తౄ = దాటుట.

అతీతరత్	అతీతరతాం	అతీతరన్
అతీతరః	అతీతరతం	అతీతరత
అతీతరం	అతీతరావ	అతీతరామ

ముచ్ = వదలిపెట్టుట.

	అమూముచత్	అమూముచతాం	అమూముచన్
	అమూముచః	అమూముచతం	అమూముచత
	అమూముచం	అమూముచావ	అమూముచామ
చుర్:	అచూచురత్	అచూచురతాం	అచూచురన్
	అచూచురః	అచూచురతం	అచూచురత
	అచూచురం	అచూచురావ	అచూచురామ

లృఙ్ (Conditional) సంకేతార్థము

ఇది లఙ్ యొక్క భవిష్యత్ రూపము (భూతార్థమునకు భవిష్యత్) "నీవు నిన్న వచ్చియుంటే అడిగిన ధనము ఇచ్చియుందును." ఇందు రెండు భాగాలు ఉన్నవి. మొదటిది భూతకాలములోనిది. (నీవు నిన్న వచ్చియుంటే) రెండవది మొదటి దానికి భవిష్యత్ కాలము లోనిది. కాని చెప్పబడు కాలమునకు రెండున్ను భూతకాలములోనివే. ఇందు సంకేతము (Condition) 'వచ్చి ఉంటే' అనేది. యథార్థమునకు క్రియ జరుగలేదు. (నీవు రానూలేదు. నేను ఈయనులేదు). కావున ఇది అనుత్పన్న క్రియా విషయికము. కనుక ఈ లకారములో లఙ్ (Imperfect), లృట్ (2nd Future) ప్రత్యయములు రెండున్ను కలిసియుంటవి. లఙ్ లో ధాతువునకు ముందు అడాగమము వస్తుంది. అది ఇక్కడగూడ వస్తుంది. కనుక ధాతువునకు ముందు 'అ' ఆగమ

మున్ను. అంతమందు త్, తామ్, అన్ ఇత్యాది తిఙ్ ప్రత్యయాలున్ను. వాటికి పూర్వం 'స్య' అనే భవిష్యత్ ప్రత్యయమును ఉంటవి.

భంగ్యంతరమున చెప్పినచో 'భూ' వర్గధాతువుల లఙ్ రూపంలో స్య-గాని, ఇష్యగాని చేరిస్తే ఈ రూపం వస్తుంది.

పరస్మై =	అభవిష్యత్	అభవిష్యతామ్	అభవిష్యన్
	అభవిష్యః	అభవిష్యతమ్	అభవిష్యత
	అభవిష్యమ్	అభవిష్యావ	అభవిష్యామ
ఆత్మనే =	అలప్స్యత	అలప్స్యేతాం	అలప్స్యంత
	అలప్స్యథాః	అలప్స్యేథాం	అలప్స్యధ్వం
	అలప్స్యే	అలప్స్యావహి	అలప్స్యామహి.

ఇంకొక సుకరమైన మార్గము-ల్రృట్ (2nd Future) యొక్క అంగమును (Base) తీసికొని దానిని లఙ్ రూపములుగా పరివర్తన చేస్తే ఇది వస్తుంది.

భవిష్య—ఇది ల్రృట్ యొక్క అంగము. దానిని లఙ్ లోనికి మార్చిన అ + భవిష్య + త్ > అభవిష్యత్ అగును.

ఆశీర్లిఙ్ (Benedictive mood)

లోట్, విధిలిఙ్‌లు ఆశీర్వచనార్థమున కూడ వాడబడినా ఆశీర్లిఙ్ మాత్రము కేవలము ఆశీర్వచనమునకే వస్తుంది. అన్ని లకారముల వలెనే దీనిలో కూడ పరస్మైపద ప్రత్యయములు వేరు. ఆత్మనేపద ప్రత్యయములు వేరు. ఈ రెంటిలో పరస్మైపద ప్రత్యయములు దుర్బలములు. ఆత్మనే పద ప్రత్యయములు దృఢములు.

ఈ లకారములో కూడ సేట్, అనిట్ అనే ధాతు విభాగము ఉన్నప్పటికి పరస్మైపదలో అది వర్తించదు. కారణమేమనగా ఈ పరస్మైపద ప్రత్యయములు 'య' తో ప్రారంభిస్తవి గనుక.

పరస్మై పద ప్రత్యయములు :

యాత్	యాస్తాం	యాసుః
యాః	యాస్తమ్	యాస్త
యాసమ్	యాస్వ	యాస్మ

ఈ ప్రత్యయాలు 'వా' వర్గ ధాతువుల యొక్క లజ్ ప్రత్యయాలకు ముందు యాస్ చేరిస్తే వస్తవి. ఈ యాస్ లోని స్ ప్రథమ. ఏకవచన తకారమునకు ముందున్నూ మధ్యమపురుష ఏకవచన సకారము ముందున్నూ లోపిస్తుంది.

ఉదా॥ భూ.

భూయాత్	భూయాస్తాం	భూయాసుః
భూయాః	భూయాస్తం	భూయాస్త
భూయాసమ్	భూయాస్వ	భూయాస్మ

గమ్.

గమ్యాత్	గమ్యాస్తామ్	గమ్యాసుః
గమ్యాః	గమ్యాస్తం	గమ్యాస్త
గమ్యాసమ్	గమ్యాస్వ	గమ్యాస్మ

విశేష నియమాలు.

1) ఇకారాన్త ఉకారాన్తములకు అంత్యాచ్చు దీర్ఘమగును. ఉదా॥ జి > జీయాత్; స్తు > స్తూయాత్.

2) అంత్య ఋకారము రి అగును.

3) అంత్య ౠకారము ఈర్ అగును.

4) అంత్య ఋకారమునకు పూర్వము సంయుక్తాక్షరమున్నచో ప్రత్యయము దుర్బలమైనా ధాతువునకు గుణము వచ్చును.

ఉదా॥ స్మృ>స్మర్యాత్ (గుణం)

5) ధాతువునకు సంప్రసారణము రావలసిన యోగమున్నచో వచ్చును.

6) ఉపధయందలి అనునాసికము సాధారణముగా లోపించును. రుంధ్>రుధ్యాత్; రంజ్>రజ్యాత్. గ్రంథ్>గ్రథ్యాత్.

7) కొన్ని అకారాన్తధాతువుల అంత్యాచ్చులకు 'ఏ' వచ్చును. దా>దేయాత్; ధా>ధేయాత్; పా = త్రాగుట > పేయాత్; పా = రక్షించుట>పాయాత్; హా>హేయాత్.

ఆత్మనే పద ప్రత్యయములు:— ఈ ప్రత్యయాలు విధిలిఙ్ ప్రత్యయాలకు పూర్వం 'స్' చేరిస్తే ఏర్పడును. ప్రత్యయాలకు ముందు ఒక స్ న్ను, ప్రత్యయాంతమున గల త, థ లకు ముందు ఒక స్ న్ను వచ్చును. (ప్రథమ మధ్యమ పురుషలలో వచ్చు త థ లకు ముందు స్ చేర్చవలెను. ప్రథమ పురుష ఏకవచన 'త' కు ముందు; మధ్యమ పురుష ఏకవచన, ద్వివచన 'థ'లకు ముందు మరియొక స్ చేర్చవలె నని భావము)

విధిలిఙ్:	ఈత	ఈయాతాం	ఈరన్
ఆశీర్లిఙ్:	సీష్ట	సీయాస్తాం	సీరన్
విధిలిఙ్:	ఈథాః	ఈయాథాం	ఈధ్వం

ఆశీర్లిజ్:	సీష్ఠాః	సీయాస్థాం	సీధ్వం
విధిలిజ్:	ఈయ	ఈవహి	ఈమహి
ఆశీర్లిజ్:	సీయ	సీవహి	సీమహి

కృ — ఆత్మనేపది

కృషీష్ట	కృషీయాస్తాం	కృషీరన్
కృషీష్ఠాః	కృషీయాస్థాం	కృషీధ్వం
కృషీయ	కృషీవహి	కృషీమహి

ఆత్మనే పద ప్రత్యయాలు దృఢములైనప్పటికి పైన చెప్పిన కృధాతువు నకు గుణం రాకపోవటానికి (కర్ అని కాకపోవటానికి) కారణం అదిసేట్ ధాతువు కాకపోవుటవల్ల; అనగా ప్రత్యయం ముందు ఇకారం వచ్చినప్పుడే రావలసిన గుణం వస్తుంది. లేకపోతే రాదు.

ఆత్మనే పద ప్రత్యయాలు ఆశీర్లిజ్‌కు శబ్ద స్వరూపము కోసం చెప్పబడినవే కాని అట్టి ప్రయోగాలు అరుదుగా ఉండును.

కర్మణిప్రయోగము (Passive Voice)

భావేప్రయోగము (Impersonal Construction)

ఈ భాషలో కర్తరి ప్రయోగము (Active Voice) కర్మణి ప్రయోగం (Passive Voice)., భావేప్రయోగం (Impersonal construction) అని మూడు రకాల క్రియాప్రయోగాలు కలవు. సకర్మక ధాతువునకు కర్తరి, కర్మణి రెండు ప్రయోగములున్నూ, అకర్మక ధాతువునకు కర్తరి, భావే రెండు ప్రయోగములున్నూ ఉండును. భావే ప్రయో

గమున అకర్మకధాతువునకు కర్మణి ప్రయోగరూపము ఇవ్వబడును ఇది ఎంతో వింత. కాని ఈ భాషలో అది చాల సొగసైన ప్రయోగము.

భూ—ఇది అకర్మక ధాతువు. దీనికి కర్మణి ప్రయోగము ఉండదు. కానివర్తమానకాలంలో కర్మణిప్రత్యయం 'య'. ఈఅకర్మక ధాతువుకు చేరిస్తే 'భూయ' అను అంగము ఏర్పడును. తే అనే ఆత్మనే పద ప్రత్యయము ఈ అంగానికి చేర్చగా భూయతే అగును. కర్మణి ప్రయోగంలో ఏ కాలమునకైనా ఏ ధాతువులకైనా ఆత్మనే పద ప్రత్యయాలేవస్తవి. కావున భూయ + తే = భూయతే.ఇది కర్మణి రూపము. కాని అర్థము కర్త్రర్థకమే. కర్తను బట్టి వచనానుసారంగా పురుషానుసారంగా అర్థము చెప్పుకొనవలెను. ఈ రూపము 3 పురుషల లోను 3 వచనములలోను భూయతే అనే (అంటే ప్రథమైకవచనము లోనే) ఉండును. వచనమును పురుషను బట్టి రూపముమారదు. ఐతే కర్తృపదము అన్ని వచనములలోను అన్ని పురుషలలోను తృతీయా విభక్త్యంతములో ఉండును.

మయాభూయతే — నేనున్నాను.
అస్మాభిః భూయతే — మేమున్నాము.
తేనభూయతే — వాడున్నాడు.
తైర్భూయతే — వారున్నారు.
రామేణ భూ యతే — రాముడున్నాడు.
బాలకై రుద్యతే — బాలురు ఏడ్చుచున్నారు.

వీటినే భూతకాలంలో చెప్పవలసివస్తే తేన అభూయత; తైర భూయత; మయా అభూయత మొదలగు రూపములు వచ్చును.

భవిష్యత్కాలములో తేన భవిష్యతే; తైర్భవిష్యతే; మయా భవిష్యతే; అస్మాభిర్భవిష్యతే మొదలగు రూపాలు వచ్చును.

దశమ వికరణంలో అకర్మకక్రియ లేదు. ఈ భావే ప్రయోగం దశమ వికరణంలో- స్వార్థంలోగాని. ప్రేరణార్థంలోగాని ఉండదు. కారణం ఇతర వికరణములలో అకర్మక క్రియలుకూడ ప్రేరణార్థమున దశమ వికరణముగ మార్చబడినపుడు అవి సకర్మకములే అవుతవి.

కర్మణి ప్రత్యయము 'య'. ఇది దుర్బలప్రత్యయము. ఈ ప్రత్యయము చేరునపుడు ఇడాగమము వచ్చునప్పటి వలెనే దశవిధ వికరణ భాగములు స్మరింపబడవు. దుర్బల ప్రత్యయము గనుక ఇది చేరినపుడు ధాతువుకు గుణవృద్ధులు రావు మరియు సార్వధాతుకములలో ధాతువునకు వచ్చే విశేషరూపాలు (గమ్; గచ్ఛ్; ముచ్; ముంచ్ మొ॥) ఇందు రావు. మూలధాతువుకే కర్మణి ప్రత్యయం చేర్చబడుతుంది.

ఉదా॥ గమ్యతే; ముచ్యతే

కాని ప్రచ్ఛ్ధాతువు ఈ సూత్రానికి అపవాదము. సార్వధాతుకములలో ప్రచ్ఛ్>పృచ్ఛ్గా మారుతుంది. కర్మణిలో ఆ మారిన రూపమే ఉండునుగాని, మూలధాతురూపము ఉండదు.

ఉదా॥ పృచ్ఛ్యతే

కర్మణిలో 'ప్ర'కు రావలసిన సంప్రసారణము (ప్ర>పృ) సార్వధాతుకములలోనే వచ్చిందిగనుక, ఆ రూపమిక్కడ మారలేదు. ఇట్టిదే అయిన 'శ్రు'కు కర్మణిలో సంప్రసారణము రాలేదు. అనగా సార్వధాతుకాలలో శ్రు>శృ. అయినా కర్మణిలో 'శ్రు'గానే ఉన్నది.

ఉదా॥ శ్రూయతే.

కాని దశమ వికరణంలో కర్త్రర్థకంలో వచ్చిన గుణవృద్ధులు కర్మణిలో నిల్చియుండును. ఆ వికరణంలో ఆర్ధధాతుకాలలో కానవచ్చే వికరణప్రత్యయం 'అయ' లేక 'అయ్' కర్మణిలో కానరాదు. ఉదా॥

తాడ్యతే; కథ్యతే; రచ్యతే; గణ్యతే; ఘోష్యతే.

అసంయుక్త పూర్వకముకాని, ఋకారాన్త ధాతువులకు ఋస్థానములో రి వచ్చును. ఉదా॥ కృ—క్రియతే.

కాని సంయుక్తపూర్వకమైతే గుణమువచ్చును. స్మృ — స్మర్యతే.

ధాత్వంత ఇకార ఉకారములు దీర్ఘములగును.

జి > జీయతే; స్తు > స్తూయతే.

య, వ, ర వర్ణములు ప్రథమాక్షరములుగా ఉన్న ధాతువులకు సంప్రసారణము వస్తుంది.

వప్—ఉప్యతే; స్వప్—సుప్యతే; యజ్—ఇజ్యతే;
గ్రహ్—గృహ్యతే; వచ్—ఉచ్యతే.

సంప్రసారణమురాగల యోగము రెండిటికి గల సంయుక్తాక్షరములలో రెండవదానికే సంప్రసారణము వస్తుంది.

వ్యధ్ > వ్ + య్ + అ + ధ్ > వ్ + ఇ + ధ్ = విధ్; విధ్యతే.
దా, ధా, మా, పా మొదలగు కొన్ని అకారాంత ధాతువుల ఆ > ఈ అగును.

ఉదా॥ దీయతే; ధీయతే; మీయతే: పీయతే.

పైన యిచ్చినవన్నీ వర్తమానకాల ప్రథమపురుష ఏకవచన రూపాలు. తక్కిన పురుషలకు, తక్కిన వచనములకు ఇతర ఆత్మనేపద ప్రత్యయములు చేర్చుకొంటే ఆ రూపములు ఏర్పడును. ఉదా॥ దీయే, దీయసే మొదలగునవి.

కర్మణిలో పరస్మైపద ప్రత్యయాలు ఉండవు.

4వ వికరణ వికరణప్రత్యయం 'య' కనుకను, ఆ ధాతువులకు గుణవృద్ధులు రావు కనుకను, కర్త్రర్థకమునందలి దాత్వంగము కర్మణి

యందువలెనే యకారాంతమగును. పుష్–పుష్య = పోషించుట; నహ్-నహ్య = బంధించుట. వీటిలో మొదటిది పుష్ పరస్మైపద ధాతువు కనుక పుష్యతి అను కర్తరి రూపమున్ను, పుష్యతే అను కర్మణిరూపమున్ను ఏర్పడును.

కాని నహ్ ఆత్మనేపద ధాతువు. దానికి కర్త్రర్థమునను కర్మార్థమునను నహ్యతే అను ఒక్కరూపమే ఉండును.

కావున 4వ వికరణంలో ఆత్మనేపద ధాతువునకు సందర్భమును బట్టిగాక, కర్త్రర్థక కర్మారక రూపములను గుర్తించడం కష్టం.

స్వరము, కర్త్రర్థకములో ధాతువు పైనను, కర్మార్థకములో ప్రత్యయముమీదను ఉంటుందని శాస్త్రము. అది మనము గుర్తింపగలిగినది కాదు.

భవిష్యత్కాలంలో (2nd Future ల్రుట్) భవిష్యదర్థకమునకు కర్మణి ప్రయోగరూపం నిష్పన్నం చేయుటకు భవిష్యత్కాల క్రియా రూపమునకు (అది ఆత్మనే పదమైనా, పరస్మైపదమైనా) ఆత్మనేపదప్రత్యయము చేర్పవలెను.

ఉదా॥ స్మరిష్యతే చోరయిష్యతే భావయిష్యతే.

సార్వధాతుకములలో భూతకాలమైన లఙ్‌కుకూడ ఇదేప్రక్రియ. ధాతువులముందు 'అ'ఆగమమున్ను ధాతువులకు 'య' + ఆత్మనేపద ప్రత్యయములున్ను చేర్చిన లఙ్ కర్మణి ప్రయోగము వచ్చును.

ఉదా॥ రక్ష్ — పరస్మై — లఙ్ అరక్షత్ కర్మణి — అరక్ష్యత
బుధ్ — అబోధత్ — అబుధ్యత
నీ — అనయత్ — అనీయత

ముచ్ — అముంచత్ — అముచ్యత
లభ్ — అలభత — అలభ్యత.

N. B : లభ్ ధాతువు అసలే ఆత్మనేపద ధాతువు కావున తిజ్ ప్రత్యయంలో మార్పు రాలేదు. 'య' అధికంగా వచ్చింది.

మిగిలిన కాలముల కర్మణిరూపములు ఆయాధాతువుల యొక్క ఆయా కాలముల ఆత్మనే పదరూపములే. అంటే ధాతువు పరస్మైపద మైనా ఆత్మనే పదమని భావిస్తే వచ్చే రూపములే.

ఉదా॥ దదర్శ — కర్త్రర్థకము
దదృశే — కర్మణ్యర్థకము
చకార — కర్త్రర్థకము
చక్రే — కర్మణ్యర్థకము
నినాయ — కర్త్రర్థకము
నిన్యే — కర్మణ్యర్థకము

లుజ్ — ప్రథమ పురుష ఏకవచనములో మాత్రము ఒక విశేష రూపము కర్మణిలో వస్తుంది (Aorist - 3 Sing) ఇయ్యెడ ధాతువు మొదట 'అ' ఆగమము. ధాతుగత అంత్యాచ్చునకు వృద్ధియు ఉపధా అచ్చునకు గుణమును వచ్చును. ఇట్లు వచ్చిన ధాతురూపమునకు చివర 'ఇ' చేర్చవలయును.

ఉదా॥ శ్రు > అశ్రావి = అది ఆలకింపబడెను
కృ > అకారి = అది చేయబడెను
సేవ్ > అసేవి = వాడు సేవింపబడెను
విశ్ > అవేశి = అది ప్రవేశపెట్టబడెను
ముచ్ > అమోచి = వాడు వదలిపెట్టబడెను

జ్ఞా>అజ్ఞాయి = అది తెలిసికొనబడెను (ఇక్కడ 'అ' తర్వాత యకారాగమము).

కర్మణిలో అనియత రూపాలు

ఖన్ (త్రవ్వుట)>ఖన్యతే లేక ఖాయతే
తన్ (వ్యాపించుట)>తన్యతే లేక తాయతే
శాస్ (శాసించుట)>శాస్యతే లేక శిష్యతే.

ప్రేరణార్థకము (Causal)

దశమ వికరణ క్రియారూపాలే ప్రేరణార్థక రూపములు. ఆ వికరణంలో ప్రేరణార్థము లేని మూలధాతువులు కొన్ని ఉన్నవి. మరిన్నీ ఏ వికరణంలోని ధాతువైనా ప్రేరణార్థమున ఈ వికరణము లోనికి మారిపోతుంది. వీటిలో అన్య వికరణములలోనుండి ప్రేరణార్థమున ఈ దశమ వికరణములోనికి మనము పరివర్తన చేసే ధాతువులు అనేకము లుండవచ్చును.

ధాతువు	స్వార్థ	ప్రేరణ
భూ	భవతి	భావయతి
గమ్	గచ్ఛతి	గమయతి
బుధ్	బోధతి	బోధయతి
రమ్	రమతే	రమయతే
రుద్	రోదితి	రోదయతి
యా	యాతి	యాపయతి
జాగృ	జాగర్తి	జాగరయతి

మృజ్	మార్జతి	మార్జయతి
రంజ్	రంజతే	రంజయతి
రుహ్	రోహతి	రోహయతి రోపయతి
సిధ్	సిధ్యతి	సాధయతి
హన్	హంతి	ఘాతయతి
పుష్	పుష్యతి	పోషయతి
నశ్	నశ్యతి	నాశయతి
ముచ్	ముంచతి	మోచయతి
క్లిశ్	క్లిశ్నాతి	క్లేశయతి
జన్	జాయతే	జనయతి
నమ్	నమతి	నమయతి నామయతి

గమ్ > గచ్ఛ్; ముచ్ > ముంచ్; సద్ > సీద్ మొదలుగాగల సార్వధాతుకాలలో వచ్చు విశేషరూపాలు ఆర్ధధాతుకాలలో రావనియు, ప్రేరణార్థకమును ఆర్ధధాతుకాలలో ఒకటిగా గ్రహించవలెననియు ఇంతకు పూర్వము చెప్పబడినది.

ఇట్లు పరివర్తనము చెందినటువంటి అన్యవికరణధాతువులు కాక చళమ వికరణంలో చేర్చబడినవాటిలో ఏవి స్వార్థములో, ఏవి ప్రేరణార్థములో నిరూపించుట సుకరము కాదు. ఆ ధాతువులకన్నిటికి ఉభయార్థములున్నవని భావించవలసి యుండును.

కథయతి = చెప్పుచున్నాడు, చెప్పించుచున్నాడు.

గణయతి = లెక్కించుచున్నాడు. లెక్కింపజేయుచున్నాడు;

ఘోషయతి = చాటుచున్నాడు, చాటింపజేయుచున్నాడు;

తాడయతి = కొట్టుచున్నాడు, కొట్టించుచున్నాడు.

కేవల ప్రేరణార్థక పరివర్తితములైనటువంటి ధాతువులు ఉభయ పదులు.

కొన్ని విశేషములు

అకారాంత ధాతువులకు 'అయ'కు పూర్వం 'ప' ఆగమముగా వచ్చును. అట్లే ఋ అనే ధాతువుకు పకారము ఆగమము వచ్చును. యా > యాపయతి ఋ = పొందు—అర్పయతి; దా > దాపయతి

రభ్ > రంభయతి; లభ్ > లంభయతి. అనునాసికం వచ్చినది.

జి > జయతి—జాపయతి; క్రీ > క్రీణాతి—క్రాపయతి; అధి + ఈ అధీతే—అధ్యాపయతి. పై మూడు ధాతువులలో (జి, క్రీ, అధీ) ధాతుగత ఇకారము > అ అయినది.

N.B:—రుహ్ ధాతువుకు 'ప' ఆగమము వైకల్పికము.

ఈ ప్రేరణార్థకాలకు దశమ వికరణ రూపములవలెనే అన్ని లకారములలోను రూపము లుంటవి.

గమయతి (లట్);

గమయతు (లోట్);

అగమయత్ (లఙ్);

గమ్యాత్ (ఆశీర్లిఙ్);

గమయేత్ (విధిలిఙ్)

గమయామాస (లిట్);

గమయితా (లుట్— (I Future)

గమయిష్యతి (లృట్—(2nd Future.)

సన్నంతధాతువులు (Desiderative)

ఇది వాంఛార్థము తెలిపే ధాతువు. ధాతువును అభ్యస్తముచేసి; తిఙ్ ప్రత్యయమునకు ముందు 'స' చేర్చుట దీని ప్రక్రియ. ఈ సకారమునకు పూర్వము సేట్ ధాతువులకు ఇడాగమము వచ్చును.

ఇడాగమము ఉన్నచోట స>ఇష.

విశేషాంశములు.

1. 'స' కు ముందు ధాత్వంతమైన ఇకార ఉకారములు దీర్ఘము లగును.

ఉదా॥ చి–చిచీష, స్తు–తుష్టూష.

2. ఋకార ౠకారములకు క్రమముగా ఈర్, ఊర్–అనునవి వచ్చును

తౄ–తితీర్ష; మృ– ముమూర్ష – (ఈక్రియకు మరణించుటకు సిద్ధముగానుండుట అని అర్థము).

3. ఇకార ఉకార ఋకారాంత ధాతువులకు గుణము రావలసి ఉన్నను ఇడాగమము రానప్పుడు ఆ గుణము రాదు. ఉదా॥ బుభూషతి; నినీషతి.

4. సేట్ ధాతువులైనను ఉకార ఊకారములకు ఇడాగమము రాదు. బుభూషతి, ఇట్లేగ్రహ్ ధాతువునకు కూడ గ్రహ్–జిఘృక్షతి.

5 ఇడాగమం రానపుడు ధాత్వంతమైన అచ్చు దీర్ఘమగును. జిగీషతి–జయింపగోరు చున్నాడు. జిగమిషతి–పోగోరుచున్నాడు.

6. (a) దా, ధా, పద్, రభ్, లభ్, శక్, మా, మీ ఈ ధాతువులు అభ్యస్తము కావు (b) ధాతుగత అకారము, ఇకారమగును.

(c) వీటిలో అజంతములు 'స' కు ముందు తకారమును గ్రహించును. ఉదా॥ దా– దిత్స; ధా– ధిత్స; మా - మిత్స.

(d) హలంతములకు తకారము రాదు. పద్–పిత్స; రభ్–రిప్స; లభ్–లిప్స; శక్–శిక్ష. (e) ఘస్ ధాతువునకు మాత్రం తకారము వచ్చును. ఘస్–జిఘత్స (తినుకోరిక)

(f) ఆప్ ధాతువు–(పొందుట) 'ఈప్స' అగును. (g) జి–జయ్ –ఈ ధాతువు అభ్యస్తమైనపుడు 'జిజి' అగుటకు బదులు 'జిగి' అగును. దీనిని ద్వితీయ తాలవ్యీకృతిలో కానవచ్చే వర్ణ వ్యత్యయము అంటారు. (2nd Palatalization). అనగా ఈ 'జి' అనే తాలవ్యాక్షరధాతువుకు, ప్రాచీనార్యభాషలో కంఠ్యాక్షరమే (గి) ఉండేదనియు సంస్కృతములో తాలవ్యముగా మారిన ఆ కంఠ్యాక్షరము అభ్యస్తమైనపుడు రెండవ తాలవ్యీకరణము రాగా, (జి జి) పునరుద్భవింపబడే 'జిగి'గా వ్యత్యస్తమైన దనియు తాత్పర్యము. ఉదా॥ జిగీషతే.

(h) సన్నంతము కాకముందు ధాతువు ఆత్మనేపది అయితే సన్నంతమైనపుడు ఆత్మనేపదియే, పరస్మైపది అయితే పరస్మైపదియే.

కాని జ్ఞా, శ్రు, స్మృ, దృశ్, జి, లభ్ అనే ధాతువులు పరస్మైపదులైనా సన్నంతమున ఆత్మనేపదు లవుతవి. ఉదా॥ జిజ్ఞాసతే; శుశ్రూషతే; సుస్మూర్షతే; దిదృక్షతే; జిగీషతే; లిప్సతే.

(i) కిత్, మన్, గుప్ అనే ధాతువులు వాంఛార్థము లేకుండానే సన్నంతము అగును. కిత్>చికిత్>చికిత్సతి = మందిచ్చుచున్నాడు; మన్-మీమాంసతే = చర్చించుచున్నాడు గుప్>జుగుప్సతి = అసహ్య పడుచున్నాడు.

ఈ సన్నంత ధాతువు తుదాదుల వంటిది, అనగా ధాతువునకు గుణవృద్ధులు రావు.

కొన్ని సన్నంతరూపములు.

ధాతువు.	సన్నంతము
పా = త్రాగుట	పిపాసతి
ముద్ = సంతోషించుట	ముముదిషతే
ఘ్రా = వాసనచూచుట	జిఘ్రాసతి
యా = పోవుట	యియాసతి
మా = కొలుచుట	మిమిత్సతి
క్రీ = కొనుట	చిక్రీషతి
భీ = భయపడుట	బిభీషతి
వచ్ = చెప్పుట	వివక్షతి
కృ = చేయుట	చికీర్షతి
తౄ = దాటుట	తితీర్షతి
హ్వే = పిలుచుట	జుహూషతి
గై = పాడుట	జిగాసతి
పఠ్ = చదువుట	పిపఠిషతి
యుధ్ = యుద్ధముచేయుట	యుయుత్సతే
హన్ = చంపుట	జిఘాంసతి
ఆప్ = పొందుట	ఈప్సతి (ఆ>ఈ)
రమ్ = క్రీడించుట	రిరంసతే
దహ్ = దహించుట	దిదక్షతి
గ్రహ్ = గ్రహించుట	జిఘృక్షతి
వస్ = వసించుట	వివత్సతి

ఈ సన్నంతములకు 'లట్' రూపములే కాక, అన్ని లకారరూపములు నిష్పన్నము చేయవచ్చును. కాని అవి ప్రయోగమున చాల విర

కములు. ఈ ధాతువుల కర్త్రర్థక రూపములు, ఉకారాంత శబ్దాలు. భావార్థకములు అకారాంత స్త్రీలింగములు.

ఉదా॥ పిపాసుః; చికీర్షుః ఉభయ లింగములలోను ఇవే రూపములు (కర్తృ). పిపాసా; చికీర్షా; జిగమిషా (భావ)

యజంతము—యఙ్లుగంతము (Frequentative)

క్రియావ్యాపారము పునఃపునః జరుగునపుడుగాని (Frequently), మిక్కిలిగా జరుగునపుడుగాని (Intensely) ఈ ధాతువులు ప్రయోగింపబడును.

ఉదా॥ బోభూయతే = ఎక్కువగా ఉంటున్నాడు

బోబుధ్యతే = ఎక్కువ తెలిసికొనుచున్నాడు.

ఈ ధాతువులుకూడ అభ్యస్తము లగును. అభ్యాసమున పూర్వాక్షరమునకు గుణమువచ్చుట విశేషము. ఇతర ప్రదేశముల అభ్యాసమున అట్టి గుణమురాదు. హలాది ఏకాక్షరధాతువులకే ఈ రూపమువచ్చును. కొద్ది అపవాదములున్నవి.

దశమవికరణ ధాతువులకు ఈ రూపము రాదు. (మూడింటికి తప్ప)

అభ్యస్త ధాతురూపానికి య చేర్చి తిఙ్ ప్రత్యయములు చేర్పవలెను.

దా > దేదీయ + తే = దేదీయతే	}	'య' చేరిన
ధా > దేధీయ + తే = దేధీయతే	}	ఇవి
కృ > చేక్రీయ + తే = చేక్రీయతే	}	యజంతములు

'య' చేరనిదానికి యఙ్లుగంతమని పేరు. అది పరస్మైపది. భూ > బోభోతి (లేక) బోభవీతి మొ॥. ఇది జుహోత్యాదుల వంటిది. దీనిప్రయోగము భాషలో తక్కువ.

ఈ ధాతువులకుకూడ అన్ని లకారములలోను రూపాలు చూప వచ్చునుగాని ప్రయోగములో అవన్నీ ఉండవు.

నామధాతువులు (Nominal Verbs)

ధాతువునకు కృత్ప్రత్యయంచేర్చి నామవాచకాలను నిష్పన్నము చేసినట్లుగా, కొన్ని నామవాచకాలకు తిఙ్ ప్రత్యయాలుచేర్చి ధాతువులు చేయవచ్చును. వాటికే నామధాతువులని పేరు. ఇవి విశేషణములనుండి అవ్యయములనుండికూడ పుట్టును.

కృష్ణ + య + తే = కృష్ణాయతే — నామజన్యము
భద్ర + య + తే = భద్రాయతే }
మంద + య + తే = మందాయతే } విశేషజన్యములు.
నమస్యతి — అవ్యయజన్యము.

ఈ సందర్భములో అంగమునకు 'య' ప్రత్యయం చేరుతుంది. అంతకు ముందున్న హ్రస్వాచ్చు దీర్ఘమగును. దీర్ఘము మారదు.

'అట్లు ఉంటున్నాడు' అనిగాని, ఆరీతిగా చేయుచున్నా'డనిగాని, 'ఆరీతిగా అగుచున్నా'డనిగాని ఈ ధాతువుల అర్థము.

ఇవి లట్‌లోనే ప్రయుక్తనులయి యున్నవి. ఇవికూడ 4వ వికరణ ధాతువులవంటివి. ఇవి ఆత్మనేపదులు, 'కోరుచున్నాడు' అనే అర్థములో మాత్రము పరస్మైపది.

ఉదా॥ పుత్రీయతి = పుత్రుని కోరుచున్నాడు.

క్రియానిష్పత్తిలోవచ్చే మార్పులు.

ఋ > రీ—పితృ > పిత్రీయతే
న్—లోపము-రాజన్ > రాజాయతే

ఉపధలోలేని స్త్రీలింగశబ్దముల స్త్రీలింగప్రత్యయము లోపించును

కుమారీ>కుమారాయతే ('ఈ' లోపము)

బాలికా>బాలికాయతే (ఇక్కడ లోపము లేదు)

కొన్ని ధాతువులకు కేవలము ధాత్వర్థమున 'చేయుట' అనే అర్థము ఉంటుంది.

రోమంథాయతే = నెమరువేయుచున్నది

శబ్దాయతే = శబ్దముచేయుచున్నాడు.

తపస్యతి = తపస్సు చేయుచున్నాడు.

N.B:—తెలుగులో 'కుమారాయిత శక్తిశాలి, భద్రాయితమూర్తి' అనే భారతప్రయోగాలు ఈ నామధాతువులమీది తాంతములు.

కుమారాయతే (క్రియ)

కుమారాయిత (తాంతము)

భద్రాయతే>భద్రాయిత (తాంతము).

మంత్రయతి; వర్ణయతి; కథయతి; కీర్తయతి మొదలగు చురాది గణంలోనివి నామధాతువులే అని కొందరి అభిప్రాయము. కావుననే వాటికి ప్రేరణధాతువులకు రాదగిన గుణవృద్ధులు రాలేదని అందురు.

'చ్వి' ప్రత్యయాంతములగు క్రియలు, ఈ నామధాతుజాతియే అనే ఒక మతమున్నది. కాని వాటికి నామ ధాతుప్రత్యయములు చేరవు. 'భూ, కృ, అస్' అనే ధాతువుల రూపాలు మాత్రము చేరుతవి. ఉదా॥ దూరీభవతి, పరిశీకృతం మొదలైనవి. (చూడు—ఉపసర్గప్రకరణము.)

వృత్తులు - కృదంతములు

శబ్దములన్నియు ధాతుజన్యములే అనే సిద్ధాంతమునుగురించియు, వాటిలో అవ్యుత్పన్న శబ్దముల గురించియు, వ్యుత్పన్నములైనప్పటికీ

రూఢములైపోయిన వాటిని గురించియు, ఇంతకుముందు సుబంత ప్రక్రియా ప్రారంభమున కొంత చెప్పితిని. ధాతువులనుండి కృదంతములను నిష్పన్నముచేయగల ప్రత్యయాలు అనేకములున్నవి. సిద్ధమైయున్న నామవాచకములనుతీసికొని అందులో అంత్యాక్షరము ప్రత్యయమనుకొంటే కృత్ ప్రత్యయాలు చాలవరకు తెలుసుకోబడును.

ఉదా॥ మేఘః — దీని ధాతువు మిహ్ = విడుచుట.

ఈధాతువుకు గుణమున్ను, 'హ'కు, 'ఘ' ఆదేశమున్ను రాగా 'మేఘ్' అవును. దానికి చేరిన కృత్ ప్రత్యయము 'అ'.

ఇట్లే 'విద్' ధాతువునుండి; విద్ > వేద్ + అ = వేదః.

పద్ + అ = పదః > పాదః

రాజ్ + అన్ = రాజన్

క్రీడ్ + ఇన్ = క్రీడిన్

సేవ్ + అ = సేవా.

ఈవిధంగా ప్రతి నామవాచకమునకు ప్రకృతి ప్రత్యయ విభాగము చేసి, కృత్ ప్రత్యయమును చూపవచ్చును. ఇది అంతులేని పరిగణనము.

I. అట్టి నామవాచకములలోనే ఇంతకంటె, ఎక్కువ నియతిగల భావవాచకములు, (ధాత్వర్థములో) మూడు లింగములలోను ఏర్పడుటకు తగిన నియతములైన ప్రత్యయములు కలవు.

1. ధాతువుకు 'అన' ప్రత్యయం చేర్చగా నపుంసకలింగశబ్దము వచ్చును.

ఉదా॥ బుధ్ > బోధ్ + అన = బోధనం

2. 'తి' ప్రత్యయంచేర్చగా స్త్రీలింగశబ్దము వచ్చును.

ఉదా॥ బుధ్ + తి = బుద్ధిః

3. 'అ' ప్రత్యయం చేర్చగా పుంలింగశబ్దము వచ్చును.

ఉదా॥ బుధ్ > బోధ్ + అ = బోధః

పై ప్రత్యయాలు మూడింటిలో స్త్రీ ప్రత్యయము (తి) దుర్బలము. కావున ధాతువునకు గుణము రాలేదు. తక్కిన రెండున్ను దృఢ ప్రత్యయాలు, అందుచే పుంలింగ నపుంసకలింగములలో ధాతువుకు గుణము వచ్చింది. ఈ మూడు ప్రత్యయాలవల్ల మూడు భావవాచకాలు ఏర్పడును. కొన్ని ధాతువులనుండి ఒకటిగాని, రెండుగాని మాత్రమే ఏర్పడును.

ఉదా॥ 1. స్థా > స్థానం—ఇది నపుంసక భావవాచకము
స్త్రీలింగములో స్థితిః; పుంలింగ భావవాచకము లేదు.

2. గై > గా — ఈ ధాతువుమీద 'గానం' అనే నపుంసకలింగ శబ్దమున్ను, గీతిః అనే స్త్రీలింగశబ్దమున్ను కలవు
పుంలింగ భావవాచకము లేదు.

3. తప్ > తపనం (నపుం); తాపః (పుం).
స్త్రీలింగము లేదు.

4. సేవ్ > సేవనం (నపుం) మాత్రమే కలదు.

దీనినుండి వచ్చే 'సేవా' అనే స్త్రీలింగము వేరొక ప్రత్యయము వల్ల వచ్చినది.

కొన్ని భావవాచకములు ప్రయోగములో కర్తృవాచకములు (Agent Nouns) అయిపోయినవి.

ఉదా॥ (1) నీ>నయనం ఈ నపుంసకలింగ శబ్దము కర్తృ వాచకమై పోయినది.

(2) చర్>చరణః — కర్తృవాచకమే గాక పుంలింగముకూడా అయినది.

ఇటువంటివ్యత్యాసాలు కొన్ని ఉన్నను, మొత్తముమీద కృదంత భావవాచకాలు, ఈ మూడు ప్రత్యయములవల్ల, మూడు లింగములలో వచ్చుననేది సాధారణ నియమము.

II. పై భావవాచకముల తరువాత చెప్పదగిన కృదంతము, కర్తృవాచకమైన 'తృ' (తృచ్) ప్రత్యయాంతము. ఇది విశేషణము; దృఢప్రత్యయము. అందుచే ధాతువునకు గుణము వచ్చును. ఆర్ధధాతుక ప్రత్యయము గనుక సేట్, అనిట్ విభాగముగూడ పాటింపబడుతుంది.

ఇది ఋకారాంత శబ్దము.

ఉదా॥ వంద్ + ఇ + తృ = వందితృ>వందితా
నీ + తృ = నేతృ>నేతా
భూ + తృ>భో + ఇ + తృ = భవితృ>భవితా.
గమ్ + తృ = గంతృ>గంతా

	ఏ.	ద్వి.	బ.
ప్ర.	వందితా	వందితారౌ	వందితారః
	నేతా	నేతారౌ	నేతారః
	గంతా	గంతారౌ	గంతారః

ఈ పుంలింగ ప్రాతిపదికలకు 'ఈ' ప్రత్యయము చేర్చుటవలన స్త్రీలింగశబ్దము లేర్పడును. అనగా ధాతువుకు 'త్రీ' చేర్చుట.

ఉదా॥ నేతృ>నేత్రీ; గంతృ>గంత్రీ; ధాతృ>ధాత్రీ.

III. ఇంకొకరకము కృదంతములు అవ్యయములు. అవి తుమున్నంతము, క్త్వార్థకము అని రెండు రకములు. వీటిలో కూడ సేట్, అనిట్ ధాతువిభాగము పాటింపబడును.

(1) తుం—ఇది దృఢప్రత్యయము. ధాతువుకు గుణం వస్తుంది. కర్తృవాచకమైన ఋకారాంత శబ్దములో 'తృ' బదులు 'తుం' చేర్చినచో తుమున్నంతరూపము వచ్చును.

ఉదా॥ భవితృ > భవితుం
గంతృ > గంతుం
వందితృ > వందితుం
నేతృ > నేతుం
కథితృ > కథితుం
దోగ్ధృ > దోగ్ధుం

(2) త్వా (క్త్వ) ఇది దుర్బలప్రత్యయము. ధాతువుకు గుణము రాదు.

ఉదా॥ భూ + త్వా = భూత్వా
వంద్ + త్వా > వంద్ + ఇ + త్వా = వందిత్వా

(a) ధాతువు మొదట 'య; వ' ఉంటే కొన్నిచోట్ల సంప్రసారణమూ వచ్చును.

ఉదా॥ వచ్ > ఉక్త్వా
యజ్ > ఇష్ట్వా

(b) ధాతువు యొక్క అంత్యానునాసికము కొన్నిచోట్ల లోపించును.

ఉదా॥ గమ్ > గత్వా; నమ్ > నత్వా; హన్ > హత్వా.

(c) ధాతువు ఉపసర్గసహితమైతే 'త్వా'కు బదులు 'య'వచ్చును

ఉదా॥ సం + భూ = సంభూయ
ప్ర + వచ్ = ప్రోచ్య
అవ + తౄ = అవతీర్య

) ఉపసర్గసహితమైన ధాతువు హ్రస్వాచ్చుతో అంతమైతే 'య'కు బదులు 'త్య'.

ఉదా॥ సం + కృ = సంస్కృత్య
వి + జి = విజిత్య
సం + శ్రు = సంశ్రుత్య
సం + స్మృ = సంస్మృత్య

(e) అకారము ఉపధయందుగల కొన్ని 'న'కారాంత 'మ'కారాంత ఉపసర్గసహిత ధాతువులకు గూడ. అతిదేశమువల్ల 'త్య' వైకల్పికముగా వచ్చును.

ఉదా॥ ఆ + గమ్ > ఆగమ్య — ఆగత్య
ప్ర + నమ్ > ప్రణమ్య — ప్రణత్య

(f) పదియవ వికరణ ధాతువుల వికరణ ప్రత్యయమైన 'అయ'లో, తుది అకారము లోపించి అయ్ మిగులును. తక్కిన అన్ని వికరణ ధాతువులకు వికరణప్రత్యయము లోపించును.

ఉదా॥ చోరయిత్వా — కథయిత్వా — తాడయిత్వా మొ॥

(g) ఉపసర్గపూర్వకమై ఉపధయందు హ్రస్వాచ్చు ఉన్న ధాతువునకు కేవల ప్రేరణార్థమున 'అయ'లో తుది 'అ' లోపించి అయ్ మిగులును. ఉపసర్గపూర్వకము గావున 'త్వా'కు బదులు 'య' వచ్చును.

ఉదా॥ సం + గమ్ + అయ్ + య > సంగమయ్య

వి + గణ్ + అయ్ + య > విగణయ్య.

IV. ఈ క్రింద చెప్పబోయే కృదంతములు, క్రియాజన్య విశేషణములు (Participles). వాటిలో వర్తమానార్థక విశేషణ ప్రత్యయములు – (అత్ – అన) సార్వధాతుకములు. వాటికి సేట్ అనిట్ విభాగము రాదు. తక్కినవన్నియు ఆర్ధధాతుకములు.

(1) వర్తమానార్థక విశేషణములు (Present participles).

ఇందులో కర్త్రర్థకము, కర్మణ్యర్థకము రెండును గలవు. మరి పరస్మైపద ప్రత్యయము 'అత్' (శతృ). ఆత్మనేపద ప్రత్యయము 'అన' (శానచ్) ఇవి దుర్బల ప్రత్యయములు, మరియు ధాత్వంగమునకు చేర్చబడును :–

ధాతువు + వికరణ ప్రత్యయము + అత్ లేక అన.

ధాత్వంగము అకారాంతమైనపుడు 'అన' ప్రత్యయము 'మాన' యగును. మరి అకారాంతాంగమునకు అత్ చేరినపుడు సవర్ణదీర్ఘసంధి రాదు. పూర్వాచ్చు లోపించును.

ఉదా॥ భూ – (పరస్మై) > భవ + అత్ > భవత్

వంద్ (ఆత్మనే) > వంద + అన > వందమాన

ఇట్లే, గమ్ (పరస్మై) గచ్ఛ + అత్ > గచ్ఛత్

లభ్ (ఆత్మనే) లభ + అన > లభమాన.

(a) కర్త్రరకములు :–

ఈ క్రింద, పది వికరణములకు, ఒక్కొక్క పరస్మైపదము, ఒక్కొక్క ఆత్మనేపదము ఉదాహరణము లీయబడుచున్నవి.

పరస్మై	—	ఆత్మనే
1. భవత్		వందమాన
2. అదత్		శయాన
3. జుహ్వత్		దధాన
4. దీవ్యత్		దీవ్యమాన
5. సున్వత్		సున్వాన
6. తుదత్		తుదమాన
7. రుంధత్		రుంధాన
8 కుర్వత్		కుర్వాణ
9. క్రీణత్		క్రీణాన
10. చోరయత్		చోరయమాణ.

ఆస్ (ఆత్మనే) దీనికి అన > ఈన — ఆసీన.

పై వాటిలో రెండింటను ఇచ్చిన ధాతువు ఉభయపది. భూవర్గ వికరణముల అంగములు అకారాంతములు గనుక, అన > మాన అగుటయు, తక్కినవాటిలో అట్టి మార్పు లేకపోవుటయు గమనించునది. ఎనిమిదవ వికరణమునకు ఉదాహరణముగా ఇచ్చిన 'కృ' ధాతువుకు 'కురు' అను అంగముదుర్బల ప్రత్యయములకు ముందున్ను, 'కరు' అను అంగము దృఢప్రత్యయములకు ముందున్ను వచ్చునని తిఙంత ప్రకరణములో చెప్పబడెను. ఇచ్చట 'అత్' దుర్బలముగనుక 'కురు' అను అంగమునకు 'అత్' చేర్చబడినది. కురు + అత్ = కుర్వత్. 1, 10 వికరణ ధాతువులలో గుణము వచ్చుట. ఆ వికరణప్రత్యయాల ప్రభావంవల్లనే.

'పూ' 'యజ్' అనే ఆత్మనేపద ధాతువుల 'పవమాన' 'యజమాన' అనే శానచ్ రూపములు క్రియాజన్య విశేషణత్వము కోల్పోయి, విశేష్యములైనవి.

అస్లే ద్విష్ (పరస్మై)>ద్విషత్ = శత్రువు (విశేష్యము)

విద్ ధాతువునకు 'అత్' బదులు 'వస్' వచ్చును.

విద్వస్>విద్వాన్. ఇదిగూడ విశేష్యమైనది.

విద్ ధాతువు 3 వికరణములలో ఉన్నది.

రెండవ వికరణము—విద్>వేద్>వేత్తి = తెలిసికొనుట.

నాల్గవ వికరణము—విద్>విద్యతే = ఉండుట.

ఆరవ వికరణము—విద్>వింద్>విందతి = పొందుట.

N.B:—ఈ మూడింటిలో రెండవ వికరణ విద్ ధాతువునుండియే విద్వశ్శబ్దము పుట్టినది.

(b) కర్మణ్యర్థకములు.

కర్మణిలో పరస్మైపద ప్రత్యయము ఉండదు. అకర్మక ధాతువులకు కర్మణి యుండదు. కనుక సకర్మక ధాతువులన్నియు (పరస్మైపదులు, ఆత్మనేపదులుకూడ) ఆత్మనే ప్రత్యయమైన 'ఆన' స్వీకరించును. దానికిముందు కర్మణిప్రతయమైన 'య' చేర్పబడుటచే అంగము అకారాంతమగును. కావున ఆన>మాన.

'య' దుర్బల ప్రతయముకావున ధాతువుకు గుణమురాదు.

కాని పదియవ వికరణధాతువులకు కర్త్రర్థకములో వచ్చే గుణ వృద్ధులు నిలిచియుండును.

ఇకార ఉకారాంత ధాతువులకు దీర్ఘము వచ్చును.

ఉదా జి>జీయమాన

స్తు>స్తూయమాన

ఋకారాంతధాతు ఋ>రి యగును.

ఉదా॥ కృ>క్రియమాణ

ఋకారము సంయుక్తాక్షరముమీద ఉన్నచో గుణము వచ్చును.

ఉదా॥ స్మృ>స్మర్యమాణ

కొన్ని ఉదాహరణములు:

బుధ్>బుధ్యమాన

అద్>అద్యమాన

దా>దీయమాన (ఇది విశేషరూపము)

పుష్>పుష్యమాణ

చీ>చీయమాన

ముచ్>ముచ్యమాన

రుధ్>రుధ్యమాన

కృ>క్రియమాణ

క్రీ>క్రీయమాణ

చుర్>చోర్యమాణ

తడ్>తాడ్యమాన

(2) భవిష్యదర్థక క్రియాజన్య విశేషణములు:

(Future Participles)

దీని ప్రత్యయములుకూడ 'అత్, ఆన'లే. భవిష్యత్కాల ప్రత్యయమైన 'స్య'తో అంగము తీర్చి, అత్, ఆన ప్రత్యయములు చేర్చవలెను. భవిష్యత్కాలము ఆర్ధధాతుకముగనుక, తజ్జన్యమైన ఈ విశేషణముకూడా ఆర్ధదాతుకమే. సేట్, అనిట్ విభాగము కలదు. భవిష్యత్కాల ప్రత్యయము 'స్య' దృఢప్రత్యయము. ధాతువులకు గుణవృద్ధులు వచ్చును.

(a) కర్త్రర్థకము-ఉదాహరణములు (Future Active participles)

భూ>భవిష్యత్ (పరస్మై)
నీ>నేష్యత్ (పర)
దా>దాస్యత్ (పర)
హు>హోష్యత్ (పర)
కృ>కరిష్యమాణ (ఆత్మనే)
దృశ్>ద్రక్ష్యమాణ (ఆత్మనే)

(b) కర్మార్థక విశేషణములు (Future passive participles)

పరస్మైపదులకు ఆత్మనేపద రూపములు వచ్చును.

ఉదా॥ నేష్యత్>నేష్యమాణ

ఆత్మనేపదులకు కర్త్రర్థక రూపమే ఉండును.

ఉదా॥ కృ>కరిష్యమాణ>కరిష్యమాణ
దృశ్>ద్రక్ష్యమాణ>ద్రక్ష్యమాణ
లభ్>లప్స్యమాన>లప్స్యమాన

N.B:—పైని చెప్పిన శతృ ప్రత్యయాంత శబ్దముల స్త్రీలింగ నపుంసకలింగముల గురించి తకారాంత శబ్దముల ప్రకరణమున చెప్పబడినది. శానచ్ ప్రత్యయాంతముల స్త్రీలింగములు ఆకారాంతమగును. నపుంసకలింగము అకారాంతమే. ఈ విషయముగూడ అకారాంత శబ్దముల క్రింద చెప్పబడినది.

ఉదా॥ సేవమానః—పుం
సేవమానా—స్త్రీ
సేవమానం—న

} కర్త్రర్థకము

సేవ్యమానః—పుం. }
సేవ్యమానా—స్త్రీ. } కర్మార్థకము
సేవ్యమానం—న. }

(3) పరోక్ష భూతకాల క్రియాజన్య విశేషణములు, కర్త్రర్థకములు. (Perfect Past Active paticiples).

వీటిలో, పరస్మైపద ధాతువునకు 'వస్' (క్వసు), ఆత్మనేపద ధాతువునకు 'ఆన' (కానచ్) చేర్చబడును. ప్రయోగములో ఇవి కొద్దిగా ఉన్నవి. ఈ ప్రత్యయములు చేర్చవలసిన అంగము, పరోక్ష భూతకాల క్రియాంగము.

ధాతువు ఆకారాంతమైనను ఏకస్వరమైనను 'వస్'కు పూర్వము 'ఇ' చేర్చవలెను.

ఉదా॥ స్థా > తస్థ్ + ఇ + వస్ > తస్థివస్ > తస్థివాన్
గమ్ > జగ్మ్ + ఇ + వస్ > జగ్మివస్ > జగ్మివాన్

వీటినిగురించి వీటి స్త్రీలింగరూపములను గురించి సకారాంత శబ్దాలలో చెప్పబడినది.

ఆత్మనేపద రూపాలు:

స్థా > తస్థాన
దా > దదాన
ధా > దధాన

N.B:—'అనూచాన' అనే సుప్రసిద్ధ శబ్దము ఈజాతిలో, ఆత్మనేపద రూపములో వచ్చిన విశేషణమే. అది, అనుపూర్వక వచ్ ధాతుజన్యము.

అను + వచ్ = అను + ఉచ్ = అనూచ్ + ఆన = అనూచాన

అవిచ్ఛిన్నముగా, వేదవేదాంగములను పఠించిన (అధ్యయనము చేసిన) అని అర్థము.

ఈ క్వసు, కానచ్ ప్రత్యయాంత విశేషణములకు కర్మణ్యర్థక రూపములు లేవు.

(4) 'త' ప్రత్యయాంతములు (క్తాంతములు).
(Past passive participles)

ఇవి భూతకాలికములు. ప్రధానముగా కర్మణ్యర్థకములు.

అకర్మక ధాతువుమీద వచ్చినపుడు కర్త్రర్థకముగాని, భావార్థకముగాని యగును. భావార్థకమైనపుడు కేవల నపుంసకలింగమే.

ఇది దుర్బల ప్రత్యయము. ధాతువుకు గుణవృద్ధులు రావు. పదియవ వికరణ ధాతువులకు మాత్రము క్రియారూపములలో వచ్చే గుణవృద్ధులు నిల్చియుండును. దాని వికరణప్రత్యయము 'అయ' ఉండదు.

ఇది ఆర్ధధాతుకము గనుక సేట్, అనిట్ విభాగముండును.

ధాత్వాదినిగల అంతస్థములకు సంప్రసారణము వచ్చును.

శబ్దాదిని ఌ ఉండదుగనుక 'ల'కు సంప్రసారణము రానే రాదు. మిగిలిన వాటిలో రేఫ సంయుక్తాక్షరములో రెండవదిగా ఉన్నప్పుడు మాత్రమే [illegible] అగును. పోతే 'య, వ'లకు సంప్రసారణము సహజముగా వచ్చునవిచెప్పదగునుగాని. అయ్యెడను అన్నిచోట్ల రాదు.

[illegible] విశేణమునకు సర్వసాధారణ సూత్రము ధాతువుకు 'త' చేర్చుట.

ఉదా॥ వంద్ (సేట్-సకర్మకము) + ఇ + త = వందిత కర్మణ్యర్థకము.

భూ (ధాతువు సేట్ అయినా, ఇక్కడ అనిట్‌గా ఉంటుంది).

భూ + త = భూత. (కర్త్రర్థకము)

వందితః — పుం

వందితా — స్త్రీ

వందితం — న

భూతః — పుం

భూతా — స్త్రీ

భూతం — న

ఉదా॥ భావార్థకము—గతాగతానికరోతి(రాకపోకలు చేయుచున్నాడు)

కొన్ని ఉదాహరణములు:

స్నా > స్నాత

జి > జిత

శ్రు > శ్రుత

త్యజ్ > త్యక్త

చిత్ > చిత్త

లభ్ > లబ్ధ

సిధ్ > సిద్ధ

మృజ్ > మృష్ట

సృజ్ > సృష్ట

క్లిశ్ > క్లిష్ట

సంప్రసారణము వచ్చిన రూపాలు

వద్ > ఉదిత

వచ్ > ఉక్త

స్వప్>సుప్త (ఇక్కడ రెండవస్థానములో ఉన్న 'వ'కు సంప్రసారణము)

యజ్>ఇష్ట

వ్యధ్>విద్ధ (ఇక్కడ రెండవస్థానములో ఉన్న 'య'కు సంప్రసారణము)

హ్వే>హూత

వప్>ఉప్త

ప్రచ్ఛ్>పృష్ట రెండవస్థానములో ఉన్న రేఫకు సంప్రసారణము.

హకారాంత ధాతువుల 'హ'>ఘ, ఢ, ధ అగును.

ఉదా॥ వహ్>ఊఢ; దహ్>దగ్ధ, దుహ్>దుగ్ధ; నహ్>నద్ధ రుహ్>రూఢ.

కొన్ని ధాతువులలో, ఉపధలోని అనునాసిక లోపము.

రంజ్>రక్త; సంజ్>సక్త; మంథ్>మథిత

బంధ్>బద్ధ; ధ్వంస్>ధ్వస్త; దంశ్>దష్ట

భ్రంశ్>భ్రష్ట; స్రంస్>స్రస్త.

N.B:—ఛకారాంత శవర్ణాంత ధాతువులకున్ను, కొన్ని జకారాంత ధాతువులకున్ను 'ష'త్వము వస్తుందని పూర్వము చెప్పబడ్డది. 'పృష్ట, దష్ట, భ్రష్ట మొదలైన రూపాలు ఆ సూత్రానుసారము వచ్చినట్టివి.

కొన్నిట, ధాత్వంత అనునాసికలోపము.

ఉదా॥ గమ్>గత; హన్>హత; రమ్>రత; నమ్>నత.

జన్, ఖన్-ఈ రెండింటికి అనునాసిక లోపముతోపాటు ఆది యచ్చుదీర్ఘమగును.

జన్>జాత; ఖన్>ఖాత.

కొన్నిట అంత్యానునాసికలోపము రాదు. అట్టిచోట్ల ఆదియచ్చు దీర్ఘమగును.

దమ్ > దాంత; శమ్ > శాంత; క్రమ్ > క్రాంత; కమ్ > కాంత.

దీర్ఘాచ్చు అంతమందుగల కొన్ని ధాతువులకు 'త' బదులు 'న' వచ్చును. కొన్నిట రాదు.

ఉదా॥ మ్లా > మ్లాన; లీ > లీన; హా > హాన (వెళ్ళిన)
హా > హీన; (విసర్జింపబడిన)
ఖ్యా > ఖ్యాత; యా > యాత
పా > పీత; మా > మిత; శా > శాత; శిత,

ధాతువు రేఫాంతమైనచో 'త'కు బదులు 'న' వచ్చును. పూర్వ రేఫనుబట్టి న > ణ యగును.

ఉదా॥ కౄ > కీర్ + న = కీర్ణ.
జౄ > జీర్ + న = జీర్ణ
పౄ > పూర్ + న = పూర్ణ
తౄ > తీర్ + న = తీర్ణ

ధాతువు దకారాంతమైతే, 'త' బదులు 'న' వచ్చుటయే గాక దకారముకూడ 'న' యగును.

స్విద్ > స్విన్న; భిద్ > భిన్న; పద్ > పన్న
(ప్రతిపన్న, ఆపన్న, సంపన్న)

అద్ > అన్న (ఇది నామవాచకమైపోయినది).

దీని స్థానములో జక్షధాతు తాంతమైన 'జగ్ధ' (తినబడిన) నిల్పబడినది.

కొన్ని దకారాంతములకు 'న' రాదు.

మద్ > మత్త; ఛిద్ > ఛిత్త

(ఛిత్త అనునది నామవాచకము. 'భాగము' అని అర్థము. భేదింపబడిన అనే విశేషణార్థము కాదు.)

పై వాటినిబట్టి యీ విశేషణములు ఏకసూత్రబద్ధములు కావనుట విదితమే. ఇవిగాక మరికొన్ని అనియతి రూపాలు కలవు.

శుష్ > శుష్క; పచ్ > పక్వ; క్షమ్ > క్షామ

ఫల్ > ఫుల్ల; ధా > హిత;

దా > దత్త. ఇక్కడ ధాతువు అభ్యస్తమై, ప్రత్యయము దుర్బలము గనుక, అభ్యస్తధాతు రూపము దుర్బలమై 'త' చేరగా 'దత్త' యైనది.

దా > దదా > దద్ + త > దత్త.

ఇట్లే ఆ + [illegible] > ఆదత్త.

10 వ వికరణ ధాతువులు

కథ్ > కథిత; తడ్ > తాడిత; చుర్ > చోరిత

పీడ్ > పీడిత.

ప్రేరణార్థములో, పదియవ వికరణములోనికి మారిన ఇతర వికరణ ధాతువులకు, పదియవ వికరణ లక్షణమే పట్టును.

ధాతువు	ప్రేరణ	స్వార్థ
గమ్	గమిత	గత
ముచ్	మోచిత	ముక్త
బుధ్	బోధిత	బుద్ధ

నశ్	నాశిత	నష్ట
యా	యాపిత	యాత
ఖ్యా	ఖ్యాపిత	ఖ్యాత
ఆరుహ్	{ ఆరోపిత ఆరోహిత	ఆరూఢ
పుష్	పోషిత	పుష్ట
తుష్	తోషిత	తుష్ట
దృశ్	దర్శిత	దృష్ట
నమ్	నమిత	నత మొ॥

5) తవత్ (క్తవత్)

పై తాంత రూపములమీద, 'వత్' అనే ప్రత్యయము చేర్చగా కేవల కర్త్రర్థమున ఈ విశేషణములు వచ్చును.

సకర్మకధాతువుల విశేషణములను కర్మణ్యర్థమునుండి కర్త్రర్థకమునకు మార్చుట న్యాయమే గాని, అకర్మక ధాతువులనుండి కూడ ఈ 'తవత్' ప్రత్యయాంత రూపములను నిష్పన్నము చేయుటలో విశేషమేమీ లేదు.

ధాతు త తవత్

ఉదా : భుజ్ > భుక్త > భుక్తవత్ (భుజించిన)

వంద్ > వందిత > వందితవత్ (నమస్కరించిన)

సేవ్ > సేవిత > సేవితవత్ (సేవించిన)

పూజ్ > పూజిత > పూజితవత్ (పూజించిన)

గమ్ > గత > గతవత్ (వెళ్ళిన)

భూ > భూత > భూతవత్ (ఉండిన).

చివరి రెండు ధాతువుల 'గత' 'భూత' అనే తాంత విశేషణములకు ఏ అర్థమో 'గతవత్' 'భూతవత్' అనే వాటికి కూడ అదే అర్థము.

ఈ 'త — తవత్' ప్రత్యయములు రెండింటికి కలిసి 'నిష్ఠా' అనే సంజ్ఞ కలదు. ఆ సంజ్ఞకు క్రియాపరిసమాప్తి సూచకమని అర్థము. (Indication of Complete action).

నిష్ఠలో త ప్రత్యయాంతాలన్నీ అకారాంత పుంలింగములు. వాటి స్త్రీలింగములు ఆకారాంతములు. నపుంసకములు అకారాంతములు.

నీతః — (పుం) నీతా (స్త్రీ) నీతం. (న)

తవత్ ప్రత్యయాంతములనుగురించి తకారాంత శబ్దాలలో చెప్పితిని. వాటి స్త్రీలింగములు ఈకారాంతములు.

కృతవత్' (పుం) కృతవతీ (స్త్రీ).

నపుంసక లింగములు తకారాంతములు. ఉదా॥ కృతవత్.

కర్మణ్యరమున నున్న తాంతములు కొన్ని కర్త్రర్థకమున వాడబడినవి కలవు.

1. ఉదా॥ భుక్తా బ్రాహ్మణాః

ఇక్కడ భుక్తాః అనే విశేషణమునకు 'భుజించిన' అనే అర్థమే గాని. భుజింపబడిన అను అర్థములేదు. [రాక్షసులచేత భుజింపబడిన బ్రాహ్మణులు అనే అర్థము ఉంటే ఉండవచ్చు. కాని ఈ ప్రయోగము ఆ అర్థములో చేసినది కాదు.

2. పీత ప్రతిబద్ధ వత్సః

(పాలు త్రావినట్టి కట్టివేయబడినటువంటి దూడ)

ఇక్కడ పీత శబ్దమునకు త్రావబడిన అను అర్థము లేదు త్రావిన అనే అర్థము.

3. వందిత సుత్రామః విష్ణుః

ఇక్కడ వందిత శబ్దమునకు నమస్కరించిన అను అర్థమే.

ఇట్టివి మహాకవుల ప్రయోగములు చాలకలవు. అవి కర్మణ్యర్థక రూపములో ఉన్న కర్త్రర్థకములు. (Passive in form, Active in sense).

6) యోగ్యార్థమునందు, శక్యార్థమునందు వచ్చే క్రియాజన్య విశేషణములు – కృత్యప్రత్యయాంతములు (Potential participles).

ఇవి అనీయ, తవ్య, య అనే మూడు దృఢ ప్రత్యయములు. వీటికి కృత్య ప్రత్యయములని పేరు. ఇదికూడ అర్ధధాతుకమే గనుక సేట్, అనిట్ విభాగముండును. ఈ మూడింటిలో తవ్యప్రత్యయమునకు ముందే ఆ విభాగము కనబడును. అనీయ, య, లకు ముందు ఈ విభాగము కానరాదు. ఎందుకనగా ఇడాగమము వచ్చుట, రాకపోవుట యకారేతరమైనటి హల్లులకు ముందు మాత్రమే గనుకను అచ్చు పరమైనప్పుడు రానేరాదు గనుకను.

ఉదా॥ గమ్ — గమనీయ, గంతవ్య, గమ్య.
భూ — భవనీయ, భవితవ్య, భవ్య
పుష్ — పోషణీయ, పోషితవ్య, పోష్య
పూజ్ — పూజనీయ, పూజితవ్య, పూజ్య .

ఇవన్నియూ పుంలింగములో అకారాంతములు, స్త్రీలింగములో ఆకారాన్తములు, నపుంసక లింగములో అకారాంతములు.

పూజ్యః (పుం); పూజ్యా (స్త్రీ); పూజ్యం (న)

ఈ విశేషణములు సకర్మక ధాతువులైతే, కర్మణ్యర్థకములే పూజ్య — పూజింపబడతగిన, అట్లే 'పోష్య' పోషింపబడతగిన అని అర్థము. అకర్మకములైతే కేవలము భావార్థకములు.

ఉదా॥ మయా భవితవ్యమ్ — నేను ఉండవలెను.

త్వయా గంతవ్యమ్ — నీవు వెళ్ళవలెను.

చివరి రెండును కర్మణ్యర్థములో చెప్పిన భావే ప్రయోగమువంటివి.

ప్రాథమిక ధాతువుల నుండియే గాక ప్రత్యయాంత ధాతువుల నుండి కూడ కృదంతములు వచ్చును.

ఉదా॥ 1) చికీర్షతి > చికీర్షుః (పుం. లిం శంభు శబ్దవత్, స్త్రీ. లిం, ధేను శబ్దవత్) (చేయగోరువాడు, చేయగోరు ఆమె)

చికీర్షా — చేయు విచ్ఛ-భావార్థకము (ఆకారాంత స్త్రీలింగం)

చికీర్షన్ — శత్రర్థకము

చికీర్షి[illegible] — తాంతము

2) పిపాసతి > పిపాసుః > పుం, స్త్రీ. కర్త్రర్థకము

పిపాసా — స్త్రీ. భావార్థకము

పిపాసత్ — శతృ

పిపాసిత — తాంతము

3) జిగమిషతి > జిగమిషుః — పుం. స్త్రీ (కర్త్రర్థకము)

జిగమిషా — స్త్రీ-భావార్థకము

పౌనఃపున్యార్థములో తీవ్రతార్థములో వచ్చెడి అభ్యస్త ధాతువులనుండి కూడ కృదంతములు వచ్చును.

1. యజ్ (యజించుట) > యాయజ్ + ఊక > యాయజూకః

తరచుగా యజ్ఞము చేయువాడు

2. దంశ్ (కరచుట) > దందశ్ + ఊక > దందశూకః

తీవ్రముగా కరచునది (పాము)

3. వద్ (పలుకుట) > వావద్ + ఊక > వావదూకః తీవ్రవాది

4. చర్ (తిరుగుట) > చంచర్ + ఈక > చంచరీకః (తుమ్మెద)

ఈ క్రియాజన్య విశేషణములు కేవలము విశేషణార్థములలోనే గాక క్రియార్థములలో కూడ వాడబడును.

ఉదా॥ 1) మాం ప్రతి ఆగచ్ఛంతం మనుష్యం అపశ్యమ్
నాకెదురుగా వచ్చుచున్న మనుష్యుని చూచితిని)

ఇక్కడ ఆగచ్ఛంతమ్ అనునది కేవలము క్రియాజన్యవిశేషణము.

2) స గచ్ఛన్ మాం దదర్శ (అతడు వెళ్ళుచూ నన్ను చూచెను)

ఇక్కడ క్రియార్థమే-గచ్ఛన్ అసమాపకక్రియ.

3) సః గ్రామం గతః

ఇవి క్రియార్థమే. గతః సమాపకము. దీనిని విశేషణార్థముతో చెప్పవలెననే ఉద్దేశ్యముతోనే 'సః గ్రామం గతః ఆసీత్' అని ప్రత్యేకం ఒక భూతకాలిక క్రియను ప్రయోగిస్తారు. అనగా వాడు గ్రామమునకు వెళ్ళినవాడాయెను అని అర్థమును కొప్పుకొనవలసివస్తుంది.

మరియు భూతకాలిక విశేషణములు యోగ్యార్థములో కూడ వాడబడును.

ఉదా॥ స. లోకపూజితః

ఇచ్చట పూజనీయ అనే అర్థమే గాని లోకమంతా పూజించెను అని అర్థము కాదు.

క్షి	క్షయ్	క్షయించుట
జి	జయ్	జయించుట

ఈ ధాతువులకు శక్యార్థములో య చేర్చినప్పుడు తుది అచ్చునకు అయ్ ఆదేశమగును.

ప్రక్రియ :- క్షి + య } ఇది దృఢ ప్రత్యయము గనుక
జి + య

ధాతువులకు గుణము వచ్చి క్షే, జే అయినవి. అంత్యాచ్చునకు అయా దేశము వస్తే క్షయ్, జయ్ అగును.

క్షయ్య — క్షీణింపచేయ శక్యమైన
జయ్య — జయించుటకు శక్యమైన

అశ్వర్తార్థములో ఈ రెంటికి క్షేయ్, జేయ్ అని సాధారణ రూపములు వచ్చును.

ఉదా॥ ద్రోణః అజయ్యః — (ద్రోణుడు ఎవరికిని జయింప శక్యము కానివాడు)

ద్రోణః అజేయః — (ద్రోణుడు అర్జునునకు గురువు గనుక జయింపతగనివాడు)

ఉదాహరణార్థము 5 ధాతువులనుండి నిష్పన్నమయ్యే కృదంత రూపములను ఇచ్చుచున్నాను.

రూపములు లేనిచోట గీతగీసి వదలిపెట్టబడినది.

1. స్మృ>స్మర్ (పరస్మై-సకర్మకము)

I. భావార్థకములు :

1. స్మరణం—న. లింగము (అన)
2. స్మృతిః—స్త్రీ.లిం. (తిః)
3. — పుం.లిం.

II. అవ్యయాలు :

1) స్మర్తుం(తుం)

2) స్మృత్వా (త్వా)
3) సంస్మృత్య (త్య)

III. కర్త్రర్థకము :

స్మర్తా (తృ)

IV. క్రియాజన్య విశేషణములు :

1) స్మరత్—లట్-శతృ-కర్తరి (అత్)
2) స్మరిష్యత్—లృట్-శతృ-కర్తరి (ఇ + స్యత్)
3) స్మర్యమాణ—లట్-శానచ్-కర్మణి (య + ఆన)
4) స్మరిష్యమాణ—లృట్-శానచ్-కర్మణి (ఇష్య + ఆన)
5) స్మృత-కర్మణి-భూత (త)
6) స్మృతవత్-కర్తరి-భూత (తవత్)
7) స్మరణీయ-కృత్య (అనీయ)
8) స్మర్తవ్య-కృత్య (తవ్య)
9) — కృత్య (య)

2. గమ్ > గచ్ఛ (పరస్మై. సకర్మకము)

I. భావార్థకములు :

1) గమనమ్—న.లిం. (అన)
2) గతిః—స్త్రీ.లి. (తిః)
3) ఆ + గమః—పు.లి. (అః)

II. అవ్యయాలు :

1) గంతుమ్ (తుం)
2) గత్వా (త్వా)

3) ఆ + గమ్య (య)
(లేక)
ఆగత్య (త్య)

III. కర్త్రర్థకము :

గంతా (తృ)

IV. క్రియాజన్య విశేషణములు :

1) గచ్ఛత్—లట్-శతృ-కర్తరి (అత్)
2) గమిష్యత్—లృట్-శతృ-కర్తరి (ఇ + స్యత్)
3) గమ్యమాన—లట్-శానచ్-కర్మణి (య + ఆన)
4) గమిష్యమాణ—లృట్-శానచ్-కర్మణి (ఇష్య + ఆన)
5) గత—కర్తరి-భూత (త)
6) గతవత్—కర్తరి-భూత (తవత్)
7) గమనీయ—కృత్య (అనీయ)
8) గంతవ్య—కృత్య (తవ్య)
9) గమ్య—కృత్య (య)

3. స్థా—తిష్ఠ్ (పరస్మై. అకర్మకము)

I. భావార్థకములు :

1) స్థానం—న.లిం. (అన)
2) స్థితిః—స్త్రీ.లిం. (తిః)
3) —పుం.లిం.

II. అవ్యయాలు :

1) స్థాతుం (తుం)

2) స్థిత్వా (త్వా)
3) ప్ర + స్థాయ (య)

III. కర్త్రర్థకము :

స్థాతా (తృ)

IV. క్రియాజన్య విశేషణములు :

1) తిష్ఠత్—లట్-శతృ-కర్తరి (అత్)
2) స్థాస్యత్—లృట్-శతృ-కర్తరి (స్యత్)
3) స్థిత—కర్తరి-భూత (త)
4) స్థితవత్—కర్తరి-భూత (తవత్)
5) స్థానీయ—కృత్య (అనీయ)
6) స్థాతవ్య-కృత్య (తవ్య)
7) — కృత్య (య)

N·B:-ఈ ధాతువు అకర్మకముగావున కర్మణిరూపములు లేవు.

4. లభ్ (ఆత్మనేపది-సకర్మకము)

I. భావార్థకములు :

1) లభనం—న.లిం. (అన)
2) లబ్ధిః—స్త్రీ.లిం. (తిః)
3) లాభః—పుం.లిం. (అః)

II. అవ్యయాలు :

1) లబ్ధుం (తుం)
2) లబ్ధ్వా (త్వా)
3) సం + లభ్య (య)

III. కర్త్రర్థకము :

లబ్ధా (తృ)

IV. క్రియాజన్య విశేషణములు :

1) లభమాన—లట్-శానచ్-కర్తరి (ఆన)
2) లప్స్యమాన—లృట్-శానచ్-కర్తరి (స్య + ఆన)
3) లభ్యమాన—లట్-శానచ్-కర్మణి (య + ఆన)
4) లప్స్యమాన—లృట్-శానచ్-కర్మణి (స్య + ఆన)
5) లబ్ధ—కర్మణి-భూత (త)
6) లబ్ధవత్—కర్తరి-భూత (తవత్)
7) లభనీయ—కృత్య (అనీయ)
8) లబ్ధవ్య—కృత్య (తవ్య)
9) లభ్య—కృత్య (య)

5. వృత్—వర్త్ (ఆత్మనేపది అకర్మకము)

I. భావార్థకములు :

1) వర్తనం — న. లిం. (అన)
2) వృత్తిః—స్త్రీ. లిం. (తిః)
3) అ + వర్తః—పుం. లిం. (అః)

II. అవ్యయాలు:

1) వర్తితుం (తుం)
2) వర్తిత్వా — వృత్త్వా (త్వా)
3) పరి + వృత్య (య)

III. కర్త్రర్థకము :

వర్తితా (తృ)

IV. క్రియాజన్య విశేషణములు :

1) వర్తమాన — లట్-శానచ్-కర్తరి (ఆన)
2) వర్తిష్యమాణ — లృట్-శానచ్-కర్తరి (ఇష్య + ఆన)
3) వృత్త — కర్తరి-భూత (త)
4) వృత్తవత్ — కర్తరి-భూత (తవత్)
5) వర్తనీయ — కృత్య (అనీయ)
6) వర్తితవ్య — కృత్య (తవ్య)
7) — (య)

ఉపసర్గలు (Prefixes)

ఉపసర్గకు ఇతర భాషాభాగములవలె స్వతంత్రస్థానము లేదు. మరి, ధాతువునకు ముందు చేర్చబడి ధాతువులో ఒక భాగమైపోవును. ఉపసర్గసహిత ధాతువునకు 'మిధునము' అను సంజ్ఞ కలదు. ధాతుజన్యమైన కృదంతమును నిష్పన్నముచేయునపుడు కూడ ఆ ధాతువు మొదట ఉపసర్గ సహితమైనదైతే కృదంతరూపమున కూడ తత్సహితముగనే యుండును.

ఉపసర్గలు ఇరువది :

1) అతి 2) అధి 3) అను 4) అప 5) అపి 6) అభి 7) అవ 8) ఆ 9) ఉద్ 10) ఉప 11) దుః (దుస్, దుర్) 12) ని 13) నిః (నిస్, నిర్) 14) పరా 15) పరి 16) ప్రి 17) ప్రతి 18) వి 19) సమ్ 20) సు.

వీటిలో అవ, అపి పూర్వక ధా ధాతువుయొక్క రూపములలో, ఉపసర్గల 'అ' వైకల్పికంగా లోపించును.

ఉదా॥ అపిదధాతి — పిదధాతి
అపిధానం — పిధానం
అవధానం — వధానం

	ఉపసర్గ	ధాతువు	క్రియ	ఒక కృదంతము
1.	అతి	క్రమ్	అతిక్రామ్యతి	అతిక్రమః
2.	అధి	గమ్	అధిగచ్ఛతి	అధిగమః
3.	అను	సర్	అనుసరతి	అనుసరణం
4.	అప	హృ	అపహరతి	అపహరణం
5.	అపి	ధా	అపిదధాతి	అపిధానం (లేక) పిధానం
6.	అభి	భూ	అభిభవతి	అభిభవః
7.	అవ	మన్	అవమన్యతే	అవమానం
8.	ఆ	దా	ఆదదాతి	ఆదానం
9.	ఉద్	పత్	ఉత్పతతి	ఉత్పతనం
10.	ఉప	కృ	ఉపకరోతి	ఉపకారః
11.	దుః	కృ	—	దుష్కరః
12.	దుర్	ఆ + చర్	—	దురాచారః
13.	ని	ధా	నిధత్తే	నిధానం
14.	నిస్	సర్	నిస్సరతి	నిస్సరణం
15.	నిర్	గమ్	నిర్గచ్ఛతి	నిర్గమనం
16.	పరా	జి	పరాజయతే	పరాజయః
17.	పరి	వృ	పరివర్తతే	పరివర్తనం
18.	ప్ర	యా	ప్రయాతి	ప్రయాణం
19.	ప్రతి	స్థా	ప్రతితిష్ఠతి	ప్రతిష్ఠాపనం

20.	వి	రమ్	విరమతి	విరామః
21.	సం	గమ్	సంగచ్ఛతే	సంగమః

ఉపసర్గ ధాతువుయొక్క అర్థమును,

1. మార్చకపోవుట
2. బలపరచుట
3. వ్యతిరేకార్థము నిచ్చుట
4. అన్యార్థము నిచ్చుట - అను నాలుగు వ్యాపారములను చేయును.

ఉదా॥ 1) యాతి — వెళ్ళుచున్నాడు
ప్రయాతి — వెళ్ళుచున్నాడు (మార్పులేదు)

2) హసతి — నవ్వుచున్నాడు
ప్రహసతి — పెద్దనవ్వు నవ్వుచున్నాడు

3) గచ్ఛతి — వెళ్ళుచున్నాడు
ఆగచ్ఛతి — వచ్చుచున్నాడు (వ్యతిరేకార్థము)

4) రమతే — క్రీడించుచున్నాడు
విరమతి — విరమించుచున్నాడు (అన్యార్థము).

ఈ ఉపసర్గలలో అను, అభి. ప్రతి అను మూడు మాత్రము విడిగా ప్రయోగింపబడును.

అపుడు అవి కర్మవాచకమైన నామముయొక్క ద్వితీయావిభక్తి ననుసరించి వచ్చును.

ఉదా॥ 1. 'రామం అను లక్ష్మణో వనం జగామ' — రామునివెంట లక్ష్మణుడు అడవికి వెళ్లెను.

2. 'అభి అమిత్రం గచ్ఛామి' — నేను శత్రువు కెదురుగా వెళ్లు చున్నాను.

3. 'క్షేత్రం ప్రతి వృషో ధావతి' — ఎద్దు పొలమువైపు పరుగెత్తుచున్నది.

4. 'నశక్తా రాక్షసాః ప్రతిరామం సమాసితుం' — రాముని కెదురుగా నిల్చుటకు రాక్షసులు చాలరు.

ఇంగ్లీషులో విభక్త్యర్థము నిచ్చేవిగాక ఇతరములైనవి పెక్కు Prepositions ద్వితీయావిభక్తికి పూర్వము ప్రయోగింపబడును. పైన చెప్పిన మూడును అటువంటివే. ఆవాక్యములను ఇంగ్లీషులో అనువదిస్తే

1. Lakshmana went to the forest after (అను) Rama
2. I go against (అభి) the enemy
3. The bull runs towards (ప్రతి) the field
4. Rakshasas cannot stand against (ప్రతి) Rama.

ఈ ఇరువదిగాక కొన్ని అవ్యయములు ఉపసర్గలవలెనే ధాతువులకు చేరును. ధాతుయోగము కల్గినపుడు వాటికి 'గతులు' అని పేరు. ఉపసర్గలు అనరాదు. ముఖ్యముగ అవి కలపదగిన ధాతువులు 'కృ', 'భూ', 'అస్', 'ధా', 'గమ్' అనునవి మాత్రమే. ఈ అయిదింటిలో 'భూ', 'కృ'అనునవియే ప్రచుర ప్రయోగముకలవి. తక్కినవి విరళము.

గతులలో ముఖ్యమైనవి. ఊరీ, ఉరరీ.

ఊరీ	ఊరీకృతం	అంగీకరింపబడ్డది.
ఉరరీ	ఉరరీకృతం	

అలం > అలంకరోతి — అలంకరించుచున్నాడు

సాక్షాత్ > సాక్షాత్కరోతి — సాక్షాత్కరించుచున్నాడు

సాత్ > భస్మసాత్కరోతి — భస్మముచేయుచున్నాడు
నమః > నమస్కరోతి — నమస్కరించుచున్నాడు
పురః > పురస్కరోతి — మన్నించుచున్నాడు
ఆవిః > ఆవిరాసీత్ — ఆవిర్భవించెను
ప్రాదుః > ప్రాదుర్భవతి — ఉదయించుచున్నాడు
ఆవిర్భవతి — ఆవిర్భవించుచున్నాడు
అంతః > అంతర్దధాతి — అంతర్ధానము చెందుచున్నాడు
అస్తం > అస్తంగచ్ఛతి — అస్తమించుచున్నాడు

ఈ ఉపసర్గలు, గతులు, అవ్యయములు గాక, 'చ', 'వై', 'తు' 'హి', 'బత', 'కిల', 'ఖలు' మొ॥ 'నిపాత' అనే పేరుతో (Particles) వాక్యరచనలో అవసరమయ్యే అక్షరములు కలవు. వీటికి ప్రత్యేక అర్థములేదు. అందుచేత వీటిని 'అద్రవ్యవాచకము'లందురు. 'ద్రవ్యము' అనగా శబ్దముయొక్క అర్థము. వీటికి స్వతంత్రమైన అర్థము లేకపోయి నను, వీటి ఉనికివలన వాక్యమునకు ఉద్దిష్టార్థస్ఫూర్తి కలుగును. కొందరు వీటివలెనే ఉపసర్గలు కూడ అద్రవ్యవాచకములే అని అందురు. నిజము నకు ధాతుయోగమున ఉపసర్గలు ఇచ్చే అర్థము, ధాతువునుండి విడదీస్తే లేదు. అందుచేత అవికూడ అద్రవ్యవాచకములే. వాటికి క్రియతో యోగమున్నప్పుడే ఉపసర్గలని పేరు.

ఇవిగాక 'కృ', 'భూ', 'అస్' అను ధాతువులకు ముందు అభూత తద్భావ మనెడి అర్థములో (అసలు కానిదానిని అగునట్లుచేయుట లేక కానిది యగుట—to become such or to make such) నామవాచకములు, విశేషణములు, అవ్యయములు చేర్చబడును. కృధాతువైనచో కర్మార్థకము, భూధాతువైనచో కర్త్రర్థకము. అట్లుచేర్చబడు శబ్దములు:

అకార ఆకారాంతములు > ఈకారాంతములగును.

ఇకార ఉకారాంతములు > అచ్చులు దీర్ఘములగును.

ఋకారాంతములు > రీ అగును

శబ్దము అవ్యయము అయినచో ఈ మార్పులుండువు.

1. సేవకః నృపతీకృతః — సేవకుడు నృపతిగా చేయబడినాడు.
   సేవకః నృపతీభూతః — సేవకుడు నృపతియైనాడు
   శిష్యః పుత్రీకృతః — శిష్యుడు పుత్రుకుగా చేసికోబడెను

2. జలం శుచీకృతమ్ — జలము శుచి చేయబడినది
   జలం శుచీభూతం — జలము శుచియైనది
   వస్త్రం శుభ్రీకృతమ్ — వస్త్రము శుభ్రముచేయబడినది
   గ్రామః పట్టణీకృతః — గ్రామము పట్టణముగా చేయబడినది
   ధాత్రీ మాత్రీభూతా — దాది తల్లియైనది
   నక్తం విద్యుద్దీపైః దివాభూతమ్ — విద్యుద్దీపములవల్ల రాత్రి పగలైనది.

చివరిది అవ్యయమైనందున అచ్చులో మార్పులేదు.

పై సూత్రములను పాటించని ప్రయోగాలు చాల కలవు.

అవ్యయములు

శబ్దములకు లింగవచన విభక్తులవల్ల వచ్చేమార్పుకు వ్యయమని పేరు. అట్టి వ్యయము లేనివి అవ్యయములు. వాటికే క్రియావిశేషణము లనిపేరు. నామవిశేషణములు కర్తృ, కర్మపదములను ఆశ్రయించి వాటి గుణ విశేషములను తెలుపునట్లుగా అవ్యయములు క్రియాపదములను ఆశ్రయించి ఆ క్రియాప్రతిపాదితమైన వ్యాపారముయొక్క విశేషము లను తెల్పును.

ఉదా॥ సః గచ్ఛతి — వాడు వెళ్ళుచున్నాడు.

ఈ వాక్యములో గచ్ఛతి అను క్రియాపదమునకు విశేషణ మేమీ లేదు.

ఉదా॥ సః శీఘ్రం గచ్ఛతి — వాడు శీఘ్రముగా వెళ్ళుచున్నాడు

సః మందం గచ్ఛతి — వాడు మెల్లగా వెళ్ళుచున్నాడు.

ఈ వాక్యములలో ఆ వెళ్ళుటయొక్క శీఘ్రత్వమును, మందత్వ మును తెలిపెడి పదములు క్రియకు విశేషణములుగా నున్నవి. కనుక అవే క్రియా విశేషణములు. కేవలము క్రియయొక్క విశేషణమునే గాక అది జరిగిన ప్రదేశమును, కాలమును, విధానమును తెలిపెడి పదములు కూడ ఉండును. అవియు అవ్యయములే. వాటికి కాలవాచక, దేశవాచక, విధానవాచక అవ్యయములని పేరు.

ఉదా॥ 1. సః తత్ర తిష్ఠతి — వాడు అక్కడ నిలుచున్నాడు.
ఇది దేశవాచక అవ్యయము.

2. సః శ్వో గమిష్యతి — వాడు రేపు వెళ్ళును.
ఇది కాలవాచక అవ్యయము.

3. తథాకురు — అట్లు చేయుము.) విధాన వాచకములైన
4. ఏవం కురు — ఇట్లు చేయుము. (అవ్యయములు.
(Adverbs of manner)

ఈ దేశ, కాల, విధాన వాచక అవ్యయములు చాలవరకు సర్వనామములనుండి పుట్టును. అట్టివాటిని 'సార్వనామిక అవ్యయము'లని అందురు. (Pronominal adverbs).

తత్ర, యత్ర, కుత్ర, సర్వత్ర, పూర్వత్ర, ఏకత్ర, ఉభయత్ర మొదలైనవి దేశ వాచకములు.

యదా, కదా, తదా, సదా, ఇదానీం, తదానీం, ఏకదా, పురా మొదలైనవి కాలవాచకములు.

యథా, తథా, సర్వథా, అన్యథా, ఇత్థం మొదలైనవి విధాన వాచకములు.

ఈ అవ్యయములలో చాలభాగము ఆదియందు నామవాచకములో విశేషణములో అయియుండి కాలక్రమమున అవ్యయములుగా పరిణమించినవని పండితుల అభిప్రాయము. అవ్యయ దశలోకూడ వాటి ఆదిమ లక్షణములు కానవస్తూ యుండును. అవి ఒకప్పుడు విభక్తులు స్వీకరించిన శబ్దములే యనియు కాలక్రమమున ఇతర విభక్తులు లోపించి, ఏదో ఒక విభక్తిలోనే అవి స్థిరపడి పోవుటవల్ల అవ్యయములుగా పరిగణింపబడెననియు స్పష్టమగుచుండును. ఇట్టి అవ్యయములు అన్ని విభక్తులలోను కలవు.

ప్రథమ ద్వితీయాంతములు

ఉరు (పెద్దగా), రహః (చాటుగా), భూయః (మరల), నామ (అనెడి), సుఖం (సుఖముగ), బలవత్ (బలవంతముగ), సత్యం (నిజ

ముగ), నిత్యం (ఎల్లప్పుడు), నక్తం (రాత్రిపూట). కామం (స్వేచ్ఛగ), అపరం (తరువాత), ప్రత్యక్షం (ఎదురుగ), పరోక్షం (చాటుగ), అస్తం (అదృశ్యము) మొ॥

ఇవన్నియు నపుంసకలింగములు. ప్రథమ, ద్వితీయ ఏకవచనములు.

తృతీయాంతములు

సహసా, అంజసా (అకస్మాత్తుగ); దిష్ట్యా (అదృష్టముచేత); అశేషేణ (పూర్తిగ); దక్షిణేన(దక్షిణదిశగా); ఉత్తరేణ(ఉత్తరదిశగ) శనైః (మెల్లగా); ఉచ్చైః (బిగ్గరగా); నీచైః (తక్కువగా); దివా (పగటిపూట); దోషా (రాత్రిపూట); క్రమేణ (క్రమముగా) మొ॥

చతుర్థ్యంతములు

చిరాయ (చిరకాలమునకు); అహ్నాయ (వెంటనే) మొదలైనవి.

పంచమ్యంతములు

క్రమాత్ (క్రమముగ); పశ్చాత్ (వెనుకగ); పురస్తాత్ (ముందుగ); చిరాత్ (చిరకాలమునుండి); సాక్షాత్ (ఎదురుగ) మొ॥

షష్ఠిలో లేవని చెప్పవచ్చును.

సప్తమ్యంతములు

దూరే (దూరముగ); రహసి (రహస్యముగ); స్థానే (సముచితముగ)-not out of place (proper) ఉపరి ఉపర్ + ఇ (పైన); సపది (వెంటనే); అగ్రే (ముందు); అభ్యాసే (సమీపమున) మొ॥

ప్రథమ ద్వితీయాంతములలో చూపబడ్డ అవ్యయములు కొన్ని మరల సమాసములలో విశేషణములుగా ప్రయోగింపబడుచున్నవి.

సుఖం జీవతి—సుఖముగ జీవించుచున్నాడు. అవ్యయము

సుఖ జీవనం—సుఖమైన జీవనము. విశేషణము.

చిరం జీవ—చిరకాలము జీవించుము. అవ్యయము

చిరకాలః—చిరకాలము. విశేషణము

సూర్యః అస్తం అయతి—సూర్యుడు అస్తమించుచున్నాడు. అవ్యయము.

అస్తగిరిః—విశేషణము.

N·B:—అస్తం అనగా వసతి (లేక) అదర్శనము అని అర్థము.

1. అస్తమయః—అస్తం + అయః (Setting of the Sun). అయః—అయ్ అను గమనార్థక ధాతువుయొక్క భావార్థకము.

2 సూర్యః అస్తమితః—అస్తం + ఇతః-సూర్యుడు అస్తమును చేరెను (అస్తమించెను).

3. సూర్యః అస్తం గతః – సూర్యుడు అస్తమునకు వెళ్లెను (అస్తమించెను).

పై మూడు వాక్యములకు సూర్యుడు అస్తమునకు వెళ్లెను లేదా అదృశ్యుడయ్యెను అని అర్థము.

అయః, ఇతః, గతః అను కృదంతరూపములు క్రమముగా 'అయ్', 'ఇ', 'గమ్' అను గమనార్థక ధాతువులనుండి ఉత్పన్నమైనవి.

మరికొన్ని శుద్ధ నామవాచకములు అవ్యయములలో చేరి అవసరమును బట్టి మరల నామములుగా ప్రయోగింపబడుచున్నవి. వాటికి

అన్యవిభక్తిరూపము లుండవు. కాని నామవాచక ధర్మములను నెరవేరుస్తుంటవి.

నమస్, స్వస్తి, భూః (భూలోకము), భువః (భువర్లోకము), స్వః (స్వర్లోకము), స్వాహా, స్వధా.

ఉదా॥ (1) స్వస్తి భవతు; (2) నమస్కరోతి,
(3) స్వధా సంగ్రహాః; (4) స్వర్లోకః

నామ ప్రాతిపదికలలోవలెనే అవ్యయములలోకూడ సహజములు (Primary), తద్ధితాంతములు, సమాసములు అని మూడు రకములు కలవు.

పైని చెప్పిన అవ్యయములలో ప్రథమ ద్వితీయాంతములుగా పేర్కొనబడినవన్నీ సహజ అవ్యయములు.

తృతీయాదులలో చెప్పబడిన వాటిలోకూడ సహజ అవ్యయములు చాల కలవు. అవిగాక 'అపి', 'ఇతి', 'ఇవ', 'చేత్', 'అహో', 'అయే' మొదలైనవి మరికొన్ని సహజ అవ్యయములు కలవు.

నామవాచకములకుగాని, సర్వనామములకుగాని అవ్యయార్థమున వేరొక ప్రత్యయము చేర్చిన అవి తద్ధితాంత అవ్యయములగును. పైన చెప్పిన దేశవాచకములలో సర్వనామములకు 'త్ర' చేర్చినవన్నియూ తద్ధితాంతములే. ఉదా॥ యత్ర, తత్ర మొ॥

అట్లే 'వత్' (వలె) అనే తద్ధిత ప్రత్యయమును ఏ నామవాచకముకైన చేర్చి ఉపమానార్థక అవ్యయమును చేయవచ్చును.

ఉదా॥ 1. స రామవత్ వర్తతే—వాడు రామునివలె వర్తించుచున్నాడు. ఇక్కడ రామవత్ అనునది అవ్యయము. తద్ధితాంతము.

2. 'తః' ప్రత్యయము పంచమీ విభక్త్యర్థమునను కొన్నియెడల తృతీయార్థమునను వచ్చును.

ఉదా॥ స గ్రామతః ఆగచ్ఛతి—వాడు గ్రామమునుండి వచ్చుచున్నాడు.

3. రామనామ సహస్ర నామతః తుల్యమ్—ఇక్కడ తృతీయా విభక్త్యర్థము. (రామనామము విష్ణు సహస్రనామములతో తుల్యము).

4. కృత్వః—(మార్లు) పర్యాయములనే అర్థము.

సప్తకృత్వః—ఏడుమార్లు.

పంచకృత్వః—ఐదుమార్లు. దీనిని 'పంచవారం' అని కూడ అనవచ్చును.

5. 'ధా'—ద్విధా, త్రిధా, శతధా, సహస్రధా అనేకధా. ఇవి విభాగార్థములో వచ్చునవి.

6. 'శస్'—ద్విశః, శతశః, సహస్రశః—వంతులు అనే అర్థము. ఇవన్నీ సంఖ్యావాచకములమీద వచ్చే తద్ధితాంతములు.

అవ్యయీభావ సమాసములన్నియు సమాస అవ్యయములు.

ఉదా॥ 1. యథాశక్తికరిష్యామి-నాశక్తికి తగినట్లు చేయుదును.

2. ఆసేతు హిమాచలం ఏకోవైదికధర్మోవర్తతే

3. ఆసాయం పఠతి—వాడు సాయంకాలమువరకు చదువును.

4. ఆబాల్యం త్వాంజానామి-నిన్ను చిన్నప్పటినుండి ఎరుగుదును.

అవ్యయముల పట్టికలో నిచ్చిన ప్రత్యక్షం, పరోక్షంకూడ అవ్యయీభావ సమాసములే.

అసమాపక క్రియలలో భూతకాలి మైన క్త్వార్థకమున్నూ, భవిష్యత్కాలికమైన తుమున్నంతమున్నూ అవ్యయములే.

ఉదా॥ కృత్వా—కర్తుం.

కారకము

సుబంతములకు ఉన్న ఏడు విభక్తులలో షష్ఠీవిభక్తి తప్ప తక్కిన ఆరు విభక్తులు అంతమందుగల శబ్దములు క్రియాపదములతో సంబంధమును కలిగి ఉండును. ఆసంబంధమునకే కారకము అని పేరు. (Agreement with the verb). షష్ఠీవిభక్తికి మాత్రము క్రియతో అన్వయము ఉండదు.

కారకములు ఆరు :- కర్త (Subject), కర్మ (Object), కరణము (Instrument), సంప్రదానము (Gift), అపాదానము (Seperation), అధికరణము (Location). ఇవి వరుసగ 1, 2, 3, 4, 5, 7 విభక్తులు. ఈ అర్థములలోనేగాక ఇవి, జాత్యమును (Idiom) బట్టి, ఉపపద విభక్తులనుబట్టి, ఉపసర్గలనుబట్టి మారుచుండును. ఈ ప్రకరణములో కారక–ఉదాహరణములున్ను, జాత్య–ఉదాహరణములున్ను ఇవ్వబడును. మిగిలినవి తరువాత ఇవ్వబడును.

ప్రథమావిభక్తి, వాక్యం కర్తృపదముగా వాడబడక పూర్వము గూడా పేర్కొనబడవచ్చును. అప్పుడా ప్రథమావిభక్తి ప్రాతిపదికార్థమును, లింగవచన పరిమాణములను తెల్పును.

ప్రథమ

కర్త్రర్థకవాక్యములో కర్తృపదము ప్రథమావిభక్తిలోనుండును.

'రామః గ్రంథం పఠతి' (ఇచట 'రామః' కర్తృపదము ప్రథమావిభక్తిలో నున్నది).

ధాతువు సకర్మకమైనపుడు కర్మపదము ద్వితీయా విభక్తిలో ఉండును. పై వాక్యములో 'గ్రంథం' అను పదము ద్వితీయావిభక్తిలో ఉన్నది.

కర్త, కర్మ; క్రియ ఉన్న సకర్మక వాక్యమును కర్మార్థము లోనికి మార్చిన కర్తృపదము తృతీయాంతమును, కర్మ పదము ప్రథమాంతమును అగును. ఉదా॥ 'గ్రంథః రామేణ పఠ్యతే'.

అకర్మక ధాతువులకు కర్మణి ప్రయోగము ఉండదు. అయినను కొన్ని అకర్మక ధాతువులకు కర్మార్థకరూపము ఇచ్చి కర్తృపదమును తృతీయాంతము చేయుదురు. దానిని 'భావే' ప్రయోగ మందురు. (Impersonal construction). కర్మణి ప్రయోగరూపము వచ్చినను అది కర్మణిప్రయోగముకాదు. ఇది సకర్మక ధాతువులకున్ను, ప్రేరణార్థ ధాతువులకున్ను రాదు. ఈ విషయము ఇతఃపూర్వము చెప్పబడినదే.

ఉదా॥ 'ఈశ్వరేణ భూయతే' (ఈశ్వరుడు కలడు).

భావే ప్రయోగములో కర్తృపదము బహువచనములో ఉన్నను క్రియాపదము ఏకవచనములో ఉండును.

'దేవతాభిః భూయతే' (దేవతలు ఉన్నారు).

'బాలకైః రుద్యతే' (బాలకులు ఏడ్చుచున్నారు).

ఇవి కర్త్రర్థక ప్రయోగములో 'ఈశ్వరః భవతి', 'దేవతాః భవన్తి', 'బాలకాః రుదంతి' అని ఉండును.

కనుక కర్తృపదము కర్త్రర్థకములలో ప్రథమా విభక్తిలోను కర్మార్థక భావార్థకములలో తృతీయా విభక్తిలోను ఉండును.

కర్మ పదము కర్త్రర్థకములో ద్వితీయలోను, కర్మార్థకములో ప్రథమలోను ఉండును. విభక్తి మారినంత మాత్రమున పదములకు కర్తృత్వ కర్మత్వములు మారవు. తృతీయలో ఉన్నను, ఆపదము కర్తృవాచకమే. ప్రథమలో ఉన్నను ఆపదము కర్మవాచకమే.

ఈ కర్త్రర్థక, కర్మార్థక ప్రయోగములలో ప్రథమలోని పదము 'కథితము' ద్వితీయ తృతీయలలోని పదములు అకథితములు. కథిత మనగా క్రియచే సూచించబడునది. అకథితమనగా క్రియచే సూచించ బడనిది, అని అర్థము.

ఉదా॥ 1. 'రామః గ్రంథం పఠతి' (కర్త్రర్థకము)

ఈ వాక్యములో 'పఠతి' అనునది క్రియాపదము, 'రామః' అను కర్తృపదమును సూచించుచున్నది గావునను, అది ప్రథమావిభక్తిలో ఉన్నది గావునను 'కథితము'.

'గ్రంథం' అను కర్మపదము క్రియచే సూచింపబడుట లేదు. ద్వితీయావిభక్తిలో ఉన్న ఆ పదము అకథితము.

2 'రామేణ గ్రంథః పఠ్యతే' (కర్మార్థకము).

ఈ వాక్యములో 'పఠ్యతే' అను క్రియాపదము 'గ్రంథః' అను కర్మపదమును—ప్రథమావిభక్తిలో ఉన్నదానిని—సూచించు చున్నది. కావున ఆ పదము కథితము.

'రామేణ' అనే కర్తృపదము తృతీయలో ఉన్నది. క్రియాపద ముచే సూచింపబడుట లేదు. కావున అది అకథితము.

కథితము—Indicated by the verb.

అకథితము—Not indicated by the verb.

కొన్ని సకర్మక ధాతువులు రెండు కర్మపదములను అపేక్షించు చుండును. వాటికి 'ద్వికర్మక ధాతువు'లని పేరు. ఆ రెంటిలో ఒకదానికి 'ప్రధానకర్మ' అనియు, రెండవదానికి 'గౌణకర్మ' అనియు పేర్లు. (Direct and Indirect objects).

ఉదా॥ 'వామనః బలిమ్ వసుధాం యాచతే' (వామనుడు బలిని భూమిని యాచించుచున్నాడు).

'సః అజామ్ గ్రామమ్ నయతి' (వాడు మేకను గ్రామమునకు తీసికొని పోవుచున్నాడు).

సంస్కృతములో గమనార్థక ధాతువులు, ద్వితీయా విభక్తి పదముతో అన్వయించును. ఇచట 'గ్రామమును' అని ద్వితీయా విభక్త్యర్థమును చెప్పుకొనవలెను.

ఇట్టి ద్వికర్మక ధాతువులు సంస్కృతములో పదహారు మాత్రం ఉన్నవి. వాటి సమానార్థకములనుకూడ ఈ వర్గములోనే పరిగణింతురు.

వాటిలో 'నీ', 'హృ', 'కృష్', 'వహ్' అను నాలుగు ఒకవర్గము. వీటికి కర్మార్థకమున ప్రధాన కర్మ, ప్రథమావిభక్తిలో నుండును. గౌణ కర్మ ద్వితీయలోనే ఉండును.

N·B:—తక్కిన పన్నెండింటికి కర్మణిలో ప్రధానకర్మ ద్వితీయలోను, గౌణకర్మ ప్రథమలోను ఉండును.

ఉదా॥ 1. 'సః అజామ్ గ్రామమ్ నయతి' (వాడు మేకను గ్రామమునకు తీసికొని పోవుచున్నాడు).

ఈ వాక్యమునే మిగిలిన మూడు ధాతువులను ఉపయోగించి భంగ్యంతరములో వ్రాయవచ్చును.

2. 'సః అజాం గ్రామం హరతి' (వాడు మేకను గ్రామమునకు తోలుకొని పోవుచున్నాడు).

3. 'సః అజాం గ్రామం కర్షతి' (వాడు మేకను గ్రామమునకు లాగుకొని పోవుచున్నాడు)

4. 'సః అజాం గ్రామం వహతి' (వాడు మేకను గ్రామమునకు మోసుకొని పోవుచున్నాడు)

ఈ నాల్గింటను, 'నయతి', 'హరతి', 'కర్షతి', 'వహతి' అనునవి గమనార్థకముకో ఈషద్భేదముతో నున్నవి.

వీటికి కర్మార్థములో 'తేన అజా గ్రామం నీయతే-హ్రియతే-కృష్యతే-ఉహ్యతే' అను రూపములు వచ్చును.

ఈ ద్వికర్మక వాక్యములో ఏ కర్మపదము ప్రధానమని విచారించినచో, కర్తయొక్క ఈప్సితము ప్రధానము. రెండవది గౌణము.

పై ఉదాహరణ వాక్యములలో,

1 లో మేక వాని వెనుక నడచుచున్నది.

2 లో మేకను వాడు ముందుపెట్టుకొని తోలుచున్నాడు.

3 లో వాడు మేక మెడకు త్రాడుగట్టి లాగుకొనిపోవుచున్నాడు.

4 లో వాడు మేకను మెడమీద పెట్టుకొని మోసికొని పోవుచున్నాడు.

ఈ నాల్గింటిలో సమానార్థకము వాడు మేకను గ్రామమునకు చేర్చుట.

మేకను తీసికొనిపోవుట కర్తయొక్క అభిమతము గనుక పై వాక్యములలో 'అజామ్'-ప్రధానకర్త, 'గ్రామమ్'-గౌణకర్మ.

'వామనః బలిం యాచతే వసుధామ్'-ఈ వాక్యములో వసుధ యాచన వామనుని ఈప్సితము. కాబట్టి 'వసుధామ్' ప్రధానము. బలిమ్ గౌణము.

ఈక్రిందివి తక్కిన పన్రెండు సకర్మక ధాతువులు 'దుహ్', 'యాచ్', 'పచ్', 'దండ్', 'రుధ్', 'ప్రచ్ఛ్', 'చి', 'బ్రూ', 'శాస్', 'జి', 'మథ్', 'ముష్'.

కొన్ని ప్రయోగ ఉదాహరణములు.

కర్తరి:— 1. 'స గాం పయః దోగ్ధి' (ఆవును పాలు పితుకుచున్నాడు)

'పయః' — ప్రధానకర్మ.

'గామ్' — గౌణకర్మ.

కర్మణి:— 'తేన గౌః పయః దుహ్యతే' (ఆవు, పాలుపితుకబడుచున్నది).

2. కర్తరి:— 'బ్రహ్మచారీ అన్నం యాచతే యజమాన గృహిణీమ్'

(బ్రహ్మచారి గృహస్థు భార్యను అన్నమును అడుగుచున్నాడు)

కర్మణి:—'బ్రహ్మచారిణా యజమాన గృహిణీ అన్నంయాచ్యతే'

3. కర్తరి:—జ్ఞానం ప్రార్థయతే గురుమ్' (గురువును జ్ఞానమును అర్థించుచున్నాడు). (యాచ్ కి సమానార్థకము.)

కర్మణి:— 'తేన గురుః జ్ఞానమ్ ప్రార్థ్యతే'

4. కర్తరి:— 'శిష్యం పాఠం పృచ్ఛతి గురుః'

కర్మణి:—'గురుణా శిష్యః పాఠం పృచ్ఛ్యతే'

5. కర్తరి:— 'సత్యం జనం వచ్మి'

(జనమునకు సత్యమును చెప్పుచున్నాను)

కర్మణి:—'మయా జనః సత్యముచ్యతే'

(జనము నాచే సత్యము చెప్పబడుచున్నది)

ఇక్కడ 'వచ్' ధాతువు 'బ్రూ' ధాతువుయొక్క అర్థము కలది.

N.B:- 'కథ్' ధాతువు 'బ్రూ' ధాతువుయొక్క యర్థము కలదే యైనను దాని గౌణకర్మ చతుర్థిలోగాని, షష్ఠిలోగాని యుండును. ఆ వాక్యములో రెండు కర్మలుండవు.

ఉదా॥ 'మహ్యం తద్ వృత్తాంతం కథయ'

(నాకు ఆ వృత్తాంతమును చెప్పుము)

'మాం తద్ వృత్తాంతం కథయ' అనరాదు.

6. కర్తరి:—'పుష్కరః నలం రాజ్యం అజయత్'

కర్మణి:- 'పుష్కరేణ నలః రాజ్యం అజీయత'

పై వాక్యములన్నిటిలోను గౌణకర్మ, కర్మణి ప్రయోగమున ప్రథమలో ఉన్నది.

ద్వితీయ

1. గమనార్థక ధాతువులు గల వాక్యములలో, గమ్యస్థానము ద్వితీయావిభక్తిలో నుండును.

ఉదా॥ వనం గచ్ఛతి; గ్రామంగచ్ఛామి

2. అవిచ్ఛిన్నమైన మార్గమును, కాలమును తెలుపు పదములు ద్వితీయలో ఉండును.

ఉదా॥ 'యోజనం జగామ' (విడువకుండ ఒక యోజనము నడచెను).

'మాసం అధీతే' (విడువకుండ ఒకనెల చదువుచున్నాడు).

'మహాంతం కాలం త్వాం అన్విష్యామి'—(విడువకుండ నిన్ను ఎంతోకాలమునుండి వెదకుచున్నాను).

వీటిని ఇంగ్లీషులో "Adverbial accusatives of time and place" అందురు.

'అధి' అనే ఉపసర్గ పూర్వమందు గల 'శీ', 'స్థా', 'ఆస్' అనే ధాతువుల ఆధారార్థకము ద్వితీయలో ఉండును. (సప్తమికి ద్వితీయ).

'విష్ణుః క్షీర సముద్రే శేతే'
'విష్ణుః వైకుంఠే తిష్ఠతి'
'విష్ణుః వైకుంఠే ఆస్తే'

పై మూడు సప్తమ్యంతములు ద్వితీయలోకి మారును.

ఉదా॥ 'విష్ణుః క్షీర సముద్ర మధిశేతే'
'విష్ణుః వైకుంఠ మధితిష్ఠతి'
'విష్ణుః వైకుంఠ మధ్యాస్తే'

4. అట్లే 'ఆ', 'ఉప' అధి పూర్వక 'వస్' ధాతువుయొక్క ఆధారార్థకము ద్వితీయలో ఉండును.

ఉదా॥ 'రామం ఆవసతి మమబుద్ధిః'
'సింహాసనం ఉపవసతి రాజా' —

N.B:—ఉపవాసము చేయు అను అర్థములో ద్వితీయ రాదు.

ఉదా॥ 'శనివాసరే ఉపవసతి'

తృ తీ య

పైన చెప్పిన కర్మార్థకములో కర్తృపదము తృతీయలోకి వచ్చుటయే గాక: —

1. ఈ విభక్తి ముఖ్యముగా కరణార్థములోవచ్చును. (కరణము Instrument ; కావుననే దీనికి Instrumental case అని పేరు.)

ఉదా॥ 'వృక్షం పరశునా ఛినత్తి'
(చెట్టును గొడ్డలితో నరకుచున్నాడు).

'తేన సర్పః దండేన వ్యాపాదితః'

(పాము వానిచే కఱ్ఱతో కొట్టి చంపబడెను)

2. హేత్వర్థములో:-'భక్త్యా భవతి ముక్తిః'

(భక్తివల్ల ముక్తి కలుగును)

3. మూల్యార్థములో:-'రూప్యక సహస్రేణ క్రీతా భూమిః'

(భూమి వేయి రూపాయలకు కొనబడెను)

4. వాహనార్థములో:-'రథేన యాతః'

(రథముమీద వెళ్ళెను)

5. మార్గార్థములో:-'తేన మార్గేణ గతః'

(వాడా దారిని వెళ్ళెను)

6. సహార్థములో:-'రామః సీతయాలక్ష్మణేనచ వనంగతః'

7. అంగవికారార్థ ములో:-'పాదేన ఖంజః' (కుంటికాలివాడు)

'అక్ష్ణా కాణః' (గ్రుడ్డి కంటివాడు)

8. ప్రయోజనార్థములో:-'కిం మేత్వయా' (నీతో నాకేమి?)

'కిం మే తేన అర్థః' (వానితో నాకేమి పని?)

9. ఉపమానార్థములో:-'రామేణ తుల్యో భరతః'

'పృథివ్యా సదృశీ సీతా'

10. శాపార్థము:-'శప్' (ఒట్టు పెట్టుకొనుట).

'సత్యేన శపే' — 'దైవేన శపే' — దేవునిమీద ఒట్టు.

N.B:-తెలుగులో ఈ తృతీయలోనే 'దేవునితోడు' అందుము.

చ తు ర్థి

1) సంప్రదానార్థములో: —

'విప్రాయ గామ్ దదాతి' (విప్రునకు గోవు నిచ్చుచున్నాడు) ఈ వాక్యములో యథార్థముగా విప్రశబ్దము గోశబ్దము కర్మవాచకములే. ఇక్కడ ద్వికర్మక క్రియా ప్రయోగముచేసినచో రెండును ద్వితీయా విభక్తిలో ఉండునవే.(He gave the Brahmin a cow) ఆరెంటిలో విప్రశబ్దము గౌణకర్మ. గోదానము కర్త అభిమతము గనుక, గోశబ్దము ప్రధానకర్మ. సంప్రదానార్థములో అట్టి గౌణకర్మను చతుర్థిలో నుంచుదురు. ఇట్టి వాక్యములలో క్రియ సకర్మకమై యుండును. ఇంగ్లీషు భాషలోకూడ పైన వ్రాసిన ద్వికర్మక వాక్యమును కర్మణిలోనికి మార్చినచో "A cow was given by him to the Brahmin" అని గౌణకర్మ చతుర్థిలోనికి మారును. 'To the Brahmin' Dative case. (చతుర్థీ విభక్తి)

2) ప్రయోజనార్థములో:- 1) యుద్ధాయ ప్రస్థితః' (యుద్ధము కొఱకు బయలుదేరెను)

2) 'ముక్తయే హరిం భజామి' (ముక్తి కొఱకు హరిని భజింతును)

3) ప్రతిజ్ఞార్థములో:- (1) 'దశరథః విశ్వామిత్రాయ ప్రతిశుశ్రావ' (దశరథుడు విశ్వామిత్రునకు వాగ్దానము చేసెను).

(2) 'మయాతుభ్యం ప్రతిజ్ఞాతం' (నీకు నాచేత మాట ఇవ్వబడెను).

4) ఋణార్థములో:-1. ఉత్తమర్ణ శబ్దము(Creditor)చతుర్థిలో నుండును.

'మహ్యం శతం ధారయసి' (నీవు నాకు నూరు బాకీయున్నావు)

5) 'స్పృహ్' ధాతువుయొక్క కర్మపదమున్ను, 'రుచ్' ధాతువు యొక్క కర్తృపదమున్ను చతుర్థిలోనుండును.

1) ధనాయ స్పృహయతి—(ధనమును కోరుచున్నాడు)

(2) యథా తుభ్యం రోచతే తథాకురు—(నీకు ఎట్లు బాగు అని తోచునో అట్లు చేయుము)

6) 'నమః', 'స్వస్తి', 'స్వాహా', 'స్వధా' అనే అవ్యయాలు చతుర్థీవిభక్తితో అన్వయించును.

ఉదా॥ 'రామాయ నమః'
'స్వస్తి ప్రజాభ్యః'
'ఇంద్రాయ స్వాహా'
'పితృభ్యః స్వధా'

7) 'క్రోధ', 'అసూయ', 'ఈర్ష్య', 'ద్రోహ' అర్థములుగల ధాతువుల కర్మపదములు చతుర్థిలో ఉండును.

ఉదా॥ 1) రామో రాక్షస గణాయ క్రుధ్యతి లేక కుప్యతి.
2) దుర్జనః సజ్జనాయ అసూయతి లేక ద్రుహ్యతి.

క్రుధ్, ద్రుహ్, ఉపసర్గ పూర్వకము లైనచో ద్వితీయయే వచ్చును.

ఉదా॥ రామో రాక్షస గణం సంక్రుధ్యతి.
దుర్జనః సజ్జనం అభిద్రుహ్యతి.

పంచమి

ఇది ప్రధానముగా అపాదాన విభక్తి (Separation) మరి తెలుగులో వలన. కంటె. పట్టి, నుండి అను విభక్తులు ఏయే అర్థములలో వచ్చునో ఆఅర్థములలోనే ఇయ్యేదనుండును. (అపాదానము = విడివడుట

1. అపాదానము:– వృక్షాత్ ఫలం పతతి– (చెట్టునుండి పండు పడును).

అస్మాత్ గ్రామాత్ గంతు మిచ్ఛామి – (ఈ గ్రామమునుండి వెళ్ళిపో దలచినాను)

విష్ణు పాదాత్ గంగా ప్రభవతి– (గంగ విష్ణుని పాదము నుండి పుట్టును)

2. అతిశయార్థము:–గోవిందాత్ కృష్ణో విద్వత్తరః–(గోవిందుని కంటె కృష్ణుడు ఎక్కువ తెలిసినవాడు)

3. హేత్వర్థము:–జ్ఞానాత్ శాంతిః– (జ్ఞానమువలన శాంతి).

త్వ త్ప్రసాదాత్ జీవామి – (నీ అనుగ్రహమువల్ల బ్రతుకు చున్నాను)

4. పౌర్వాపర్యార్థము:– భారత యుద్ధాత్ పూర్వం శ్రీకృష్ణజనన మభవత్.

భారత యుద్ధాత్ పరం పరీక్షి జ్జనన మభవత్.

5. భయ, ఉద్వేగ, జుగుప్స, త్రాస, ప్రమాద, త్రాణ– ఈ భావములకు హేతుభూతములైన శబ్దాలకు పంచమి వచ్చును.

ఉదా॥ 1) సర్పాత్ బిభేతి

2) పాపాత్ జుగుప్సతే

3) న్యాయాత్ ప్రమాద్యతి

4) భయాత్ త్రాయస్వ మామ్

5) శత్రు బలాత్ ఉద్విజతే

షష్ఠి

ఇది ముఖ్యముగా (1) సంబంధార్థము — క్రియతో ఎన్నడును అన్వయింపదు.

రాజ్ఞః పురుషః — రాజుగారి పురుషుడు

తస్య పుస్తకమ్ — వాని పుస్తకము

2) నిర్ధారణార్థము:—నృపాణాం శ్రేష్ఠో రామః

3) తృ, అక. ప్రత్యయాంత కర్త్రర్థక శబ్దముల కర్మవాచక పదము షష్ఠిలో ఉండును.

గ్రంథస్యకర్తా—(గ్రంథముయొక్క కర్త)

ప్రజానాం పాలకః—(ప్రజల యేలిక).

ఈ కర్తృపదములో సకర్మకత్వము ఉన్నను, కర్మవాచకము షష్ఠిలోనే ఉండవలెను.

4) 'ఈశ్' ధాతువుకు కర్మపదము షష్ఠిలో ఉండును.

ఉదా॥ రాజా ప్రజానాం ఈష్టే (రాజు ప్రజలకు ప్రభువు)

5) హేతుశబ్దము షష్ఠిలో ఉండును.

తస్య హేతోర్గచ్ఛామి-(ఆ హేతువువల్ల వెళ్లుచున్నాను)

6) స్మరణార్థ ధాతువునకు కర్మపదము షష్ఠిలో ఉండును.

ఉదా॥ రామ చరణాంభోజయోః స్మరామి-(రామచంద్రుని పాద పద్మములను స్మరించుచున్నాను)

సప్తమి

ప్రధానముగా అధికరణార్థము.

1. గృహే వసతి — (ఇంట ఉంటున్నాడు.)
2. ఉద్యోగే వర్తతే — (ఉద్యోగమున ఉన్నాడు)

ఉప విభక్తులు లేక ఉపపద విభక్తులు

(Secondary Cases)

కారక విభక్తులు, తమంతతాము ఇవ్వలేని కారకేతర అర్థములను కొన్ని అవ్యయముల సహాయముతో ఇచ్చుచుండును. ఆ అవ్యయయోగమువలన ప్రథమేతర విభక్తులకు కారకవిభక్తుల అర్థముకంటె భిన్నమైన అర్థమువచ్చును. దీనినే భంగ్యంతరమున చెప్పవలెనన్నచో ఆ అవ్యయములు తమ సహాయమును అపేక్షించెడి శబ్దమును ఉద్దిష్టార్థమును ఇచ్చుటకు కారక విభక్తులకంటె భిన్నమైన విభక్తులలోనికి మార్చుచుండును.

1. 1) 'వినా', 'అంతరేణ', 'అంతరా' (మినహా) (exept, without) అంతరా–మధ్య (in between) సమయా, నికషా (సామీప్యము) ధిక్ (ఛీ)– ఈ అవ్యయముల యోగమున శబ్దములకు ద్వితీయా విభక్తి వచ్చును.

ఉదా॥ 1. రామం అంతరేణ ముక్తిర్నజాయతే

2. రామం అంతరా ముక్తిర్నజాయతే

3. ఈశ్వరం మాం అంతరా సంసారోఽస్తి

4. రామం వినా వీరో నాస్తి

5. ధిక్, ధిక్ రావణమ్ — ఛీ ఛీ రావణుడు

6. కాననం సమయా రామః— రాముడు అడవి సమీపమున నున్నాడు.

7. భరతో నికషా పురమ్–(భరతుడు పురసమీపమున నున్నాడు.

2. 'వినా', 'అలం'-వీటి యోగమున తృతీయ వచ్చును.

ఉదా॥ 1. లక్ష్మణేన వినా రామోన- (లక్ష్మణుడు లేకుండ రాముడు లేడు.

2. అలం తవ దంభేన—నీ బడాయి చాలును. (అధిక్షేపము)

3. భోజనేన అలమ్ — భోజనము చాలును (పర్యాప్తి తృప్తి.)

3. 'ఋతే', 'వినా' - పంచమీ విభక్తి.

ఉదా॥ 1. అనౌచిత్యాత్ ఋతే నాన్యత్ రసభంగస్య కారణమ్— అనౌచిత్యము తప్ప వేరు రసభంగకారణము లేదు.

2. రామాత్ వినా వీరోనాస్తి—రాముడుతప్ప వీరుడులేడు. మొదలైనవి.

భావలక్షణ

(Absolute Construction)

ఒక వాక్యములోని వివిధ పదములు, అందలి కర్తృ, కర్మ, క్రియా పదములలో ఏదో ఒకదానితో అన్వయిస్తూ ఉండవలెను. అట్టి అన్వయము లేకపోతే ఆ వాక్యయోజన తప్పు. అట్లే ఒక మహావాక్యము (Complex Sentence) లోని ప్రధాన వాక్యగత (Principal Sentence) కర్తృ, కర్మ, క్రియలతో అవయవవాక్యములు (Clauses) అన్వయిస్తూ ఉండవలె. కావున ఇంకొకదానితో అన్వయములేని పదము గాని, వాక్యముగాని స్వతంత్రముగా ఉండరాదు. ఇది సాధారణధర్మము. కాని శాస్త్రసమ్మతముమీద స్వతంత్రముగా ఉండగల వాక్యమేదైనా ఉంటే ఆ వాక్యమునకు ప్రధానవాక్యముతో అన్వయము కదురదుగనుక ఆకాంక్ష చెప్పునపుడు దానిని స్వతంత్రము అని అందురు. అనగా దాని ఆకాంక్ష ఇతర శబ్ద నిరపేక్షము(Absolute) అని అర్థము. మరి అట్టి స్వతంత్ర వాక్యము సమాపకక్రియతో ఉండక అసమాపకక్రియ కలిగియుండును. అదైనా యదార్థమైన క్రియకాదు. క్రియాజన్యవిశేషణము (Participle) ఆ విశేషణము, వర్తమాన కాలికము కావచ్చు, భూతకాలికము కావచ్చును. అది సాధారణముగా సప్తమీ విభక్తిలో నుండును. అప్పు డప్పుడు షష్ఠిలోకూడ ఉండుట కద్దు. ఈ విశేషమునకు సంబంధించిన విశేష్యముకూడ దానితోపాటు ఆ విభక్తిలోనే యుండును. ఈరెంటితో ఒక అసమాపక వాక్యము తయారగును. ఆ వాక్యము వేరొక సమాపక క్రియా వ్యాపారమును సూచించును. న్యాయముగా వాక్యములో సమాపక క్రియ ఏ కర్తృపదముతో అన్వయించునో, అసమాపక క్రియకూడ ఆ కర్తృపదముతోనే అన్వయిస్తూ ఉండవలెను. 'అహం ఆపణం గత్వా త్వం ఫలాని క్రీతవాన్' (నేను బజారువెళ్ళి నీవు పండ్లు కొంటివి) అన

రాదు. కాని భావలక్షణలో అసమాపక క్రియావిశేషణములతో తయారైన వాక్యమునకు (Phrase) ప్రధానవాక్యమునకు ఆకాంక్షలో పొత్తు లేకపోయినను, అర్థములో పొత్తు ఉండును.

'రామే వనం గతే దశరథః ప్రాణాన్ తత్యాజ' (రాముడు అడవికి వెళ్ళగా దశరథుడు ప్రాణములను త్యజించెను).

ఇక్కడ 'రామే' అను విశేష్యమున్నూ, గతే అనే విశేషణమున్నూ సప్తమీ విభక్తిలోనుండబట్టి దీనికి 'సతి సప్తమి' అని పేరు కొన్ని వాక్యములలో 'సతి' చేర్చబడును. కొన్నిట్లో అది లేకపోయినను ఆ అర్థమే ఉండును. ఈ 'సతి', 'అస్' ధాతువుయొక్క వర్తమాన క్రియాజన్య విశేషణమైన 'సత్' అనే శబ్దమునకు సప్తమీ ఏకవచనము. ఇది లేకపోయినను అర్థమునకేమీ భంగము రాదు. ఈ వాక్యమునకు 'రాముడు అడవికి వెళ్ళినవాడగు చుండగా' అని సరియైన అనువాదము. ఇది వర్తమానకాలములోకూడ ఉండవచ్చును. 'రామే గచ్ఛతి సతి'అని.

ఇట్టిది, ఏకవచనములోనే గాక, ద్వివచన బహువచనములలో కూడ ఉండవచ్చును.

'సీతా రామయోః వనం గచ్ఛతోః సతోః దశరథః ప్రాణాన్ తత్యాజ'.

'సీతా రామ లక్ష్మణేషు వనం గతేషు సత్సు దశరథః ప్రాణాన్ తత్యాజ'.

'సూర్యే ఉదితే సతి క్వ అంధకారః'?

ఈ భావలక్షణలో షష్ఠీ విభక్తి నుపయోగించునపుడు దానిని 'అనాదరషష్ఠి' అందురు. ఆ వాక్యములోని కర్త ఆ కార్యము చేయునపుడు ఇతరులను లెక్కచేయకపోవుట (అనాదరించుట)సూచితమగును.

'బ్రాహ్మణానాం పశ్యతాం కార్తవీర్యో జమదగ్నిం జఘాన (బ్రాహ్మణులందరూ చూచుచుండగా కార్తవీర్యుడు జమదగ్నిని చంపెను).

'మమ పశ్యతః సః ధనం అపాహరత్' (నేను చూచుచుండగా వాడు ధనము అపహరించెను).

పై రెండు వాక్యములలో విశేషణ విశేష్యములు రెండూ షష్ఠిలో కలవు.

'పశ్యతో హరః' (చూచుచుండగా దొంగిలించువాడు) అను సమాసము ఈ అర్థము కలదియే.

అనుబంధము

కొన్ని ముఖ్య ధాతువుల పట్టిక

ప్రథమ వికరణము

ధాతువు	అర్థము	పది	ఉదా॥ లట్, ప్ర.పు.ఏ.
అట్	> తిరుగుట	పరస్మై	అటతి
అర్హ్	> తగియుండుట	,,	అర్హతి
అవ్	> రక్షించుట	,,	అవతి
ఈక్ష్	> చూచుట	ఆత్మనే	ఈక్షతే
ఈహ్	> కోరుట	,,	ఈహతే
ఉజ్ఝ్	> త్రోసివేయుట	పరస్మై	ఉజ్ఝతి
కంప్	> వణకుట	ఆత్మనే	కంపతే
ప్ర + కాశ్	> ప్రకాశించుట	,,	ప్రకాశతే
వి + కస్	> వికసించుట	పరస్మై	వికసతి
కృష్	> కృషిచేయుట	ఉభయ	కర్షతి-కర్షతే
క్రమ్ } క్రామ్ }	> అడుగుపెట్టుట, లాగుట	పరస్మై	క్రామతి
క్రీడ్	> ఆడుట	,,	క్రీడతి
ఆ + క్రుశ్	> మొరపెట్టుట	,,	ఆక్రోశతి
క్షమ్	> క్షమించుట	ఆత్మనే	క్షమతే
క్షి (క్షై)	> వ్యయమగుట	పరస్మై	క్షయతి
ఖన్	> త్రవ్వుట	ఉభయ	ఖనతి-ఖనతే
గమ్ (గచ్ఛ్)	> వెళ్ళుట	పరస్మై	గచ్ఛతి
ఆ + గమ్	> వచ్చుట	,,	ఆగచ్ఛతి

ధాతువు	అర్థము	పది	ఉదా॥ లట్.ప్ర.పు.ఏ
గల్ >	జారుట	..	గలతి
గల్భ్ >	వదరుట	ఆత్మనే	గల్భతే
గాహ్ >	స్నానమాడుట	..	గాహతే
గై >	పాడుట	పరస్మై	గాయతి
ఘ్రా (జిఘ్ర్) >	మూర్కొనుట	..	జిఘ్రతి
చర్ >	పోవుట	..	చరతి
చల్ >	చలించుట	—	చలతి
జప్ >	జపించుట	..	జపతి
జల్ప్ >	వదరుట	..	జల్పతి
జి (జయ్) >	గెల్చుట	..	జయతి
జీవ్ >	జీవించుట	..	జీవతి
వి + జృంభ్ >	విజృంభించుట	..	విజృంభతి
డీ >	ఎగురుట	ఆత్మనే	డయతే
తప్ >	వెలుగుట	పరస్మై	తపతి
తక్ష్ >	చెక్కుట	..	తక్షతి
తర్జ్ >	బెదిరించుట	..	తర్జతి
తౄ >	దాటుట	..	తరతి
త్యజ్ >	వదలిపెట్టుట	..	త్యజతి
త్రస్ >	భయపడుట	..	త్రసతి
త్వర్ >	వేగిరించుట	ఆత్మనే	త్వరతే
దంశ్ (దశ్) >	కరచుట	పరస్మై	దశతి
దహ్ >	కాల్చుట	..	దహతి
దా (యచ్ఛ్) >	ఇచ్చుట	..	యచ్ఛతి

ధాతువు. అర్థము	పది	ఉదా॥ లట్.ప్ర.పు.ఏ.
దృశ్ (పశ్య్) > చూచుట	,,	పశ్యతి
ద్యుత్ > వెలుగుట	ఆత్మనే	ద్యోతతే
ద్రు > ద్రవించుట	పరస్మై	ద్రవతి
వి + ద్రు > పరుగెత్తుట	,,	విద్రవతి
ధావ్ > పరుగెత్తుట	,,	ధావతి
ధృ > పట్టుకొనుట	ఉభయ	ధరతి-ధరతే
ధే > పీల్చుట	పరస్మై	ధయతి
ధ్యై > ధ్యానించుట	,,	ధ్యాయతి
ధ్వంస్ > నశించుట	ఆత్మనే	ధ్వంసతే
అభి + నన్ద్ > అభినందించుట	పరస్మై	అభినందతి
నమ్ > నమస్కరించుట	,,	నమతి
నింద్ > నిందించుట	,,	నిందతి
నీ > నడపుట	పరస్మై	నయతి
పచ్ > వండుట	,,	పచతి
పఠ్ > చదువుట	పరస్మై	పఠతి
పణ్ > పందెమొడ్డుట	,,	పణతి
పత్ > పడుట	,,	పతతి
పా (పిబ్) > త్రాగుట	,,	పిబతి
ఫల్ > ఫలించుట	,,	ఫలతి
బుధ్ > తెలుసుకొనుట	ఉభయ	బోధతి-బోధతే
భజ్ > భజించుట	,,	భజతి-భజతే
భాష్ > మాట్లాడుట	ఆత్మనే	భాషతే
భూ > ఉండుట	పరస్మై	భవతి
పరి + భూ > అవమానించుట	,,	పరిభవతి

ధాతువు	అర్థము	పది	ఉ॥ లట్. ప్ర.పు.ఏ.
భృ >	నింపుట	ఉభయ	భరతి-భరతే
భ్రమ్ >	తిరుగుట	పరస్మై	భ్రమతి
ముద్ >	సంతోషించుట	ఆత్మనే	మోదతే
మూర్ఛ్ >	మూర్ఛపోవుట	పరస్మై	మూర్ఛతి
యజ్ >	పూజించుట	ఉభయ	యజతి-యజతే
యత్ >	పూనుకొనుట	ఆత్మనే	యతతే
యాచ్ >	వేడుట	ఉభయ	యాచతి-యాచతే
రక్ష్ >	కాపాడుట	పరస్మై	రక్షతి
ఆ + రభ్ >	మొదలుపెట్టుట	ఆత్మనే	ఆరభతే
రమ్ >	క్రీడించుట	,,	రమతే
రాజ్ >	ప్రకాశించుట	ఉభయ	రాజతి-రాజతే
రుచ్ >	రుచించుట	ఆత్మనే	రోచతే
రుహ్ >	మొలచుట	పరస్మై	రోహతి
[illegible] + రుహ్ >	ఎక్కుట	,,	ఆరోహతి
అవ + రుహ్ >	దిగుట	,,	అవరోహతి
లంఘ్ >	దాటుట	ఆత్మనే	లంఘతే
లభ్ >	పొందుట	,,	లభతే
లంబ్ >	వ్రేలాడుట	,,	లంబతే
అవ + లంబ్ >	అవలంబించుట	,,	అవలంబతే
లప్ >	మాటలాడుట	పరస్మై	లపతి
ప్ర + లప్ >	వదరుట	,,	ప్రలపతి
వి + లప్ >	ఏడ్చుట	,,	విలపతి
వద్ >	పలుకుట	,,	వదతి
లుఠ్ >	దొర్లుట	ఆత్మనే	లుఠతే

ధాతువు	అర్థము	పది	ఉ॥ లట్.ప్ర.పు.ఏ.
వంద్ >	నమస్కరించుట	,,	వందతే
వస్ >	నివసించుట	పరస్మై	వసతి
వహ్ >	మోయుట	ఉభయ	వహతి-వహతే
వాంఛ్ >	కోరుట	పరస్మై	వాంఛతి
వృత్ >	ఉండుట	ఆత్మనే	వర్తతే
వృధ్ >	పెరుగుట	,,	వర్ధతే
వేప్ >	వణకుట	,,	వేపతే
వ్రజ్ >	వెళ్ళుట	పరస్మై	వ్రజతి
శంస్ >	చెప్పుట	,,	శంసతి
ఆ + శంస్ >	ఆశపడుట	ఆత్మనే	ఆశంసతే
శిక్ష్ >	నేర్చుట	,,	శిక్షతే
శుచ్ >	ఏడ్చుట	పరస్మై	శోచతి
శుభ్ >	శోభిల్లుట	ఆత్మనే	శోభతే
ఆ + శ్రి >	ఆశ్రయించుట	ఉభయ	ఆశ్రయతి - ఆశ్రయతే
శ్లాఘ్ >	పొగడుట	ఆత్మనే	శ్లాఘతే
షద్ (సీద్) >	క్షీణించుట	పరస్మై	సీదతి
షహ్ >	తాళుట	ఆత్మనే	సహతే
సృ >	కదలుట	పరస్మై	సరతి
సేవ్ >	కొలుచుట	ఆత్మనే	సేవతే
స్థా (తిష్ఠ్) >	నిలచియుండుట	పరస్మై	తిష్ఠతి
స్పంద్ >	కంపించుట	ఆత్మనే	స్పందతే
స్పర్ధ్ >	ఎదురొడ్డుట	,,	స్పర్ధతే
స్మి >	నవ్వుట	,,	స్మయతే

ధాతువు.	అర్థము	పది	ఉదా॥ లట్.ప్ర.పు.ఏ.
స్మృ >	స్మరించుట	పరస్మై	స్మరతి
స్రంస్ >	జారుట	ఆత్మనే	స్రంసతే
స్వాద్ >	ఆస్వాదించుట	,,	స్వాదతే
హస్ >	నవ్వుట	పరస్మై	హసతి
హృ >	ఎత్తుకొనిపోవుట	ఉభయ	హరతి-హరతే

ద్వితీయ వికరణము

ప్ర + అన్ > బ్రతికియుండుట	పగస్మై	ప్రాణితి
అస్ > ఉండుట	,,	అస్తి
ఆస్ > కూర్చుండుట	ఆత్మనే	ఆస్తే
ఉప + ఆస్ > ఉపాసించుట	,,	ఉపాస్తే
ఇ > పోవుట	పరస్మై	ఏతి
అధి + ఇ > చదువుట	ఆత్మనే	అధీతే
అవ + ఇ > తెలిసికొనుట	పరస్మై	అవైతి
ఉద్ + ఇ > ఉదయించుట	,,	ఉదేతి
చకాస్ > ప్రకాశించుట	,,	చకాస్తి
చక్ష్ > మాట్లాడుట	ఆత్మనే	చష్టే
జక్ష్ > తినుట	పరస్మై	జక్షితి
జాగృ > మేలుకువగానుండుట	,,	జాగర్తి
దుహ్ > పాలుపిదుకుట	ఉభయ	దోగ్ధి—దుగ్ధే
ద్విష్ > ద్వేషించుట	,,	ద్వేష్టి—ద్విష్టే
ను > పొగడుట	పరస్మై	నౌతి
పా > రక్షించుట	,,	పాతి

బ్రూ>చెప్పుట	ఉభయ	బ్రవీతి-బ్రూతే
భా>కనపడుట, ప్రకాశించుట	పరస్మై	భాతి
యా>పోవుట	,,	యాతి
ఆ + యా>వచ్చుట	,,	ఆయాతి
రు>అరచుట	,,	రౌతి
రుద్>ఏడ్చుట	,,	రోదితి
లిహ్>నాకుట	,,	లేఢి
వా>వీచుట	,,	వాతి
విద్>తెలిసికొనుట	,,	వేత్తి
శాస్>శాసించుట	,,	శాస్తి
శీ>పరుండుట	ఆత్మనే	శేతే
శ్వస్>ఊపిరిపీల్చుట	పరస్మై	శ్వసితి
వి + శ్వస్>నమ్ముట	,,	విశ్వసితి
సూ>ప్రసవించుట	ఆత్మనే	సూతే
స్తు>పొగడుట	పరస్మై	స్తౌతి
స్నా>స్నానముచేయుట	,,	స్నాతి
స్వప్>నిద్రించుట	,,	స్వపితి
హన్>చంపుట	,,	హంతి

తృతీయ వికరణము

ఆ + దా>తీసుకొనుట	ఉభయ	ఆదదాతి—ఆదత్తే
ధా>పెట్టుట, పట్టుకొనుట	,,	దధాతి—ధత్తే
అపి + ధా>దాయుట	,,	అపిదధాతి అపిధత్తే
సమ్ + ధా>సంధానముచేయుట	,,	సందధాతి-సంధత్తే

భీ>భయపడుట	పరస్మై	బిభేతి
భృ>భరించుట	ఉభయ	బిభర్తి–బిభృతే
మా>కొలుచుట	ఆత్మనే	మిమీతే
విజ్>విడదీయుట	ఉభయ	వివేక్తి–వేవిక్తే
విష్>చుట్టుముట్టుట	..	వివేష్టి-వేవిష్టే
హా>వదలిపెట్టుట	పరస్మై	జహాతి
హా>పోవుట	ఆత్మనే	జిహీతే
హు>వేల్చుట	పరస్మై	జుహోతి
హ్రీ>సిగ్గుపడుట	..	జిహ్రేతి

చతుర్థ వికరణము

అస్>విసరివేయుట	పరస్మై	అస్యతి
అను + ఇష్>వెదకుట	..	అన్విష్యతి
కుప్>కోపించుట	..	కుప్యతి
క్రుధ్>కోపించుట	..	క్రుధ్యతి
క్షుభ్>ఆందోళనచెందుట	..	క్షుభ్యతి
జన్ (జా)>ఫలించుట, పుట్టుట	ఆత్మనే	జాయతే
జౄ (జీర్)>అరిగిపోవుట	..	జీర్యతే
తప్>తపనచెందుట	..	తప్యతే
తుష్>సంతోషించుట	పరస్మై	తుష్యతి
తమ్ (తామ్)>వ్యథపడుట	..	తామ్యతి
తృప్>తనివిచెందుట	..	తృప్యతి
తృష్>దప్పిగొనుట	..	తృష్యతి
నశ్>నశించుట	..	నశ్యతి

నృత్ > నర్తించుట	,,	నృత్యతి
దృప్ > గర్వించుట	,,	దృప్యతి
పుష్ > పోషించుట	,,	పుష్యతి
భ్రమ్ (భ్రామ్) > తిరుగుట	,,	భ్రామ్యతి
మద్ (మాద్) > పిచ్చియెత్తుట	,,	మాద్యతి
మన్ > తలచుట	ఆత్మనే	మన్యతే
ముహ్ > తెలివిలేకుండుట	పరస్మై	ముహ్యతి
యుధ్ > పోరాడుట	ఆత్మనే	యుధ్యతే
లుట్ > పొరలాడుట	పరస్మై	లుట్యతి
లుభ్ > లోభించుట	,,	లుభ్యతి
విద్ > ఉండుట	ఆత్మనే	విద్యతే
శుష్ > ఎండిపోవుట	పరస్మై	శుష్యతి
శ్రమ్ (శ్రామ్) > అలయుట	,,	శ్రామ్యతి
ఆ + శ్లిష్ > కౌగలించుకొనుట	,,	ఆశ్లిష్యతి
స్నిహ్ > అనురాగిల్లుట	,,	స్నిహ్యతి

పంచమ వికరణము:

అశ్ > పొందుట, అనుభవించుట	ఆత్మనే	అశ్నుతే
కృ > చంపుట	ఉభయ	కృణోతి—కృణుతే
చి > ఏరుట, ప్రోగుచేయుట	,,	చినోతి-చినుతే
వి + చి > వెదకుట	,,	విచినోతి-విచినుతే
సమ్ + చి > దాచిఉంచుట	,,	సంచినోతి-సంచినుతే
ధూ > ఊపుట, కదల్చుట	,,	ధునోతి-ధునుతే

ధాతువు అర్థము	పది	ఉదా॥ లట్.ప్ర.పు ఏ
వృ>వరించుట	ఉభయ	వృణోతి-వృణుతే
సమ్ + వృ>మూయుట	,,	సంవృణోతి-సంవృణుతే
వి + వృ> తెరచుట, వ్యక్తీకరించుట	,,	వివృణోతి – వివృణుతే
శక్>సమర్థతకలిగియుండుట	పరస్మై	శక్నోతి
శ్రు>వినుట	,,	శృణోతి
సాధ్>సాధించుట	,,	సాధ్నోతి
సు>రసముపిండుట	ఉభయ	సునోతి–సునుతే
స్తంభ్>బిగిసిపోవుట	పరస్మై	స్తభ్నోతి
స్తృ>వ్యాపించుట	,,	స్తృణోతి

షష్ఠ వికరణము

ఇష్ (ఇచ్ఛ్)>కోరుట	పరస్మై	ఇచ్ఛతి
ఉంఛ్>ఏరుకొనుట	,,	ఉంఛతి
కృత్ (కృంత్)>నరకుట	,,	కృంతతి
కృష్>కృషిచేయుట	ఉభయ	కృషతి-కృషతే
క్షిప్>విసరుట	పరస్మై	క్షిపతి
తుద్>నొప్పించుట	,,	తుదతి
త్రుట్>త్రెంచుట	,,	త్రుటతి
దిశ్>చూపుట	ఉభయ	దిశతి-దిశతే
ప్రచ్ఛ్(పృచ్ఛ్)>ప్రశ్నించుట	పరస్మై	పృచ్ఛతి
భిక్ష్>బిచ్చమెత్తుకొనుట	ఆత్మనే	భిక్షతే
ముచ్ (ముంచ్)>వదలిపెట్టుట	ఉభయ	ముంచతి-ముంచతే

మృ (మ్రియ్)>చచ్చుట	ఆత్మనే	మ్రియతే
వి + మృశ్>పరీక్షించుట	పరస్మై	విమృశతి
లజ్జ్>సిగ్గుపడుట	ఆత్మనే	లజ్జతే
లిప్ (లింప్)>పూయుట	ఉభయ	లింపతి-లింపతే
లుభ్>లోభించుట	పరస్మై	లుభతి
విద్>పొందుట	ఉభయ	విందతి—విందతే
విశ్>చొచ్చుట	పరస్మై	విశతి
సిచ్ (సించ్)>చిలుకరించుట	ఉభయ	సించతి—సించతే
సృజ్>సృష్టించుట	పరస్మై	సృజతి
స్పృశ్>తాకుట	,,	స్పృశతి
స్ఫుర్>స్ఫురించుట, అదరుట	,,	స్ఫురతి

సప్తమ వికరణము

అంజ్>(నూనె)అంటుట	పరస్మై	అనక్తి
ఇంధ్>వెలిగించుట	ఆత్మనే	ఇంధే
క్షుద్>పొడిచేయుట	ఉభయ	క్షుణత్తి—క్షుంతే
ఛిద్>నరకుట	పరస్మై	ఛినత్తి
భంజ్>పగులగొట్టుట	,,	భనక్తి
భిద్>పగులగొట్టుట	ఉభయ	భినత్తి-భింతే
భుజ్>తినుట	,,	భునక్తి-భుంక్తే
యుజ్>అనుభవించుట, కలియుట	,,	యునక్తి—యుంక్తే
ని + యుజ్>నియోగించుట	ఆత్మనే	నియుంక్తే
రుధ్>అడ్డగించుట	ఉభయ	రుణద్ధి—రుంధే
శిష్>వేరుచేయుట	పరస్మై	శినష్టి
వి + శిష్>ప్రత్యేకించుట	,,	విశినష్టి
హింస్>చంపుట	,,	హినస్తి

అష్టమ వికరణము

కృ	చేయుట	ఉభయ	కరోతి-కురుతే
అంగీ + కృ	ఒప్పుకొనుట	..	అంగీకరోతి అంగీకురుతే
అధి + కృ	గురిచేయుట	..	అధికరోతి అదికురుతే
అప + కృ > తీసివేయుట, అపకారముచేయుట		..	అపకరోతి అపకురుతే
అలం + కృ	అలంకరించుట	..	అలంకరోతి అలంకురుతే
ఆవిస్ + కృ	బయలుపరచుట	..	ఆవిష్కరోతి ఆవిష్కురుతే
ఉప + కృ	మేలుచేయుట	..	ఉపకరోతి ఉపకురుతే
ప్రతి + కృ	ప్రతిక్రియ చేయుట	..	ప్రతికరోతి ప్రతికురుతే
క్షణ్ (క్షిణ్)	గాయపరచుట	పరస్మై	క్షిణోతి
తన్	పరచుట	ఉభయ	తనోతి-తనుతే
మన్	తలంచుట	ఆత్మనే	మనుతే
వన్	యాచించుట	ఉభయ	వనోతి-వనుతే

నవమ వికరణమ

అశ్ >	తినుట	పరస్మై	అశ్నాతి
కౄ >	చంపుట-నాశనము చేయుట	ఉభయ	కృణాతి కృణీతే

క్రీ > కొనుట	..	క్రీణాతి క్రీణీతే
వి + క్రీ > అమ్ముట	..	విక్రీణాతి విక్రీణీతే
క్లిశ్ > బాధపెట్టుట	పరస్మై	క్లిశ్నాతి
క్షుభ్ > ఆందోళన చేయుట	..	క్షుభ్నాతి
గ్రంథ్ > కూర్చుట	..	గ్రథ్నాతి
గ్రహ్ > తీసికొనుట	ఉభయ	గృహ్ణాతి గృహ్ణీతే
అను + గ్రహ్ > అనుగ్రహించుట	పరస్మై	అనుగృహ్ణాతి
ధూ > కదల్చుట	ఉభయ	ధునాతి-ధునీతే
పౄ > నింపుట	పరస్మై	పృణాతి
ప్రీ > సంతోషపెట్టుట	ఉభయ	ప్రీణాతి
ప్రేమించుట	..	ప్రీణీతే
బంధ్ > కట్టుట	పరస్మై	బధ్నాతి
మంథ్ > చిలుకుట	..	మథ్నాతి
ముష్ > దొంగిలించుట	..	ముష్ణాతి
మృద్ > పాడుచేయుట	..	మృద్నాతి
వీ > కరగిపోవుట	..	వినాతి
లూ > కోయుట	..	లునాతి
వృ >వరించుట	ఉభయ	వృణాతి వృణీతే
స్తంభ్ >ఆపుట	..	స్తభ్నాతి స్తభ్నీతే

స్తృ > మూయుట	"	{ స్తృణాతి స్తృణీతే
ఆ + స్తృ > వ్యాపించుట	"	{ ఆస్తృణాతి ఆస్తృణీతే

దశమ వికరణము

అర్ఘ్ > వేడుకొనుట	ఆత్మనే	అర్ఘయతే
కథ్ > చెప్పుట	పరస్మై	కథయతి
కమ్ > కామించుట	ఆత్మనే	కామయ
క్షళ్ (క్షళ్) > కడుగుట	"	క్షళయతే
కృత్ (కీర్త్) > స్తుతించుట	పరస్మై	కీర్తయతి
గణ్ > లెక్కించుట	"	గణయతి
ఘుష్ > చాటుట	"	ఘోషయతి
చింత్ > ఆలోచించుట	"	చింతయతి
చుర్ > దొంగిలించుట	"	చోరయతి
తడ్ > కొట్టుట	"	తాడయతి
తంత్ర > ఆలోచించుట, పన్నాగమువన్నుట	"	తంత్రయతి
తర్జ్ > బెదరించుట	ఆత్మనే	తర్జయతే
తుల్ > తూచుట	పరస్మై	తోలయతి
దండ్ > దండించుట	"	దండయతి
ధృ > పట్టుకొనుట, ఋణపడిఉండుట	"	ధారయతి
నాట్ > నటించుట	"	నాటయతి
పార్ > తుదముట్టుట	"	పారయతి
పాల్ > ఏలుట	"	పాలయతి

పీడ్ >పీడించుట	..	పీడయతి
పూజ్ >పూజిచుట	..	పూజయతి
పూర్ >నింపుట	..	పూరయతి
ప్రీ (ప్రీణ్) >సంతోషపెట్టుట	..	ప్రీణయతి
భక్ష్ >తినుట	..	భక్షయతి
భూష్ >అలంకరించుట	..	భూషయతి
మంత్ర్ >ఆలోచన చేయుట	ఆత్మనే	మంత్రయతే
ని + మంత్ర్ >భోజనమునకు ఆహ్వానించుట	పరస్మై	నిమంత్రయతి
మార్గ్ >వెదకుట	..	మార్గయతి
మృగ్ >వెదకుట	ఆత్మనే	మృగయతే
రచ్ >కూర్చుట-రచించుట	పరస్మై	రచయతి
వర్ణ్ >వర్ణించుట	..	వర యతి
సాంత్వ్ >అనునయించుట	..	సాంత్వయతి
సూద్ >నశింపజేయుట	..	సూదయతి
స్పృహ్ >కోరుట	..	స్పృహయతి
హ్లాద్ >ఉప్పొంగుట	..	హ్లాదయతి

సవరణలు

పేజీ.	పంక్తి.	ఉన్నది.	సవరణ.
9	5	వరములకు	వర్ణములకు
10	20	వ్గముల	వర్గముల
10	20	వర్గములకు	వర్ణములకు
11	20	ఓష్యములుగా	ఓష్ఠ్యములుగా
13	4	ఉక	ఉక్త
13	14	విద	విద్ధ
14	1	అంతసములలో	అంతస్థములలో
20	18	ఉత్వత్తిస్థానమైనను	ఉత్పత్తిస్థానమైనను
26	16	ఉపసరను	ఉపసర్గను
34	18	గోఽఅగ్రమ్	గోఽగ్రమ్
39	13	అప్ + లంగః	అప్ + లింగః
39	15	పర నాదాక్షరములు	పరమైననాదాక్షరములు
39	20	ట్లే	ఇట్లే
43	24	శవరము	శవర్ణము
46	4	(వర్గశతురాక్షరము)	(వర్గచతుర్థాక్షరము)
55	1	హరిః + చ్ఛృతి	హరిః + ఇచ్ఛృతి
57	4	విసర	విసర్గ
65	17	ద్విడ్ (శత్రువు)	ద్విట్ (శత్రువు)
67	1	నూరణా కములు	పూరణార్థకములు
72	19	ష్>	ష్>ట్
73	20	కాని	కాన
76	5	రాజనౌ	రాజానౌ
79	8	సానము	స్థానము

79	10	వాక్షు	వాక్షు
79	20	వాక్షు	వాక్షు
80	13	భిషక్షు	భిషక్షు
82	12	(పడమటి వెనుకటి)	(పడమటి. వెనుకటి)
86	7	కర్త్రర్థక	కర్త్ర్యర్థక
86	8	పరిమాణార్థములు	పరిమాణార్థకములు
93	2	(1) హే ..	(1) హేధీమన్తౌ
		(2) హే ..	(2) హేధీమన్తః
93	15	మఘవనమ్	మఘవన్తమ్
93	22	మతుబర	మతుబర్థక
96	11	పృష_త	పృషన్తౌ
97	21	రూఢా ము	రూఢార్థము
101	11	లోపించు	లోపించి
112	10	సందిగమైనది	సందిగ్ధమైనది
112	12	అంతమేదెనను	అంతమేదైనను
113	12	ప్రథమపురుష	ప్రథమావిభక్తి
139	10	హరీణా	హరిణా
151	17	ధేనుః	ధేనుః
168	12	ప్రశ్నార్థకము	ప్రశ్నార్థకము
173	13	ఉపమానారక	ఉపమానార్థక
177	16	తిస్రృః	తిస్రః
178	4	షట్పు	షట్సు
179	15	ఈనాలుగున్మ	ఈనాలుగున్న
179	19	ప్రత్వేకముగా	ప్రత్యేకముగా
184	15	లాషణికమైన	లాక్షణికమైన

198	3	ప్రథమపురుశబ్దములు	ప్రథమపురుషశబ్దములు
203	4	పూర్వవదమైన	పూర్వపదమైన
207	10	వాక్వరచనలో	వాక్యరచనలో
207	14	అంభోరుహః	అంభోరుహమ్
207	18	అంభోరుహః	అంభోరుహమ్
211	17	ఉదంధి	ఉద్గంధి
217	14	సువర	సువర్ణ
220	15	విన్,	విన్- (విన్ తరువాత కామాకు బదులు ఈగుర్తు వేసుకోవలెను.
222	7	గురిమా	గరిమా
231	Head line	వృత్తులు-సమాసములు	వృత్తులు- తద్ధితములు
232	1	సంజ్ఞయై నట్లుగా	సంజ్ఞయైనట్లుగా
234	14	దివ్—దివ్	దివ్ >దీవ్(దీవ్ గుణ రూపంకాదు. అది ధాతు స్వభావంవల్ల వచ్చింది)
241	14	బ్రత్యయాలు	ప్రత్యయాలు
242	8	వైల్పికము	వైకల్పికము
246	1	నుకార	మకార
246	3	బవామి	భవామి
246	6	దాతువునకు	ధాతువునకు
246	6	దాత్వాదిని	ధాత్వాదిని
246	8	అగమముగా	ఆగమముగా
246	16	సార్దకత	సార్థకత
246	16	శాస్త్రీయమైెన	శాస్త్రీయమైన

252	20	మృగతాయేం	మృగతామేతాం
275	2	అసేథాః	ఆసేథాః
275	2	ఆసేథాం	ఆసేయాథాం
276	53	దుహ్యేత	దుహ్యేతం (మధ్యమ పురుష ద్వివచన రూపం)
277	13	దుహేథాం	దుహేథాః
277	13	దహేధ్వం	దుహేధ్వం
278	5	జ్	లజ్
282	6	ప్రధమాక్షరము	ప్రథమాక్షరము
282	14	తిజంత	తిజంత
282	15	విథిలిజ్	విధిలిజ్
283	8	బుద్	బుధ్
283	9	బుబుథ్	బుబుధ్
283	12	పధమాక్షరము	ప్రథమాక్షరము
283	22	శ్వాసాక్షరమ్తైతే	శ్వాసాక్షరమైతే
284	16	విజ్ > నేవిజ్	నిట్ > నేనిజ్
284	16	విజ్ > వేవిజ్	విజ్ > వేవిజ్
286	17	జుహెయాత	జుహుయాత
286	19	వ్రత్యయాలు	ప్రత్యయాలు
287	3	ధత	ధత్త
289	10	అదద్మహే	అదద్మహి
293	1	అశ్నుద్వే	అశ్నుధ్వే
294	8	ధుంధ్మః	రుంధ్మః
294	20	రుంధాధే	రుంధాథే
296	2	దుర్పల	దుర్బల

289	10	అదద్మహీ	అదద్మహి
289	12	దదిధ్వం	దదీధ్వం
293	1	అశ్నుద్వే	అశ్నుధ్వే
294	2	గతమ్తైన	గతమైన
294	8	దుంధ్మ	రుంధ్మ
294	20	రుంశాథే	రుంధాథే
296	2	దుర్ఫల	దుర్బల
297	14	ెన్వీయాథాం	తన్వీయాథాం
299	6	ఏరస్మై	పరస్మై
299	16	భేదించుట	ఛేదించుట
301	10	మనీమహి	జానీమహి
301	20	అర్ధ	అర్థ
302	20	ద్విసర	ద్విస్వర
304	18	Benedective	Benedictive
305	4	ఐ ర్యమును	కార్యము
305	5	Woull	Would
307	1	దదుః	దధుః
307	15	ఏఽస్మైపది	పరస్మైపది
308	2	..	..
311	14	ఉచుః	ఊచుః
312	10	Perephrastic	Periphrastic
312	12	ప్రేఅణార్థ	ప్రేరణార్థ
313	9	దాతువైన	ధాతువైన
313	19	అన్యతన	అనద్యతన
313	20	కర్రర్థకమున	కర్త్రర్థకమున

314	17	దోగాసః	దోగ్ధాస్థః
314	17	దోగాస	దోగ్ధాస్థ
315	2	బోదాస్థః	బోద్ధాస్థః
315	2	బోద్థాస్ద	బోద్ధాస్థ
315	3	బోదాసి-బోదాస్వః-బోదాస్మః.	బోద్ధాసి-బోద్ధాస్వః-బోద్ధాస్మః
316	4	లప్స్యామహే	లప్స్యామహే
316	12	స్మరిప్యతః	స్మరిష్యతః
318	7	ప్రధమ	ప్రథమ
318	23	,,	,,
319	5	ప్రధమ	ప్రథమ
319	6	,,	,,
319	17	,,	,,
319	23	పరస్మై	పరస్మై
320	1	ప్రధమ	ప్రథమ
320	4	పరసై	పరస్మై
320	18	వృధయే	వృద్ధియే
321	1	ప్రధమ	ప్రథమ
321	7	అయాసిత్	అయాసీత్
321	10	ప్రధమ	ప్రథమ
321	20	దృశ్	దృశ్
323	18	యధార్థమునకు	యథార్థమునకు
325	2	పరస్మైపదలో	పరస్మైపదిలో
326	9	గ్రధ్యాత్	గ్రథ్యాత్
326	16	ప్రధమ	ప్రథమ

326	17	ప్రధమ	ప్రథమ
326	21	పీష్ట	సీష్ట
327	6	కషీష్ఠాః	కృషీష్ఠాః
327	17	పయోగం	ప్రయోగం
328	20	బాలకై	బాలకైః
330	1	కావి,	కాని
330	4	ధీర్ఘ	దీర్ఘ
330	12	వ్యధ్	వ్యథ్
330	21	వికరణ వికరణ	వికరణ
331	8	కర్మారక	కర్మార్థక
331	21	బుథ్	బుధ్
336	7	దాత్వంత	ధాత్వంత
336	10, 11, 12, 13		ఋకారము (హ్రస్వముకాని దీర్ఘము కాని) ఈర్ అగును. అది పవర్గాక్షరముమీద ఉన్నచో ఊర్ అగును. ఉదా॥ కృ>చికీర్ష; తౄ>తితీర్ష, మౄ>ముమూర్ష (ఈక్రియకు మరణించుటకు సిద్ధముగా నుండుట అని యర్థము)
337	19	సుష్మూర్షతే	సుస్మూర్షతే
338	20	దిదక్షతి	దిధక్షతి
339	1	రూపములు,	రూపములు
341	18	దాతు	ధాతు
346	7	క్రు	కృ
347	6	ఆర్థ	ఆర్ధ

347	20	కర్త్రరకములు	కర్త్రర్థకములు
349	పుటశీర్షిక	తిజంతప్రక్రియ	వృత్తులు-కృదంతములు
349	9	విద్వశ్ఛబ్దము	విద్వచ్ఛబ్దము
349	14	ప్రతయ	ప్రత్యయ
351	1	కర్త్రరకము	కర్త్రర్థకము
353	1	అవిచ్చిన్నముగా	అవిచ్ఛిన్నముగా
353	3	వేశేషణ	విశేషణ
354	19	పృజ్	సృజ్
355	13	మధిత	మథిత
357	8	పుల్ల	ఫుల్ల
359	11	కర్మణ్యరమున	కర్మణ్యర్థమున
359	20	శబ్ధమునకు	శబ్దమునకు
859	23	ఆర్థమే	అర్థమే
360	7	అర్ధ	అర్థ
361	6	శబ్ధవత్	శబ్దవత్
361	15	యజించుట	యజించుట
362	1	ఇవి	ఇది
364	1	స్మృత్వా	స్మృత్వా
369	11	సాతవ్య	స్థాతవ్య
366	21	లబ్ధ్వా	లబ్ధ్వా
368	12	మిధునము	మిథునము
369	8	అపహతి	అపహరతి
374	15	విశేషణమునేగాక	విశేషమునేగాక
379	3	ఆగచ్చతి	ఆగచ్ఛతి
379	16	యధా	యథా

380	4	Agrement	Agreement
380	9	Seperation	Separation
381	8	దాతువులకు	ధాతువులకు
382	2	కధితము	కథితము
382	8	,,	,,
382	10	,,	,,
382	16	,,	,,
382	17	,,	,,
382	18	,,	,,
385	2	పాలు	పాలను
391	1	అషాదానము	అపాదానము
392	6	శ్రేష్టో	శ్రేష్ఠో
392	8	షషి	షష్ఠి
393	10	exept	except
395	11	కదురదు	కుదురదు
395	13	అరము	అర్థము
395	15	అదైనా	అదైనా
395	16	యదార్థ	యథార్థ
398	22	(గచ్ఛ)	(గచ్ఛ)
398	22	గచ్ఛతి	గచ్ఛతి
398	23	ఆగచ్ఛతి	ఆగచ్ఛతి

N.B:-ఇవిగాక, 'థ, ధ' లు, 'న, స'లు, 'అ, అలు' మొదలైనవి తారుమారై యుండవచ్చు. పాఠకులు దయతో సవరించుకొందురుగాక.

415